అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
శనివారం 8-7-2023
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 188
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
www.navatelangana.com
12 పేజీలు వెల : 6.50

ప్రధానిపై దుర్భాషలాడటం రాజద్రోహం కాదు : కర్నాటక హైకోర్టు



బెంగళూరు : ప్రధానమంత్రిపై దుర్భాషలాడటం రాజద్రోహం కాదని, పాఠశాల యాజమాన్యంపై రాజద్రోహ కేసును రద్దు చేస్తూ కర్నాటక హైకోర్టు పేర్కొంది. బీదర్‌లోని షాహీన్ స్కూల్ యాజమాన్యంపై బీదర్ న్యూ టౌన్ పోలీస్ స్టేషన్ దాఖలు చేసిన ఎఫ్‌ఐఆర్‌ను హైకోర్టు కాల్బుర్గి బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ హేమంత్ చందంగౌడ్ రద్దు చేశారు.ఐపీసీ సెక్షన్ 153(ఎ)లోని అంశాలు ఈ కేసులో కనిపించలేదని కోర్టు పేర్కొంది. 'ప్రధానిని పాదరక్షలతో కొట్టాలని దుర్భాషలాడటం ...11లో

బీజేపీ గూటికి అవినీతి నేతలు

కరప్షన్ లీడర్లంతా కమలం పార్టీలో క్యూ..

- కేసులన్ని గాలికి..పార్టీలో చేర్చుకుంటూ పదవులు
- ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్న కాషాయ పార్టీ
- బీజేపీ 'వాషింగ్ పౌడర్ నిర్మ' అంటూ సోషల్ మీడియాలో నెటిజన్ల సెటైర్లు



న్యూఢిల్లీ : 'దేశంలో తమ పార్టీలో ఉండే నాయకులు తప్పితే మిగతావారంతా అవినీతిపరులే. ఇతర పార్టీల్లో ఉండే అవినీతిపరులెవరైనా తమ పార్టీలో చేరితే మాత్రం వారు సచ్ఛీలురు' ఇది దేశంలో బీజేపీ అనుసరిస్తున్న తీరు. నాయకులెవరైనా, వారిపై ఉన్న అవినీతి ఆరోపణలతో ఏ మాత్రమూ సంబంధం లేకుండా వారిని పార్టీలో చేర్చుకొని ప్రభుత్వపరంగా, పార్టీ పరంగా పదవులు ...5లో

అవినీతిపరులు, మోసగాళ్లను పార్టీలోకి తీసుకురావడం ద్వారా వారికి రక్షణ కల్పించాలన్న బీజేపీ విధానాన్ని దేశంలోని ప్రతి మూలన అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలు సద్వినియోగం చేసుకుంటున్నారని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇతర పార్టీలపై విమర్శలు చేసే ముందు బీజేపీ పార్టీ అవినీతిపై తాను చేసే వ్యాఖ్యలను పాటించే ప్రయత్నం చేయాలని సూచిస్తున్నారు. ఇటు బీజేపీ చేస్తున్న స్వార్థపూరిత రాజకీయాలపై నెటిజన్లు తమదైన రీతిలో సెటైర్లు వేస్తున్నారు. బీజేపీలో చేరితే అవినీతి మరకలు తొలగిపోతాయని 'వాషింగ్ పౌడర్ నిర్మ' అంటూ కామెంట్లు చేస్తున్నారు.

మరో మోసం



పిల్లి పోయి ఎలక వచ్చే ధాం..ధాం...ధాం...అన్నట్టే తయారైంది ప్రధాని మోడీ వరంగల్ పర్యటన. విభజన హామీల్లో భాగంగా రాష్ట్రానికి కేటాయించిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్‌కు తరలించుకెళ్లి, కాజీపేటలో నామ్‌కే వాస్తేగా రైల్వే వ్యాగన్ రిపేరు ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేసేందుకు మంది మార్బలంతో హడావిడిగా వస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రానికి ఏదో ఒకటి చేశాం అంటూ 'మమ' అని నెత్తిన నీళ్లు చల్లుకొని పునీతులై ప్రచారం చేసుకోవడానికి ఈ 'రిపేరు' పరిశ్రమ అక్కరకు వస్తుందనేది కమలనాథుని ఆశ. నిజాం సర్కారుపై తిరుగుబావుటా ఎగురేసి తరిమికొట్టిన చైతన్యవంతమైన తెలంగాణలో మోడీ మోసాన్ని అర్థం చేసుకోలేనంత అమాయకంగా ఇక్కడి ప్రజలు లేరనే వాస్తవాన్ని ఆయన ఇంకా గమనించినట్టు లేదు!

నేడు వరంగల్‌కు ప్రధాని రాక

రైల్వే కోచ్ ఫ్యాక్టరీ బదులు వ్యాగన్ రిపేరుకు శంకుస్థాపన

- అడ్డుకుంటారనే భయంతో నేతల గృహనిర్బంధం
- విభజన హామీలపై స్పష్టతకు విపక్షాల డిమాండ్
- శనివారం ప్రయివేట్ పాఠశాలల బంద్



ప్రతిపక్ష పార్టీల నేతలు, కార్యకర్తల అరెస్టులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రధాని నరేంద్ర మోడీ శనివారం వరంగల్ పర్యటనకు వస్తున్నారు. ఈ మేరకు అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. ఇదిలా వుంటే, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నేతలు పలువురిని శుక్రవారమే పోలీసులు అదుపులోకి తీసుకోవడం, హౌస్ అరెస్టు చేయడం గమనార్హం. శనివారం ఉదయం 10.00 గంటలకు వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు ప్రధాని మోడీ చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా భద్రకాళి దేవాలయానికి వెళ్లి పూజలు నిర్వహిస్తారు. అనంతరం ప్రధాని హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రాంగణానికి చేరుకొని, రూ.6,109 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం సభనుద్దేశించి ప్రసంగించనున్నారు.


ప్రధాని పర్యటన నేపథ్యంలో ఉదయం 4.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు వరంగల్, హన్మకొండ నగరాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. సెక్షన్ 30 యాక్టు విధించి, ఎవరూ సమావేశాలు, సభల నిర్వహణ, నిరసనలు తెలపొద్దని ప్రకటించారు. డ్రోన్లను వినియోగించొద్దని, ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి శుక్రవారం ఉదయం హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానాన్ని సందర్శించి ప్రధాని సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఏర్పాట్ల విషయమై వరంగల్ పోలీసు కమిషనర్ ఎ.వి.రంగనాథ్, హన్మకొండ, జిల్లా కలెక్టర్లు సిక్తా పట్నాయక్, పి.ప్రావీణ్య మంత్రికి వివరించారు.

ప్రయివేట్ పాఠశాలల బంద్

ప్రధాని నరేంద్రమోడీ వరంగల్ పర్యటన వల్ల శనివారం నగరంలోని ప్రయి వేట్ పాఠశాలలకు బంద్ ప్రకటించారు. బహిరంగ సభకు వచ్చే వాహనాలకు ప్రయివేట్ పాఠశాలల్లో పార్కింగ్‌కు అనుమతించినందున బంద్ ప్రకటించారు. వాహనాలకు ...5లో

ప్రజాగ్రహం తప్పదు

అరెస్టులపై తమ్మినేని ఖండన



వరంగల్ ఉమ్మడి జిల్లాలో ప్రతిపక్ష పార్టీల నేతలను, కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం, గృహ నిర్బంధాలకు పాల్పడటాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తీవ్రంగా ఖండించారు. కేంద్రం ఇంతవరకు రాష్ట్ర విభజన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ప్రధాని మోడీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో హామీలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఏ మొహం పెట్టుకుని వస్తున్నారు?

మోడీకి పొన్నాల ప్రశ్న



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చకుండా ఏ మొహం పెట్టుకుని తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నారంటూ టీపీసీసీమాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ప్రధాని మోడీని ప్రశ్నించారు. రోడ్డు విస్తరణ కోసం వస్తున్నారా? పార్టీ కార్యక్రమాల కోసం వస్తున్నారా? అని నిలదీశారు.

మోడీ పర్యటన బాయ్‌కాట్

తెలంగాణ, ఆంధ్రాలకు ఆయన చేసిందేమీ లేదు ; మంత్రి కేటీఆర్ 11లో..





రాహుల్‌కు ఎదురుదెబ్బ

మోడీ ఇంటిపేరు వ్యాఖ్యలపై

- పిటిషన్‌ను తోసిపుచ్చిన గుజరాత్ హైకోర్టు
- సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్న కాంగ్రెస్
- యుద్ధం అయిపోలేదు: ప్రియాంక

అహ్మదాబాద్ : 'మోడీ ఇంటిపేరు'పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌కు ఎదురుదెబ్బ తగిలింది. క్రిమినల్ పరువునష్టం కేసులో తనను దోషిగా ప్రకటించటాన్ని నిలిపివేయాలని ఆయన దాఖలు చేసిన ...11లో

ఆశావర్కర్లకు తెలంగాణలోనే అత్యధిక వేతనం

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- 1560 మంది ఆశావర్కర్లకు నియామక పత్రాలు అందజేత

వివరాలు 3లో..



బర్నింగ్ ట్రైన్

ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం

- 8 ఏసీ బోగీలు దగ్ధం
- తప్పిన ప్రాణాపాయం
- బొమ్మాయిపల్లి- పగిడిపల్లి రైల్వే స్టేషన్ల మధ్య ప్రమాదం
- సంఘటనా స్థలాన్ని సందర్శించిన అధికారులు

నవతెలంగాణ- భువనగిరి/భువనగిరిరూరల్

బెంగాల్ రాష్ట్రం నుంచి నల్లగొండ మీదుగా సికింద్రాబాద్‌కు వెళ్తున్న ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్‌లో శుక్రవారం అగ్ని ప్రమాదం జరిగింది. యాదాద్రిభువనగిరి జిల్లా బొమ్మాయిపెల్లి - పగిడిపల్లి మధ్యలో రైలు బోగీలలో మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన లోకో పైలెట్ వెంటనే రైలును నిలిపేశారు. ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. పగిడిపల్లి సమీపంలోకి రాగానే రైలు నుంచి దట్టమైన పొగలు కమ్ముకోవడంతో కొంతమంది ప్రయాణికులు దూకేశారు. అప్రమత్తమైన అధికారులు ప్రయాణికులకు కిందకు దించేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహన్, ట్రాఫిక్ డీసీపీ అభిషేక్ మహంతి, భువనగిరి డీసీపీ రాజేష్‌చంద్ర, ఇతర అధికారులు ఘటనా స్థలాన్ని సందర్శించారు. ప్రయాణికులకు భోజన, వసతి ఏర్పాటు చేశారు. మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వారికి సహాయక చర్యలు చేపట్టారు. మంచినీరు, పిల్లలకు పాలు, బిస్కెట్లు ...5లో

బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైలు ప్రమాదాలు : సీపీఐ(ఎం)

5లో..

యూనివర్సిటీ నాన్‌టీచింగ్ సిబ్బంది పోరాటం న్యాయబద్ధమైనది

ఏడెనిమిదివేలతో జీతాలు పెంచాలనటం తప్పా?



- పోరాటానికి అండగా ఉంటా..మండలిలో లేవనెత్తుతా..:తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ ధర్నాలో ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి



వివరాలు 11లో..



దేశ అజెండాగా రెజ్లర్ల సమస్య..

వారికిచ్చే మర్యాద ఇదేనా..?

- క్రీడా స్థలాల్లో భద్రత గాలికి
- కీచక బ్రిజ్‌భూషణ్‌ను తక్షణమే అరెస్టు చేయాలి
- ఐద్వా సెమినార్‌లో జగ్మతి సంగ్వాన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని కేంద్ర ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయటం లేదని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ ఉపాధ్యక్షులు జగ్మతి సంగ్వాన్ ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఐద్వా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'కీచక బ్రిజ్‌భూషణ్ అరెస్టు ఎప్పుడు? రెజ్లర్ల న్యాయపోరాటానికి ఐద్వా మద్దతు' అనే అంశంపై సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్మతి మాట్లాడుతూ మహిళా మల్ల యోధుల సమస్య దేశ ప్రజల ముందు ఒక ఎజండాగా నిలిచిందని చెప్పారు. దేశానికి గౌరవాన్ని, ప్రతిష్ఠను తీసుకొచ్చిన రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీని అరెస్టు చేయటానికి బీజేపీ ససేమిరా అంటున్నదంటే..మహిళల గౌరవం పట్ల, దేశ ప్రతిష్ఠపట్ల ఆ పార్టీకి ఎలాంటి విశ్వాసం ఉందో అర్థమవుతుందన్నారు. రెజ్లర్లు లేవనెత్తిన అంశాలు..వారివే కావనీ, దేశంలోని మహిళలందరి ...5లో

బ్రిజ్ భూషణ్‌కు సమన్లు

రెజ్లర్ల ఆరోపణలు విచారించదగినవే





- విచారణ జరిపేందుకు తగిన ఆధారాలున్నాయి
- ఈనెల 18న విచారణకు హాజరుకావాలి
- బీజేపీ ఎంపీపై దాఖలు చేసిన చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకున్న ఢిల్లీ కోర్టు

వివరాలు 11లో..

కలుషిత ఆహారం తిని...

వనపర్తి జిల్లాలో కేజీబీవీ విద్యార్థినులకు అస్వస్థత



- ఎమ్మెల్యే,జిల్లా అధికారుల సందర్శన
- విద్యార్థి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా

వివరాలు 5లో..

టెట్‌కు పచ్చజెండా

మంత్రివర్గ ఉపసంఘం కీలక నిర్ణయం

- త్వరలోనే నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం
- సెప్టెంబర్‌లో రాతపరీక్ష నిర్వహణ?
- విద్యాశాఖ అధికారుల కసరత్తు



వివరాలు 3లో..



చూపంతా అటువైపే...

మెతుకు సీమలో రాజకీయం కుతకుత


- బీఆర్ఎస్‌కు 8 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు
- కాంగ్రెస్, బీజేపీకి చెరో ఎమ్మెల్యే ప్రాతినిధ్యం
- ఈసారి పది స్థానాల్లో గెలిచేందుకు బీఆర్ఎస్ కసరత్తు
- కాంగ్రెస్‌కు క్యాడరున్నా లీడర్లలో అనైక్యత
- ఊగిసలాటలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- అధిష్టానంపై బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ అలక



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల కోలాహలం మొదలైంది. ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీయం వేడెక్కింది. అధికార, ప్రతిపక్ష పార్టీలు పోలింగ్ యుద్ధానికి సిద్ధమవుతున్నాయి. ఢీ అంటే ఢీ అనుకునే విధంగా వ్యూహాలకు పదును పెడుతున్నాయి. సీఎం కేసీఆర్, ట్రబుల్ షూటర్ హరీశ్‌రావు సొంత జిల్లా కావడంతో ఉమ్మడి జిల్లాలోని అన్ని స్థానాల్లోనూ గెలిచేలా వ్యూహరచన చేస్తున్నారు. అయితే, కర్నాటక ఎన్నికల తర్వాత కాంగ్రెస్ క్యాడర్‌లో బూస్టింగ్ వచ్చినా.. ఆ పార్టీ లీడర్లలో అనైక్యత ఏ మాత్రం తగ్గలేదు. ఇద్దరు మాజీ మంత్రులు, ఒక ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు,ఎంపీలున్నా ఐక్యత లేదు. బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు సైతం ఆ పార్టీ అధిష్టానంపై అసంతృప్తి గళం విప్పారు.

ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీయ ముఖ చిత్రాన్ని పరిశీలిస్తే... సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాలుగా ఏర్పడ్డాయి. సంగారెడ్డి జిల్లాలో జహీరాబాద్(ఎస్సీ), ఆందోల్



(ఎస్సీ), నారాయణఖేడ్, సంగారెడ్డి, పటాన్‌చెరు అసెంబ్లీ నియోజక వర్గాలున్నాయి. మెదక్ జిల్లాలో నర్సాపూర్, మెదక్ స్థానాలున్నాయి. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట స్థానాలున్నాయి. పాత మెదక్ జిల్లాలోని పది అసెంబ్లీ స్థానాలకు గాను 8 చోట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలున్నారు. మెదక్, జహీరాబాద్ రెండు పార్లమెంట్ స్థానాల్లోనూ ఆ పార్టీ ఎంపీలున్నారు. ముఖ్యమంత్రి ...5లో

తెలంగాణ ప్రభుత్వం
పర్యవేక్షక ఇంజనీర్ వారి కార్యాలయం, హైదరాబాద్ సర్కిల్
తెలంగాణ రాష్ట్ర వైద్య, సేవలు & మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ
జిల్లా ఆసుపత్రి ఆవరణలో, కింగ్ కోఠి, హైదరాబాద్-500 001. ఫోన్: 040-35174292

షార్ట్ టెండర్ నోటీసు నెం.10/ఎస్ఇ/టిఎస్ఎంఎస్ఐడిసి/హెచ్వైడి సర్కిల్/2023-24/ తేది:07-07-2023

దిగువ పేర్కొన్న పని నిమిత్తం ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానం ద్వారా టెండర్లను ఆహ్వానిస్తున్నాం. 1) హైదరాబాద్‌లో ఎర్రగడ్డ వద్ద ఉన్న ఎస్‌టిపిసికు యాక్సెసరీలతో పాటుగా కొత్తగా 315కెవిఎ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి. దీనితో పాటుగా హెచ్‌టి మరియు ఎల్‌టి స్విచ్ గేర్ అమర్చాలి. 2) హైదరాబాద్‌లో మెహిదీపట్నంలో టిఎస్ఎంఎస్ఐడిసి హైదరాబాద్ డివిజన్ కార్యాలయం, సిఎంఎస్ వద్ద 30కెడబ్ల్యు గ్రిడ్ కనెక్టెడ్ రూఫ్‌టాప్ సోలార్ ఫోటో-వోల్టాయిక్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలి. 3) సికింద్రాబాద్‌లోని గాంధీ హాస్పిటల్‌లో మెడికల్ ఆక్సిజన్ పైప్‌లైన్‌ను 20కెఎల్ ఎల్ఓటి మార్చురీ నుంచి ఎంసిహెచ్ భవనం వరకు ఏర్పాటు చేయాలి. ఇతర పూర్తి వివరాల కోసం దయచేసి www.tender.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలి.

DIPR R.O.No.4060-PP/CL/ADVT/1/2023-24, Dt.07-07-2023 — సం/- పర్యవేక్షక ఇంజనీర్

ప్రకటన

మెసర్స్ ఆర్తీ కన్సల్టెంట్స్ ప్రయివేట్ లిమిటెడ్
యూనిట్: ఎస్ఎంఎస ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్, డోర్ నెం. 1-2-285, దోమలగూడ, హైదరాబాద్-500029.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న కంపెనీ యొక్క సెక్యూరిటీలకు సంబంధించి సర్టిఫికేట్/ట్లు పోయినవి/ఎక్కడో పెట్టబడినవి మరియు సంబంధిత సెక్యూరిటీలు/దరఖాస్తుదారుడు(లు) కంపెనీ వారిని సంప్రదించి డూప్లికేట్ సర్టిఫికేట్/ట్లు జారీ చేయాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. సంబంధిత సెక్యూరిటీలకు సంబంధించి ఎవరైనా వ్యక్తులు హక్కులు కలిగి ఉన్నట్లయితే వారు ఈ ప్రకటన యొక్క తేదీ నుంచి 15 రోజుల్లోపు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయాన్ని సంప్రదించి హక్కును నిర్ధారించుకోగలరు. ఒకవేళ నిర్దిష్ట గడువులోపు సంప్రదించకపోయినట్లయితే ఎలాంటి సమాచారం ఇవ్వకుండా డూప్లికేట్ సర్టిఫికేట్(ట్లు) జారీ చేస్తామని తెలియజేయనైనది.

హెూల్డర్/ల్ల యొక్క పేరు/ర్లు (మరియు జాయింట్ హెూల్డర్/ల్లు, ఒకవేళ ఉన్నట్లయితే)	సెక్యూరిటీల యొక్క స్వభావం మరియు ముఖ విలువ	సెక్యూరిటీల సంఖ్య	విస్పష్టమైన సంఖ్య/లు
తాల్లూరి వెంకట సత్య సుబ్బారావు, తండ్రి: టి. పుల్లా రావు, డోర్ నెం.26-5-3/6, సూర్యతేజ నగర్,పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా.	1/-	7,000	952301 నుంచి 959300 సర్టిఫికేట్ నెం.501445 ఫోలియో నెంబర్: 637

తేది : 08-07-2023

టి.వి.ఎస్. సుబ్బారావు
హెూల్డర్ యొక్క పేరు
7416766697

ICICI Bank
రిజిస్టర్డ్ ఆఫీస్: ICICI బ్యాంక్ టవర్, చాక్లి సర్కిల్ దగ్గర, ఓల్డ్ పద్రా రోడ్, వదోదర- 390 007.
కార్పొరేట్ ఆఫీస్: ICICI బ్యాంక్ టవర్స్, బంద్రా కుర్ల కాంప్లెక్స్, బంద్రా (ఇ) ముంబయి-400051 రీజనల్ ఆఫీస్ : ICICI బ్యాంక్ లిమిటెడ్, ICICI బ్యాంక్ టవర్స్, ప్లాట్ నెం. 12, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్రామ్‌గూడ, గచ్చిబౌలి, హైదరాబాద్-500 032

ఉద్దేశపూర్వక ఎగవేతదారులపై ఆర్‌బిఐ సర్క్యులర్ నిబంధనల ప్రకారం ప్రాతినిధ్యం కోసం అవకాశం

టు: 1) స్పెక్ సిస్టమ్స్ లిమిటెడ్ (రిజల్యూషన్ ప్రొఫెషనల్ ద్వారా), బి-49, ఎలక్ట్రానిక్స్ కాంప్లెక్స్, కుషాయిగూడ, హైదరాబాద్-500062. 2) స్పెక్ స్పేషియల్ టెక్ లిమిటెడ్, బి-49, ఎలక్ట్రానిక్స్ కాంప్లెక్స్, కుషాయిగూడ, హైదరాబాద్-500062. 3) శ్రీ కామిరెడ్డి చిత్తరంజన్ ముని కుమార్ (కె.సి.ఎం.కుమార్), బి-122, AFOCHS, సైనిక్‌పురి, సికింద్రాబాద్-500094. 4) శ్రీ.పుల్లం సర్వేశ్వరరావు (పి.ఎస్.రావు), ఫ్లాట్ నెం.301, శశాంక్ రెసిడెన్సీ, స్ట్రీట్ నెం. 11, తార్నాక, సికింద్రాబాద్-500017.

ఇది ఐసిఐసిఐ బ్యాంక్ ("బ్యాంక్") జారీ చేసిన సెప్టెంబర్ 23, 2022 ('ఎస్‌సిఎన్') నాటి షోకాజ్ నోటీసుకు అనుగుణంగా ఉంది, దీని ప్రకారం ఎస్‌సిఎన్ అందిన తేదీ నుండి 21 రోజులలోపు మీ ప్రాతినిధ్యాన్ని సమర్పించడానికి అవకాశం ఇవ్వబడింది.

రికార్డింగ్‌లో ఉన్న అన్ని వాస్తవాలు, పరిస్థితులు మరియు మెటీరియల్‌ని పరిశీలించిన తర్వాత, మార్చి 23, 2023న ఉద్దేశపూర్వక ఎగవేతదారుని/సహకారేతర రుణగ్రహీత ("కమిటీ") గుర్తింపు కోసం కమిటీ ఆర్‌బిఐ సర్క్యులర్‌లో ఉద్దేశపూర్వక డిఫాల్ట్ సంఘటనలు సంభవించినట్లు నిర్ధారించింది.

తదనుగుణంగా, బ్యాంక్, జూన్ 22, 2023 నాటి లేఖ ఆధారంగా లేఖ స్వీకరణ తేదీ నుండి 15 రోజులలోపు వ్రాతపూర్వక ప్రాతినిధ్యాన్ని సమర్పించవలసిందిగా మిమ్మల్ని కోరింది, సర్క్యులర్ ప్రకారం మిమ్మల్ని ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ఎందుకు ప్రకటించకూడదో, బట్వాడా చేయకుండా తిరిగి వచ్చింది. ఈ పబ్లికేషన్ ద్వారా, మార్చి 23, 2023 నాటి కమిటీ ఆర్డర్ కాపీని సేకరించడానికి మరియు మీ ప్రాతినిధ్యాన్ని సమర్పించడానికి దిగువ సంతకం చేసిన వారిని సంప్రదించమని మీకు తెలియజేయబడింది. ఈ ప్రచురణ తేదీ నుండి 15 రోజులలోపు ప్రతిస్పందన లేనట్లయితే, మీరు సమర్పించడానికి ఏమీ లేదని భావించడానికి రివ్యూ కమిటీకి స్వేచ్ఛ ఉంటుంది మరియు వర్తించే చట్టాలు మరియు నిబంధనలు ప్రకారం బ్యాంక్ మిమ్మల్ని ఉద్దేశపూర్వక డిఫాల్టర్‌గా వర్గీకరించడానికి ముందుకుసాగుతుంది మరియు సదరు ఉత్తర్వు ఫైనల్ అవుతుంది.

చట్టంలో మరియు/లేదా ఒప్పందంలో బ్యాంక్‌కు అందుబాటులో ఉన్న హక్కులు మరియు పరిష్కారాలకు ఎటువంటి దురభిప్రాయం లేకుండా ఈ నోటీసు మీకు జారీ చేయబడింది.

మీరు వై శ్రీరామ్ కుమార్, రిలేషన్‌షిప్ మేనేజర్, ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్రామ్‌గూడ, హైదరాబాద్-500032లో సంప్రదించవచ్చు లేదా మరిన్ని వివరాల కోసం y.sriramkumar@icicibank.com కు వ్రాయవచ్చు.

తేది: 07 జులై, 2023
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత సంతకం
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

Chola
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: 1వ అంతస్తు, 'డేర్ హౌజ్', నం.2, ఎన్.ఎస్.సి.బోస్‌రోడ్, చెన్నై-600001
శాఖ కార్యాలయం: 102, మొదటి అంతస్తు, మందన టవర్స్, 7-1-59/2, 59/6, హైదరాబాద్-500016

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) ప్రకారం) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ఇప్పటి నుంచి ద యాక్ట్‌గా పిలుస్తారు మరియు పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(12) ద్వారా సంక్రమించిన అధికారాలు మరియు దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్,2002లోని రూల్9 ప్రకారం రుణగ్రహీతలకు బకాయిలు చెల్లించమని కోరుతూ డిమాండ్ నోటీసులు పంపడం జరిగింది. సదరు నోటీసులో రుణగ్రహీతల పేర్లు కాలమ్(బి)లో తేదీలు కాలమ్ (సి)లో బకాయి ఉన్న మొత్తాన్ని కాలమ్(డి)లో పొందుపర్చబడినవి. డిమాండ్ నోటీసు ముట్టిన తేదీ నుంచి బకాయిని 60రోజుల్లోపు చెల్లించాలని కోరడమైనది. రుణగ్రహీతలు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీతలకు ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్13(4) తో పాటు చదవదగిన నిబంధన 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న అధీకృత అధికారి దిగువ పేర్కొన్న తనఖాపెట్టిన ఆస్తిని కాలమ్(ఇ) లో పొందుపర్చిన తేదీలో స్వాధీనం చేసుకున్నారు. ఇందుమూలంగా రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా దిగువ పొందుపర్చిన ఆస్తులకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు మరియు సదరు ఆస్తి మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి ఉంటుందని తెలియజేయనైనది. కాలమ్(డి)లో పొందుపర్చిన బకాయిల చెల్లింపునకు లోబడి ఛార్జ్ ఉంటుందని తెలియజేయనైనది. సెక్యూరిటైజేషన్ యాక్ట్‌లోని సెక్షన్13(8)ప్రకారం, తనఖాపెట్టిన ఆస్తులను విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, పూర్తి బకాయి చెల్లింపులు అనగా కాస్ట్, ఛార్జీలు, వ్యయాలను విక్రయ ప్రకటన చెల్లింపు లోబడి ఉంటుంది.

క్ర.సం [A]	రుణగ్రహీత పేరు మరియు చిరునామా & లోన్ అకౌంట్ నెంబర్ [B]	డిమాండ్ నోటీసు తేదీ [C]	బకాయి ఉన్న మొత్తం [D]	తేదీ & స్వాధీనతా రకం [E]
1	లోన్ అకౌంట్ నెంబర్: X0HEHYD00002643282 గుడిప మోహన్, తండ్రి: నర్సింహా గుడిప (దరఖాస్తుదారుడు), ఇంటి నెం.1607,ఎంఐజి, బిహెచ్ఇఎల్, నల్లగండ్ల, శేరిలింగంపల్లి, హైదరాబాద్, తెలంగాణ-ఎస్-500032. లతాశ్రీ గుడిప, తండ్రి: నరసగౌడ్ గంగప్ప (సహ-దరఖాస్తుదారుడు), ఇంటి నెం. 1607,ఎంఐజి, బిహెచ్ఇఎల్, నల్లగండ్ల, శేరిలింగంపల్లి, హైదరాబాద్, తెలంగాణ-ఎస్-500032. శ్రీ సాయి వాటర్ సప్లయర్స్ (సహ-దరఖాస్తుదారు) ఇంటి నెం. 1607,ఎంఐజి, బిహెచ్ఇఎల్, నల్లగండ్ల, శేరిలింగంపల్లి, హైదరాబాద్, తెలంగాణ-ఎస్-500032. గుడిప నర్సింహ, తండ్రి: గుడిప సంగయ్య (సహ-దరఖాస్తుదారు) ఇంటి నెం. 1607,ఎంఐజి, బిహెచ్ఇఎల్, నల్లగండ్ల శేరిలింగంపల్లి, హైదరాబాద్, తెలంగాణ-ఎస్-500032. జి.లక్ష్మి, భర్త: గుడిప నర్సింహ (సహ-దరఖాస్తుదారు)ఇంటి నెం. 1607,ఎంఐజి, బిహెచ్ఇఎల్, నల్లగండ్ల, శేరిలింగంపల్లి, హైదరాబాద్, తెలంగాణ-ఎస్-500032.	23-01-2023	రూ.63,14,263/- తేది 23-01-2023 నుంచి వడ్డీతో పాటుగా	06-07-2023 (లాంఛన ప్రాయంగా)

స్థిరాస్తి వివరాలు : ఆస్తికి సంబంధించి ప్లాట్ నెం.1607, స్థలం యొక్క విస్తీర్ణం 224.50చ.గ. లేదా 187.71 చ.మీ. హుడా సాంక్షన్ లేఅవుట్ ప్లాన్, బిహెచ్ఇఎల్ ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, సర్వే నెం.26,401 నుంచి 412, నల్లగండల గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ మరియు హద్దులు: ఉత్తరం: 1606, దక్షిణం: 1608, తూర్పు: రోడ్డు, పడమర: 1610.

తేది : 08-07-2023
ప్రదేశం : హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

FORM NO. 14
[See Regulation 33(2)]
By Regd. A/D, Dasti failing which by Publication.

OFFICE OF THE RECOVERY OFFICER -1/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)
1st Floor, Triveni Complex Abids, Hyderabad 500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/1409/2018 — 18-04-2023

Canara Bank (Earlier Syndicate Bank)
Versus
Sri Sai Krishna Polymers And Another

(CD 1) Sri Sai Krishna Polymers Rep By Its Prop Smt. Naga Lakshmi, W/o L. Ramana, Plot No 14A, Type-3 Industrial Estate, Prashanthi Nagar, Kukatpally, Hyderabad-500 072.

(CD 2) Smt. L. Naga Lakshmi, W/o L. Ramana, Flat No.402, Swapnasri Residency, Sai Baba Colony, Kukatpally, Hyderabad -500 072.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) in OA/3918/2017 an amount of Rs 2817459.00 (Rupees Twenty Eight Lakhs Seventeen Thousands Four Hundred Fifty nine only) along with pendentellite and future interest @ 12 % w.e.f .03.12.2018 Simple Interest Yearly till realization and costs of Rs O (Onty) has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on on 03/10/2023 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All Costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: 13/06/2023

Sd/- Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)

బెంగళూర్ కేంద్రంగా నగరానికి డ్రగ్స్ సరఫరా

ఆరు నెలల్లో రూ.4కోట్ల లావాదేవీలు

- నిందితుల కోసం నెలరోజులు బెంగళూరులోనే పోలీసుల మకాం
- ముగ్గురు నైజీరియన్లతోపాటు కొనుగోలుదారుని అరెస్ట్
- కోటి విలువగల డ్రగ్స్, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం



నవతెలంగాణ-సిటీబ్యూరో

బెంగళూరు కేంద్రంగా హైదరాబాద్‌కు డ్రగ్స్ సరఫరా చేస్తున్న నైజీరియన్ ముఠాతోపాటు డ్రగ్స్ కొనుగోలుదారున్ని నార్కోటెక్, బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 100గ్రాముల కొకైన్, 300గ్రాముల ఎండీఎంఏతో పాటు ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ కోటి రూపాయలుంటుందని పోలీసులు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ బంజారా హిల్స్‌లోని పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ సీవీ ఆనంద్ వివరాలు తెలిపారు.

నైజీరియాకు చెందిన అగ్ బో మ్యాక్స్‌వెల్, చిగోలు 2011లో మెడికల్ వీసాపై ముంబయికి వచ్చారు. ఇకెం ఆస్టిన్ ఒబాక స్టూడెంట్ వీసాపై వచ్చాడు. అనంతరం తమిళనాడులో కొన్నాళ్లున్న ముగ్గురు నైజీరియన్లు డ్రగ్స్ సరఫరా చేయడం ప్రారంభించారు. అయితే, పోలీసుల నిఘా అధికం కావడంతో బెంగళూరుకు మకాం మార్చారు. కాలేజీ, యూనివర్సిటీలకు చెందిన విద్యార్థులకు డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. ఈ ముఠాకు చెందిన సంజయ్, భాను తేజా రెడ్డిని కొద్దిరోజుల కిందట నార్కోటెక్ పోలీసులు అరెస్టు చేశారు. వారిని విచారించడంతో బెంగళూరు నుంచి నగరానికి డ్రగ్స్ సరఫరా అవుతున్నట్టు పక్కా సమాచారం అందడంతో పోలీసులు నెల రోజులపాటు అక్కడే మకాం వేశారు. బెంగళూరులో నైజీరియన్ల కదలికలపై నిఘా పెట్టి అదుపులోకి తీసుకున్నారు. నిందితులు ఆరు నెలల్లో దాదాపు రూ.4 కోట్ల లావాదేవీలు జరిపినట్టు గుర్తించారు. ముగ్గురు నైజీరియన్లతోపాటు నగరానికి చెందిన డ్రగ్స్ వినియోగదారులు సాయి ఆకేష్‌ను అరెస్టు చేశారు. మరో నైజీరియన్ పరారీలో ఉన్నాడు. ఈ సమావేశంలో అదనపు సీపీ ఏఆర్ శ్రీనివాస్, డీసీపీలు సునితారెడ్డి, ఏసీపీ, సీఐ, ఎస్ఐ తదితరులున్నారు.

మీ సీఎమ్‌డీలే మీకు రోల్‌మోడల్

- విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్ సంస్థల సీఎమ్‌డీలు దేవులపల్లి ప్రభాకరరావు, జీ రఘుమా రెడ్డిలే కొత్తగా విధుల్లో చేరే ఉద్యోగులకు రోల్‌మోడల్ అని విద్యుత్‌శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారంనాడిక్కడి మింట్‌కాంపౌండ్‌లోని టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నూతనంగా విధుల్లో చేరుతున్న 48 మంది అసిస్టెంట్ ఇంజినీర్లకు నియామక ఉత్తర్వులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలకు వినియోగదారులే యజమానులు అని అన్నారు. వారితో సానుకూలంగా వ్యవహరించాలే తప్ప, ఆవేశాలకు లోనుకావొద్దని హితవు చెప్పారు. పనిని ఇష్టంగా చేయాలనీ, కష్టం అనుకుంటే సక్రమంగా పనిచేయలేమని అన్నారు. టీఎస్‌జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ దేవులపల్లి ప్రభాకరరావు 50 ఏండ్లు ఒకే సంస్థలో పని చేసి రికార్డు సృష్టించారని కొనియాడారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఆఫర్ చేసినా తెలంగాణ రాష్ట్రం పట్ల ఉన్న ప్రేమతో 9 ఏండ్లుగా ప్రభుత్వ విద్యుత్ రంగ సంస్థలను సంస్కరిస్తున్నారన్నారు.టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ జీ రఘుమారెడ్డి విద్యుత్ సంస్థనే ఇంటిలా భావిస్తూ, సిబ్బందిని కుటుంబ సభ్యులుగానే చూస్తూ పారదర్శకంగా సంస్థను నడిపిస్తున్నారని ప్రసంసించారు. కొత్తగా ఉద్యోగంలో చేరే వారు వీరిద్దరిని రోల్‌మోడల్‌గా ఎంచుకుంటే భవిష్యత్ బంగారుమయం అవుతుందని చెప్పారు. ఇప్పటి వరకు విద్యుత్ సంస్థల్లో 30 వేల ఉద్యోగ నియామకాలు జరిగాయన్నారు.

హెచ్చరిక ప్రకటన

సాధారణ ప్రజానీకమునకు ఇందు మూలంగా తెలియజేయునది ఏమనగా శ్రీమతి గల్ల రాధిక భర్త శ్రీ గల్ల సాంబశివరావు, దుర్గానగర్ కాలనీ పంజాగుట్ట హైదరాబాద్ వద్ద గల సర్వే నెంబర్ 163,165,168 మరియు 169లో 270 చ.అ ఫ్లింత్ ఏరియా విస్తీర్ణము కలిగి ఉండి గ్రౌండ్‌ఫ్లోర్ + మొదటి అంతస్తుగల ఎంసిహెచ్ 6-3-668/10/40, పాత ఫ్లాట్ నెం.40, విస్తీర్ణము 187.50+187.50 చ.గ.లు= మొత్తం విస్తీర్ణము 375 చ.గ.లు లేదా 313.5 చ.మీ.లు మరియు సరిహద్దులు : ఉత్తరం : ఇ.నెం. 6-3-668/10/39 (ప్లాట్ నెం.39) దక్షిణం : ఇ.నెం. 6-3-668/10/41 (ప్లాట్ నెం.41&42) తూర్పు : ఇ.నెం. 6-3-668/10/45 (ప్లాట్ నెం.45) మరియు పడమర : 40 అడుగుల వెడల్పు రోడ్డు. సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 627/2007 కలిగి ఉన్న ఇంటి ఆస్తి యొక్క పూర్తి హక్కుదారు. జాయింట్ సబ్ రిజిస్ట్రార్- 1, ఆర్ఓ హైదరాబాద్ గారితో పేజీలు 209 నుండి234 వద్ద వాల్యూమ్ 3405 పుస్తకము ఒకటిలో నమోదైన ఆస్తి అనగా డాక్యుమెంట్ నెం. 3779/1995 అనగా సేల్ డీడ్ తేదీ : 4.10.1995 నకు చెందిన లింక్ డాక్యుమెంట్ పోయినది. ఇందులో శ్రీమతి జాగిరదీబాయి అగర్వాల్ భర్త లేట్ హరినారాయణ అగర్వాల్ చే కొనుగోలు చేయబడిన 187.50 చ.గ.ల విస్తీర్ణము ఆస్తి యొక్క డాక్యుమెంట్‌లో మరియు ఇతర డాక్యుమెంట్లు కలిగి ఫైల్ బ్యాగ్ దిగువ సంతకం దారి యొక్క ఇంటి నుండి వ్యాపార ప్రదేశమునకు వెళ్లే సమయమున పోయినది.మరియు ఎన్ని ప్రయత్నములు చేసినప్పటికి పొందనవి దొరకలేదు మరియు కనుగొనబడలేదు. సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి 7రోజుల లోపల ఒరిజినల్ టైటిల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3779/1995 దిగువ సంతకం దారునకు తిరిగి ఇవ్వవలసిందిగా కోరడమైనది లేని యెడల డాక్యుమెంట్ నెం. 3779/1995 పోయినది మరియు కనుగొనబడలేదు భావించబడుతున్నది. మరియు అమ్మకం యొక్క చట్టంతో సహా ఆస్తితో వ్యవహరించుటకు తదుపరి చర్యలు తీసుకోనబడుతాయి.

సం/- గల్ల రాధిక
శ్రీమతి గల్ల రాధిక భర్త శ్రీ గల్ల సాంబశివరావు
18/బి, రోడ్ నెం. 10, ఫిలింనగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033, తెలంగాణ స్టేట్,
సెల్ : 9848193191

ప్రజల కోసమే బాబు జగ్జీవన్ రామ్ జీవితం అంకితం

కాసాని జ్ఞానేశ్వర్



నవతెలంగాణ-హైదరాబాద్

ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ ఆయన సేవలు చిరస్మరణీయమని తెలుగు దేశం తెలంగాణశాఖ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌లో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ అన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన మార్గం ఆచరణీయమని గుర్తు చేశారు. జాతీయ నాయకుడుగా, పార్లమెంట్ సభ్యులుగా, కేంద్ర మంత్రిగా అణగారిన తరగతుల అభ్యున్నతికి ఆయన రాజకీయ జీవితంలో ఎనలేని సేవలు అందించారని అభిప్రాయపడ్డారు. ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధులు ప్రేమ్ కుమార్ జైన్, టి.జ్యోత్స్న, ప్రధాన కార్యదర్శులు రాజు నాయక్, జక్కిలి ఐలయ్య, ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్, అధికార ప్రతినిధులు సూర్యదేవర లత, దామర సత్యం, ముప్పిడి గోపాల్, కార్యనిర్వాహక కార్యదర్శి సంధ్య పోగు రాజశేఖర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యోకోహామా విస్తరణ

హైదరాబాద్:యెకోహామా ఇండియా తన వినియోగదారులకు ప్రపంచ స్థాయి టైర్ కొనుగోలు అనుభవాన్ని అందించడానికి కరీంనగర్‌లో ఒక ప్రత్యేక స్టోర్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. దీన్ని శ్రీ రాజరాజేశ్వర వీల్స్ అండ్ టైర్స్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసినట్లు పేర్కొంది.

ICICI Bank
రిజిస్టర్డ్ ఆఫీస్: ICICI బ్యాంక్ టవర్, చాక్లి సర్కిల్ దగ్గర, ఓల్డ్ పద్రా రోడ్, వదోదర- 390 007.
కార్పొరేట్ ఆఫీస్: ICICI బ్యాంక్ టవర్స్, బంద్రా కుర్ల కాంప్లెక్స్, బంద్రా (ఇ) ముంబయి-400051
రీజనల్ ఆఫీస్ : ICICI బ్యాంక్ లిమిటెడ్, ICICI బ్యాంక్ టవర్స్, ప్లాట్ నెం. 12, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్రామ్‌గూడ, గచ్చిబౌలి, హైదరాబాద్-500 032

ఉద్దేశపూర్వక ఎగవేతదారులపై ఆర్‌బిఐ సర్క్యులర్ నిబంధనల ప్రకారం ప్రాతినిధ్యం కోసం అవకాశం

టు: (1) పిసిహెచ్ రిటైల్ లిమిటెడ్ (అధికారిక లిక్విడేటర్ ద్వారా), ఇంటి నెం.3-2, పుగాలదువ, యమ్నంపేట్, ఘట్‌కేసర్, హైదరాబాద్-501301. మరో చిరునామా: 103-107, మహేశ్వరి చాంబర్స్, సోమాజిగూడ, హైదరాబాద్-500082 మరియు అధికారిక లిక్విడేటర్ యొక్క కార్యాలయం, హైకోర్టు ఆఫ్ జ్యూడికేచర్, 5-4-400, రెండో అంతస్తు, "ఈస్ట్ వింగ్", గగన్ విహార్, నాంపల్లి, హైదరాబాద్-500 001, (2) శ్రీ బల్విందర్ సింగ్, ఫ్లాట్ నెం.502, బంజారపెటల్ అపార్ట్‌మెంట్, రోడ్డు నెం.5, బంజారాహిల్స్, హైదరాబాద్-500033. మరో చిరునామా: 6-3-648, పద్మజా ల్యాండ్ మార్క్, ఆర్టీఏ కార్యాలయం పక్కన, సోమాజిగూడ, హైదరాబాద్-500082. (3) శ్రీమతి బల్జీత్ కౌర్, ఫ్లాట్ నెం.502, బంజార పెటల్ అపార్ట్‌మెంట్, రోడ్ నెం.5, బంజారాహిల్స్, హైదరాబాద్-500033. మరో చిరునామా:6-3-648, పద్మజా ల్యాండ్ మార్క్, ఆర్టీఏ కార్యాలయం పక్కన, సోమాజిగూడ, హైదరాబాద్-500082. (4) శ్రీ బిజాయ్ కుమార్ మొహంతి, ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్.1, ఇంటి నెం.26-122/40, షీటల్ అపార్ట్‌మెంట్స్, శారద నగర్, సఫిల్‌గూడ, హైదరాబాద్-500047.

ఇది ఐసిఐసిఐ బ్యాంక్ ("బ్యాంక్") జారీ చేసిన సెప్టెంబర్ 23, 2022 ('ఎస్‌సిఎన్') నాటి షోకాజ్ నోటీసుకు అనుగుణంగా ఉంది, దీని ప్రకారం ఎస్‌సిఎన్ అందిన తేదీ నుండి 21 రోజులలోపు మీ ప్రాతినిధ్యాన్ని సమర్పించడానికి అవకాశం ఇవ్వబడింది. సిఎస్ఎన్‌కు స్పందనలో తేది. సెప్టెంబర్ 26, 2022, అక్టోబర్ 19, 2022 మరియు డిసెంబర్ 8, 2022 రిప్లైలను బ్యాంకు పరిగణలోకి తీసుకున్నది.

రికార్డింగ్‌లో ఉన్న అన్ని వాస్తవాలు, పరిస్థితులు మరియు మెటీరియల్‌ని పరిశీలించిన తర్వాత, మార్చి 23, 2023న ఉద్దేశపూర్వక ఎగవేతదారుని/సహకారేతర రుణగ్రహీత ("కమిటీ") గుర్తింపు కోసం కమిటీ ఆర్‌బిఐ సర్క్యులర్‌లో ఉద్దేశపూర్వక డిఫాల్ట్ సంఘటనలు సంభవించినట్లు నిర్ధారించింది.

తదనుగుణంగా, బ్యాంక్, జూన్ 22, 2023 నాటి లేఖ ఆధారంగా లేఖ స్వీకరణ తేదీ నుండి 15 రోజులలోపు వ్రాతపూర్వక ప్రాతినిధ్యాన్ని సమర్పించవలసిందిగా మిమ్మల్ని కోరింది, సర్క్యులర్ ప్రకారం మిమ్మల్ని ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ఎందుకు ప్రకటించకూడదో, బట్వాడా చేయకుండా తిరిగి వచ్చింది. ఈ పబ్లికేషన్ ద్వారా మార్చి 23, 2023 నాటి కమిటీ ఆర్డర్ కాపీని సేకరించడానికి మరియు మీ ప్రాతినిధ్యాన్ని సమర్పించడానికి దిగువ సంతకం చేసిన వారిని సంప్రదించమని మీకు తెలియజేయబడింది. ఈ ప్రచురణ తేదీ నుండి 15 రోజులలోపు ప్రతిస్పందన లేనట్లయితే, మీరు సమర్పించడానికి ఏమీ లేదని భావించడానికి రివ్యూ కమిటీకి స్వేచ్ఛ ఉంటుంది మరియు వర్తించే చట్టాలు మరియు నిబంధనలు ప్రకారం బ్యాంక్ మిమ్మల్ని ఉద్దేశపూర్వక డిఫాల్టర్‌గా వర్గీకరించడానికి ముందుకుసాగుతుంది మరియు సదరు ఉత్తర్వు ఫైనల్ అవుతుంది.

చట్టంలో మరియు/లేదా ఒప్పందంలో బ్యాంక్‌కు అందుబాటులో ఉన్న హక్కులు మరియు పరిష్కారాలకు ఎటువంటి దురభిప్రాయం లేకుండా ఈ నోటీసు మీకు జారీ చేయబడింది.మీరు వై శ్రీరామ్ కుమార్, రిలేషన్‌షిప్ మేనేజర్, ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్రామ్‌గూడ, హైదరాబాద్-500 032లో సంప్రదించవచ్చు లేదా మరిన్ని వివరాల కోసం y.sriramkumar@icicibank.com కు వ్రాయవచ్చు.

తేది: 07 జులై, 2023
ప్రదేశం: హైదరాబాద్

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు
అధీకృత సంతకందారు

యూనిఫాం సివిల్ కోడ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

- ఆ తర్వాతే తెలంగాణ గడ్డపై ప్రధాని అడుగు పెట్టాలి : మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న యూనిఫాం సివిల్ కోడ్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ పుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ డిమాండ్ చేశారు. మైనార్టీలకు క్షమాపణలు చెప్పిన తర్వాతనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ గడ్డ మీద అడుగు పెట్టాలని పేర్కొన్నారు. భిన్న సంస్కృతులతో విరాజిల్లుతున్న దేశంలో మతచిచ్చు పెట్టి మైనార్టీలను అణగతొక్కే ప్రయత్నాన్ని మానుకోవాలని హితవు పలికారు. దళితులు ఏ మతంలో ఉన్నా వివక్షకు గురవుతూనే ఉన్నారనీ, వారికి రిజర్వేషన్ ఇస్తే తప్పేంటని ప్రశ్నించారు. దళిత క్రిస్టియన్లకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

మధ్యప్రదేశ్‌లో బీజేపీ నేత దళితుడిపై మూత్రం పోయటం దారుణమనీ, మత ఛాంద స వాదుల వల్ల దేశంలో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో మైనార్టీల పై దాడులు జరుగుతుంటే ఉద్రిక్త పరిస్థితులను తగ్గించేందుకు ప్రధాని మోడీ అక్కడకు ఎందుకు వెళ్లలేదని నిలదీశారు. తెలంగాణలో మత ఘర్షణలు సృష్టించి రాజకీయాలు చేయాలని బీజేపీ కుట్ర పన్నుతుందని ఆరోపించారు. గుజరాత్‌కు లక్షల కోట్ల రూపాయల నిధులిస్తున్న కేంద్రం తెలంగాణకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాకే తెలంగాణకు రావాలని సూచించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా యొక్క క్లయింట్ మెసర్స్ ఓరియంట్ ఎలక్ట్రికల్ లిమిటెడ్ వారి వద్ద నుంచి మేకగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని మొత్తం ఎ.5-26 గుంటలు మరియు దుసకల్ గ్రామంలోని మొత్తం ఎ.17-14 గుంటల విస్తీర్ణం ఉన్న స్థలాన్ని కొనుగోలు చేయాలని భావిస్తున్నారు. దీనికి సంబంధించి వివరాలు దిగువ చూపబడినవి:

దుసకల్ గ్రామంలోని స్థలం, దుసకల్ సెక్రెటేరియట్, ఫరూఖ్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా (ఇంతకుముందు మహబూబ్‌నగర్ జిల్లా)		మేకగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని స్థలం, నందిగామ రెవెన్యూ గ్రామం మరియు మండలం, రంగారెడ్డి జిల్లా (ఇంతకుముందు మహబూబ్‌నగర్ జిల్లా)	
సర్వే నెం.	విస్తీర్ణం (ఎకరా-గుంటలు)	సర్వే నెం.	విస్తీర్ణం (ఎకరా-గుంటలు)
220/ఏ	14-20	915/ఏ	3-07
221అ&యు	2-34	915/అరయు	0-16
	17-14	915/యుయు	0-14
		915/యు	0-14
		915/ఏఏ	0-22
		915/ఏయు	0-15
		915/ఏ	0-14
		915/ఏయుయు	0-04
		మొత్తం	5-26

పైన పేర్కొన్న వ్యవసాయ స్థలాలకు సంబంధించి ఎవరికైనా హక్కులు, టైటిల్స్, ఆసక్తులు లేదా ఆక్షేపణలు ఉన్నట్లయితే ప్రతిపాదిత లావాదేవీకి సంబంధించి కారణాలు దయచేసి వారి యొక్క అభ్యంతరాలను ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుంచి 10(పది) రోజుల్లో దిగువ సంతకందారును సంప్రదించి తెలియజేయగలరు. ఒకవేళ నిర్దిష్ట గడువు లోపు ఎలాంటి ఆక్షేపణలు రాకపోయినట్లయితే నా యొక్క పైన పేర్కొన్న ఆస్తి కొనుగోలుకు సంబంధించి లావాదేవీ చేపట్టెదరు మరియు సంబంధిత స్థలం హెూల్డర్ల వద్ద నుంచి ఆస్తి కొనుగోలు చేసి రిజిస్టర్ సేల్‌డీడ్(లు) ఎగ్జిక్యూట్ చేయగలరని తెలియజేయనైనది. నిర్దిష్ట గడువు ముగిసిన తర్వాత వచ్చే ఆక్షేపణలు/హక్కులు నా యొక్క క్లయింట్‌కు వర్తించవని మరియు సరైనవి కావని తెలియజేయనైనది.

తేది : 07-07-2023

(పి.వెంకట్ రెడ్డి)
అడ్వొకేట్
ఇంటి నెం.1-8-678/16/2, పద్మ కాలనీ, నల్లకుంట, హైదరాబాద్-500 044.

ఫామ్ నెం. యుఆర్‌సి-2
చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి ప్రకటనకు సంబంధించి ఇస్తున్న ప్రకటన
(కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374 (బి) మరియు కంపెనీస్ (ఆథరైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014 యొక్క రూల్ 4(1)ను అనుసరించి)

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 366 యొక్క ఉప-సెక్షన్ (2)ను అనుసరించి కంపెనీల చట్టం, 2013 యొక్క చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద వాటాల ద్వారా పరిమితమైన కంపెనీ యొక్క ద ఎల్ఎల్‌పి వారు రిజిస్ట్రేషన్ కోసం 30రోజుల గడువు ముగియక ముందు మరియు ఇప్పటి నుంచి 15రోజుల్లోపు కంపెనీ యొక్క వాటాల నమోదు కోసం రిజిస్ట్రార్ ఎట్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసిఎ), ప్లాట్ నెం.6,7,8, సెక్టర్5, ఐఎంటి మానేసర్, డిస్ట్రిక్ట్ గుర్గావ్ (హర్యానా), పిన్ కోడ్:122050 వారికి దరఖాస్తు చేయనున్నారు.
2) కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నవి:
ఎ) ఎలక్ట్రికల్ మెషినరీ మరియు ఎస్‌ఐఐ ఆపరేటస్ యొక్క తయారీ.
బి) వాణిజ్య నిర్వహణలో భాగంగా ఏదైనా ఎంటిటీ ఎంగేజ్‌లో భాగంగా టేక్‌ఓవర్/కొనుగోలు/సంపాదన వంటి గోయింగ్ కన్సర్న్ విధానంలో భాగంగా క్లాజ్ (ఎ)లో పేర్కొన్న విధంగా నిర్వహణ.
3) ప్రతిపాదిత డ్రాఫ్ట్ మెమోరాండమ్ మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌ను కంపెనీ యొక్క కార్యాలయ చిరునామాలో తనిఖీ చేసుకోవచ్చును. ఎం.నెం.7-4-117/9, సర్వే నెం.248,249, 250 &251, గగన్‌పహాడ్, రాజేంద్రనగర్, హైదరాబాద్, తెలంగాణ-500077.
4) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఈ దరఖాస్తుకు సంబంధించి అభ్యంతరాలున్న ఎవరైనా వ్యక్తి ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి ఇరవై ఒక (21) రోజుల్లోపు రిజిస్ట్రార్ ఎట్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసిఎ), ప్లాట్ నెం.6,7, 8, సెక్టర్ 5, ఐఎంటి, మానేసర్, గుర్గావ్ జిల్లా(హర్యానా) ఇండియా-పిన్ కోడ్ 122050 చిరునామాకు లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరాలను తెలియజేయవచ్చును. దీనితో పాటు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయంలో ఒక కాపీని అందజేయాలి.

తేది: 08 జులై, 2023

యాష్ పిగ్మెంట్స్ ఎల్ఎల్‌పి కొరకు
సం/-
రాజేష్ కుమార్ బన్సాల్
డెసిగ్నేటెడ్ పార్ట్‌నర్ (పార్ట్‌నర్)
డిపిఐఎన్: 06723454

ఫారమ్ నెం. యుఆర్‌సి-2 ను ముగిస్తూ—

తెలంగాణ ప్రభుత్వం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

ఎన్ఐటి నెం.26/2023-24/ఐపిడి/డిఇ/ఎస్ఐఇ/339 — తేది:07-07-2023

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్&బి), అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్ వారు దిగువ పేర్కొన్న పనుల నిమిత్తం టెండర్లను ఆహ్వానిస్తున్నారు. 1) హైదరాబాద్‌లో హైదర్‌గూడలోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద ఉన్న ఎంఎస్-బ్లాక్ సెల్లార్లు గోడను సిమెంట్ కాంక్రీట్ ద్వారా స్ట్రెంతనింగ్ చేయాలి మరియు వెదర్ ఎక్స్‌టెన్షన్ పనులు చేపట్టాలి. 2) హైదరాబాద్ నగరంలో 29-07-2023 తేదీన ఓల్డ్ అసెంబ్లీ భవనంలో పంపింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలి. మొత్తం అంచనా వ్యయం (ఇవి): రూ.4,04,750/- బిడ్ డౌన్‌లోడ్ 08-07-2023, మ.గం.2-30 నుంచి ప్రారంభమవుతుంది. డౌన్‌లోడ్ ప్రక్రియ 20-07-2023, మ.గం.2-00కు ముగుస్తుంది. బిడ్ ప్రారంభం తేది:20-07-2023, మ.గం.2-30 నుంచి. బిడ్లను ఆహ్వానించే అధికారి పేరు & చిరునామా: ఇంజర్ డి.ఎ.రవీంద్ర మోహన్, బి.ఇ. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్&బి), ఇన్‌ఛార్జి, అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, ఎర్రమంజిల్, హైదరాబాద్. ఇ-మెయిల్: ee_abd@yahoo.com ఫోన్ నెం.040-29700814/సెల్ నెంబర్: 94408 18113. పూర్తి వివరాల కోసం దయచేసి ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్: https://www.tender.telangana.gov.in వద్ద సంప్రదించగలరు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్&బి)
అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.

DIPR R.O.No.953-DP/CL/ADVT/1/2023-24, Dt.07-07-2023

hmda
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
4వ అంతస్తు, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్.

బహిరంగ ప్రకటన

ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ — నెం.061088/ఎంఐడి/ఎల్‌టి/యు6/హెచ్ఎండిఎ/2023

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా మెసర్స్ ఏస్ హెూమ్స్ వారు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మనోహరాబాద్ మండలం, మనోహరాబాద్ గ్రామంలోని సర్వే నెం.112/పి, 116/పి,118/పి,119/పి,120/పి,121/పి, 122/పి, 190/పి,191/పి&192/పి యొక్క మొత్తం విస్తీర్ణం 14516.22చ.మీ.కు సంబంధించి ఫైల్ నెం.054478/ఎంఐడి/ఎల్‌టి/యు6/హెచ్ఎండిఎ/2022 ప్రకారం ఇంతకుముందు ఆమోదితమైన డ్రాఫ్ట్ లేఅవుట్‌లో చేర్పులు/మార్పులకు సంబంధించి దరఖాస్తు చేసి ఉన్నారు. కాబట్టి ప్లాట్ల యొక్క యజమానులు/కొనుగోలుదారులు/అగ్రీమెంట్ హెూల్డర్లు ఎవరైనా మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మనోహరాబాద్ మండలం, మనోహరాబాద్ గ్రామంలోని సర్వే నెం.112/పి, 116/పి,118/పి,119/పి,120/పి,121/పి, 122/పి, 190/పి,191/పి&192/పి యొక్క మొత్తం విస్తీర్ణం 14516.22చ.మీ.కు సంబంధించి ఇంతకుముందు ఆమోదితమైన డ్రాఫ్ట్ లేఅవుట్‌లో చేర్పులు/మార్పులకు సంబంధించి ఏమైనా ఆక్షేపణలు/సూచనలు ఉన్నట్లయితే దయచేసి ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుంచి 15రోజుల్లోపు లిఖితపూర్వకంగా దిగువ సంతకందారును సంప్రదించాలి. 1) డ్రాఫ్ట్ లేఅవుట్ ఫైల్ నెం.054478/2022 ప్రకారం ఇంతకుముందు జారీ చేసిన ప్లాట్ సైజులు మార్పు చేయడం జరిగింది. 2) సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏరియా మరియు ఓపెన్ స్థలం పార్క్ ఏరియా మరియు అర్గనైజ్ ఖాళీ స్థలం (ప్రాంతంకు సంబంధించి. 3) ప్లాట్ నెం.136, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఓపెన్ స్థలం. ఒకవేళ రివైజ్ డ్రాఫ్ట్ లేఅవుట్ అనుమతులకు సంబంధించి ఎలాంటి ఆక్షేపణలు/ సూచనలు పైన పేర్కొన్న నిర్దిష్ట గడువులోపు మాకు అందకపోయినట్లయితే మా యొక్క కార్యాలయం వద్ద ఉన్న మెటీరియల్ పేపర్ల ఆధారంగా సర్వే నెం. 112/పి, 116/పి,118/పి,119/పి,120/పి,121/పి, 122/పి, 190/పి,191/పి&192/పి యొక్క మొత్తం విస్తీర్ణం 14516.22చ.మీ.కు సంబంధించి ఫైల్ నెం.054178/ఎంఐడి/ఎల్‌టి/యు6/హెచ్ఎండిఎ/2022 ప్రకారం ఇంతకుముందు ఆమోదితమైన డ్రాఫ్ట్ లేఅవుట్‌లో చేర్పులు/మార్పులకు సంబంధించి దరఖాస్తుని అభ్యర్థనను పరిగణించబడునని తెలియజేయనైనది.

సం/-
మెట్రోపాలిటన్ కమిషనర్ కొరకు

DIPR R.O.No.4071-PP/CL/ADVT/1/2022-23, Dt: 07-07-2023

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank
బ్రాంచ్ చిరునామా: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే,

దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నెంబరు	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేదీ	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	వేముల సురేష్/ వేముల శ్రావణి LBHYD00004944121	గాజులరామారం గ్రామం, జిహెచ్ఎంసి సర్కిల్ పరిధి, కుత్బుల్లాపూర్ మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్దగల సర్వే నెం.219 లోని ప్లాట్ నెం.లు 1059& 1063 పై నిర్మించిన (594.34చ.గ.లకుగాను) 38.0 చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోసహా (ఉమ్మడి ఏరియాతోకలిపి) 960 చ.అ.ల నిర్మితమైన ఏరియాతో "సహజ పెరల్" యొక్క (పిటిఐఎన్ నెం.1152002602), ఇంటి నెం.20-1059&1061/301, (మూడవ అంతస్తులోని) నివాసిత ఫ్లాట్ నెం.301 మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఫ్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం:రోడ్డు, దక్షిణం: రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెం.లు1058& 1064, పడమర: ఫ్లాట్ నెం.లు1060& 1062, ఫ్లాట్ కొరకు సరిహద్దులు:ఉత్తరం: కారిడార్ & ఫ్లాట్ నెం.302, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై / లాంఛనప్రాయ స్వాధీనతా తేది:04.07.2023	07.02.2023 Rs 21,61,686.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది: జులై 7, 2023
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

homefirst
We'll take you home

హెూమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2) ప్రకారం)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత దిగువ పేర్కొన్న షెడ్యూల్ ఆస్తిని తనఖాపెట్టి రుణ సదుపాయాన్ని పొందారు మరియు మీరు అనగా దిగువ పేర్కొన్న రుణ అకౌంట్‌కు సంబంధించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత హామీదారుడుగా నిలిచారు. సదరు రుణానికి సంబంధించి బకాయిలను తిరిగి చెల్లించకపోవడం కారణంగా మీ యొక్క ఖాతాను నాన్ పెర్ఫామింగ్ అసెట్ (ఎన్‌పిఎ)గా **04-07-2023** తేదీన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002(సర్ఫేసి యాక్ట్)లోని నిబంధనల ప్రకారం వర్గీకరించడం జరిగింది. మేము అనగా హెూమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13(2)తో పాటు చదవదగిన సెక్షన్ 13(13) ప్రకారం తమరు ఇచ్చిన చిరునామాకు డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. బకాయిలను తిరిగి చెల్లించకపోవడం కారణంగా **04-07-2023** తేదీన నోటీసులు పంపించడం జరిగింది. సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13(2)లోని మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్3(1) లోని నిబంధనలకు అనుగుణంగా ప్రస్తుత నోటీసును జారీ చేయుచున్నాం.

క్ర. సం.	అకౌంట్ పేరు మరియు చిరునామా, రుణగ్రహీత(లు) & హామీదారుడు(లు)	ఎన్‌ఫోర్స్ చేయాల్సిన సెక్యూరిటీ	డిమాండ్ నోటీసు పంపిన తేదీ నాటికి బకాయి ఉన్న మొత్తం, భవిష్య వడ్డీ మరియు ఇతర వ్యయాలు (రూ.) కలుపుకొని
1.	నాగేశ్వరరావు మద్దెల, మద్దెల ప్రసన్న లక్ష్మి	ఫ్లాట్ నెం.3, మున్సిపల్ నెం.24-75/4 (పిటిఐ నెం.1170603095), " సుకృత అపార్ట్‌మెంట్స్"ప్రిమిసెస్ నెం.24-75/2, ప్లాట్ నెం.35, సర్వే నెం.41/2/1&2, 41/3, 41/4, ఆనంద్ బాగ్, జిహెచ్ఎంసి లిమిట్స్, మల్కాజ్‌గిరి సర్కిల్ మరియు మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం, పిన్‌కోడ్:500047.	7,23,252
2.	పి.మహేశ్వరి, రమేష్ పి, దీక్షిత పి	ప్లాట్ నెం.85,సర్వే నెం.60/పార్ట్, రామేశ్వరం బండ గ్రామం, పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-502300.	27,90,669
3.	ఎస్ఎం అఫ్‌సలీ మిర్జా, ఎస్ఎం ఇర్ఫాన్ అలీ మిర్జా	ఫ్లాట్ నెం.301, మూడో అంతస్తు, ఏఆర్ రెసిడెన్సీ, యుడిఎస్ ఆఫ్ 24చ,.గ. మొత్తం విస్తీర్ణం 600చ.గ. మున్సిపల్ నెం.18-8-254/33/16, 17 నుంచి 18/1, ప్లాట్ నెంబర్లు 16,17&18 మరియు 18-8-254/33/20,చ రియాసత్ నగర్, రక్షాపురం, కాంచన్‌బాగ్, హైదరాబాద్, తెలంగాణ-500058.	19,05,027
4	శెట్టి దేవదానం, శెట్టి రవి తేజ	ఇంటి నెం.4-15, ఓ.పెం/906, పర్వతపూర్ గ్రామం, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్, మేడిపల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500039.	18,49,174
5.	జెల్లా సత్యనారాయణ, ఎల్లబిల్లి నాగరత్నం	ఫ్లాట్ నెం.303-సి, మూడో అంతస్తు "ఎమ్మార్ హెూమ్స్ బ్లాక్-3", ప్లాట్ నెం.236, సర్వే నెంబర్లు 351&354/1, మారుతీ నగర్, జిహెచ్ఎంసి పరిధి, మల్కాజ్‌గిరి సర్కిల్& మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500062.	36,76,797
6.	ప్రవీణ్ జైన్, వర్ష జైన్	ఇంటి నెం.8-2-381/1, శివాజీనగర్, కుమ్మరిగూడ, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003.	19,76,105
7	రంగ మహేష్ గౌడ్, రాజేష్ రంగా	ఇంటి నెం.2-3-33/1, సర్వే నెం.690/1, శాంతి నగర్, ఉప్పల్ కలాన్ గ్రామం, ఉప్పల్ మండలం, జిహెచ్ఎంసి, ఉప్పల్ సర్కిల్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500039.	26,65,291
8	వల్లభాపురం శ్రీనివాస రావు, వల్లభాపురపు రాధారాణి	ఫ్లాట్ నెం.102, ధ్రువా రెసిడెన్సీ-2, ప్లాట్ నెంబర్లు 70/పార్ట్, 71/పార్ట్ మరియు 72, సర్వే నెం.39/2, హైదర్‌షాకోట్ గ్రామం మరియు జిపి, గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, హైదరాబాద్, తెలంగాణ-500075.	28,92,571
9.	మల్యాల సంపత్, మల్యాల సంధ్య	ఫ్లాట్ నెం.103, మొదటి అంతస్తు, ఇంటి నెం.8-5/103, "విఎస్ఆర్ రెసిడెన్సీ", ప్లాట్ నె ం.88, సర్వే నెం.134పి,54పి, 155పి, 156, 157పి, 158పి, 159పి, 223పి, బహదూర్‌పల్లి గ్రామం, దుండిగల్ మున్సిపాలిటీ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500043.	12,85,654

ఇందుమూలంగా తమరికి హెూమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న మొత్తాన్ని వడ్డీ మరియు కాస్ట్‌తో కలుపుకొని ప్రకటన తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరడమైనది, ఒకవేళ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే పైన పేర్కొన్న చట్టంలోని నిబంధనల ప్రకారం హెూమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ ద్వారా అవసరమైన చర్యలు తీసుకోబడును. బకాయిలు తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే పైన పేర్కొన్న చట్టంలోని నిబంధనల ప్రకారం రుణగ్రహీతలు, తనఖాపెట్టినవారు మరియు హామీదారులు యొక్క సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకోబడును.హెూమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ వారికి పైన పేర్కొన్న చట్టంలోని నిబంధనల ప్రకారం (1) సదరు సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇతరులకు లీజుకు ఇవ్వడం, అసైన్‌మెంట్ ఆఫ్ సేల్ ద్వారా లీజుకు ఇవ్వడం (2) సెక్యూర్డ్ ఆస్తుల యొక్క నిర్వహణ బాధ్యతలు చేపట్టడం, లీజు ద్వారా ఇతరులకు బదిలీ చేయడం, అసైన్‌మెంట్ లేక సేల్ మరియు సెక్యూర్డ్ ఆస్తులను రియలైజ్ చేయడం మరియు ఇతర మార్గాల ద్వారా బదిలీ చేసే అధికారాలు సెక్షన్ 13(13) ప్రకారం హెూమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ వారికి ఉంటుందని తెలియజేయనైనది. ఇందుమూలంగా తమరికి హెచ్చరించడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను ఇతరులకు బదిలీ చేయడం, విక్రయించడం, లీజుకు ఇవ్వడం మరియు ఇతర మార్గాల ద్వారా(సాధారణ ఇతర మార్గాల ద్వారా వాణిజ్య నిర్వహణలో భాగంగా) ఇతర కార్యకలాపాలకు పాల్పడటం పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి హైపోథికేషన్/తనఖాపెట్టిన ఆస్తులకు సంబంధించి ఎలాంటి చర్యలు చేపట్టినా హెూమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ ద్వారా నిషేధమైనది. సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించాలని భావించినా కచ్చితంగా హెూమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ నుంచి లిఖితపూర్వక అనుమతి పొందాల్సి ఉంటుంది.

ప్రదేశం:హైదరాబాద్
తేది:08-07-2023

సం/- అధీకృత అధికారి
హెూమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

24న సూర్యాపేటకు కేసీఆర్

- సమీకృత కలెక్టరేట్, మార్కెట్, మెడికల్ కాలేజ్,ఎస్పీ కార్యాలయాల ప్రారంభం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఈ నెల 24న సూర్యాపేటలో పర్యటించనున్నారు. జిల్లా కేంద్రంలో నిర్మించిన సమీకృత కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, మెడికల్ కాలేజీ, సమీకృత మార్కెట్‌ను ఆయన ప్రారంభిస్తారు. తదనంతరం నిర్వహించే బహిరంగ సభలో ఆయన మాట్లాడుతారు. ఈ మేరకు సీఎంఓ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

సమానత్వానికి యూనిఫాం సివిల్ కోడ్ అవసరం లేదు

- లా కమిషన్ మాజీ సభ్యులు కీర్తి సింగ్



నవ తెలంగాణ - హైదరాబాద్ బ్యూరో

సమానత్వానికి ఏకరూప సివిల్‌కోడ్ అవసరంలేదని సుప్రీంకోర్టు న్యాయవాది, లా కమిషన్ మాజీ సభ్యులు కీర్తి సింగ్ అన్నారు. ఐలు సంఘం హైదరాబాద్,రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్‌బి నగర్‌లోని మహాత్మాగాంధీ లా కళాశాలలో మహిళా చట్టాలు, జెండర్ జస్టిస్‌పై కీర్తిసింగ్ ఉపన్యాసం చేశారు. మహిళల హక్కుల రక్షణ కోసం చట్టాలున్నా, వాటి రక్షణ కోసం మహిళా సంఘాలు ఉద్యమాలు చేస్తున్నా..ఇప్పటికీ మహిళలపై దాడులు జరుగుతున్నాయని చెప్పారు. చట్టాలపై మహిళలకు అవగహన కల్పించడం అత్యవసరమన్నారు. రాజ్యాంగంలో చెప్పినట్లుగా సమానత్వం కోసం ఎస్సి, ఎస్టిలకు ప్రత్యేక అధికారాలు కల్పించాల్సి ఉందని తెలిపారు. ఆర్టికల్ 21లో మహిళల గోప్యత గురించి స్పష్టంగా ఉందన్నారు. జీవ సంబంధాల్లో వస్తున్న మార్పులను గుర్తించాలి కానీ గుడ్డిగా వాటిని వ్యతిరేకించడం మంచిది కాదని చెప్పారు. వరకట్నం, అణిచివేత, మహిళల పట్ల చిన్నచూపు వంటి దుశ్చర్యలు ఏమాత్రం ఆమోదయోగ్యంకాదని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐలు నాయకులు కె. పార్థసారథి, గోవర్ధన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, అడ్వకేట్లు, ఐలు ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆశావర్కర్లకు తెలంగాణలోనే అత్యధిక వేతనం

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- 1560 మంది ఆశావర్కర్లకు నియామక పత్రాలు అందజేత



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

దేశంలో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణలోనే ఆశా వర్కర్లకు ఎక్కువ వేతనాలు ఉన్నాయని వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కొత్తగా ఎంపికైన 1560 మంది ఆశావర్కర్లకు శుక్రవారం రంగారెడ్డి జిల్లా కొండాపూర్ డివిజన్ పరిధిలోని శిల్పకళా వేదికలో మంత్రులు మహ్మద్ అలీ, మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి హరీశ్‌రావు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆశావర్కర్ల మొబైల్ బిల్లులను ప్రభుత్వమే భరిస్తున్నదని అన్నారు. బస్తీ దవాఖానలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ఒకప్పుడు ఏ రోగం వచ్చినా గాంధీ, ఉస్మానియా దవాఖానలకు వెళ్లేవాళ్లమని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. సీఎం కేసీఆర్ హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశారని వెల్లడించారు. దీంతో ఉస్మానియా, గాంధీ ఆస్పత్రుల్లో ఓపీ శాతం తగ్గిందని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మూడు ఎంసీహెచ్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. టీ-డయాగ్నస్టిక్స్‌లో ఉచితంగా 134 పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. ఎంపికైన ఆశావర్కర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మాట్లాడుతూ.. తెలంగాణలోని ఆరోగ్య సేవలు దేశానికే ఆదర్శమన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 26 బస్తీ దవాఖానలు ఉన్నాయని, వీటిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.


సర్వర్ అప్‌గ్రేడ్ చెయ్యరు.. సమస్య పట్టించుకోరు..!

- సామర్థ్యానికి మించి లోడ్
- ఆర్టీఏలో వారం రోజులుగా ఇబ్బందులు
- సాంకేతిక సమస్యలతో నిలిచిపోతున్న వాహన రిజిస్ట్రేషన్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

అంతర్జాతీయంగా సాంకేతిక రంగం కొత్త పుంతలు తొక్కుతున్నా.. కంపెనీలు ఎప్పటికప్పుడూ అప్లికేషన్లు, సాఫ్ట్‌వేర్‌ల అప్‌డేట్ చేస్తున్నా.. ఆర్టీఏలో మాత్రం సర్వర్ సమస్య పరిష్కారం కావడం లేదు. గడిచిన పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రంలోనూ సాంకేతికపరంగా ఎంతో అభివృద్ధి చెందింది. ప్రయివేట్ రంగంతో పాటు ప్రభుత్వ రంగంలోనూ ఆన్‌లైన్ విధానంలో సేవలు అందుతున్నాయి. అయితే ప్రజలకు సేవలను మరింత సులభతరం చేసేందుకు ఎప్పటికప్పుడూ సాఫ్ట్‌వేర్‌లో చేపట్టాల్సిన మార్పులు చేయకపోతే ఇబ్బందులు తప్పవు. ఈ విషయంలో రాష్ట్రంలో రవాణాశాఖ ముందు వరుసలో ఉంది. ఒకవైపు మిగతా ప్రభుత్వ ఆఫీసులతో పోల్చుకుంటే ప్రజలకు ఆన్‌లైన్ విధానంలో సులువుగా, పారదర్శకంగా, నగదు రహిత సేవలు అందిస్తోంది. ఏటా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయమూ సమకూర్చుతోంది. అలాంటి రవాణాశాఖలో పదేండ్ల కింద ఏర్పాటు చేసిన సర్వర్‌లతో ఇప్పుడు సమస్యలు వస్తున్నాయి. సడెన్‌గా సర్వర్ డౌన్ వంటివి జరుగుతున్నాయి. వారం రోజులుగా ఇవే సమస్యలు తలెత్తున్నాయని ఆర్టీఏ వర్గాలు చెబుతున్నాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. అయినా ఉన్నతాధికారులు దీనిపై దృష్టిసారించడం లేదు. రవాణాశాఖ అందించే వివిధ రకాల పౌరసేవలను పారదర్శకంగా అందజేసేందుకు 2009లో త్రీ టైర్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. అప్పటి వరకు ఉన్న టూటైర్ సాంకేతిక వ్యవస్థ స్థానంలో మరింత అభివృద్ధి చేసిన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. దాదాపు 13 ఏండ్ల కిందట ఏర్పాటు చేసిన సర్వర్లను ఇప్పటికీ రవాణాశాఖ ఉపయోగిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా రోజువారీగా సుమారు 12వేలకుపైగా లావాదేవీలు జరుగుతుంటాయి. నిత్యం జరిగే లావాదేవీలను సర్వర్‌లో స్టోరేజ్ చేస్తుంటారు. వాస్తవానికి ప్రతి అయిదేండ్లకు ఒకసారి సర్వర్ అప్‌గ్రేడ్ లేదా అవసరానికి అనుగుణంగా కొత్తవి ఏర్పాటు చేసుకోవాలి. కానీ అలా జరగడం లేదు. దానికితోడు 18 రకాల సేవలను పూర్తిగా ఆన్‌లైన్‌లో అందిస్తోంది. ఈ లెక్కన సర్వర్ సామర్థ్యానికి మించి లోడ్ వేస్తున్నారు. సర్వర్‌పై ఒత్తిడి పెరగడంతో వారం రోజులుగా రవాణాశాఖ వాడుతున్న సీఎఫ్‌ఎస్టీ లాన్ సపోర్ట్ చేయడం లేదు. పని ఆగిపోవడం లేదా ఆలస్యం వంటివి జరుగుతున్నాయి. ఫొటోలు ఎస్కేప్ అవుతున్నాయి. అంతేగాక సెకండ్ వెహికల్ వివరాలు కనిపించడం లేదు. వాహనదారుడి పనులు ఆపేయాల్సిన పరిస్థితి వస్తోంది. చాలాసార్లు వాహనాదారులకు నచ్చజెప్పలేక సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.6వేల కోట్లపైచిలుకు ఆదాయాన్ని రవాణాశాఖ ప్రభుత్వానికి సమకూర్చినప్పటికీ.. డిపార్టుమెంట్ అవసరాల కోసం ఆ స్థాయిలో ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదని తెలుస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం, రవాణాశాఖ ఉన్నతాధికారులు సర్వర్ల సామర్థ్యం పెంచి ఆర్టీఏ సేవలకు అంతరాయం కలగకుండా చూడాలని వినియోగదారులు కోరుతున్నారు.

టెట్‌కు పచ్చజెండా



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని బీఎడ్, డీఎడ్ అభ్యర్థులకు ప్రభుత్వం తీపికబురు అందించింది. మరోసారి ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)ను నిర్వహించాలని విద్యాశాఖ మంత్రివర్గ ఉపసంఘం కీలక నిర్ణయం తీసుకుంది. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు టి హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, సత్యవతి రాథోడ్, ఎ ఇంద్రకరణ్‌రెడ్డి, జి జగదీశ్‌రెడ్డితోపాటు విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలతోపాటు టెట్ నిర్వహణ, మన ఊరు-మనబడి పురోగతిపై చర్చించినట్టు తెలిసింది. అయితే మంత్రి కేటీఆర్ గైర్హాజరు కావడం, ఇతర మంత్రులు వేరే పనుల వల్ల తొందరగా వెళ్లిపోవడంతో మరోసారి భేటీ కావాలని నిర్ణయించింది. మరోసారి టెట్ నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. అయితే రాష్ట్రంలో చివరిసారిగా గతేడాది జూన్ 12న టెట్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. తెలంగాణ వచ్చాక మూడుసార్లు టెట్‌ను నిర్వహించింది. తొలిసారి 2016, మే 22న, రెండోసారి 2017, జులై 23న, మూడోసారి గతేడాది జూన్ 12న టెట్ రాతపరీక్షలు జరిగాయి. చివరిసారి నిర్వహించిన టెట్ పేపర్-1కు 3,51,476 మంది దరఖాస్తు చేయగా 3,18,444 మంది పరీక్ష రాశారు. వారిలో 1,04,078 (32.68 శాతం) మంది అభ్యర్థులు అర్హత సాధించారు. పేపర్-2కు 2,77,893 మంది దరఖాస్తు చేస్తే, 2,50,897 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 1,24,535 (49.64 శాతం) మంది అభ్యర్థులు ఉత్తీర్ణత పొందారు. 2017, జులై 23న టెట్ పేపర్-1కు 98,848 మంది హాజరుకాగా, 56,708 (57.37 శాతం) మంది అర్హత సాధించారు. పేపర్-2కు 2,30,932 మంది పరీక్ష రాస్తే 45,045 (19.51 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు.

టెట్ నోటిఫికేషన్ విడుదలకు కసరత్తు

రాష్ట్రంలో మరోసారి టెట్‌ను నిర్వహించాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించడంతో ఆ దిశగా విద్యాశాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. త్వరలోనే టెట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెలాఖరులోగా లేదా వచ్చేనెల మొదటివారంలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశమున్నట్టు తెలిసింది. నోటిఫికేషన్ విడుదలయ్యాక అభ్యర్థుల సన్నద్ధత కోసం కనీసం 45 రోజుల సమయం ఉండాలి. అంటే సెప్టెంబర్‌లో టెట్ రాతపరీక్షలను నిర్వహించే దిశగా షెడ్యూల్‌ను రూపొందించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. అయితే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేయాలంటే తప్పనిసరిగా బీఎడ్, డీఎడ్ ఉత్తీర్ణతతోపాటు టెట్ పాస్ కావాలన్న నిబంధన ఉన్నది. ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్టీ)లో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీని కల్పిస్తున్నారు. అంటే టీఆర్టీ రాతపరీక్షకు 80 శాతం మార్కులు, టెట్‌లో సాధించిన మార్కులకు 20 శాతం వెయిటేజీ ఇచ్చి రెండింటిలో మెరిట్ ఆధారంగా ఉపాధ్యాయ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అందుకే టెట్‌కు ప్రాధాన్యత నెలకొంది. 2011 నుంచి టెట్ అర్హత సంపాదిస్తే జీవితకాలం ఉంటుందని జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్‌సీటీఈ) నిర్ణయించిన విషయం తెలిసిందే. అందుకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను గతంలోనే విడుదల చేసింది. ఎస్జీటీ పోస్టులకు బీఎడ్ అభ్యర్థులూ అర్హులేనని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ఎప్పుడు?

రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ కోసం అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 22 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్టు తెలుస్తున్నది. అయితే వాటి భర్తీ కోసం ఆర్థిక శాఖ ఇంత వరకు అనుమతి ఇవ్వకపోవడం గమనార్హం. దీంతో ఉపాధ్యాయ పోస్టుల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు తీవ్ర నిరాశలో ఉన్నారు. రాష్ట్రంలో 1.50 లక్షల మంది డీఎడ్, 4.5 లక్షల మంది బీఎడ్ పూర్తి చేసిన అభ్యర్థులున్నారు. రాష్ట్రంలో 2017లో 8,792 పోస్టుల భర్తీ కోసం ఉపాధ్యా నియామక పరీక్ష (టీఆర్టీ) నోటిఫికేషన్ విడుదలైంది. ఆ తర్వాత నోటిఫికేషన్ విడుదల కాలేదు. టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలన్న నిర్ణయం మంచిదే కానీ టీఆర్టీ నోటిఫికేషన్ సంగతేంటని పలువురు అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల కోడ్ నిర్వహణ లోపు ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చి నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని తెలంగాణ డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం రావుల రామ్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

కార్మికుల వేతనాలు తక్షణం సవరించాలి

- కనీస వేతనం రూ.26వేలు చేయాలి
- కమిటీల పేరుతో కాలయాపన
- ఈనెల 17న కలెక్టరేట్ల ముట్టడి: సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
- పటాన్‌చెరు పారిశ్రామికవాడలోకి జీపుజాత



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న కార్మికుల కనీస వేతనాలను వెంటనే సవరించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, ఉపాధ్యక్షులు భూపాల్, మల్లికార్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాలు సవరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 4 నుంచి చేపట్టిన రాష్ట్ర వ్యాప్త జీపుజాత శుక్రవారం సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలోకి ప్రవేశించింది. రుద్రారం, పాశమైలారం, పటాన్‌చెరు పారిశ్రామిక వాడల్లో కార్మికుల సమావేశాలు, సభలు నిర్వహించి చైతన్యపరిచారు. పటాన్‌చెరులో చుక్క రాములు, రుద్రారం ఎమ్మెస్‌ఎన్‌లో భూపాల్, పాశమైలారంలోని కిర్బీ పరిశ్రమ వద్ద మల్లికార్జున్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు.

రాష్ట్రంలో 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో పనిచేస్తున్న కార్మికులకు 15 ఏండ్లుగా కనీస వేతనాలు సవరించలేదన్నారు. ప్రయివేటు రంగంలో సుమారు కోటి మందికి పైగా ఉన్న కార్మికుల జీతభత్యాలు పెంచకపోవడం వల్ల కోట్లాది రూపాయలు నష్టపోయారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఐదేండ్లకొకసారి చట్టబద్ధంగా ప్రభుత్వం వేతనాలు సవరించాలని ఉన్నప్పటికీ అమలు కావడం లేదన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా టీఆర్‌ఎస్ ప్రభుత్వం వేతనాలు సవరించలేదన్నారు. కనీస వేతనాల పెంపు కోసం, కార్మిక చట్టాల అమలు కోసం పదేండ్లుగా వివిధ రూపాల్లో విజ్ఞప్తి చేస్తునప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పారిశ్రామిక ప్రాంతాల్లో పెద్దఎత్తున కార్మికుల్ని కలిసి వారి సాధక బాధకాలను తెలుసుకొనేందుకు సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 4 నుంచి జీపు జాత ప్రారంభమైందని చెప్పారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో కార్మికుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నదని.. ప్రతి పరిశ్రమలో కాంట్రాక్టు కార్మికులు నూటికి 90శాతం పైగా ఉంటున్నారని తెలిపారు. ఇందులో ఎక్కువ భాగం వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన కార్మికులే పనిచేస్తున్నారని చెప్పారు. మహిళా కార్మికులు కూడా గణనీయంగా ఉన్నారని.. పాశమైలారం, పటాన్‌చెరు ప్రాంతంలో ఉన్న అనేక ఫార్మా, ఇంజినీరింగ్ పరిశ్రమల్లో వందలాది మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారన్నారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, సెలవులు, బోనస్, గ్రాట్యూటీ ఇతర సౌకర్యాలు, చట్టబద్ధ హక్కులు సరిగ్గా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

రోజుకు 12 గంటలు పని చేయించుకుంటున్నా ఓవర్ టైం వేతనాలు చెల్లించడం లేదన్నారు. అనేక భారీ పరిశ్రమల్లో కాంట్రాక్టు, క్యాజువల్, ట్రైనీలు, లాంగ్‌టర్మ్, ఫిక్స్, టర్మ్ నేమ్ మ్యాప్స్ లాంటి అప్రెంటిస్ స్కీముల ద్వారా నియమించడిన కార్మికులు.. ఉత్పత్తిలో శాశ్వత కార్మికులతో సమానంగా పనిచేస్తున్నా సమాన వేతనం, సౌకర్యాలు కల్పించకుండా వారి శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జూన్ 2021లో ఐదు రంగాల్లో కనీస వేతనం రూ.18వేలుగా నిర్ణయించి ఉన్నతాధికారులు ఇచ్చిన ఫైనల్ నోటిఫికేషన్ కూడా యజమానుల ఒత్తిడికి లొంగి గెజిట్ చేయకుండా ముఖ్యమంత్రి కార్యాలయం అడ్డుకుంటున్నదని విమర్శించారు.

తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు మూడుసార్లు కనీస వేతన సలహామండలిని ఏర్పాటు చేసిందని.. మండల సిఫారసులను అమలు చేయకుండా తొక్కి పెట్టిందని ఆరోపించారు. కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందన్నారు. ఈనెల 17 వరకు జీపు జాత కొనసాగుతుందని, ఈలోపు ప్రభుత్వం స్పందించి కనీస వేతనాలను సవరించాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పాండు రంగారెడ్డి, సురేష్, నరేష్, శాంత కుమార్, జయకుమార్, చంద్ర కిరణ్‌సింగ్, మల్లేష్, శ్యామ్, వివిధ పరిశ్రమల కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కుల వివక్ష పాటించిన దుండగులను శిక్షించాలి : కేవీపీఎస్

వతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కుల వివక్షను పాటించిన దుండగులను చట్టపరంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాటసంఘం (కేవీపీఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్‌వెస్లీ, టి స్కైలాబ్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల్ తిమ్మాపూర్ గ్రామంలో దళితులకు సెలూన్ షాపులో క్షవరం చెయ్యమంటూ, చెట్టు కింద మాత్రమే చేస్తామంటూ కులవివక్ష పాటించటం అత్యంత హేయమని తెలిపారు. దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమాన పరుస్తున్న తిమ్మాపూర్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మరి కొంతమంది పెద్దలు దశాబ్ది దినోత్సవాల సమయంలో చెరువు పండుగ భోజనాలు ఏర్పాటు చేసినప్పుడు అన్ని కులాలు చెందిన వారికి సమానంగా భోజనం పెట్టాలి కానీ, దళితులు మీరు వడ్డిస్తారా అంటూ అవమానపరిచారని తెలిపారు. గ్రామానికి చెందిన కొంతమంది పెద్దలు ఆదేశంతోనే సెలూన్ షాప్‌లో మాదిగలకు క్షవరం చెయ్యమంటూ అగౌరవ పర్చారని పేర్కొన్నారు.

అవమానం భరించలేక దళితులు స్థానిక తహశీల్దార్, ఎస్ఐలకు ఫిర్యాదు చేశారని తెలిపారు. 24 గంటలైనా ఎలాంటి చర్య తీసుకోకపోవడంతో తహశీల్దార్ ఆఫీసు వద్ద దళితులు ధర్నా నిర్వహించారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గంలోనే వివక్షత ఈ రకంగా ఉంటే రాష్ట్రంలో పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇలాంటి వివక్షత రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను డిమాండ్ చేశారు తక్షణమే ఈ చర్యలకు కారకులైన ప్రతీ ఒక్కరి పై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఆదాయ పన్నుల శాఖలో రీఫండ్ కుంభకోణం

- వేలాదిగా తప్పుడు క్లెయిములు
- ట్యాక్స్‌పేయర్స్‌తోపాటు ట్యాక్స్ ప్రాక్టీషనర్స్‌పైనా విచారణ
- సవరించిన రిటర్న్స్ దాఖలుకు డిసెంబర్ గడువు : విలేకరుల సమావేశంలో ఐటీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ మిథాలి మధుస్మిత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల్లోని వేలాది మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులతోపాటు ఇతర రాష్ట్రాల్లో పనిచేసే ఐటీ ఉద్యోగులు సైతం తప్పుడు పత్రాలు చూపి అర్హతలేని క్లెయిమ్‌ల ద్వారా ఆదాయ పన్ను రీఫండ్ పొందారనిఐటీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ మిథాలి మధుస్మిత తెలిపారు. హైదరాబాద్‌లో మాసబ్‌ట్యాంక్‌లోని ఆదాయ పన్ను శాఖ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలు అంశాలను ఆమె వెల్లడించారు. ఆదాయ పన్ను చెల్లింపుదారుల లావాదేవీలు సులభంగా జరిగేలా, స్వచ్ఛందంగా పన్నులు చెల్లించేలా ఐటీ రిటర్న్స్ ఫారాలను సరళంగా తయారు చేశామని తెలిపారు. చెల్లింపుదారులపై నమ్మకంతో ఫారాలను ఆన్‌లైన్‌లో సులభంగా సమర్పించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. రిటర్న్స్ సమర్పించే సమయంలో క్లెయిమ్‌ల తగ్గింపులు, మినహాయింపులకు సంబంధించి ఎలాంటి రుజువులుగానీ, పత్రాలనుగానీ ఆన్‌లైన్‌లో సమర్పించాల్సిన అవసరంలేదన్నారు. అయినా సంబంధిత రిటర్న్స్‌ను త్వరితగతిన ప్రాసెస్ చేయడంతోపాటు వారికి రావాల్సిన రీఫండ్‌ను వెంటనే ఆయా బ్యాంకు ఖాతాలకు జమచేస్తున్నామని తెలిపారు.

ఆదాయపన్నుల శాఖ కల్పించిన వెసులుబాటును ఆసరా చేసుకున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని వేతన జీవులు భారీ స్థాయిలో రీఫండ్లు, మినహాయింపులు కోరుతూ తప్పుడు ఐటీ రిటర్న్స్ దాఖలు చేసినట్టు గుర్తించామని తెలిపారు. అర్హతలేని క్లెయిమ్‌ల ద్వారా అనేక మంది పన్ను రీఫండ్, మినహాయింపులు పొందినట్టు ఇప్పటికే గుర్తించామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల్లోని ఉద్యోగులు, ప్రయివేటు సంస్థల ఉద్యోగుల, ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్న ఐటీ ఉద్యోగులు ఈ తరహా తప్పుడు రీఫండ్లు పొందినట్టు విచారణలో గుర్తించామని వివరించారు.

తెలుగు రాష్ట్రాల్లో మూడేండ్లుగా అనేక మంది తప్పుడు క్లెయిమ్‌లతో ఐటీ రిటర్న్స్ దాఖలు చేసినట్టు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా గుర్తించామని మధుస్మిత తెలిపారు. 34శాతం రిటర్న్స్ 2022-23లో తప్పుడు రీఫండ్లతో కూడిన రిటర్న్స్ 84శాతానికి పెరిగాయని, అనుమానం వ్యక్తంచేసిన ఐటీ అధికారులు విచారణ చేయడంతో ఈ అంశం బయటికొచ్చిందని తెలిపారు. తప్పుడు రీఫండ్ కోరిన ఉద్యోగులకు సవరించిన ఐటీ రిటర్న్స్ దాఖలు చేసేందుకు గడువు ఇచ్చినట్టు తెలిపారు. డిసెంబర్ వరకు సవరించిన రిటర్న్స్ దాఖలు చేయడానికి అవకాశముందన్నారు. తర్వాత 50శాతం పెనాల్టీతో కూడిన రిటర్న్స్‌ను దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు.

ఈ కుంభకోణంపై ఆదాయ పన్నుల శాఖ దర్యాప్తును ముమ్మరం చేసిందన్నారు. ట్యాక్స్ ప్రాక్టీషనర్స్‌తోపాటు, టాక్స్ పేయర్స్‌పై కూడా విచారణ జరుగుతున్నదని పేర్కొన్నారు. తప్పుడు రీఫండ్లు పొందినవారు వేలాది మంది ఉన్నారని, తప్పులు తెలుసుకుని తిరిగి నగదు చెల్లిస్తున్నావారూ అధికంగానే ఉన్నారని తెలిపారు. ఈ వ్యవహారంలో సలహాదారులు, దళారులపై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఆదాయ పన్ను చట్టం 1961 ప్రకారం ఆదాయ వివరాలను తప్పుగా సమర్పించినా, అర్హతలేని మినహాయింపులు, తగ్గింపులు కోరినా తర్వాత పరిణామాలు కఠినంగా ఉంటాయని ఆమె హెచ్చరించారు. ఇందుకు సంబంధించి 12శాతం వడ్డీ, 200శాతం పెనాల్టీ వసూలు చేయడంతోపాటు రెండేండ్లపాటు జైలు శిక్ష విధించే అవకాశముందన్నారు. 2023-24, 2022-23, 2021-22 సంవత్సరాలకు అర్హతలేని తప్పుడు క్లెయిమ్‌ను సరిచూసుకుని, పున:పరిశీలన తర్వాత సవరించిన రిటర్న్స్ దాఖలు చేయాలని తెలుగు రాష్ట్రాల్లోని పన్ను చెల్లింపుదారులకు కమిషనర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

సీపీఐ(ఎం) నాయకులపై అక్రమ కేసులు కొట్టివేత

- పేదల ఇండ్ల స్థలాల కోసం 2007లో భూపోరాటం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లో పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని భూ పోరాటం చేసిన సీపీఐ(ఎం) నాయకులపైనా, కార్యకర్తలపైనా 2007లో పోలీసులు పెట్టిన అక్రమ కేసులను శుక్రవారం నాంపల్లి కోర్టు కొట్టేసింది. ఈ కేసులో సీపీఐ(ఎం) మాజీ నగర కార్యదర్శి పీఎస్ఎన్ మూర్తి, మాజీ నగర కార్యదర్శివర్గ సభ్యులు జెకె.శ్రీనివాస్, ప్రస్తుత నగర కమిటీ సభ్యులు గోపాస్ కిరణ్, సి.మల్లేష్, నాయకులు రామ్‌కుమార్, అలీ అబ్బాస్, మాజీ నాయకులు మారుతీరావు, మల్లారెడ్డి ఉన్నారు. అడ్వకేట్ సావుకారి శ్రీనివాస్ ఈ కేసులో వాదించారు.

ఈ సందర్భంగా పీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ.. నగరంలో పేదలు ఇంటి కిరాయిలు కట్టుకోలేక ఇబ్బందులు పడుతుంటే.. వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్న సమయంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భూ పోరాటం చేసినట్టు తెలిపారు. పేదలకు 50 గజాల జాగా కోసం పోరాటం చేసి గుడిసెలు వేసినందుకు అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపించి కోర్టుల చుట్టూ తిప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు డబుల్ బెడ్‌రూమ్స్ కోసం ఇప్పటివరకు 10 లక్షల దరఖాస్తులకుపైగా పేదలు పెట్టుకున్నారని, వారందరికీ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గుడిసెలు వేసుకొని ఉన్నవారికి అక్కడే పట్టాలు ఇవ్వాలన్నారు.

మెడికల్ మాఫియాను నియంత్రించాలి

- డాక్టర్లను ప్రలోభపెడుతూ ప్రోడక్ట్స్ ప్రమోట్ చేసుకుంటున్నారు
- అందుకే ధరల పెరుగుదల
- రిప్రజెంటేటివ్‌ల హక్కులు పరిరక్షించాలి : టీఎమ్ఎస్ఆర్‌యూ సదస్సులో వక్తలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేశంలో ఫార్మస్యూటికల్ మెడికల్ మాఫియా అత్యంత బలమైనదనీ, దాన్ని నియంత్రించడంలో ప్రభుత్వాలు కూడా వెనుకడుగు వేస్తున్నాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. డాక్టర్లకు ఖరీదైన బహుమతులు, విదేశీ ట్రిప్‌లు ఆఫర్ చేస్తూ, అడ్డతోవల్లో తమ ఉత్పత్తుల్ని ప్రమోట్ చేయించుకుంటున్నాయని విమర్శించారు. అదే సమయంలో అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న సేల్స్ రిప్రజెంటేటివ్స్ హక్కుల చట్టాల్ని కూడా అమలు చేయట్లేదనీ, దీన్ని ప్రశ్నిస్తూ భవిష్యత్‌లో ఐక్యఉద్యమాలు రావాలని ఆకాంక్షించారు. ఎఫ్ఎమ్ఆర్ఏఐ వజ్రోత్సవాల సందర్భంగా తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (టీఎమ్ఎస్ఆర్‌యూ) ఆధ్వర్యంలో శుక్రవారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'ఫార్మా మార్కెటింగ్ విధానాలు-మందుల ధరల పెంపు' అంశంపై సదస్సు జరిగింది.

టీఎమ్ఎస్ఆర్‌యూ అధ్యక్షులు సీహెచ్ భానుకిరణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎఫ్ఎమ్ఆర్ఏఐ మాజీ ఉపాధ్యక్షులు ఏజీ రాజమోహన్, జాయింట్ జనరల్ సెక్రటరీ కే సునీల్ కుమార్, టీఎమ్ఎస్ఆర్‌యూ ప్రధాన కార్యదర్శి ఐ రాజుభట్, జాయింట్ జనరల్ సెక్రటరీ ఏ నాగేశ్వరరావు మాట్లాడారు. ఫార్మస్యూటికల్ కంపెనీల మాయాజాలంలో వైద్యులు కూడా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారనీ, మందు బిళ్లల రూపాలు మార్చి, ఆ పేర్లతో ప్రమోషన్లు చేస్తున్నారని అన్నారు. మందులు ఏ వ్యాధికి ఎలా పనిచేస్తాయి...ఏఏ మాలిక్యులర్స్ దానిలో ఉన్నాయి...సైడ్ ఎఫెక్ట్స్ ఏవైనా వస్తాయా...అనే విషయాలను వదిలి, మందు బిళ్లల కలరు, షేప్స్, ప్యాకింగ్ వంటి అంశాలను ప్రమోషన్ చేస్తున్నాయని తెలిపారు. ఈ ప్రలోభాలకు లోబడిన కొందరు డాక్టర్ల వల్ల అందరికీ చెడ్డపేరు వస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫార్మస్యూటికల్ మెడికల్ మాఫియాను నియంత్రించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 26వేల ఫార్మస్యూటికల్ కంపెనీల్లో ఒక్క దానిలో కూడా కనీస వేతనాలు సహా ఎలాంటి చట్టాలు అమలు కావట్లేదని పలు ఉదాహరణలు వివరించారు. భవిష్యత్‌లో సేల్స్ రిప్రజెంటేటివ్స్ హక్కుల కోసం మరిన్ని ఐక్య ఉద్యమాలు రావాలనీ, దానికోసం తమ సంఘాలు కృషి చేస్తాయని తెలిపారు.

ఒకటో తేదీనే వేతనాలివ్వాలి

- యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఇంజినీర్లు, ఉద్యోగులు, కార్మికులకు ప్రతి నెలా ఒకటో తేదీనే వేతనాలు చెల్లించేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.ఈశ్వర్‌రావు, వి.గోవర్ధన్ డిమాండ్ చేశారు. ప్రజావసరాలకు, కర్మాగారాలకు, రైతులకు నాణ్యమైన కరెంట్‌ను అందించడంలో ఉద్యోగులు, కార్మికుల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో తెలంగాణ విద్యుత్ సంస్థకు దేశంలోనే మంచి పేరు ఉందని తెలిపారు. రెగ్యులర్ ఉద్యోగులకు పదో తేదీన, ఇంజినీర్లకు 15వ తేదీన వేతనాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. కార్మికులకు, ఉద్యోగులకు, ఇంజినీర్లకు వేర్వేరు తేదీల్లో వేతనాలు ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు. ఈఎంఐలు, బ్యాంక్ లోన్స్, కిరాణం, చెక్ బౌన్స్‌లు వంటి అనేక సమస్యలను వారు ఎదుర్కొంటున్నారని వాపోయారు.

సంపాదకీయం

అ'ధర'కొడుతున్నాయి..!


ప్రముఖ ఫాస్ట్ ఫుడ్ రెస్టారెంట్ మెక్ డోనాల్డ్ వంటకాల్లో టమాటాను వాడటం లేదు. కన్నాట్ ప్లాజా రెస్టారెంట్ యాజమాన్యం మెక్‌డోనాల్డ్ ఫ్రాంచైజీగా ఉత్తర, ఈస్ట్ ఇండియాలో దాదాపు నూటయాభై ఔట్‌లెట్లను నడుపుతోంది. అయితే ఇది ఢిల్లీలోని తమ రెండు రెస్టారెంట్లలో ఓ ఆసక్తికర

> ఈ ధరల పెరుగుదలకు కారణాలు విశ్లేషిస్తే ప్రకృతి విపత్తులతో పంటలకు నష్టం రావడం, ఆదు కోవాల్సిన ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం, దీనికితోడు బడా వ్యాపార వర్గాలు నిత్యావసర సరుకులకు కృత్రిమ కొరత సృష్టించడమేనని బోధపడుతోంది. వీటికితోడు కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ ప్రభావం కూడా అంతా ఇంతా కాదు. ఇది పేరుకు వ్యాపారులకే అని చెప్పినా వాటి భారమంతా సామాన్యులపైనే కదా!

నోటీసులంటించింది. "మేం ఎంత ప్రయత్నించినా నాణ్యమైన టమాటాలను అందుకోలేకపోతున్నాం. దీంతో మా కస్టమర్లకు రుచికరమైన వంటకాలు అందించలేకపోతున్నాం. మా వంటకాల్లో టమాట వినియోగించడం లేదు. అర్థం చేసుకోండి" అన్నది ఆ నోటీసుల సారాంశం. పెరిగిన టమాట ధరలతో పొరుగు రాష్ట్రం కర్నాటకలో ఏకంగా ఒక భారీ చోరీయే జరిగింది. ఒక మహిళా రైతుకు చెందిన రూ.2 లక్షల విలువైన టమాటలను రాత్రి సంచుల్లో ఎత్తుకుపోయారు. ధరలు తగ్గకుంటే రానున్న కాలంలో ఇలాంటి ఘోరాలు ఇంకెన్ని చూడాల్సి వస్తుందో..!

పెరిగిన ధరలకు అద్దం పట్టే ఈ సంఘటనలు ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నా... దీన్ని అరికట్టాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం చేష్టలుడిగి చోద్యం చూస్తూ ఉండటం విచారకరం.

దేశంలో నిత్యావసరాల ధరలు ఆకాశన్నంటుతున్నాయి. బియ్యానికి రెక్కలొచ్చాయి. పప్పులు కొండెక్కాయి. సంతకెళ్తే కూర 'గాయాలే' ఎదురవుతున్నాయి. ఏకధాటిగా పెరుగుతున్న ధరలతో పేద, మధ్య తరగతి ప్రజానీకం గగ్గోలు పెడుతోంది. ధరల నియంత్రణ కమిటీ ద్వారా అదుపు చేయాల్సిన ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరిస్తున్నాయి. దీంతో సామాన్యుడి బతుకు గతుకుల రోడ్డు మీద ప్రయాణించే బండిలా సాగుతోంది. అగ్గిపెట్టె దగ్గర్నుంచి ఆయిల్ వరకు బహిరంగ మార్కెట్‌లో ధరలు మండుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఉదాసీన వైఖరి వీడటం లేదు. ప్రతీ ఆరునెలలకోసారి ధరలపై సమీక్షించి అవసరమై చర్యలు తీసుకోవాలనే నిబంధలున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయలోపం అందుకు ఆటంకంగా మారుతోంది. ఇది కూడా ధరల పెరుగుదలకు ఒక కారణంగా తెలుస్తోంది. ఇటీవల కాలంలో పేద, మధ్య తరగతి వర్గాల ఆదాయంలో ఏమైనా పెనుమార్పులు సంభవించాయా?




అంటే అదేం లేదు. కరోనా మహమ్మారి నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ప్రజలకు ఈ ధరాఘాతం భరించలేనిది. వచ్చే సంపాదన చేతి ఖర్చులకు సరిపోవడం లేదు. పెరిగిన ధరలతో పోలిస్తే వేతనాలు ఏమైనా పెరిగాయా అంటే అదీ లేదు. కేంద్రం కనీస వేతనం రోజుకు రూ. 178 ప్రకటించింది. అంటే నెలకు రూ.4628. ఈ లెక్కన చూస్తే సగటు కుటుంబం ఈ ఖర్చుతో వారం కూడా గడపలేదు. సన్నబియ్యం క్వింటాల్‌కు దాదాపు అదనంగా రూ.800 నుంచి వెయ్యికి పెరిగింది. కిలో కందిపప్పు రూ.118 ఉంటే తాజాగా 160. మధ్య తరగతి ప్రజలకు పప్పన్నమే పరమావధి. ఇప్పుడది కూడా అందుకోలేనంత ఎత్తుకు ఎగబాకింది. అల్లం, వెల్లుల్లి రేట్లు కిలో రూ. 150 దాటేశాయి. మినపప్పు, పెసరపప్పుది కూడా అదేదారి. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగినప్పుడల్లా ఈ పెరుగుదల అదనం.

ఇక కూరగాయల ధరలైతే చెప్పలేని పరిస్థితి. టమాట ధర వింటే మాట పడిపోతుందా? అన్నట్టుగా ఉంది. కిలో టమాట రూ.150. రెండు నెలల కిందటి వరకు కిలో రూ.20 ఉన్న ధర అమాంతం పెరగడంతో చాలావరకు టమాటను కొనడమే మానేశారు. సోషల్‌మీడియాలో దీనిపై సెటైర్లు కూడా వస్తున్నాయి. ఒక్క టమాటే కాదు పచ్చిమిర్చి, బెండకాయ, దొండకాయ, క్యాప్సికమ్ ఏది చూసినా కిలో వంద పైనే ఉన్నాయి. ధరల పెరుగుదలతో వ్యాపార సంస్థలు, హోటళ్లు, రెస్టారెంట్లలోనూ టమాట వినియోగం తగ్గించారు. పేదోడికి మాంసహారం స్థానాన్ని కోడిగుడ్డు, చికెన్ భర్తీచేస్తుంది. గుడ్డు రూ.7, చికెన్ రూ.400కు చేరింది. కనీసం పచ్చడితోనైనా సరిపెట్టుకుందామంటే వంటనూనెల ధరలు, మామిడి కాయలు ప్రియమైపోయాయి. గ్యాస్ భారం సరేసరి. కరోనాకు ముందు లీటర్ రూ.90 ఉన్న నూనె మార్కెట్‌లో నేడు రూ.140 నుంచి 150 పలుకుతోంది. ఈ ధరల పెరుగుదలకు కారణాలు విశ్లేషిస్తే ప్రకృతి విపత్తులతో పంటలకు నష్టం రావడం, ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం, దీనికితోడు బడా వ్యాపార వర్గాలు నిత్యావసర సరుకులకు కృత్రిమ కొరత సృష్టించడమేనని బోధపడుతోంది. వీటికితోడు కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ ప్రభావం కూడా అంతా ఇంతా కాదు. ఇది పేరుకు వ్యాపారులకే అని చెప్పినా వాటి భారమంతా సామాన్యులపైనే కదా! అయితే ప్రజల పట్ల బాధ్యతగల ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అన్ని రకాల సాగులకు తగిన ప్రోత్సాహమివ్వాలి. అప్పుడు ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకునే అవసరం రాదు. పైగా రైతులకు కూడా తగిన సహకరమందించినట్టు అవుతుంది. కానీ ఈ పాలకులు ఆ బాధ్యతను విస్మరిస్తే ఏం చేయాలి? ఇది ప్రజలు ఆలోచించాలి.

అంతర్థానవుతున్న మాతృభాషలు

మనిషి తన తల్లికి ఎంత దగ్గరగా ఉంటాడో మాతృభాషకు కూడా అంత దగ్గరగా ఉంటాడు. పిల్లవాడు,తన భాషా సామర్థ్యాన్ని తల్లి నుండి నేర్చుకుంటాడు. ఏ తల్లీ అప్పుడే పుట్టిన పిల్లాడికి ఎలాంటి వ్యాకరణ నిబంధనల్ని బోధించదు. అయినా, తన తల్లి పెదాల కదలికలు, ఆమె అభినయాలను గమనించడం ద్వారా, ఆమె మాటల ధ్వని, ఆ మాటల కూర్పును గ్రహించడం ద్వారా ఆ పిల్లాడు అంత సంక్లిష్టమైన నిబంధనల్ని అంతర్గతీకరించు కుంటాడు. పిల్లలు భాషలను పాఠశాలలో నేర్చుకుంటారనే ఒక విస్తృతమైన తప్పుడు అభిప్రాయం ఉంది. అది మాతృభాషేతర భాషల విషయంలో వాస్తవం కావచ్చు. ద్వితీయ, తృతీయ లేక ఇతర భాషల్ని వ్యాకరణం, అనువాదం ద్వారా నేర్చుకోవాల్సి ఉంటుంది. కానీ పిల్లవాడు మూడు సంవత్సరాల వయసొచ్చే సమయానికి మాతృభాషలోని దాదాపు అన్ని సంక్లిష్టతలను నేర్చుకోవడానికి అనుగుణంగా మానవ మెదడు నిర్మితమై ఉంటుంది. లేఖనం (రైటింగ్) అనేది వేరే అంశం. కొన్ని మిలియన్ సంవత్సరాల మానవజాతి చరిత్రలో, లేఖనం అనేది ఏడు వేల సంవత్సరాల క్రితమే వ్యక్తీకరణకు, సమాచారాన్ని అందించే, జ్ఞాపకాలను నిలువ చేసే సాధనంగా మారింది. భాష అంటే ప్రాథమికంగా మాట్లాడటం. లేఖనం ద్వారా తరాల మధ్య సుదీర్ఘకాలం పాటు భాషాపరమైన సంబంధ బాంధవ్యాలకు అవకాశం ఇవ్వడం భాషకుండే అదనపు లక్షణం.


గణేష్ దేవీ

> ప్రభుత్వ ఉనికికి సాక్షీభూతంగా ప్రభుత్వం కృత్రిమంగా విధించిన సీలింగ్ కారణంగా వాస్తవానికి ఎన్ని భాషలు అంతర్థానయ్యాయో తెలుసుకోవాలంటే 1971 జనగణనను 2011జనగణనతో పోల్చి చూడాలి. ప్రజలు తమ మాతృభాషగా పేర్కొన్న భాషల్ని లెక్కించడానికి అదే జనగణన పద్ధతిని అనుసరించగా భారతదేశంలో ప్రజలు 1369 భాషలను మాట్లాడుతున్నట్లు 2011 జనగణన నిర్ధారించింది. రెండు సంఖ్యలను పక్కపక్కనే ఉంచి చూడటం ద్వారా 1961 నుండి 2011 అంటే 50సంవత్సరాల్లో (1652-1369-283)283 భాషలు అంతరించి పొయ్యాయనే నిర్ధారణకు ఎవరైనా రావచ్చు.

నా బాల్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మాతృభాష కాని ఇతర అనేక భాషలను వారాంతపు సంతల్లో జన సమూహాలు మాట్లాడడం స్వయంగా విన్నాను. ఆనాడు రేడియో అనేది మా గ్రామంలో సాపేక్షంగా ఓ కొత్త యంత్రపరికరం. ఇంట్లోకి కొత్త రేడియో సెట్ రావడంతో నేను ఎంతో ఆసక్తిగా స్టేషన్లను కలిపేందుకు ప్రయత్నించేవాడ్ని. వారాంతపు సంతల్లో వినని అనేక భాషల్ని రేడియోలో విన్నాను. దీంతో అసలు ఈ ప్రపంచంలో ఇంకా ఎన్ని భాషలు ఉన్నాయో తెలుసుకోవాలనే ఆసక్తి నాలో పెరిగింది.

1970లో ఒక విశ్వవిద్యాలయం విద్యార్థిగా భారతీయ భాషలపై జనగణనకు సంబంధించిన చిన్న పుస్తకాన్ని చూశాను. దానిలో 109భాషల జాబితా ఉంది. ఆ జాబితాలో చివరన "అన్ని ఇతర భాషలు" అని ఉంది. అంటే 108 భాషల కన్నా ఎక్కువ భాషలు ఉన్నాయనే దానికి ఇదొక సూచిక. ఇంతకన్నా ముందుగా జనాభా లెక్కల్లో మరికొన్ని వివరాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతో యూనివర్సిటీ లైబ్రరీలో 1961జనాభా గణాంకాల కోసం వెతికాను. ఆ గణాంకాలలో నేను దిమ్మతిరిగే విషయాలు గమనించాను. ఆ జాబితాలో 1652 భాషల్ని తమ మాతృభాషగా భారతీయులు పేర్కొన్నారు. పైన ఉదాహరించిన భాషల గణాంకాలకు సంబంధించి రెండు రకాల సంఖ్యల్ని పోల్చితే 10సంవత్సరాల కాలంలో (అంటే 1961-1971 మధ్య కాలంలో) భారతదేశం మొత్తం 1544 భాషల్ని కోల్పోయింది.

భాషా గణనను మామూలు అంక గణితం ద్వారా విభజించలేం. దానికి శిక్షణ పొందిన భాషా పండితుల పరిశీలన అవసరం ఉంటుంది. అందువలన భారతీయ జనగణన రిజిస్ట్రార్ వద్ద పని చేస్తున్న భాషా పండితులు, విద్యావిషయక నిష్ణాతుల సాహిత్యంలో నమోదు చేయబడిన మాతృభాషల పేర్లు (జనాభా లెక్కల సమయంలో ప్రజలచే పేర్కొనబడిన) ఏమైనా ఉన్నాయేమోనని అందుబాటులో ఉన్న గ్రంథాలయ వనరుల్ని అధ్యయనం చేయాల్సి ఉంటుంది. దీనికి కచ్చితంగా సమయం తీసుకుంటుంది. అందువల్ల సాధారణంగా భాషకు సంబంధించిన గణాంకాలను చివరగా ప్రకటిస్తారు.

1971 భాషా గణనకు, భాషా గణాంకాల ప్రకటన మధ్య కాలంలో బంగ్లాదేశ్ యుద్ధం జరిగింది. తరువాత కాలంలో బంగ్లాదేశ్‌గా మారిన తూర్పు పాకిస్థాన్, పశ్చిమ పాకిస్థాన్ నుండి భాషా సమస్య పైనే విభజనను కోరింది. భారత ప్రభుత్వం భాషా వైవిధ్యం గురించి ఆందోళన చెంది, భాషల సంఖ్యను తగ్గించే మార్గాలను వెతికే నిర్ణయం చేసి ఉండి ఉన్నట్లైతే, అది సహజమేనని భావించాలి. అందుకుగాను ప్రభుత్వం "పదివేల(భాషను మాట్లాడే వారి సంఖ్య) సంఖ్య" పరిమితిని విధించింది. ఈ సంఖ్యా పరిమితికి ఎలాంటి శాస్త్రీయమైన పునాది లేదు. ఒక భాషను భాషగా పరిగణించాలంటే ఆ భాషను మాట్లాడేవారు కేవలం ఇద్దరుంటే చాలు. పదివేల సంఖ్యను విధించడం అనేది ఉద్యోగస్వామిక (బ్యూరోక్రటిక్) అర్థంలేని భావన. కాని ఆ సంఖ్య గణాంకాల్లో (ఆ తరువాత దశాబ్దాల్లో చివరి 2011 జనగణన వరకు) అలాగే నిలిచి పోయింది. 1970 ప్రాంతంలో 1544 "మాతృభాషలు" ఆకస్మికంగా మౌనం వహించాయా? కచ్చితంగా కాదు. అవి కొద్ది జనాభా ఉన్న భౌగోళిక ప్రాంతాల్లో కొనసాగాయి.

ప్రభుత్వ ఉనికికి సాక్షీభూతంగా ప్రభుత్వం కృత్రిమంగా విధించిన సీలింగ్ కారణంగా వాస్తవానికి ఎన్ని భాషలు అంతర్థానయ్యాయో తెలుసుకోవాలంటే 1971 జనగణనను 2011జనగణనతో పోల్చి చూడాలి. ప్రజలు తమ మాతృభాషగా పేర్కొన్న భాషల్ని లెక్కించడానికి అదే జనగణన పద్ధతిని అనుసరించగా భారతదేశంలో ప్రజలు 1369 భాషలను మాట్లాడుతున్నట్లు 2011 జనగణన నిర్ధారించింది. రెండు సంఖ్యలను పక్కపక్కనే ఉంచి

> తమిళ భాష ప్రపంచంలోనే అత్యంత పురాతన జీవభాషగా ఉంది. కన్నడం, మరాఠీ భాషలు సుమారు రెండు వేల సంవత్సరాలుగా, మళయాళం, బంగ్లా, ఒడియా భాషలు కూడా దాదాపు 1000సంవత్సరాలుగా జీవభాషలుగా ఉంటున్నాయి. సంస్కృతం దాదాపు వెయ్యి సంవత్సరాలకుపైగా జీవభాషగా లేకుండా నిలిచిపోయింది. దీనికి భిన్నంగా 17వ శతాబ్దంలో భారతదేశానికి వచ్చిన ఇంగ్లీష్ భాష అందరి అంగీకారం పొందింది. దీనిని మాట్లాడే వారి సంఖ్య జనగణనలో 2,59,878గా చూపబడింది. ఇంగ్లీష్ దినపత్రికల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది.



చూడటం ద్వారా 1961 నుండి 2011 అంటే 50సంవత్సరాల్లో (1652-1369-283)283 భాషలు అంతరించి పొయ్యాయనే నిర్ధారణకు ఎవరైనా రావచ్చు. అంటే సంవత్సరానికి సగటున నాలుగు లేక ఐదు భాషలు లేదా ప్రతీ రెండు లేక మూడు నెలలకొక భాష అంతరించినట్టు అర్థం చేసుకోవాలి. గతంలో ఓ వెయ్యి సంవత్సరాల పాటు "అంతర్థానమైన" భాషలు ఉనికిలో ఉన్నాయనే విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటే, భారతదేశంలో భాషల అంతర్థాన రేటు గుండెలు అదిరిపోయే విధంగా ఉంది. జనగణన "మాతృభాషలనే" మాటను ఉపయోగించినప్పుడు, వాటిలో చిన్న లేదా అల్పసంఖ్యాక భాషలు మాత్రమే కాక అధిక సంఖ్యాక భాషలు కూడా ఉన్నాయనే విషయం ఎవరికైనా స్ఫురణకు రావడం అంత తేలిగ్గా జరగదు.

భారతదేశ ప్రజలు మాట్లాడిన వివిధ భాషల వివరాలు దశాబ్దాల వారీగా చూస్తే,1961లో బంగ్లా మాట్లాడేవారు మొత్తం జనాభాలో 8.7శాతం ఉండగా అర్థ శతాబ్దం తరువాత వారి సంఖ్య 8.03శాతానికి తగ్గింది. మొత్తం జనాభాలో మరాఠీ భాష మాట్లాడేవారి సంఖ్య 7.62శాతం నుండి 6.86శాతానికి, తెలుగు మాట్లాడేవారు 8.16శాతం నుండి 6.70శాతానికి, తమిళం మాట్లాడే వారి సంఖ్య మరీ దారుణంగా 6.88శాతం నుండి 5.70శాతానికి దిగజారింది. వాస్తవానికి హిందీ భాష తరువాత ఎక్కువగా మాట్లాడే మొదటి ఎనిమిది భాషలు-బంగ్లా, మరాఠీ, తెలుగు, తమిళం, గుజరాతీ, ఉర్దూ, కన్నడం, ఒడియా మొత్తం జనాభాలో 2011 జనగణన ప్రకారం 42.37శాతం కాగా హిందీ ఒక్కటే 43.63శాతంగా నమోదైంది. హిందీ మాట్లాడేవారి సంఖ్య ఎప్పుడూ పెరుగుతూనే ఉంది. 1961లో 36.99శాతంగా నమోదైన హిందీ మాట్లాడే వారి సంఖ్య 2011 నాటికి మొత్తం జనాభాలో 43.63శాతానికి పెరిగింది. హిందీ, సంస్కృతం, గుజరాతీ భాషల్ని మినహాయిస్తే మిగిలిన గుర్తించబడిన అన్ని భాషల అంతర్థానం కొనసాగుతూనే ఉందని 2011 జనగణన తెలియజేస్తుంది. 1961లో సంస్కృత భాషను మాతృభాషగా పేర్కొన్న వారి సంఖ్య 2,212 మంది కాగా 2011 లెక్కల్లో ఆ సంఖ్య 11 రెట్లు పెరిగింది. అంటే ఆ సంఖ్య 24,821కి పెరిగింది. 2011లో జరిగిన భాషా గణన వివరాలను 2018లో ప్రకటించారు.

తమిళ భాష ప్రపంచంలోనే అత్యంత పురాతన జీవభాషగా ఉంది. కన్నడం, మరాఠీ భాషలు సుమారు రెండు వేల సంవత్సరాలుగా, మళయాళం, బంగ్లా, ఒడియా భాషలు కూడా దాదాపు 1000సంవత్సరాలుగా జీవభాషలుగా ఉంటున్నాయి. సంస్కృతం దాదాపు వెయ్యి సంవత్సరాలకుపైగా జీవభాషగా లేకుండా నిలిచిపోయింది. దీనికి భిన్నంగా 17వ శతాబ్దంలో భారతదేశానికి వచ్చిన ఇంగ్లీష్ భాష అందరి అంగీకారం పొందింది. దీనిని మాట్లాడే వారి సంఖ్య జనగణనలో 2,59,878గా చూపబడింది. ఇంగ్లీష్ దినపత్రికల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. భారతదేశంలో ఏడు లక్షల గ్రామాల్లో, రెండు వేల నగరాలు, పట్టణాల్లో ఇంగ్లీష్ మాధ్యమ పాఠశాలలు నిర్వహించ బడుతున్నాయి. ఇంగ్లీష్ టీవీ ఛానళ్ల రేటింగ్ పాయింట్లు కూడా పెరిగిపోతున్నాయి. అసలు ఇంగ్లీష్ మాట్లాడే వారి సంఖ్య (సంస్కృతం మాట్లాడే వారి సంఖ్యకు భిన్నంగా) పెరగుతుండడం నిజమే అని తెలుస్తుంది.

విచారకరమైన నిర్ధారణ ఏమంటే భారతీయులు మాట్లాడే అల్ప సంఖ్యాక, అధిక సంఖ్యాక భాషలన్నీ (హిందుత్వ భావజాలాన్ని అనుసరించేవారు ఇష్టపడే భాషలను మినహాయిస్తే) నేడు వాటి ఉనికికి సంబంధించిన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.మన రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా బహుభాషలు మాట్లాడే వివిధ రాష్ట్రాల సమాఖ్యగా ఉన్న భారతదేశానికి ఇది మంచిది కాదు.

("ఫ్రంట్ లైన్" సౌజన్యంతో)
-అనువాదం:బోడపట్ల రవీందర్, 9848412451



'ఒకే పింఛన్' అమలు చేస్తారా?

వికలాంగులకు సామాజిక భద్రత సాధన కోసం ఈనెల 10న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వేలాది మంది వికలాంగులు మహాధర్నాకు సిద్ధమవుతున్నారు. జూన్ 1 నుండి జూలై 9 వరకు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, గుజరాత్ నుండి త్రిపుర వరకు సామాజిక భద్రత, అంత్యోదయ కార్డులు, ఉపాధి హామీ చట్టంలో పని కల్పించాలని, దేశ వ్యాప్తంగా ఒకే పింఛన్ అమలు చేయాలని గ్రామ గ్రామాన కరపత్రాలు, పోస్టర్స్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు. మండల, జిల్లా కేంద్రాల్లో సదస్సులు, సెమినార్స్, చర్చావేదికలు నిర్వహించి చలో ఢిల్లీకి సన్నద్ధ మయ్యారు. వాస్తవానికి వికలాంగుల సమస్యలు పాలకులకు పట్టింపులేదు. వారి సంఖ్యను కూడా తక్కువ చూపే ప్రయత్నం జరుగుతున్నది. దేశంలో 2011జనాభా లెక్కల ప్రకారం (7రకాల వైకల్యాల ప్రకారం) 2.68కోట్ల మంది వికలాంగులున్నారు. వీరిలో పురుషులు1.50కోట్ల మంది, స్త్రీలు1.18కోట్ల మంది. గ్రామీణ ప్రాంతంలో 69.4శాతం, పట్టణ ప్రాంతంలో 30.6శాతం మంది నివసిస్తున్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం గుర్తించిన 21రకాల వైకల్యాల ప్రకారం దేశ జనాభాలో 10 నుండి 15శాతం మంది వికలాంగులు ఉంటారని అంచనా. మన రాష్ట్రంలో 2014 సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 10,46,820 మంది వికలాంగులున్నారని తెలపగా, తెలంగాణ వికలాంగుల సర్వే ఇండియా రిపోర్ట్ ప్రకారం 43.02లక్షల మంది వికలాంగులు ఉన్నట్టు తేలింది. వీరిలో 5.16లక్షల మందికే పెన్షన్లు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల సాధికారత విభాగం వెల్లడించిన రిపోర్ట్ ప్రకారం 49.5శాతం మంది ప్రభుత్వ పథకాలే పొందడం లేదు. ఐక్య రాజ్య సమితి హక్కుల ఒప్పందం ఆర్టికల్ 23 ప్రకారం వైకల్యంతో బాధపడుతున్న వికలాంగులు తమ కుటుంబ సభ్యులతో కలిసి జీవించే హక్కు, సమాజంలో గౌరవంగా అందరితో కలిసి జీవించే హక్కుతో పాటు స్వతహాగా నిర్ణయాలు తీసుకునే హక్కును కల్పించింది. సమాజంలో వికలాంగుల పట్ల వివక్షత, అవమానాలు, అన్యాయాలు కొనసాగుతున్నాయి. మహిళా వికలాంగులు, బాలికలు, మూగ చెవిటి, మానసిక, మహిళా వికలాంగులపై లైంగిక వేధింపులు, అఘాయిత్యాలు జరుగుతున్నాయి. అంగవైకల్యం కలిగిన వారికి సమాజంలో, ఇంట్లో సైతం గుర్తింపు లేదు. వికలాంగులను ఆదరించాల్సిన సమాజం చీదరిస్తుంటే కన్నవారు సైతం కాదు పొమ్మని వెలివేస్తుంటే దిక్కుతోచని స్థితిలో అవమానాలతో ఆత్మ హత్యలు చేసు కుంటున్నారు. వీరికి మనోధైర్యం కల్పించేందుకుగాను సామాజిక భద్రత ప్రత్యేక చట్టం చేయాల్సిన అవసరం ఉన్నది.

ఐక్య రాజ్య సమితి హక్కుల ఒప్పందంపై కేంద్ర ప్రభుత్వం 2008లో సంతకం చేసింది.1995 పిడబ్ల్యూడి చట్టం స్థానంలో వికలాంగులకు మారిన పరిస్థితుల నేపథ్యంలో నూతన చట్టం చేయాలని 2011 నుండి దేశవ్యాప్తంగా ఎన్పీఆర్డీ నేతృత్వంలో అనేక ఉద్యమాలు జరిగాయి. పోరాటాల ద్వారా 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం వచ్చింది. చట్టం అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాన్చుడు ధోరణి అనుసరిస్తున్నవి. 2016 ఆర్‌పిడబ్ల్యూడి చట్టం సెక్షన్ 89,92,93లకు సవరణలు చేయాలని ప్రభుత్వం నిర్ణయిస్తే దానికి వ్యతిరేకంగా చేసిన పోరాటాల ద్వారా కేంద్రం వెనక్కు తగ్గింది. నేషనల్ ట్రస్ట్, మెంటల్ హెల్త్ కేర్ ఆక్ట్, ఆటిజం చట్టం వంటివి మాత్రం అమలు చేయడం లేదు. నేషనల్ పాలసీ రూపొందించిన అమలుకు నోచుకోలేదు. కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు మినహాయింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయనికి వ్యతిరేకంగా ఉద్యమం చేసి ప్రభుత్వ నిర్ణయాన్ని తిప్పికొట్టడం జరిగింది. చట్టాల అమలును పర్యవేక్షించేందుకు ఆర్‌పిడి చీఫ్ కమిషనర్, నేషనల్ ట్రస్ట్ కమిషనర్ పోస్టులు నేటికీ ఖాళీగా ఉన్నవి చట్టాల అమలు పట్ల పాలకులకు చిత్తశుద్ధి లేదనడానికి నిదర్శనం. వికలాంగులకు అంత్యోదయ కార్డులు జారీ చేయాలని ఉన్న సుప్రీం కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని 2011లో రాజ్యసభలో బృందాకరత్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే 2012 నుండి దేశవ్యాప్తంగా కొన్ని రాష్ట్రాల్లో అంత్యోదయ కార్డులు పంపిణీ చేశారు. కానీ ఇప్పటికీ అనేక రాష్ట్రాల్లో వికలాంగులు అంత్యోదయ కార్డులకు నోచుకోలేదు.


ఎం. అడివయ్య
9490098713

వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో తెచ్చిన ఉపాధి హామీ చట్టంలో వికలాంగులకు స్థానం లేదు. ఎన్నో రోజులుగా డిమాండ్ చేసినప్పటికీ కేంద్రం పట్టించుకోవడం లేదు. 2023-24 వార్షిక బడ్జెట్లో... నిధులు కేటాయించి, వికలాంగులకు ప్రత్యేక జాబ్ కార్డులు జారీ చేయాలి. అలాగే 200రోజులు పనికల్పించి వేతనం రూ.600లకు పెంచాలి. దేశవ్యాప్తంగా వికలాంగులకు ఒక్కొక రాష్ట్రంలో ఒక్కకొరకమైన పెన్షన్ స్కీమ్ అమలు అవుతుంది. రూ.300 నుంచి మొదలై 3వేల వరకు ఉంటున్నది. ఈ తక్కువ నగదుతో కుటుంబాలను ఏ విధంగా పోషిం చుకుంటారు? ఒకే దేశం, ఒకే మతం, ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే తిండి అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, దేశవ్యాప్తంగా వికలాంగులకు ఒకే పెన్షన్ అమలు చేస్తామని చెప్పే ధైర్యం ఉందా? ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్ పెంచాలి. ఎలాంటి షరతులు, ఆదాయ పరిమితులు లేకుండా 40శాతం వైకల్యం కలిగిన వికలాంగులకు పెన్షన్ మంజూరు చేయాలి. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు వారి సహాయకులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో మహిళా వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. మహిళా వికలాంగులకు స్వయం ఉపాధి కోసం శిక్షణ ఇవ్వాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు భర్తీ చేస్తున్న నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలి. ఈ హక్కుల సాధనకు వికలాంగులందరూ ఐక్యమవ్వాలి. సామాజిక భద్రత సాధించేందుకు పోరాడాలి. •

జ్యోతిబసు స్మరణ... హక్కులకు ప్రేరణ


కాకలు తీరిన కమ్యూనిస్టు యోధుడు, సీపీఐ(ఎం) ఆవిర్భావ ముఖ్యుడు. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ జ్యోతిబసు. దేశ రాజకీయాల్లోనే విశిష్ట నేతగా గుర్తింపు పొందిన, ప్రజా సంక్షేమానికి అలుపెరగని పోరాటం చేసిన నాయకుడాయన. 23ఏళ్ల పాటు నిరాటంకంగా ముఖ్య మంత్రిగా ఉండి రికార్డు సృష్టించి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిపోయిన మార్క్సిస్టు దిగ్గజం. ముఖ్యమంత్రి గా జ్యోతిబసు ఆధ్వర్యంలో సాగించిన లెఫ్ట్ ఫ్రంట్ పాలన రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చింది. కరువు రాష్ట్రంగా కునారిల్లిన పశ్చిమ బెంగాల్‌ను అన్నపూర్ణగా చేసింది. ఇది ఆయన నమ్మిన కమ్యూనిజం సిద్ధాంతం, ఆచరించిన ప్రజాసంక్షేమ పాలన ఫలితమే. జ్యోతిబసు 1935లో ఇంగ్లాండులో న్యాయశాస్త్రం చదువుతూనే గ్రేట్ బ్రిటన్ కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితుడై రాజకీయాలపై ఆసక్తి పెంచు కున్నారు. 1940లో న్యాయశాస్త్ర విద్య పూర్తిచేసుకొని మిడిల్ టెంపుల్ వద్ద బారిస్టర్‌గా అర్హత పొందారు. అదేయేటా భారత దేశానికి తిరిగొచ్చారు. 1941-43 మధ్య బెంగాల్, అస్సాం రైల్వే వర్కర్స్ యూనియన్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. 1944 నుంచి ట్రేడ్ యూనియన్ బాధ్యతలు చేపట్టారు. స్వదేశానికి తిరిగివచ్చిన తర్వాత 1946లో తొలిసారిగా బెంగాల్ శాసనసభకు ఎన్నికయ్యాడు. 1946-47లో బెంగాల్‌లో సాగిన తెభాగః పోరాటం, కార్మికవర్గ సమ్మెల్లోనూ, మత ఘర్షణల నిరోధంలోనూ గొప్ప పాత్ర వహించారు. 1964లో కమ్యూనిస్టు పార్టీ నుంచి సీపీఐ(ఎం)గా ఏర్పడినప్పుడు ఎన్నుకున్న తొమ్మిదిమంది పొలిట్ బ్యూరో సభ్యులు (నవరత్నాలు)లో ఒక మణిపూస జ్యోతిబసు.


పి. సతీష్
9441797900

బిసి రాయ్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో శాసన సభలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. 1967లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడంతో అజయ్ ముఖోపాధ్యాయ నేతృత్వం లోని ప్రభుత్వంలో 1967 నుండి 1969 వరకు పశ్చిమబెంగాల్ ఉపముఖ్య మంత్రిగా పనిచేశారు.

అర్థఫాసిజాన్ని ఎదుర్కొని...
లౌకిక పాలనతో నిలిచి...

1972లో పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు రిగ్గింగ్ అయినప్పుడు, జ్యోతిబసు రేడియోలో ఆ ఎన్నికలు బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఆ వెంటనే గూండాల దాడిలో గాయపడ్డ లెఫ్ట్ కార్యకర్తలను పరామర్శించ డానికి వెళ్లిన ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. 'ఇది అర్థఫాసిస్టు రాజ్యం. ప్రజలు మనల్ని ప్రేమించే వరకు మనం ప్రజల వద్దకు వెళ్తూనే ఉండాలి. ఈ చీకటి రోజులు ఎంతో కాలం ఉండిపోవు' అని జ్యోతిబసు వారికి ఉద్బోధించారు. అక్కడినుండి 1977 దాకా పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ప్రతి ఎన్నికల్లో రిగ్గింగ్, రక్తపాతం యథేచ్ఛగా జరిగాయి. ఆ ఐదేండ్లు లెఫ్ట్ ఫ్రంట్ ఎన్నికలను బహిష్కరించింది. అయినా, లెఫ్ట్ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులను ధీటుగా ఎదుర్కొని, ప్రజలతో మమేకమయ్యారు. దీంతో 1977 ఎన్నికల్లో జ్యోతిబసు ఆధ్వర్యంలో లెఫ్ట్‌ఫ్రంట్ విజయ దుందుభి మోగించింది. అక్కడినుండి 2011 వరకు అంటే 34ఏళ్ల పాటు వామపక్ష కూటమి అధికారంలో కొనసాగింది. జ్యోతిబసు నేతృత్వంలో ప్రభుత్వం ఆపరేషన్ బర్గా కింద 14లక్షల మంది బర్గాదార్ల (కౌలుదార్ల)ను నమోదు చేయించింది. 11లక్షల ఎకరాల భూమిని శాశ్వతంగా వారి అధీనంలోకి తెచ్చి, సాగుచేసేవారి హక్కుకు రక్షణ కల్పించారు. భూ సంస్కరణల చట్టం కింద దాదాపు 13.7లక్షల ఎకరాల భూమిని సేకరించి, 10.4లక్షల ఎకరాలను 25లక్షల భూ వసతిలేని సాగుదారు కుటుంబాలకు పునఃపంపిణీ చేశారు. దాదాపు ఐదు లక్షల పేద కుటుంబాలకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేశారు. దేశవ్యాప్తంగా భూ సంస్కరణల



కింద పునఃపంపిణీ చేసిన భూమిలో 20శాతం బసు నేతృత్వంలోని వామపక్ష ప్రభుత్వంలో పంపిణీ అయింది. భూ సంస్కరణల వల్ల దళితులు, ఆది వాసులు ప్రధానంగా ప్రయోజనం పొందారు. వామపక్ష ప్రభుత్వం వచ్చేనాటికి 57లక్షలుగా ఉన్న ప్రాథమిక పాఠశాలల సంఖ్య 1999 నాటికి 1.23 కోట్లకు పెరిగాయి. నివాస ప్రాంతాలకూ, పాఠశాలలకూ మధ్య సగటు దూరం తగ్గింది. ఇక సామాజిక సూచీలు కూడా ఎంతో మెరుగుపడ్డాయి. కార్మికుల జీవన ప్రమాణాలు పెరిగాయి. మైనారిటీలకు సామాజిక భద్రత కల్పించడం, ఆర్థిక తోడ్పాటునందించడం ముఖ్య కర్తవ్యంగా పెట్టుకొని జ్యోతిబసు కృషిచేశారు. ఇందిరాగాంధీ హత్య అనంతరం సిక్కులపై దాడులను నిలువరించడంలోనూ, బాబ్రీ మసీదు కూల్చివేత అనంతరం యావద్దేశంలో మతకలహాలు చెలరేగినప్పుడు బెంగాల్‌లో ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా జ్యోతిబసు పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఒకప్పుడు మత కలహాలకు నిలయంగా ఉన్న బెంగాల్‌ను మత, సామాజిక సామరస్యానికి ఆశాదీపంగా నిలబెట్టారు.

కంప్యూటరీకరణ వ్యతిరేక ఉద్యమం

జ్యోతిబసు ఆధ్వర్యంలోని లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వం ఎల్ఐసి సంస్థ పరిరక్షణకు పూర్తి బాసటగా నిలిచింది. అఖిల భారత బీమా ఉద్యోగుల పోరాటాలకు (ఎఐఐఇఎ) అండదండలు ఇవ్వడం వల్ల, బీమా ఉద్యోగుల అనేక పోరాటాలు విజయవంతమయ్యాయి. "ఇలాకో విజిల్" పేరుతో ఆటోమేషన్ (కంప్యూటరీకరణ)కి వ్యతిరేకంగా ఏఐఐఇఏ, జరిపిన పోరాటంలో జ్యోతిబసు, లెఫ్ట్ ఫ్రంట్ శ్రేణులు నిర్వర్తించిన మహత్తరమైన పాత్రను ఎల్ఐసి ఉద్యోగులు ఎన్నటికీ మర్చిపోలేరు. 1968 దసరా సెలవుల్లో సూపర్ కంప్యూటర్‌ను కలకత్తాలోని ఎల్ఐసి ఇలాకో భవనంలో పెట్టాలని ప్రయత్నాలు మొదలయ్యాయి. దీనికి జ్యోతిబసు ఒప్పుకోలేదు. ఇలాకో భవనం దగ్గర కాళీ మాత విగ్రహం పెట్టి దసరా పండగ నిర్వహించారు. జ్యోతిబసు, ఇతర కమ్యూనిస్టు నేతలు, రాజకీయ నాయకులు, జాతిన్ చక్రవర్తి, జ్యోతిర్మయి బసుతో బాటు అనేక మంది ఈ విజిల్‌లో పాల్గొన్నారు. 24 పర గణా జిల్లాలోని గిరిజనులు (వీరికి గతంలో కరువు సందర్భంగా అంబలి ఇచ్చి ఎఐఐఇఎ యూనిట్లు వారిని ఆదు కున్నాయి) తమ విల్లంబులతో వచ్చి ఈ విజిల్‌లో మమేకమయ్యారు. 24గంటలూ, 365రోజుల పాటు ఈ మహా ఉద్యమం కొనసాగింది. నవంబర్1967 నుండి మార్చి 69 వరకు (రాష్ట్ర పతి పాలన అమలు ఉన్న కాలంలో) అక్కడ ప్రజాతంత్ర ఉద్యమం బీమా ఉద్యోగుల పోరాటాలకు రక్షణా కవచంగా ఉంది. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన ఉన్న సందర్భంగా ఎలాగైనా కంప్యూటర్‌ను ఇన్‌స్టాల్ చేయాలనే ప్రభుత్వ, ఎల్ఐసి యాజమాన్య ప్రయత్నాలు ఫలించలేదు. చివరకు ఫోర్ట్ విలియమ్స్‌లో మిలిటరీ రక్షణలో ఉన్న కంప్యూటర్‌ను, పశ్చిమ బెంగాల్ నుండి వెనక్కు తరలించారు. కంప్యూటరీకరణ వ్యతిరేక ఉద్యమం చరిత్రాత్మక విజయం సాధించింది. ఈ పోరాటం దేశ కార్మిక చరిత్రలోనే ఒక ప్రముఖమైన ఘట్టం. ఆనాడే కంప్యూటర్లు ఎల్ఐసిలో ప్రవేశించి ఉంటే సంస్థలో వేలాది మంది ఉద్యోగాల పోవడమే గాక, దేశవ్యాప్తంగా ఏ ప్రభుత్వ సంస్థలోనూ తర్వాత తరాల ఉద్యోగులకే ఉద్యోగ అవకాశాలు ఉండేవి కావు. అందుకే ఇది మహత్తర పోరాటం. దీనిలో లెఫ్ట్‌ఫ్రంట్, జ్యోతిబసు చిరస్మరణీయమైన పాత్రను తరాలు గుర్తుంచుకుంటారు. ఏఐఐఇఏ 26వ అఖిల భారత సమావేశాలు కలకత్తాలో ఈ ఏడాది జనవరిలో జ్యోతిబసు రీసెర్చ్ సెంటర్ ప్రాంగణంలో స్ఫూర్తివంతంగా నిర్వహించు కోవడం విశేషం. కేంద్ర బీజేపీ నాయకత్వంలో ప్రభుత్వ రంగ సంస్థలపై, ఉద్యోగుల హక్కులపై, కార్మికవర్గంపై నిరంతరం దాడులు జరుగుతున్న ప్రస్తుత నేపథ్యంలో జ్యోతిబసు జీవితం కార్మిక వర్గానికి, ప్రత్యేకించి బీమా ఉద్యోగులకు ప్రేరణ ఇస్తుంది. మొక్కవోని దీక్షతో ఎల్ఐసి సంస్థను, ప్రభుత్వ రంగాలను, కార్మిక హక్కులను, దేశ సమ్మిళిత సంస్కృతిని కాపాడుకోవడమే జ్యోతిబసుకు మనమిచ్చే నిజమైన నివాళి.

(నేడు జ్యోతిబసు 109వ జయంతి)

బీజేపీ గూటికి అవినీతి నేతలు

(మొదటిపేజీ తరువాయి)

కట్టబెడుతున్నది. ప్రజాప్రయోజనాలతో సంబంధం లేకుండా కేవలం రాజకీయ ప్రయోజనాలే ధ్యేయంగా కాషాయపార్టీ పని చేస్తున్నది. ఇటీవల మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన 'మేరా బూత్ సబ్‌సే స్ట్రాంగ్' కార్యక్రమంలో ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. కాశ్మీర్ నుంచి మొదలుకొని కన్యాకుమారి వరకు ఉన్న రాజకీయ పార్టీల కుటుంబ వారసత్వ రాజకీయాలు, వారి అవినీతి రాజకీయాల గురించి ఈ కార్యక్రమంలో మోడీ ప్రస్తావించారు. దేశంలో ప్రధాన ప్రతిపక్షం, జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ నుంచి ప్రాంతీయ, ఉప ప్రాంతీయ పార్టీల వరకు.. ప్రతి ప్రధాన పార్టీనీ ఆయన టార్గెట్ చేశారు. ఈ పార్టీల నాయకులు తాము చేసిన అవినీతికి సంబంధించి కటకటాల్లోకి వెళ్లకుండా ఉండేందుకే ప్రతిపక్షాల ఐక్యత పేరుతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని పాట్నాలో ప్రతిపక్షాలు నిర్వహించిన సమావేశాన్ని ఉటంకిస్తూ మోడీ అన్నారు. అయితే, మోడీ వ్యాఖ్యలు చేసిన రెండు, మూడు రోజులకే మహారాష్ట్రలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు తీవ్ర ఆశ్చర్యాన్ని కలిగించకమానవు.

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎన్సీపీ నాయకులు మహారాష్ట్రలోని బీజేపీ ప్రభుత్వంలో చేరి పదవులు పొందారు. కాగా ఈ పరిణామం.. 'జుమ్లా'గా నిరూపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అవినీతిపరులను స్వాగతించడానికి ఆ పార్టీ అగ్ర నాయకత్వమే 'రెడ్ కార్పెట్' పరిచి వారిని మంత్రులను చేసిందని చెప్పారు. మహారాష్ట్ర స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ (ఎంఎస్‌సీబీ) కుంభకోణం, నీటిపారుదల కుంభకోణంలో మోడీ ఎన్సీపీని లక్ష్యంగా చేసుకున్నాడు. అవే స్కామ్‌లలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అజిత్ పవార్‌ను మహారాష్ట్ర బీజేపీ-శివసేన సంకీర్ణ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిని చేశారు. పవార్‌తో పాటు 8 మంది జంపింగ్ ఎమ్మెల్యేలను కూడా ప్రభుత్వంలో మంత్రులుగా చేశారు. వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఛగన్ భుజబల్, హసన్ ముష్రిఫ్, అదితి తత్కరేలు తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కేంద్ర కనుసన్నల్లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడులూ వారిపై జరిగాయి. మనీలాండరింగ్ కేసులో ఛగన్ భుజ్‌బల్ ఇప్పటికే రెండేండ్ల జైలు శిక్ష అనుభవించాడు.

అతనిపై ఇతర అవినీతికి సంబంధించిన కేసులు కోర్టులలో పెండింగ్‌లో ఉండటం గమనార్హం. హసన్ ముష్రిఫ్ కూడా ఈడీ టార్గెట్‌లో ఉన్నారు. గతంలో ఈడీ దాడులు జరపటంతో ఆయన బాంబే హైకోర్టును ఆశ్రయించారు. బినామీ ఆస్తుల సాయంతో ముష్రిఫ్ రూ. 100 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని బీజేపీ నేతలే ఆరోపించటం గమనార్హం. అలాగే తత్కరే కుమార్తె అదితి తట్కరే కూడా ఇటీవలి ఫిరాయింపుల్లో పాల్గొన్నది. నీటిపారుదల కుంభకోణంలో సునీల్ కూడా ఈడీ టార్గెట్‌లో ఉన్నాడు.

ఎన్సీపీ నేతల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆ పార్టీ నేత ప్రఫుల్ పటేల్ కూడా పాల్గొన్నారు. అతను కూడా ఈడీ టార్గెట్‌లో ఉన్నారు. గతంలో కేంద్రంలోని కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వంలో ఈయన కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా ఉన్నారు. ఈ సమయంలో, విమానాల కొనుగోలుతో సహా అతను తీసుకున్న వివిధ నిర్ణయాలకు సంబంధించి అతని పాత్ర ఈడీ పరిశీలనలో ఉంది. దీంతో పాటు మనీలాండరింగ్ కేసులోనూ ప్రఫుల్ పటేల్‌ను ఈడీ టార్గెట్ చేసింది.

ఒక్క మహారాష్ట్రలోనే కాదు.. 2014లో మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అనేక రాష్ట్రాల్లో పదే పదే ఇదే జరుగుతోందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మోడీ ఒకవైపు విపక్షాలపై అవినీతి ఆరోపణలు చేస్తూ ఎన్నికల ప్రసంగాలు చేస్తూనే మరోవైపు అదే అవినీతి అధికారులను అధికారంకోసం పార్టీలో చేర్చుకుంటున్నారు. ప్రస్తుత అసోం ముఖ్యమంత్రి, ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీకి కీలకంగా వ్యవహరిస్తున్న హిమంత విశ్వ శర్మను సైతం ఆయన అవినీతిని ఆయుధంగా వాడుకొని కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి తీసుకొచ్చి మంత్రి, ముఖ్యమంత్రి పదవులను కట్టబెట్టిన సంగతి రాజకీయ విశ్లేషకులు గుర్తు చేశారు.

పశ్చిమబెంగాల్‌లోని ప్రజలు రోజ్‌వ్యాలీ స్కామ్, శారదా స్కామ్, టీచర్ రిక్రూట్‌మెంట్ స్కామ్, బొగ్గు అక్రమ రవాణా స్కామ్‌లను ఎన్నటికీ మర్చిపోరు. అయితే, ఈ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికార తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ)లోని ముఖ్య నాయకులైన సువేందు అధికారి, ముకుల్ రాయ్, సోవన్ ఛటర్జీ, జితేంద్ర తివారీలను బీజేపీలో చేర్చుకొని బీజేపీ రాజకీయంగా లబ్దిపొందింది. వారిపై ఆరోపణలను మానేసింది. కేంద్ర సంస్థలతో వేధింపులను ఆపేసింది.

అవినీతి గురించి మాట్లాడుతున్న మోడీ.. సాక్షాత్తూ బీజేపీ పాలిత రాష్ట్రం మధ్యప్రదేశ్‌లో విద్యారంగంలో అతిపెద్ద కుంభకోణం 'వ్యాపం' బీజేపీ హయాంలోనే జరిగిందని మర్చిపోవటం పట్ల రాజకీయ పరిశీలకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆ సమయంలోనే అనుమానాస్పద స్థితిలో అరవందల మందికి పైగా చనిపోయారని మోడీ మర్చిపోయారన్నారు. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌పై తిరుగుబాటు అస్త్రంతో ప్రభుత్వాన్ని నడుపుతున్న జ్యోతిరాదిత్య సింధియా.. సొంత పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రభాత్ ఝూపై గతంలో ఆరోపణలు చేసిన విషయాన్ని కూడా మోడీ మర్చిపోయారన్నారు. కర్నాటక మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడియూరప్పపై తీవ్ర అవినీతి ఆరోపణలు రావడంతో ముఖ్యమంత్రి పదవిని వదులుకుని వెంటనే జైలుకు వెళ్లాల్సి వచ్చింది. ఈ ఆరోపణలు కూడా ఆయన బీజేపీని వీడి సొంత పార్టీ పెట్టడానికి కారణమయ్యాయి. భూ, మైనింగ్ కుంభకోణాల్లో పలుసార్లు జైలుకెళ్లిన యడియూరప్పకు మళ్లీ బీజేపీలోకి ఎంట్రీ ఇచ్చి తారుమారు రాజకీయాలు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రిని చేశారని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేశారు. కర్నాటకలోని బళ్లారి రెడ్డి సోదరులనూ బీజేపీ పెంచి పోషించిన విధానాన్ని ఈ సందర్భంగా ఉటంకించారు.

దేశ అజెండాగా రెజ్లర్ల సమస్య..

(మొదటిపేజీ తరువాయి)

భద్రతకు సంబంధించిందని చెప్పారు. అందుకే ఇది దేశ ప్రజల ఎజెండాగా మారిందని వివరించారు. ప్రధాని మోడీతో పాటు, హోం, క్రీడా శాఖల మంత్రులు కనీసం నోరు కూడా విప్పలేదంటే.. వీరు ఎవరి పక్షమో చెప్పకనే చెప్పారన్నారు. రెజ్లర్లు విధిలేని పరిస్థితుల్లో వారు ఢిల్లీలోని జంతర్‌మంతర్ దగ్గర ఆందోళనకు దిగారని తెలిపారు. నిందితుడిపై 40కిపైగా క్రిమినల్ కేసులున్నాయని చెప్పారు. అయినా అతన్ని వెనుకేసుకు వస్తున్నారంటే..ఈ అంశాలను ఓట్లు, సీట్లు, రాజకీయ అంశాలతో ముడి పెట్టి చూస్తున్నారనే విషయం అర్థమవుతుందన్నారు. సుప్రీంకోర్టు జోక్యంతో అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారని గుర్తుచేశారు. మహిళల భద్రతను బీజేపీ ప్రభుత్వం గాలికొదిలేసిందని ఈ సందర్భంగా ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. నూతన పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా జాతీయ జెండా చేబూని నిరసన తెలుపుతున్న రెజ్లర్లపై పోలీసుల దాష్టీకాన్ని ప్రదర్శించారని చెప్పారు. అయినా వారు జాతీయ జెండాను కిందపడకుండా సమున్నతంగా నిలిపారని గుర్తుచేశారు. కపిల్‌దేవ్,సానియామీర్జా, చోప్రా, నికిత్‌జరీన్, విరాట్‌కోహ్లి తదితర క్రీడాకారులు ఈ సంఘటనపట్ల ఆందోళన వ్యక్తం చేశారని తెలిపారు. సిమ్లాలో రెజ్లర్ల పోరాటానికి సంఘీభావం ప్రకటించేందుకు ఐక్యమవుతున్న విద్యార్థి, యువజన, మహిళా,ప్రజాతంత్ర, స్వచ్ఛంద సంస్థల కార్యక్రమాన్ని పోలీసులు విధ్వంసం చేశారని చెప్పారు. మల్లు లక్ష్మి మాట్లాడుతూ మహిళల భద్రత పట్ల ప్రభుత్వాలకు ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు.

చట్టం ఎవరికైనా ఒకటేననీ, ఎంపీలకు ఒక రకంగా, సామాన్యులకు మరో రకంగా పనిచేయటమేంటని ప్రశ్నించారు. వెంటనే బ్రిజ్‌భూషణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యక్షులు టి జ్యోతి మాట్లాడుతూ మహిళా మల్ల యోధులు దేశ ప్రతిష్టను పెంచారని గుర్తుచేశారు. ఫోక్సో చట్టాన్ని అమలు చేయటంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. ఉపాధ్యక్షులు బి హైమావతి మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రకాల తరగతుల పరిస్థితులు అధ్వాన్నంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం ప్రభుత్వం పతనం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు ఆశాలత, మాచర్ల భారతి పాల్గొన్నారు.

గిడ్డంగుల కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా వేద రజినిసాయిచంద్

- ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా వేద రజిని సాయిచంద్‌ను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. పదవీ కాలం రెండేండ్లపాటు ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇటీవల గుండెపోటుతో ఉద్యమకారుడు, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మెన్ వేద సాయిచంద్ మరణించాడు. ఆయన భార్యకు చైర్మెన్ పదవీ ఇవ్వడంతోపాటు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని సీఎం కేసీఆర్ నిర్ణయించినట్టు మంత్రి కేటీఆర్ వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే చైర్మెన్‌గా నియమిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల కాపీని రాష్ట్ర ప్రభుత్వం తరుపున విప్, ఎమ్మెల్యే బాల్కసుమన్, సింగరేణి కార్మిక సంఘం అధ్యక్షులు కంగర్ల మల్లయ్య, బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి దాసోజు శ్రవణ్ తదితరులు కలిసి రజినికి అందజేశారు.

కలుషిత ఆహారం తిని....

- కేజీబీవీ విద్యార్థినులకు అస్వస్థత
- ఎమ్మెల్యే, జిల్లా అధికారుల సందర్శన
- విద్యార్థి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆహారం కలుషితమై కేజీబీవీ విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన వనపర్తి జిల్లా అమరచింత మండలం పాంరెడ్డిపల్లి గ్రామ సమీపంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం జరిగింది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మొత్తం 270 మంది విద్యార్థినులు విద్యను అభ్యసిస్తున్నారు. గురువారం రాత్రి వంకాయ, సాంబారుతో భోజనం చేశారు.

అయితే, తెల్ల వారుజామున విద్యార్థినులకు కడుపునొప్పితో పాటు విరేచనాలు అయ్యాయి. అక్కడి సిబ్బందికి చెబితే ఏమీ కాదని పట్టించుకోలేదు. ఉదయం 40 మంది విద్యార్థినులు కడుపునొప్పి, విరేచనాలతో తీవ్ర ఇబ్బంది పడ్డారు. దాంతో సమీపంలోని అమరచింత ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. డాక్టర్ అక్షయ్ కుమార్, సాజిదాబేగం, సిబ్బంది చికిత్స అందించా రు. విద్యార్థినుల్లో 8 మందిని మెరుగైన వైద్యం కోసం వనపర్తి జిల్లా ఆస్పత్రికి అంబులెన్స్‌లో తరలించారు.

అధికారుల సందర్శన

ఆత్మకూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను జిల్లా వైద్యఆరోగ్య శాఖ అడిషనల్ అధికారి శ్రీనివాసులు, అమరచింత తహసీల్దార్ షేక్ చాంద్ పాషా, ఆత్మకూర్ తహసీల్దార్ సింధుజ, మండల విద్యాధికారి భాస్కర్‌సింగ్ పరామర్శించారు. వైద్య సేవలపై డాక్టర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాసులు విలేకరులతో మాట్లాడుతూ.. ఆహారం కలుషితమవ్వడం వల్ల విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని, ప్రమాదమేమీ లేదని చెప్పారు. మధ్యాహ్నం బాలికలను తిరిగి హాస్టల్‌కు పంపించారు. కేజీబీవీలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేశారు.

విద్యార్థినులను పరామర్శించిన ఎమ్మెల్యే

ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో విద్యార్థినులను పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం అమరచింత సమీపంలో గల కేజీబీవీ విద్యాలయాన్ని సందర్శించారు. ఉన్నతాధికారులతో పూర్తి స్థాయి విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థి సంఘాల ధర్నా

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినుల అస్వస్థతపై విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆత్మకూరు పట్టణంలోని గాంధీచౌక్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సరైన ఆహారం, పరిశుభ్రత పాటించకపోవడం.. అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లే ఇలా జరిగిందని అన్నారు. ఈ ఘటనకు కారకులైన వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను సందర్శించి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి.రాఘవేంద్ర, పీడీఎస్‌యూ జిల్లా సహ కార్యదర్శి వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహకార దర్శి రాఘవ, సీపీఐ(ఎం) ఆత్మకూరు మండల కార్యదర్శి శ్రీహరి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి మద్దతు పలికారు.

బర్నింగ్ ట్రైన్

(మొదటిపేజీ తరువాయి)

అందించారు. కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, మైనార్టీ సంక్షేమ అధికారి యాదయ్య ప్రిన్సిపాల్‌ను అభినందించారు. కాగా ఘటనా స్థలాన్ని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సందర్శించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. లోకో పైలెట్ అప్రమత్తత వల్ల పెను ప్రమాదం తప్పిందని అధికారులు అన్నారు. రైల్వే ఉన్నతాధికారులు పరిశీలించారు. అనంతరం రైలును సికింద్రాబాద్‌కు తరలించారు. దూమపానం వల్లే షార్ట్‌సర్క్యూట్ జరిగిందని ప్రయాణికులు చెప్పారు.

10పది ఫైరింజన్లతో మంటలార్పిన సిబ్బంది

ఉదయం ప్రమాదం జరగ్గానే సమాచారం అందుకున్న కలెక్టర్ పమేలా సత్పతి ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందికి ఫైర్ సిబ్బందికి తెలియజేశారు. ప్రమాదం బొమ్మాయిపల్లి రైల్వే స్టేషన్‌కు దూరంలో జరగడంతో ఘటనా స్థలానికి చేరుకోవడానికి ఫైర్ సిబ్బంది చాలా ఇబ్బంది పడ్డారు. ఈ క్రమంలో ఇతర బోగీలకు మంటలు అంటుకోకుండా రైల్వే సిబ్బంది జాయింట్లను విడదీశారు. 10 ఫైర్ ఇంజిన్లతో ఫైర్ సిబ్బంది మంటలను ఆపేశారు. 8 ఏసీ బోగీలు కాలిపోయాయి.

సహాయక చర్యల్లో దక్షిణ మధ్య రైల్వే జీఎం

దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ ఘటనా స్థలంలో సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రమాదంపై విచారణ జరుపుతామన్నారు. మానవ తప్పిదమా.. ప్రమాదవశాత్తు జరిగిందా తేలుస్తామన్నారు.

ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం

ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందంలో 22 మంది సహాయక చర్యల్లో పాల్గొన్నట్టు ఎన్‌డీఆర్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ ముఖేష్ తెలిపారు. ప్రమాదం పగటివేల జరగడం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని, అదే రాత్రివేళ అయితే ప్రమాద తీవ్రత చాలా ఎక్కువగా ఉండేదని అన్నారు. కాలిపోయిన బోగీల్లో ఎవరివైనా విలువైన పత్రా లు, సర్టిఫికెట్లులాంటివి ఉంటే మా పరిధిలో అవి ఇప్పించే ప్రయత్నం చేస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బాధితులకు హామీ ఇచ్చారు. ఘటనా స్థలానికి సీపీఐ (ఎం), బీఆర్ఎస్, సీపీఐ, కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేరుకొని ప్రయాణికులకు సహాయక చర్యలు చేపట్టారు. వారికి మంచినీరు. ఆహార పదార్థాలు అందించారు.

కామ్రేడ్ మాలిని భట్టాచార్య సురక్షితం

ప్రమాదం జరిగిన రైలులోనే ఉన్న ఐద్వా కేంద్ర కమిటీ సభ్యురాలు మాలిని భట్టాచార్య సురక్షితంగా బయటపడ్డారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.



జహంగీర్ ఇచ్చిన సమాచారం మేరకు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, ఆఫీస్ కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేశ్ ఆమెను ఘటనా స్థలం నుంచి బీబీనగర్‌లోని గాడి శ్రీనివాస్ ఇంటికి తీసుకెళ్లారు. అనంతరం కారులో హైదరాబాద్‌కు పంపించారు.

బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైలు ప్రమాదాలు

- పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలి: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైలు ప్రమాదాలు జరుగుతున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. తెలంగాణలోని భువనగిరి జిల్లా పగిడిపల్లి-బొమ్మాయిపల్లి మధ్య సికింద్రాబాద్ నుంచి వస్తున్న ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగి బోగీలు కాలిపోవడం బాధాకరమని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రమాదంలో కొంతమంది ప్రయాణికుల ధ్రువపత్రాలు, సామాగ్రి తదితరాలు కాలి బూడిదైపోయాయని పేర్కొన్నారు. ప్రయాణికులు వారి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బయటపడ్డారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రైల్వే శాఖ అనుసరిస్తున్న నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని విమర్శించారు. రైల్వే లైన్లు, సిగ్నల్ వ్యవస్థ, ట్రాకుల ఆధునీకరణ, బోగీల మరమ్మతులు, అవసరమైన సదుపాయాలు చేపట్టకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయని వివరించారు. అలాగే రైల్వేశాఖలో ఖాళీగా ఉన్న లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేయక పోవడం కూడా మరొక కారణమని తెలిపారు. ఈ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

చూపంతా అటువైపే...

(మొదటిపేజీ తరువాయి)

చంద్రశేఖర్‌రావు గజ్వేల్, ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సిద్దిపేట నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాంగ్రెస్ నుంచి తూర్పు జయప్రకాశ్‌రెడ్డి(జగ్గారెడ్డి) సంగారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో రఘునందన్‌రావు బీజేపీ నుంచి గెలిచారు.

ఆ ప్రాంతాల్లో బీఆర్ఎస్ గట్టి అభ్యర్థులు

వచ్చే ఎన్నికల్లో 10 అసెంబ్లీ స్థానాల్లోనూ గెలిచేందుకు బీఆర్ఎస్ వ్యూహరచన చేస్తోంది. మూడు జిల్లాలకు మూడు మెడికల్ కళాశాలు, పదుల సంఖ్యలో పరిశ్రమలొచ్చాయి. కాళేశ్వరం, గౌరవెల్లి వంటి ప్రాజెక్టులు పూర్తయ్యాయి. బసవేశ్వర, సంఘమేశ్వర లిఫ్ట్ పనులు నడుస్తున్నాయి. సంక్షేమ పథకాలు ఎక్కువ మందికి అందించడంలో కేసీఆర్, హరీశ్‌రావు ఇద్దరి పాత్ర ఉంది. ప్రభుత్వ పరంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దశాబ్ది ఉత్సవాలను రాజకీయ వేదికలుగా ఉపయోగపెట్టుకున్నారు. పార్టీ పరంగా క్యాడర్‌ను యాక్టీవ్ చేసేందుకు ఆత్మీయ సమ్మేళనాలకు భారీ ఎత్తున సమీకరించారు. ఎమ్మెల్యేలు లేని రెండు నియోజకవర్గాల్లో గెలుపు గుర్రాల్ని బరిలోకి దించే ప్రయత్నాల్లో ఉన్నారు. దుబ్బాకలో రఘునందన్‌రావును ఓడించేందుకు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని సిద్ధం చేశారు. ఆయన నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. సంగారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింత ప్రభాకర్ అనారోగ్యంతో ఉన్నారు. దీంతో కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డికి ధీటైన అభ్యర్థిని పోటీ పెట్టేందుకు ఎమ్మెల్సీ, మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. లేదంటే జంగారెడ్డికే బీఆర్ఎస్ కండువా కప్పాలనే వ్యూహంతో చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో ఒకరిద్దర్ని మార్చాల్సి వస్తే ప్రత్యామ్నాయ అభ్యర్థుల్ని కూడా బీఆర్ఎస్ అధిష్టానం పరిశీలిస్తున్నట్టు తెలిసింది.. జహీరాబాద్‌లో టీపీసీసీ సభ్యులు ఎస్.నరోత్తంతో సీఎం కేసీఆర్ స్వయంగా మాట్లాడి పార్టీలో చేర్చుకున్నారు. ఆర్థిక పరిపుష్టి కల్గిన ఆయన్ను బీఆర్ఎస్‌లో చేర్చుకుని కాంగ్రెస్‌కు షాక్ ఇచ్చారు. కాంగ్రెస్‌కు చెందిన ఓ మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలతో హరీశ్‌రావు చర్చలు జరుపుతున్నట్టు విశ్వసనీయ సమాచారం.

ఇంకా మేల్కొనని హస్తం

ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ రెండో పెద్ద పార్టీగా ఉంది. ఒకప్పుడు మెదక్ కాంగ్రెస్‌పార్టీకి పెట్టనికోట. రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాయకులున్నా ఆశించిన స్థానాల్లో గెలవలేదు. రేవంత్‌రెడ్డి అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న తర్వాత కొంత యాక్టివ్ అయినా.. ఐక్యత మాత్రం లేదు. ప్రస్తుతం రాహుల్ జోడో యాత్రను జిల్లాలో సక్సెస్ చేశారు. కర్నాటకలో గెలుపు తరువాత కార్యకర్తల్లో జోష్ పెరగింది. కాకపోతే నియోజకవర్గాల్లో గ్రూపుల లొల్లి ఎక్కువైంది. ఇద్దరు మాజీ మంత్రులు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలున్నా వారంత పార్టీని ఐక్యంగా నడిపేందుకు చొరవ చూపట్లేదన్నది క్యాడర్ ఆవేదన. సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి మౌనంగా ఉంటున్నారు. ఢిల్లీ సమావేశానికి వెళ్లి రాహుల్‌ను కలిసినా ఖమ్మం సభలో తనకు తగిన ప్రాధాన్యత దక్కలేదని అసంతృప్తిలో ఉన్నారు. జగ్గారెడ్డి కాంగ్రెస్‌ను వీడే అవకాశముందనే ప్రచారముంది. ఆయన పార్టీ మారితే సంగారెడ్డిలో కాంగ్రెస్‌కు చెప్పుకోదగ్గ లీడరే ఉండరు. జహీరాబాద్‌లో మాజీ మంత్రి గీతారెడ్డితో గ్రూపు తగాదాల్ని భరించలేక నరోత్తం కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారని ప్రచారం జరుగుతోంది. మాజీ ఉపముఖ్యమంత్రి దామోదరరాజనర్సింహ్మ ఆందోల్‌కే పరిమితమయ్యారు. ఆయన కూడా పార్టీ వీడుతారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. పటాన్‌చెరులో కాట శ్రీను, గాలి అనిల్, దుబ్బాకలో చెరుకు శ్రీనివాసరెడ్డి, కత్తి కార్తిక గ్రూపులున్నాయి. సిద్దిపేట, మెదక్, నర్సాపూర్‌లోనూ ఇదే పరిస్థితి. ఎన్నికల వేళ బీజేపీ, బీఆర్ఎస్‌లోని అసమ్మతి నాయకుల్ని పార్టీలో చేర్చుకునేందుకు రేవంత్‌రెడ్డి ప్లాన్ చేస్తున్నారనే చర్చ ఉంది. విజయశాంతి, బీఆర్ఎస్‌లో టికెట్ రాని ఒకరిద్దరు కూడా కాంగ్రెస్ టచ్‌లో ఉన్నారనే చర్చ నడుస్తోంది.

అయోమయంలో బీజేపీ

ఉమ్మడి మెదక్ జిల్లా బీజేపీలో అయోమయ పరిస్థితి నెలకొంది. ఆ పార్టీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ఇటీవల ఢిల్లీ వేదికగా విలేకరుల చిట్‌చాట్‌లో బండి సంజయ్‌తో పాటు జాతీయ అధ్యక్షులు నడ్డాపై వ్యతిరేక కామెంట్‌లు చేసినట్టు మీడియాలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఆయన మాట్లాడిన ఒరిజినల్ ఆడియోలతో అధిష్టానానికి ఆ పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు.

రెండు రోజులుగా రఘునందన్‌రావుకు వ్యతిరేకంగా దుబ్బాకలో బీజేపీ శ్రేణులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఆయన కూడా పార్టీ మారడం కోసమే పార్టీ పట్ల వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నట్టు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. వచ్చే ఎన్నికల్లో తాను గెలిచేందుకు వీలున్న బీఆర్ఎస్ లేదంటే కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతారనే ప్రచారముంది. మరో పక్క ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరిన బాబుమోహన్, విజయశాంతి, నందీశ్వర్‌గౌడ్, శివరాజ్‌పాటిల్, జైపాల్‌రెడ్డి, మురళీధర్‌యాదవ్, చక్రధర్‌గౌడ్, శ్రీకాంత్ గౌడ్ వంటి నాయకులు చివరి వరకూ ఆ పార్టీలో ఉంటారనే గ్యారంటీ లేదని సంప్రదాయ బీజేపీ శ్రేణులు చెబుతున్నారు.

మోడీ మరో మోసం

(మొదటిపేజీ తరువాయి)

సిటీ సరిహద్దుల్లోని విశాల ప్రాంగణాలు కలిగిన పాఠశాలల్లో పార్కింగ్ ఏర్పాటు చేశారు.

పోలీసుల అదుపులో ప్రతిపక్ష నేతలు

ప్రధాని మోడి పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ నేతలను పోలీసులు ముందస్తుగా శుక్రవారమే అదుపులోకి తీసుకున్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును హన్మకొండ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్.రంగయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు నలిగంటి రత్నమాల, నాయకులు ముక్కెర రామస్వామి, కాంగ్రెస్ నాయకులు కరాటే ప్రభాకర్, బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్‌ను మట్టెవాడ పోలీసులు అదుపులోకి తీసుకొని మడికొండ పిటిసికి తరలించారు. జనగామ డీసీసీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకొని మడికొండలోని పోలీసు ట్రైనింగ్ కాలేజీకి తరలించారు. మడికొండ పిటిసిలో కాంగ్రెస్ కార్యకర్తలు మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. హన్మకొండ జిల్లా సీపీఐ(ఎం) నాయకులు కాడబోయిన లింగయ్యను ఐనవోలు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులును నెక్కొండ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బికెఎంయు నాయకులు జాతీయ నాయకులు టి.వెంకట్రాములును హన్మకొండ పోలీసులు తీసుకున్నారు. అరెస్టులపై విపక్ష నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మోడీ రాకను ప్రజలు వ్యతిరేకించాలి

- సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి
- జిల్లాలో నిరసన కార్యక్రమాలకు పిలుపు

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్ర విభజన హామీలను అమలు చేయని ప్రధానమంత్రి మోడీ వరంగల్ పర్యటనను ప్రజలు వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని పసర పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడి 9 ఏండ్లు పూర్తయినా.. రాష్ట్ర విభజన హామీల్లో కేంద్రం ఒక్కటీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ ఈనెల 8న వరంగల్‌కు వస్తున్నారని.. విభజన హామీలపై ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ములుగు జిల్లాలో గిరిజన యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం 576 ఎకరాలు సేకరించి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే.. భూమి ఇవ్వలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పడం దుర్మార్గమన్నారు. వెంటనే గిరిజన యూనివర్సిటీపై మోడీ ప్రకటన చేయాలని, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీల ఏర్పాటు సంగతేంటో తెలియజేయాలని డిమాండ్ చేశారు. విభజన హామీలు అమలు చేయని మోడీ రాకను వ్యతిరేకిస్తూ శనివారం జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు.నాయకులు పొదిల్లా చిట్టిబాబు, గొంది రాజేష్, అంబాల పోశాలు, క్యాతం సూర్యనారాయణ, సోమ మల్లారెడ్డి, బొచ్చు సంజీవ, గణేష్, రాజేశ్వరి, కవిత, రజిత, అశోక్ రాంబాబు, అచ్చమ్మ పాల్గొన్నారు.

డీసీసీబీ ఏటీఎంలలో చోరీ

- నాలుగు చోట్ల రూ.10.60 లక్షల అపహరణ
- ఖమ్మం, తల్లాడ, పెనుబల్లి, వైరాలో తస్కరణ
- సీసీ టీవీ ఫుటేజీలకు చిక్కిన నిందితులు
- రాజస్థాన్, బీహార్ అడ్రస్‌లతో ఆధారాలు

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) ఖమ్మం జిల్లాలోని నాలుగు బ్రాంచీల పరిధిలోని ఏటీఎంలలో వరుసగా చోరీలు జరుగుతున్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు పలు రకాల ఏటీఎం కార్డులు ఉపయోగించి ఈ చోరీకి పాల్పడుతున్నట్టు ఆధారాలు లభ్యమయ్యాయి. ఖమ్మం, వైరా, తల్లాడ, పెనుబల్లి ఏటీఎంలలో మొత్తం రూ.10.60 లక్షలు అపహరణకు గురైనట్టు బ్యాంక్ అధికారులు గుర్తించి శుక్రవారం ఆయా పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేశారు. చోరీకి పాల్పడిన వారి ఫొటోలు ఏటీఎంలలోని సీసీ కెమెరాలకు చిక్కాయి. ఉపయోగించిన ఏటీఎం కార్డుల ఆధారంగా నిందితులు రాజస్థాన్, బీహార్ రాష్ట్రాలకు చెందిన వారీగా పోలీసులు గుర్తించారు. నలుగురు వ్యక్తులు ఓ ముఠాగా ఏర్పడి ఈ చోరీలకు పాల్పడుతున్నట్టు భావిస్తున్నారు. ఈనెల 1వ తేదీ నుంచి మొదలైన ఈ చోరీల పరంపర గురువారం రాత్రి వరకు కొనసాగింది. అయితే, బ్యాంక్ అధికారులు గుర్తించడం ఆలస్యమైంది. ఏటీఎంలో నగదు తీసుకెళ్లకుండా అకౌంట్ టూ అకౌంట్ ట్రాన్స్‌ఫర్ చేసినట్టు తెలుస్తోంది. దీనివల్ల ఏటీఎంలో నగదు తగ్గకపోవడంతో బ్యాంక్ అధికారులు గుర్తించడం ఆలస్యమైంది.

11 డెబిట్ కార్డుల సహాయంతో..

మొత్తం నలుగురు నిందితులు 11 డెబిట్ కార్డుల సహాయంతో ఒక్కొక్క చోట 20 నుంచి 30 సార్లకు పైగా నగదును తమ అకౌంట్లలోకి ట్రాన్స్‌ఫర్ చేసినట్టుగా పోలీసులు గుర్తించారు. పెనుబల్లిలో డీసీసీబీ ఏటీఎంకి సమీపంలో ఉన్న ఆగ్రోస్ పురుగుల మందు దుకాణంలోనూ చోరీ జరిగింది. రూ.1.50 లక్షలు మాయం అయింది. ఇది కూడా ఈ ముఠా పనేనని అనుమానిస్తున్నారు. ఆయా అకౌంట్లోకి ట్రాన్స్‌ఫర్ అయిన నగదును తిరిగి బ్యాంకు అకౌంట్‌లోకి రప్పించేందుకు బ్యాంక్ సిబ్బంది చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. తల్లాడలో ఒకటో తేదీ రాత్రి రూ.2.80 లక్షలు అపహరణకు గురికాగా, నాలుగో తేదీ బ్యాంకు సిబ్బంది గుర్తించారు. పై అధికారులకు విషయం తెలియజేశారు. వారి సూచన మేరకు బ్యాంక్ మేనేజర్ రమ్యశ్రీ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఖమ్మంలో 6వ తేదీ నగదు అపహరణ జరిగింది. డీసీసీబీ ప్రధాన బ్రాంచ్ ఏటీఎం నుంచి రూ.2.30 లక్షలు చోరీకి గురైన విషయాన్ని సిబ్బంది గుర్తించి శుక్రవారం ఖమ్మం త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిఐ సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు. పెనుబల్లి డీసీసీబీ ఏటీఎం నుంచి రూ.2 లక్షలు ఆరో తేదీ రాత్రి 9 గంటల సమయాన అపహరణకు గురైనట్టు సీసీటీవీ ఫుటేజ్‌ల ద్వారా తెలుస్తోంది. బ్యాంక్ మేనేజర్ శుక్రవారం ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. దీనికి నాలుగు రోజుల ముందు స్థానిక ఆగ్రోస్ పురుగుమందుల షాప్‌లోనూ ఇదే ముఠా చోరీకి పాల్పడినట్టు తెలుస్తోంది. వైరాలోని డీసీసీబీ ఎటిఎం నుంచి రూ.3 లక్షలకు పైగా నగదు అపహరణ జరిగినట్టు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గతంలో తిరుమలపాలెం మండల కేంద్రంలోని శాఖలో కొద్ది రోజుల వ్యవధిలో రెండు పర్యాయాలు చోరీలు జరిగాయి. ఆ ఘటనలను మరవకముందే డీసీసీబీ ఏటీఎంలలో నగదు చోరీకి గురవడం చర్చనీయాంశంగా మారింది.

నగదు ఉన్నట్టు చూపిస్తోంది.. అందుకే గుర్తించటం ఆలస్యం
వీరబాబు, సీఈవో, డీసీసీబీ, ఖమ్మం

ఏటీఎంలో నగదు ఉన్నట్టు చూపిస్తుండటంతో చోరీలను గుర్తించడం ఆలస్యమైంది. నిందితులు సీసీటీవీ ఫుటేజ్‌లకు చిక్కారు. ఆ ఫొటోలు, వారి అకౌంట్ వివరాల ఆధారంగా పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేశాం. నలుగురు ఈ దొంగతనాలకు పాల్పడినట్టు తెలుస్తోంది. వారి అకౌంట్లకు బదిలీ అయిన నగదును వెనక్కి రప్పించేందుకు ప్రయత్నం చేశాం. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు అన్నీ ఉన్నాయి కాబట్టి దొంగలు పట్టు పడతారన్న విశ్వాసంతో ఉన్నాం.

జీపీ కార్మికులకు రూ.21వేల వేతనం ఇవ్వాలి

- అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి
- రెండో రోజూ కొనసాగిన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ- విలేకరులు



గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి.. కనీస వేతనం రూ. 21వేలు ఇవ్వాని అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీపీ కార్మికుల సమ్మె రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం కూడా కొనసాగింది. యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు జయలక్ష్మి మద్దతు తెలిపి మాట్లాడారు. జీవో 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. భువనగిరిలో పంచాయతీ కార్మికుల సమ్మెకు సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. సంస్థాన్ నారాయణపురంలో కార్మికులు వంటావార్పు చేసి నిరసన తెలిపారు. ఖమ్మం రూరల్‌లో జేఏసీ రాష్ట్ర చైర్మెన్ పాలడుగు భాస్కర్ దీక్షా శిబిరాన్ని సందర్శించి, సంఘీభావం తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం రూరల్‌లో సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మణుగూరులో సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపింది.

వృత్తిదారులకు చేయూతనివ్వాలి..

- మండల సొసైటీలకే ప్రభుత్వ సంస్థల బట్టలు ఉతికే పనిని కేటాయించాలి
- రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారికి వినతి
- తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వృత్తిదారులకే ప్రభుత్వ సంస్థల బట్టలు ఉతికే పనిని కేటాయించాలని జీవో నెం102ను విడుదల చేసిందనీ, అందులో స్పష్టమైన విధివిధానాలను రూపొందించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు. మున్సిపాలిటీ, మండలాన్ని యూనిట్‌గా తీసుకుని సొసైటీలను గుర్తించాలని కోరారు. మండలం సొసైటీలకే ప్రభుత్వ సంస్థల బట్టలు ఉతికే పనిని కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఆస్పత్రులు, పోలీసు శాఖ, ప్రత్యేక బెటాలియన్లు, విశ్రాంతి భవనాలు, దేవస్థానాలు, హాస్టళ్లలో వాషింగ్ ప్లాంట్లను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. టెండర్ విధానం లేకుండా ఇవ్వాలని కోరారు. పీసు రేటు నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. సొసైటీ సభ్యులకు ఆరోగ్య, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వృత్తిదారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలనీ, బీసీ, సాంఘీక సంక్షేమ, మైనార్టీ గురుకులాలతోపాటు టూరిజంశాఖ పనులను కూడా రజక వృత్తిదారులకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య, ఉపాధ్యక్షులు ఎం బాలకృష్ణ, జ్యోతి ఉపేందర్,సి మల్లేశ్, సీహెచ్ వెంకటస్వామి, ఎస్ సునీత పాల్గొన్నారు.

మహారాష్ట్రలో దారుణం

- గిరిజన మహిళపై సామూహిక లైంగికదాడి
- ఒకరి అరెస్టు.. సతారాలో ఘటన

ముంబయి : మధ్యప్రదేశ్‌లో గిరిజనుడిపై బీజేపీ ఎమ్మెల్యే అనుచరుడు మూత్రవిసర్జన ఘటన మరువక ముందే.. బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం పాలిస్తున్న మహారాష్ట్రలో ఘోరం చోటు చేసుకున్నది. ఒక గిరిజన మహిళపై సామూహిక లైంగికదాడి జరిగింది. సతారాలో జరిగిన ఈ ఘటనలో పోలీసులు ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. గతనెల 19న జరిగిన ఈ ఘటన.. తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై గిరిజన సంఘాలు, మహిళ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. పోలీ సులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధితురా లు (26) రాయ్‌గడ్ జిల్లాలోని సుదగఢ్‌కు చెందిన వ్యక్తి. ఆమె తన భర్త, పిల్లలతో కలిసి సతా రాలో నిందితుడైన యజమాని పొలంలో పనికి వెళ్లారు. అయి తే, ఆ సమయంలో యజ మాని ఆ మహిళపై లైంగిక దాడికి తెగబడ్డాడు. ఆయనతో పాటు మరికొందరూ సదరు మహిళపై దారుణానికి పాల్పడ్డారు.

రోడ్డు సమస్యను పరిష్కరించిన డివిజన్ అధ్యక్షుడు



నవతెలంగాణ- వనస్థలిపురం

కాంట్రాక్టర్, కాలనీ వాసుల మధ్య అంతర్గతంగా కొన్ని సమస్యలు రావడం వలన బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని సత్యసాగర్ కాలనీలో చేపట్టిన రోడ్డు పనులను ఆగిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి స్థానికుల విజ్ఞప్తి మేరకు శుక్రవారం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులందరితో చర్చించి.. రోడ్డు సమస్యను ఒక కొలిక్కి తీసుకొచ్చారు. వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యపురి సీఐగా నాగార్జున



నవతెలంగాణ- చైతన్యపురి

చైతన్యపురి సీఐగా బి. నాగార్జున శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. 2009 బ్యాచ్‌కు చెందిన నాగార్జున గతంలో మేడ్చల్, వనస్థలిపురం స్టేషన్లలో ఏఎస్ఐగాను, సీసీఎస్‌లో ఎస్ఐ, ఇన్‌స్పెక్టర్‌గా...హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో డీఐగా, రాచకొండ కమిషనర్ పరిధిలోని పీడీ యాక్టీసెల్ లో బాధ్యతలు నిర్వహించారు. తాజాగా వనస్థలిపురం ట్రాఫిక్ సీఐ నుండి చైతన్యపురి ఎస్ హెచ్ ఓగా బాధ్యతలు చేపట్టారు. ఎన్నో కేసులో బాధితులకు న్యాయం జరిగేలా చేయడంతో పాటు, హయత్ నగర్‌లో చెడ్డి గ్యాంగ్ కేసులో నిందితులకు ఏడు సంవత్సరాల శిక్ష పడే విధంగా చేసి, మంచి పేరు తెచ్చుకున్న అధికారిగా గుర్తింపు కూడా పొందారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

- ఉప్పల శ్రీనివాస గుప్త



నవతెలంగాణ-నాగోలు

సీఎం సహాయ నిధి పేదలకు వరం అని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య సామాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని బాలాజీ నగర్‌కు చెందిన జి. పద్మ కు రూ.45 వేలు, జి. ఝాన్సీకి రూ. 50వేలు విలువ గల చెక్కులు మంజూరయ్యాయి. శుక్రవారం లబ్ధిదారులకు ఆ చెక్కులను శ్రీనివాస్ గుప్త అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలను ఆదుకునేందుకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని కొనియాడారు. ఎంతో మంది నిరుపేదలు వ్యాధుల బారిన పడి కార్పొరేట్ వైద్యం కోసం ఎదురు చూస్తున్న తరుణంలో ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించి ఆదుకుంటుందని పేర్కొన్నారు. అర్హులు సీఎంఆర్ఎఫ్‌ను వినియోగించుకోవాలని కోరారు.

ఎల్బీనగర్‌లో రోడ్లు, డ్రయినేజీల సమస్యలు

- జనసేన ఎల్బీనగర్ ఇన్‌చార్జి సాయి శిరీష



నవతెలంగాణ-ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ, తదితర సమస్యలు ఎక్కువగా ఉన్నాయని జనసేన పార్టీ ఎల్బీనగర్ ఇంచార్జి సాయి శిరీష పొన్నూరు అన్నారు. శుక్రవారం జీహెచ్ ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎస్ఎన్‌డీపీ వర్క్స్ ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉన్నాయని అన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న రోడ్స్, డ్రైనేజీ సమస్యల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ పొంగి మురుగు నీరంతా రోడ్లపైకి వస్తుంది. దీంతో పిల్లలు, పెద్దలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అందుకే ఈ విషయమై ప్రజల తరఫున జనసేన పార్టీ నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసనలో నియోజకవర్గ నాయకులు, మహిళా నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో స్థలాలు కబ్జా : మల్‌రెడ్డి రాంరెడ్డి



నవతెలంగాణ-ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో 58, 59 జీవో వలన పలు పార్కుల స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జి మల్ రెడ్డి రాం రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ గతంలో హయత్ నగర్ లో దోబీ ఘాట్ కోసం కేటాయించిన రెండు ఎకరాల స్థలంలో ఒక ఎకరం కబ్జాకు గురయిందని, మిగిలిన ఒక్క ఎకరానికి కూడా ఫెన్సింగ్ వేసి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న అధికార పార్టీ నాయకులు..బంజారా కాలనీలో కమ్యూనిటీ హాల్ కోసం కేటాయించిన స్థలాన్ని కూడా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. చైతన్యపురి డివిజన్ పరిధిలోని మారుతి నగర్ లోని గుడి స్థలం కూడా కబ్జాకు గురయ్యిందని తెలిపారు. ఎల్బీనగర్‌లోని పలు కాలనీల సమస్యలను ఎంపీ రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. తక్షణమే స్పందించిన ఎంపీ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు లేటర్ రాసినట్లు వివరించారు. స్వయంగా వెళ్లి ఎంపీ లెటర్‌ను కలెక్టర్ ఎస్ హరీష్‌కు అందజేసినట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించారని రాంరెడ్డి తెలియజేశారు.

'దశల వారీగా సమస్యలు పరిష్కరిస్తా'



నవతెలంగాణ - హస్తినాపురం

ఇంద్రప్రస్థ కాలనీ ఫేస్ 1 లో నెలకొన్న మౌలిక సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని కార్పొరేటర్ బానోత్ సుజాతా నాయక్ అన్నారు. శుక్రవారం ఇంద్రప్రస్థ కాలనీ ఫేస్ 1లో కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు ప్రణాళికను రూపొందిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సత్తినేని రామ్ రెడ్డి, నాగయ్య, ఆంజనేయులు, యాదగిరి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,రమేష్, మాలాద్రి రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్ద చెరువును దత్తత తీసుకున్న గ్రీన్ లీవ్స్ స్వచ్ఛంద సంస్థ



నవతెలంగాణ-హయత్ నగర్

చెరువులను కాపాడడం కోసం దత్తత తీసుకోవడం చాలా గొప్ప విషయం అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న పెద్ద చెరువును సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రీన్ లీవ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఎంతో ఉదారమైన మనస్సుతో ముందుకు వచ్చి..మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పెద్ద చెరువును దత్తత తీసుకోవడం, దానిలో భాగంగా రాబోయే రోజుల్లో ఈ చెరువును ఎంతో సుందరీకరణ చేయడం జరుగుతుందని అన్నారు. చెరువు చుట్టూ ఉన్న కొంత మేర స్థలంలో చిన్న పిల్లలు ఆడుకోవడానికి అన్ని సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పక్కనే ఉన్న అమ్మదయ కాలనీ నందు ఉన్న పార్క్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్, అనిల్ చౌదరి, గ్రీన్ లీవ్స్ సంస్థ సభ్యులు శ్రీశ్రీరెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు.

కబ్జా అని నిరూపిస్తే.. కట్టుబట్టలతో బయటకెళ్తా

- మంత్రి మల్లారెడ్డికి వజ్రేష్ యాదవ్ సవాల్



నవతెలంగాణ - బోడుప్పల్

తన భార్య పేరిటా ఉన్న పట్టా భూమి కబ్జా అని నిరూపిస్తే ..కట్టు బట్టలతో ఊరు విడిచి వెళ్తానని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ మంత్రి మల్లారెడ్డికి సవాల్ విసిరారు. శుక్రవారం బోడుప్పల్‌లో మాజీ సర్పంచ్, భూమి యాజమాని తోటకూర లక్ష్మీ యాదవ్, కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్, భూమి పట్టదారులు పన్నాల జనార్ధన్ రెడ్డి, బుచ్చిరెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబరు 85లో పన్నాల జనార్ధన్ రెడ్డి, బుచ్చిరెడ్డి ల నుండి మా భార్య తండ్రి గంగాదేవి బుచ్చయ్య 3.2 ఎకరాల భూమిని కొనుగోలు చేసి.. 2008లో రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని వివరించారు. దానికి అన్ని రకాల పాస్ పుస్తకాలు సర్కారు నుండి వచ్చాయని అన్నారు.

మా మామ చనిపోయిన అనంతరం వారసురాలైన తన భార్యపేరిటా భూమి మార్పిడి చేసుకుని పాస్ పుస్తకాలు తీసుకుని, తెలంగాణ వచ్చాకా కేసీఆర్ సర్కారు ఇచ్చిన తెలంగాణ పట్టదారు పాస్ పుస్తకం కూడా వచ్చిందని..అంతేకాదు రైతు బంధు కూడా జమ అవుతుందని చెప్పారు. ఈ భూమిపై వివాదం వచ్చినప్పుడల్లా అధికారులు విచారణ జరపడం, నివేదికలు అందించడం అనేక సార్లు జరిగిందని గుర్తుచేశారు. ఈ సమావేశంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కుటుంబ సభ్యులు, వివిధ కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌ను ఆదర్శ మున్సిపల్‌గా తీర్చిదిద్దుతా

- మంత్రి సబితా ఇంద్రా రెడ్డి





నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్‌పేట్‌ను ఆదర్శ మున్సిపల్‌గా తీర్చి దిద్దడానికి తన వంతు కృషి చేస్తానని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 26వ డివిజన్ మధురానగర్ కాలనీలో రూ.25 లక్షలతో బీటీ రోడ్డు పనులు, రూ.10లక్షలతో కమ్యూనిటీ హాల్, అదేవిధంగా 3,4,5వ డివిజన్లకు సంబంధించిన రూ. 50లక్షల నిధులతో ఏర్పాటు చేసిన వీధి దీపాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఒక ప్రత్యేక విజన్‌తో కార్పొరేషన్ సమగ్రాభివృద్ధి.. ఆదర్శ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతామని, పట్టణ ప్రగతిలో భాగంగా సమీకృతా మార్కెట్, వైకుంఠ దామాల నిర్మాణం, స్వచ్ఛతకు చిరునామాలుగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు తాజాగా సీఎం కేసీఆర్ రూ.150 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో నాళాల అభివృద్ధికి రూ. 110 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. రూ.210 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపడుతున్నట్లు..నూతన పైప్‌లైన్లు, ట్యాంకులు, రిజర్వాయర్లు కడుతున్నామని చెప్పారు. నియోజకవర్గంలో బడంగ్ పేట్, మీర్ పేట్, జల్ పల్లిల పరిధిలోని 10 చెరువులలో రూ.40 కోట్లతో అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. మళ్లీ దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు రామిడి కవిత రాంరెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, దీపిక శేఖర్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, రామిడి మాధురి వీర కర్ణరెడ్డి, ముత్యాల లలిత కృష్ణ, అర్జున్, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నాయకులు పి.ఆనంద్ రెడ్డి, ఆర్. శ్రీనివాస్ రెడ్డి, సీవైఆర్ కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కాలనీ వాసులు కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాగోల్ డివిజన్ అధ్యక్షురాలిగా మంజులా రెడ్డి



నవతెలంగాణ- నాగోల్

కాంగ్రెస్ పార్టీ నాగోల్ డివిజన్ అధ్యక్షురాలిగా మంజులా రెడ్డిని నియమించినట్లు ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి. మహేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మంజులా రెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లోని నాయకులు, కార్యకర్తల సహకారంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి.. ఆ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రభుత్వంతో పోరాడుతామని తెలిపారు. అనంతరం తన పదవికి సహకరించిననాయకత్వానికి, నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

రెండో రోజుకు చేరిన నిరవధిక సమ్మె



నవతెలంగాణ-ఘట్కేసర్

గ్రామ పంచాయతీ సిబ్బందికి మల్టీపర్పస్ విధానం రద్దు, పర్మినెంట్, వేతనాల పెంపు కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి రెండో రోజుకు చేరింది. ఘట్ కేసర్‌లో ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిర్వ హించిన సమ్మెలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి అనురాధ, సీఐటీయూ జిల్లా నాయకురాలు ఎన్. సబిత, ఏఐటీయూసీ జిల్లా నాయకులు లొట్టి ఈశ్వర్‌లు మాట్లాడారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పేస్కేల్ ప్రకారం కనీస వేతనం రూ. 19,000, ఈఎస్ఐ పీఎఫ్ రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఆర్. జంగయ్య, ఆర్. చంద్రమోహన్, ఎల్లమ్మ, శోభ, ప్రవీణ్, బి. మహేందర్, జి. సుజాత, కమల్ ప్రవీణ్, భారతమ్మ, మల్లేష, దానయ్య రామచందర్, అంజమ్మ, సుజాత, భారతమ్మ, జానమ్మ, ఎల్లమ్మ, ముత్యాలు, పరశురాములు, కిష్టమ్మ పాల్గొన్నారు.

సర్టిఫైడ్ ట్రైనర్‌గా శంకర్



నవతెలంగాణ- చైతన్యపురి

వ్యక్తిత్వ వికాస శిక్షణా రంగంలో ఇంపాక్ట్ సంస్థ సర్టిఫైడ్ ట్రైనర్‌గా నాగోల్‌కు చెందిన శంకర్.. దిల్‌సుఖ్‌నగర్‌లో నిర్వహిస్తున్న స్పీకర్స్ డిలైట్ స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ కమ్యునికేషన్ స్కిల్స్ సంస్థ డైరెక్టర్ అండ్ ట్రైనర్ అర్హత సాధించారు. 32 రోజుల పాటు ఆన్లైన్ క్లాసులు, ప్రతిరోజు ఆడియో, వీడియో అసైన్మెంట్స్ పూర్తి చేసిన సందర్భంగా సికింద్రాబాద్ మినర్వా హెూటల్‌లో నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఇంపాక్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యాక్టర్ ఫిదా ఫేం గీతా భాస్కర్ చేతుల మీదుగా శంకర్ సర్టిఫికెట్‌ను అందుకున్నారు. ఆఫ్ లైన్ క్లాసులుగా ముఖాముఖి ఒకటి రెండు తేదీల్లో రోజుకు 12 గంటల పాటు ఈ క్లాసులను నిర్వహించారు. పబ్లిక్ స్పీకింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, బాడీ లాంగ్వేజ్ లాంటి 22 అంశాల్లో ఈ శిక్షణా తరగతులు జరిగాయి. ఈ తరగతుల్లో అన్ని విభాగాల యందు అర్హత సాధించారు. అనంతరం గురువులైన గంప నాగేశ్వరరావు, నళినిలకు ధన్యవాదాలు తెలిపారు.

వన మహోత్సవ ర్యాలీలో కార్పొరేటర్ లచ్చిరెడ్డి



నవతెలంగాణ - వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌కేడీ నగర్ దిల్‌సుఖ్‌నగర్ పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం వన మహోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై మాట్లాడారు. పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరీపై ఉందన్నారు. చిన్నతనం నుంచే క్రమశిక్షణతో కూడిన చదువును అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించే విధంగా తల్లీదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. అనంతరం స్కూల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రంజని, వేణు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ కమిషనర్‌గా వేణు గోపాల్ రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డితో పాటు కార్పొరేటర్లు, అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. గతంలో ఇక్కడ ఇంచార్జ్ కమిషనర్‌గా ఉన్న వాణిరెడ్డి నాగారం మున్సిపల్ పూర్తి స్థాయి కమిషనర్‌గా వెళ్లారు. వేణుగోపాల్ రెడ్డి గతంలో బండ్లగూడ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించి.. బదిలీపై బోడుప్పల్ కు వచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అందరినీ కలుపుకుని ముందుకు సాగి బోడుప్పల్‌ను అభివృద్ధి చేస్తానని చెప్పారు.



మహేశ్వరం నియోజక వర్గ పరిధి బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని సప్తగిరి కాలనీలో ఉన్న అమ్మవారి ఆలయంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కార్పొరేటర్ రాళ్లగూడెం సంతోష శ్రీనివాస్ రెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు చేశారు.

నవతెలంగాణ- బడంగ్ పేట్

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధే తన లక్ష్యం అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్కేసర్ మండలంలోని ప్రతాపసింగారం గ్రామ పంచాయతీలో శుక్రవారం పర్యటించి, స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత సొంత నిధులతో నిర్మించబోయే కంఠ మహేశ్వర స్వామి ఆలయం, మస్జీద్ ప్రాంగణం, యూత్ భవనం తదితర పనులకు భూమి పూజలు చేశారు. అనం తరం మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు మేడ్చల్ నియోజకవర్గంలోని ప్రతి మండలం, గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు డాక్టర్ భద్ర రెడ్డి, సర్పంచ్ శివశంకర్, వెంకటేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి

అధికార పార్టీ నేతల ఆగడాలను అరికట్టాలి

దాడిలో గాయపడిన మల్లేష్‌ను పరామర్శించిన అఖిలపక్షం సభ్యులు



నవతెలంగాణ-బోడుప్పల్

అధికార బీఆర్ఎస్ పార్టీ నేత అనుచరులతో కాలనీ అధ్యక్షుడిపై దాడికి పాల్పడటం సరికాదని, మళ్ళీ పునరావృతం అయితే తగిన బుద్ధి చెప్తామని అఖిలపక్షం అధ్యక్షుడు ఎల్లగొని బాలరాజ్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం అధికార పార్టీ కార్పొరేటర్ భర్త, అనుచరుల చేతిలో దాడికి గురైన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ దేవేందర్ నగర్ ఫేస్1 కాలనీ అధ్యక్షుడు బైరుగొండ మల్లేష్‌ను అఖిలపక్ష కమిటీ సభ్యులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లేష్ కుటుంబానికి అఖిలపక్షం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అనంతరం అఖిలపక్ష కమిటీ అధ్యక్షుడు ఎల్లగొని బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ అధికార పార్టీ అండా, మంత్రి మల్లారెడ్డిలు వెనుక ఉన్నాడనే ధైర్యంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రెచ్చిపోతున్నారని విమర్శించారు. సొంత డివిజన్ ఓటర్లు..అతని భార్య గెలుపు కోసం కష్టపడిన వారిపై భౌతిక దాడులకు పాల్పడటం సిగ్గు మాలిన చర్యగా అభివర్ణించాడు. ఘటనకు పాల్పడిన వారిపై తూతూ మంత్రంగా కేసులు పెట్టి వదిలివేశారన్నారు. ఇప్పటికైనా నిందితులను పోలీసులు అరెస్టు చేయాలని కోరారు. దాడిలో పాల్గొన్న జలమండలి లైన్ మెన్లను అధికారులు తక్షణమే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు ఏనుగు లక్ష్మయ్య, సాయిని అమృతం, బద్దుల సత్యనారాయణ యాదవ్, రాపోలు శంకరయ్య, బొడగళ్ళ సదానంద్, ఎలగందుల రాములు, తలారి కృష్ణ యాదవ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

రాంచంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం

- మంత్రి హరీశ్ రావు
- సోలిపేట రామచంద్రారెడ్డి సంస్మరణ సభ



నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణ ప్రాంతానికి దివంగత మాజీ ఎంపీ సోలిపేట రాంచంద్రారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని వైద్య ఆరోగ్య ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని నారాయణరెడ్డి ఆడిటోరియంలో మాజీ రాజ్యసభ సభ్యులు దివంగత సోలిపేట రామచంద్రారెడ్డి సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి హాజరైన మంత్రి మాట్లాడుతూ...

సర్పంచ్ స్థాయి నుంచి ఎమ్మెల్యే, రాజ్యసభ వరకు అన్ని హెూదాల్లో హుందాగా ఆయన పని చేశారన్నారు. సిద్దిపేట మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా ఉన్నప్పుడు రైతులకు చేసిన సేవలు మర్చిపోలేమని, ఎంతో క్రమశిక్షణ కలిగిన నాయకుడు రామచంద్రారెడ్డి అన్నారు. వారు పుస్తకాలు చదవడమే కాకుండా ప్రతీ విషయాన్ని అధ్యయనం చేసి వచ్చిన జ్ఞానాన్ని నలుగురికి పంచాలనే సహృదయంతో ఉండేవారనీ కొనియాడారు. రామచంద్రారెడ్డి మృతి వార్త తెలుసుకొని సీఎం కెసిఆర్ చాలా బాధపడ్డారని, తెలిపారు. ఆయనతో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకొని చింతించారన్నారు. రామచంద్రారెడ్డి విగ్రహాన్ని వారి కుటుంబ సభ్యులు ఎక్కడ స్థాపించాలని కోరుకుంటారో అక్కడే స్థాపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

వార్డు కార్యాలయం తనిఖీ



నవతెలంగాణ- ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లోని వార్డు కార్యాలయాన్ని శుక్రవారం కార్పొరేటర్ బన్నాల గీత ఆకస్మిక తనిఖీ చేశారు. తర్వాత అక్కడి నుండే ఫిర్యాదుదారులకు ఫోన్ చేసి మరి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఇప్పటివరకు నమోదైన అన్ని ఫిర్యాదులను, వాటిని పరిష్కరించిన రికార్డును పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ గత నెల 16 నుండి 30వ తేదీ వరకు మొత్తం 37 ఫిర్యాదులు రాగా.. అందులో 33 ఫిర్యాదులు పరిష్కారం కాగా, 4 ఫిర్యాదులు ఆచరణలో ఉన్నాయని వివరించారు. అదే విధంగా ప్రతి నెల ఫిర్యాదుల రిపోర్టును విభాగాల వారీగా తయారుచేసి రికార్డు చేయాలని కార్యాలయం ఇంచార్జిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యాలయం అన్ని విభాగాల అధికారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, పంజ్ల కిషన్ గౌడ్, బాణాల నారాయణరెడ్డి, ఎండి షఫీ, ఎండి గౌస్,బింగి శ్రీనివాస్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

హస్తినాపురం కాంగ్రెస్ అధ్యక్షుడిగా శశిధర్ రెడ్డి

నవతెలంగాణ - హస్తినాపురం

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దెంది శశిధర్ రెడ్డి రెండో సారి నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నర్సింహారెడ్డి శుక్రవారం నియామక పత్రాన్ని శశిధర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో టీపీసీసీ అధ్యక్షుడు ఎంపీ రేవంత్ రెడ్డి నేతత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

మృతుని కుటుంబానికి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ రాజీవ్‌నగర్‌కి చెందిన చేర్యాల మౌనిక బ్రెయిన్ సర్జరీ వికటించడంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్ రెడ్డి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవ, సామజిక కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులపాక అంజయ్య, భూపతి అశోక్, యాదగిరి, భిక్షపతి, అబ్రహం, షబ్బీర్, షరీఫ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో ఆర్క్యూ ప్రెషర్ మ్యాగ్నెటిక్ వైద్య శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయిన్‌పల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ వారు ఏర్పాటు చేసిన ఉచిత ఆక్యు ప్రెషర్, మ్యాగ్నెటిక్ వైద్య శిబిరాన్ని శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ ప్రారంభించి మాట్లాడారు. ఏడు రోజుల పాటు ఆలయంలో ఈ శిబిరం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ చందను, దీపక్, భావేశ్, ఆలయ సభ్యులు నారాయణ, లక్ష్మణ్, శ్రీలత, జగన్నాథం, పాల్గొన్నారు.



లష్కర్ బోనాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- అధికారులతో కలిసి ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-బేగంపేట్

ఈ నెల 9వ తేదీన జరిగే లష్కర్ బోనాలకు వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మంత్రి జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, వివిధ శాఖల అధికారులతో కలిసి సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయం పరిసరాల్లో తిరిగి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులకు ఏర్పాట్ల విషయంలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 4 గంటలకు అమ్మవారికి తొలిబోనం సమర్పిస్తామన్నారు. బోనాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు వస్తుంటారనీ, వారు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలిపారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావం తర్వాత బోనాలను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందనీ, నాటి నుంచి ప్రతి ఏడాదీ ప్రభుత్వమే అన్ని ఏర్పాట్లు చేస్తూ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ వస్తుందన్నారు. అమ్మవారి దర్శనం కోసం వెళ్ళే భక్తులు ఇబ్బందులకు గురికాకుండా పటిష్టమైన భారికేడ్‌లను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఎక్కడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన బందోబస్తును నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. భక్తులు ఇబ్బందులకు గురికాకుండా ఆలయానికి వచ్చే రహదారుల్లో ట్రాఫిక్‌ను మళ్ళించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు అందించేందుకు తాగునీటిని అందుబాటులో ఉంచనున్నట్టు తెలిపారు. అన్ని ప్రధాన రోడ్లతో పాటు ఆలయానికి భక్తులు వచ్చే అన్ని



రోడ్లలో కూడా లైట్లు వెలిగేలా చూడాలన్నారు. ఆలయ పరిసరాల్లో కిందకు వేలాడుతూ ఉన్న విద్యుత్ తీగలను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో బోనాల ఉత్సవాలు జరిగేలా భక్తులు కూడా అధికారులు, ఆలయ కమిటీ సభ్యులకు సహకరించాలని కోరారు. మంత్రి వెంట నార్త్ జోన్ డీసీపీ చందనాదీప్తి, జోనల్ కమిషనర్ రవి కిరణ్, ఆర్డీఓ వసంత, ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, ఏసీపీ రమేష్, ట్రాన్స్ కో డీఈ శ్రీధర్, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రామక్రిష్ణ, అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ, ఆలయ ఈఓ మనోహర్ రెడ్డి, వాటర్ వర్క్స్ డైరెక్టర్ కృష్ణ, తహసీల్దార్ శైలజ ఉన్నారు.

ప్రజా సమ్యలను పరిష్కరిస్తా

నవతెలంగాణ-బేగంపేట్

ప్రజలకు సత్వర సేవలు అందించాలనే ఉద్దేశంతోనే వార్డ్ ఆఫీసులను ఏర్పాటు చేశామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం అమీర్‌పేట డివిజన్‌లోని బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వెనుక గల శ్రీరాంనగర్‌లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా, అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వార్డు ఆఫీసుల్లో వివిధ శాఖలకు చెందిన అధికారులు అందుబాటులో ఉంటారని చెప్పారు. నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులను చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించినట్టు చెప్పారు. 50, 60 ఏండ్ల నుంచి జరగని అభివృద్ధి గడిచిన తొమ్మిదేండ్లలో చేసినట్టు చెప్పారు. శ్రీరాంనగర్‌లో వాటర్, సీవరేజ్ పైప్ లైన్‌లను ఏర్పాటు చేయడంతో పాటు ఎంతో నాణ్యమైన సీసీ రోడ్లను నిర్మించినట్టు తెలిపారు. బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. కంజర్ల లక్ష్మీనారాయణ పార్క్‌ను రూ.5కోట్లతో అద్భుతంగా తీర్చిదిద్దుతున్నట్టు చెప్పారు. స్మశాన వాటికలను కూడా ఎంతో అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని అమీర్‌పేటలో 50 పడకల హాస్పిటల్‌ను కూడా నిర్మించినట్టు చెప్పారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ, ఇందుకోసం మన బస్తీ, మన బడి కార్యక్రమం చేపట్టి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే విధంగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్టు వివరించారు. హరితహారం కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామనీ, రూ.కోట్ల మొక్కలను నాటి 7.7 శాతం గ్రీన్ కవర్‌ను పెంపొందించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, జోనల్ కమిషనర్ రవి కిరణ్, మోహన్ రెడ్డి, ఇందిర, వాటర్ వర్క్స్ హరి శంకర్, టౌన్ ప్లానింగ్ రమేష్, ట్రాన్స్‌కో సుధీర్, కాలనీ అధ్యక్షులు కుమార్ పాల్గొన్నారు.

భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి



- జీఓ 59 కింద లబ్దిదారులకు నోటీసులు జారీ చేయాలి
- ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్

నవతెలంగాణ-మేడ్చల్‌కలెక్టరేట్

భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్‌లు, రెవెన్యూ అధికారులు, తహశీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జీఓ 58, 59, 76, 118 కింద భూ క్రమబద్ధీకరణ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ధరణిలో నూతన ఆప్షన్ పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అమోయ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ సూచనల మేరకు అన్ని కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో) 59 త్వరితగతిన పూర్తి చేసేలా జిల్లాలోని అన్ని మండలాల తహశీల్దార్లతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వ హించడంతో పాటు టెలీకాన్ఫరెన్సు, అవసరమైన సూచ నలు చేస్తున్నట్టు కలెక్టర్ వివరించారు. ఈ విషయంలో అధికారులను అప్రమత్తం చేయడంతో పాటు పూర్తి చేయాలని సూచించారు. 58 ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో) రేపటిలోగా పూర్తి చేస్తామని తెలిపారు. 118 ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో) వారం రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. ధరణిలో కూడా ఏమాత్రం పెండింగ్ ఉంచకుండా సకాలంలో పూర్తి చేస్తామనీ, ఈ విషయమై జిల్లాలోని అన్ని మండలాల తహశీల్దార్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ ఎప్పటికప్పు డు అవసరమైన సూచనలు చేస్తూ ప్రభుత్వ సూచనలను తప్పకుండా అమలయ్యేలా పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వీడి యో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ తహశీల్దార్లకు పలు సూచనలు చేశారు. జీఓ 59 కింద దరఖాస్తుదారులకు నోటీసులు అందించి త్వరితగతిన చెల్లింపు చేసేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం చాలా తక్కువ ధరకు భూ క్రమబద్ధీకరణ చేస్తున్నప్పటికీ అలసత్వం వహించడం సరికాదనీ, లబ్దిదారులు ముందుకు వచ్చి చెల్లింపులు ప్రారంభించాలని పేర్కొన్నారు. ధరణి కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తహశీల్దార్లకు సూచించారు. ఈ కాన్ఫరెన్స్‌లో రెండు జిల్లాల అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, వెంకటేశ్వర్లు జిల్లా రెవెన్యూ అధికారిణి చంద్రావతి, తహశీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కంటోన్మెంట్

యువత వచ్చిన ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకోవాలని టీఎస్ఎండీసీ చైర్మెన్ క్రిశాంక్ కోరారు. యువతలో మార్పు తెచ్చేందుకు వారిలో రాజకీయ చైతన్యం కల్పించేందుకు వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మారేడ్‌పల్లి స్టాప్ అండ్ గో కేఫ్ లో యువత కోసం 9వ కేఫ్ పొలిటిక్స్ కార్యక్రమం నిర్వహించారు. భారీ సంఖ్యలో పాల్గొన్న యువత సమస్యలను క్రిశాంక్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా యువత కోసం ఉద్యోగ అవకాశాలు, మల్టీ కంపెనీల్లో ఎలా ఉద్యోగం సంపాదించాలి అనే విషయాలపై క్రిశాంత్ లెక్చర్లు ఇవ్వటమే కాకుండా యువత భవిష్యత్తు ఏ విధంగా ఎంచుకోవాలి అన్న విషయంపై కూడా మెలకువలు సలహాలు సూచనలు ఇచ్చారు. బహుళజాతి కంపెనీల్లో ఉపాధి అవకాశాలు, స్థానిక సమస్యలు, రాజకీయాలు, ఉద్యోగావకాశాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రాముఖ్యతపై యువతకు అవగాహన కలిగించారు.



పలు కాలనీల్లో ఎమ్మెల్యే, కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో శుక్రవారం ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, స్థానిక కార్పొరేటర్ జితేంద్రనాథ్ అధికారులతో కలిసి పర్యటించారు. మురళీ కృష్ణ కాలనీ, భవానీ నగర్, వీబీఆర్ జ్యోతి నగర్, పుదీన తోట తదితర ప్రాంతాల్లో పర్యటించి స్థానికులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. ఆయా కాలనీల్లో స్ట్రామ్ వాటర్ డ్రెయిన్, యూజీడీలు, వీధి దీపాలు, స్తంభాలు, తాగునీటి లైన్లు, రోడ్లు, వంగిన స్తంభాలు, ఇంటర్ పోల్స్, బెల్ మౌత్‌లు, కొన్ని సబ్‌రోడ్‌లు మిగిలి ఉన్నాయనీ, దెబ్బతిన్న రోడ్లు తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. తన దృష్టికి వచ్చిన సమస్యలన్నీ పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈలు మహేశ్, సుచేందర్, డీజీఎం సాంబయ్య, ఎస్ఎస్ ప్రభాకర్, యూబీడీ మేనేజర్ ప్రవీణ, మేనేజర్ రమేష్, ఏఈ, రవళి, ఏడీఈ చారి, ఏఈ నరేశ్, నవీన్, కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రదాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-కాప్రా

ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి, వారి దృష్టిని మరల్చి దేశ సంపదను అదానీ-అంబానీలకు పంచుతున్న మోడీ బాగోతాన్ని పార్లమెంట్ సాక్షిగా బట్టబయలు చేసిన రాహుల్ గాంధీపై కక్షపూరితంగా అక్రమ కేసులు పెట్టి ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేసి, దేశానికి స్వాతంత్రాన్ని తెచ్చి దేశాభివృద్ధికి పాటుపడిన కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేస్తూ రాక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న మోడీ నియంతత్వ వైఖరికి నిరసనగా, దేశ సంపదను దోచుకుంటున్న అదానీ, అంబానీ పెత్తందారి వైఖరికి వ్యతిరేకంగా ఉప్పల్ నియోజకవర్గం ఈసీఐఎల్‌లో మోడీ, దానీ, అంబానీ దిష్టిబొమ్మను ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్తి కుమార్, చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.యాదగిరి, మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు లంబు శ్రీను, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ ముసలి శ్రీనివాస్, శ్రీకాంత్ ఎస్సీ సెల్, కమలాకర్ ఎస్సీ సెల్, సుధాకర్, సంపత్, గౌస్, సచిన్, రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్కాజిగిరి : హైకోర్టు తీర్పు రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా తీర్పు వచ్చినందుకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం శుక్రవారం మల్కాజ్గిరి చౌరస్తాలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలను లేకుండా చేసేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారన్నారు. మోడీ నిరంకుశత్వ పాలనకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దహనం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బి బ్లాక్ మల్కాజిగిరి అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షులు వి.శ్రీనివాస్ గౌడ్, గుత్తి రామ్ చందర్, కౌెట్టిరాములు, గౌస్ బాయ్, ఉమేష్ సింగ్, బి.కె.శ్రీనివాస్, రేపు వాసు, ప్రవీణ్, పోల్కం అవినాష్, రాజేష్‌గౌడ్, విటల్ ముదిరాజ్, మధుగౌడ్, నాగేష్‌గౌడ్, సురేష్‌యాదవ్, సూర్య ప్రకాష్, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.



రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా (ఎ.ఎస్.రావు నగర్), లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహపురి, సీఐటీయూ మల్కాజిగిరి మండల కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని అంతయ్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బిల్డింగ్‌లో (పోచమ్మ టెంపుల్ దగ్గర) ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు సీఐటీయూ మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగ రావు తెలిపారు. ఈ వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి నేరేడ్‌మెట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.నాగరాజు, ముఖ్య అతిథిగా, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ హాజరుకానున్నట్టు తెలిపారు. ఈ క్యాంపులో జనరల్, కంటి, డెంటల్, ఎముకల పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తారని తెలిపారు. ఈ సదవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రసూల్‌పురాలో బోర్‌వెల్ పనులు ప్రారంభం

నవతెలంగాణ-కంటోన్మెంట్

రసూల్‌పురాలో స్థానికుల రక్షిత నీటి ఎద్దడిని తీర్చేందుకు కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే జి.సాయన్న హయాంలో మంజూరు చేసిన 6.5 బోర్‌వెల్‌ను శుక్రవారం ఆయన కుమార్తె నివేదిత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నివేదిత మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి కోసం 25 ఏండ్లుగా తన తండ్రి సాయన్న కృషి చేశారని పేర్కొన్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లో ఆయన వారసురాలిగా తాను బరిలో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మెన్ శ్రీనివాస్, నాయకులు తేజపాల్, సంతోష్ పాల్గొన్నారు.



ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మల్కాజిగిరి

కుల పోరాటాలకు ఆద్యుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ 58వ జన్మదిన వేడుకలను మల్కాజిగిరి చౌరస్తా ఇందిరా మహిళా భవన్ పక్కన శుక్రవారం నిర్వహించారు. 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎస్.వినయ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడ్చల్-మల్కాజిగిరి ఇన్‌చార్జి కేశపాగ రాంచందర్ మాదిగ, కళామండలి అధ్యక్షులు బచలకుర స్వామి, గాయకుడు గజ్వేల్ రాంచందర్ పాటలు పాడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీహెచ్‌పీఎస్ నాయకులు సురేష్ కుమార్, ఆర్.మల్లేశ్, జి.నర్సింహ, షబానా కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలు, వికలాంగుల సంక్షేమం కోసం మంద కృష్ణ మాదిగ చేయని పోరాటం లేదన్నారు. వికలాంగులకు రూ.3,016, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ.2016 పింఛన్ వచ్చేలా చేసిన ఘనత మందకృష్ణ మాదిగది అన్నారు. వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచే వరకు ఉద్యమం చేస్తూనే ఉంటాం అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.కృష్ణ, శాంతి కుమారి, సరస్వతి, భిక్షపతి, శివ, లక్ష్మీ, మహేశ్వరి, రంగారావు పాల్గొన్నారు.

కులవివక్ష పాటించిన వారిని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-కాప్రా

సిద్దిపేట జిల్లా జగదేపూర్ మండల్ తిమ్మాపూర్ గ్రామంలో దళితులకు సెలూన్ షాపులో ఎస్సీలకు క్షవరం చెయ్యం అని.. చెట్టు కింద చేస్తామంటూ కులవివక్ష పాటించిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) మేడ్చల్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.కృపాసాగర్, ఎస్.బాలపీరు ఒక ప్రకటన విడుదల చేశారు. దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమాన పరుస్తున్న తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, మరి కొంతమంది పెద్దలు గత నెల 8వ తేదీన దశాబ్ది దినోత్సవాల సందర్భంగా చెరువు పండుగ భోజనాలు ఏర్పాటు చేసినప్పుడు అన్ని కులాలకు చెందిన వారికి సమానంగా భోజనం పెట్టాలి కానీ, దళితులు మీరు వడ్డిస్తారా..? అంటూ అవమానపరిచారని తెలిపారు. ఈనెల 5వ తేదీన సెలూన్ షాప్‌కి వెళ్తే ఎస్సీ మాదిగలకు క్షవరం చెయ్యం అని గ్రామానికి చెందిన కొంతమంది పెద్దలు మీకు గౌరవం ఇవ్వొద్దనీ, మీకు బయట చెట్టు కింద క్షవరం చేస్తామంటూ వివక్ష పాటించారని తెలిపారు. ఈ అవమానం భరించలేక దళితులు స్థానిక తహశీల్దార్, ఎస్ఐలకు పిర్యాదు చేసి 24 గంటలైనా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో తహశీల్దార్ ఆఫీసు వద్ద దళితులు ధర్నా చేపట్టినట్టు తెలిపారు. స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు గడిచినా అంటరానితనం పాటించడం సిగ్గు చేటు అన్నారు. సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న జగదేవ్‌పూర్ మండలానికి 15 కిలోమీటర్ల దూరంలోని గ్రామంలో వివక్షత ఈ రకంగా ఉంటే రాష్ట్రంలో పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇలాంటి వివక్షతను రూ పుమాపేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఈ అమానుష చర్యలకు కారకులైన ప్రతి ఒక్కరి పై ఎస్సీ, ఎస్టీ, అత్యాచార నిరోధ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ వివక్షను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలన్నారు.

పిల్లల ఆలోచనలకు అనుగుణంగా మెలగాలి



నవతెలంగాణ-మల్కాజిగిరి

చిన్నారులకు అవసరమైన అన్ని రకాల ఉత్పత్తు లు ఒకేచోట లభించడం వల్ల తల్లిదండ్రులకు ఎంతో శ్రమ తగ్గుతుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నా రు. శుక్రవారం సాయినగర్ చౌరస్తాలోని సాయి రాం అపార్టు మెంట్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫస్ట్ క్రయ్ పిల్లల కోసం ఏర్పాటు చేసిన షో రూంను ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. మారు తున్న అభిరుచులకు అనుగుణంగా కొత్త దనం కోరుకునే వారికి ఇవి ఎంతో ఉపయోగం అన్నారు. ఈ కార్యక్రమంలో 141 గౌతమ్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, నిర్వాహకులు సూర్య, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో ఘరానా మోసం

- స్కీముల పేరుతో బుట్టలోకి..
- 7వేల కస్టమర్ల నుంచి దాదాపు రూ.200 కోట్లు వసూళ్లు
- ముగ్గురు నిందితుల అరెస్టు
- వివరాలు వెల్లడించిన సీపీ సీవీ ఆనంద్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో ఘరానా మోసాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ సీవీ ఆనంద్ వివరాలను వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన రియాజుద్దీన్, షకిలా, పూజీ కుమారి కలిసి సులువుగా డబ్బులు సంపాదించాలని పథకం వేశారు. ఇందులో భాగంగా 'పర్‌ఫెక్టు హెర్బల్ కేర్ ప్రయివేటు లిమిటెడ్' పేరుతో సెమినార్లు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా 'పర్‌ఫెక్టు బజార్' పేరుతో హైదరాబాద్, ఢిల్లీ, మీరట్, కర్నాటకాతోపాటు వివిధ రాష్ట్రాల్లో సూపర్ మార్కెట్లను తెరిచి మూడు స్కీమ్‌లను ప్రకటించారు. ఇండివిజల్ ఇన్వెస్ట్‌మెంట్ (ఐడీ స్కీమ్) స్కీం పేరుతో రూ.9999 ఇన్వెస్ట్ మెంట్ పెడితే కంపెనీ నెలకు రూ.880 ప్రతినెలా చెల్లిస్తుందని కస్టమర్లను నమ్మించారు. పర్‌ఫెక్టు హెర్బల్ స్టోర్ స్కీమ్‌లో రూ.6 లక్షలు పెట్టుబడి పెడితే ప్రతి నెలా రూ.30 వేలు, పర్‌ఫెక్టు బజార్‌లో రూ.25 లక్షలు పెట్టుబడి పెడితే ప్రతినెలా రూ.1తోపాటు వ్యాపారంలో లాభాల్లో నుంచి 3 నుంచి 5శాతం డబ్బులు అదనంగా చెల్లిస్తామని కస్టమర్లను నమ్మించారు. 'పర్‌ఫెక్టు హెర్బల్ కేర్ ప్రయివేటు లిమిటెడ్' పేరుతో 2017లో స్కీమ్‌లను ప్రారంభించిన నిందితులు దేశవ్యాప్తంగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకున్నారు. ఏజెంట్లను, కస్టమర్లను ప్రోత్సాహించేందుకు టూర్లు, ల్యాప్‌టాప్‌లు, కార్లు, ద్విచక్రవాహనాలు, బంగారం ఆభరణాలతోపాటు వివిధ విలువైన వస్తువులను గిఫ్ట్‌గా ఇచ్చారు. వివిధ స్కీముల పేరుతో కస్టమర్లను ఆకర్షించారు. దాదాపు ఐదు లక్షల ఐడీలను క్రియేట్ చేసిన నిందితులు రూ.60వేల నుంచి రూ.70వేల వరకు కస్టమర్ల నుంచి దాదాపు రూ.200 కోట్లు దండుకున్నారు. నిందితులపై వివిధ రాష్ట్రాల్లోని పోలీస్‌స్టేషన్లలో కేసులున్నట్టు సీపీ తెలిపారు. స్కీమ్‌లు, పెట్టుబడులు పెట్టాలని ఎవరైనా ఫోన్ చేసినా, ప్రచారం చేసినా వారిని నమ్మొద్దనీ, అలాంటి వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ సూచించారు.



భక్తులకు ప్రసాదం పంపిణీ

నవతెలంగాణ-బేగంపేట

అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు శ్రీ ఉజ్జయినీ మహంకాళి, మాణిక్యాలమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఉదయం ప్రసాదాలు పంపిణీ చేశారు. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు ప్రసాదాలు, అటు తర్వాత అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సుమారు 15 వేల మంది భక్తులు ప్రసాదాలు, అన్నదానం స్వీకరించారు. కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, డీఐజీ సుమతి పాల్గొని భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు కటారి మహేష్, మురళి కృష్ణ, రమణ, నవీన్, ప్రవీన్ యాదవ్, భూషణ్, నరేష్, ప్రశాంత్, శరత్‌ఠాకూర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని 9వ ఫేజ్‌లో జరుగుతున్న రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తున్నారన్నారు. అభివృద్ధి పనులలో జాప్యం వహించకుండ నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, ఎఈ సాయి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు పనులు త్వరగా పూర్తి చేయాలి

- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో రూ.88 లక్షలతో చేపడుతున్న కల్వర్టు నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ స్థానిక మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్, అధికారులతో కలిసి పరిశీలించారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదేశించారు. కల్వర్టు పూర్తైన వెంటనే డ్రయినేజీ, ర్యాంప్ రోడ్డు పనులకు వ్యయ ప్రణాళికలు సిద్ధం చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ కృష్ణ చైతన్య, డీఈఈ పాపమ్మ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా అవసరాలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం



- ఎమ్మెల్యే కేపి వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. శుక్రవారం గాజులరామారం డివిజన్ పరిధిలోని జెసింట గార్డెన్స్‌లో మిషన్ భగీరథ పథకంలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి సౌకర్యాన్ని ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాటాడుతూ పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాల, వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. కొత్తగా ఏర్పాటైన కాలనీలు, బస్తీల్లో సైతం ప్రజా అవసరాలు తెలుసుకొని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం శ్రీధర్ రెడ్డి, డీజీఎం అప్పల నాయుడు, మేనేజర్ రోహిణి, బీఆర్ఎస్ డివిజన్ నాయకులు, స్థానికులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అమరవీరులను స్మరించుకోవాలి



- చామకూర మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కోసం బలిదానం చేసిన అమరవీరులను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్ ముఖ ద్వారం వద్ద జరుగుతున్న తెలంగాణ అమరవీరుల స్థూపం నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలి దశ ఉద్యమంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారాని అన్నారు. ఎంతో మంది అమరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో స్వరాష్ట్రం సాధించుకున్న నేపథ్యంలోనే అభివృద్ధి చూడగలుగుతున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ మున్సిపాల్టీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామస్వామి, కౌన్సిలర్లు మర్రి శ్రీనివాస్ రెడ్డి, కొడే మహేశ్,జకట దేవరాజ్, తుడుం గణేశ్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, జంగ హరికృష్ణ యాదవ్, సాయికుమార్, ఉద్యమకారులు వీరభద్రారెడ్డి, ప్రవీణ్, సాయికుమార్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చడంలో మోడీ సర్కారు విఫలం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ విభజన హామీలను నెరవేర్చడంలో మోడీ సర్కార్ ఘోరంగా విఫలమైందని సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కార్యదర్శి ఈ. ఉమా మహేష్ విమర్శించారు. శుక్రవారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, భిక్షపతి, జ్యోతి, అనిల్ తదితరుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ ఔట్ పోస్ట్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జగద్గిరిగుట్ట సీపీఐ శాఖ కార్యదర్శి సహదేవ్ రెడ్డి ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన హామీలైన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ లాంటివి నెరవేర్చాలని గత 9 సంవత్సరాలుగా సీపీఐ, ఇతర పార్టీలు పోరాటం చేస్తుంటే పట్టించుకోకుండా ఇప్పుడు ప్రధాని మోడీ వరంగల్‌లో అభివృద్ధి పేరిట శంకుస్థాపన చెయ్యడానికి రావడం ఎన్నికల జిమ్మిక్కులేనని అన్నారు. తెలంగాణ పై చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షుడు వి. హరినాథ్ రావు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి రాము,కోశాధికారి సదానంద,సీపీఐ నాయ కులు చర్లపల్లి రాములు, సాయిలు, శ్రీనివాస్, రాజు, ఇమాం, భీమేశ్, నరసింహ, ప్రభాకర్, నగేష్ చారి, సామెల్, పాల్గొన్నారు.

సమస్యలపై ఫిర్యాదు వచ్చిన వెంటనే చర్యలు తీసుకోవాలి

- కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



కాలనీలలో సమస్యలపై ఫిర్యాదు వచ్చిన వెంటనే చర్య తీసుకుంటే ఎలాంటి సమస్య ఉండదనికార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్ వార్డు కార్యాలయంలో శుక్రవారం కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, డిప్యూటీ కమిషనర్ రవికుమార్, అల్లాపూర్ డివిజన్‌లోని అన్ని బస్తీ, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో వార్డు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రత్యక్షంగా వచ్చి వార్డు పాలన వ్యవస్థను ఉపయోగించుకోవాలని బస్తీ, కాలనీ అసోసియేషన్ సభ్యులకు వివరించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలలో ఉన్న డ్రయినేజీ షిల్ట్ కుప్పలు, వీధి దీపాలు, డ్రయినేజీకి సంబంధించి చాలా ఫిర్యాదులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, జీహెచ్ఎంసీ ఎలక్ట్రికల్, యూబీడీ, యూసీడీ, టౌన్ ప్లానింగ్, జీహెచ్ఎంసీ శానిటేషన్, ఎంటమాలజీ, వార్డు లెవెల్ అధికారులు, డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, నాగుల సత్యం, జ్ఞానేశ్వర్, రోనంకి జగన్నాథం, జాహిద్ షరీఫ్ బాబా, జావీదుద్దీన్, దేవరింటి మస్తాన్ రెడ్డి, చాంద్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు మాజీ ఉప సర్పంచ్ కృతజ్ఞతలు

నవతెలంగాణ-దుండిగల్



డిపోచంపల్లి మాజీ ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి శుక్రవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్‌ను చింతల్‌లోని తన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ వైద్య కళాశాలను మంజూరు చేసిన నేపథ్యంలో అందుకు కృషి చేసినందుకు ఎమ్మెల్యే కేపి వివేకానంద్‌కు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

సత్ జ్ఞాన్ హై స్కూల్‌లో విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సత్ జ్ఞాన్ హై స్కూల్ వెంకటేశ్వర నగర్‌లో జూన్ నెల మాసంలో నూటికి నూరు శాతం అటెండెన్స్ కలిగిన, చక్కటి చేతి రాతతో ఆకట్టుకున్న, నిత్యం నీట్ అండ్ క్లీన్ యూనిఫామ్ మైంటైన్ చేసిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ లయన్ చింతల మల్లేశం చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లయన్ చింతల మల్లేశం మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల దశ అతి ముఖ్యమైనదని, ఈ దశలో చిన్నప్పటినుండి వారు అలవర్చుకున్న మంచి అలవాట్లు రేపటి భవిష్యత్తుకు నాంది పలుకుతాయన్నారు. నూటికి నూరు శాతం హాజరు కలిగి ఉన్నప్పుడు ఉపాధ్యాయుల బోధనలు విద్యార్థికి తొందరగా సులువుగా అర్థమవుతాయని, క్రమ శిక్షణ కలిగిన విద్యార్థులుగా ఎదుగుతారని తెలియజేశారు. 487 మంది విద్యార్థులు జూన్ మాసానికి 100 శాతం హాజరై స్టార్ ఆఫ్ జూన్ మంత్ గా నిలిచారు. 125 మంది విద్యార్థులకు బెస్ట్ హ్యాండ్ రైటింగ్ సర్టిఫికెట్స్, 125 మంది విద్యార్థులకు బెస్ట్ యూనిఫామ్ మెయింటెన్స్ అవార్డ్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని అయోధ్య నగర్‌కు చెందిన దాదాపు 200 మంది మహిళలు వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. చంద్రకళ, భాగ్యలక్ష్మి, స్వప్న, ఉమా వెంకటమ్మ, సత్యమ్మ వారి మిత్రబందంతో డివిజన్ కాంగ్రెస్ నాయకులు నాగ, భవాని ఆధ్వర్యంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కోలన్ హన్మంత్ రెడ్డి హస్తం గుర్తు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇందిరమ్మ ఇంటికి రూ. ఐదు లక్షల సహాయం, ఆడబిడ్డలకు రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పారు . రానున్న అసెంబ్లీ ఎన్నికలల్లో కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ ముదిరాజ్, బేకు శ్రీనివాస్, నర్సింగ్, కిరణ్, పాషా, శివ, మోహన్, మహిళ కాంగ్రెస్ నాయకులు విజయలక్ష్మి ,రేవతి తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి యాత్రలో భాగంగా ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ 131 డివిజన్‌లో "ప్రగతి యాత్ర"లో భాగంగా 84వ రోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ నగర్, రామకృష్ణ నగర్ లలో స్థానిక మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్‌తో కలిసి పాదయాత్ర చేస్తూ పూర్తి చేసిన అభివద్ధి పనులను పరిశీలించి మిగిలి ఉన్న పనులను తెలుసుకున్నారు. కాగా గడిచిన ఏండ్లలో కాలనీల్లో మెరుగైన వసతుల కల్పనకు కషి చేసినందుకు ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అంబేద్కర్ నగర్‌లో మిగిలి ఉన్న వాటర్ లైన్, సీసీ రోడ్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యేను కోరగా.. అక్కడే ఉన్న సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు. వాటిని త్వరలోనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం శ్రీధర్ రెడ్డి, డీజీఎం రాజేష్, డీఈఈ పాపమ్మ, మాజీ కౌన్సిలర్లు కిషన్ రావు, సూర్యప్రభ, స్థానిక డివిజన్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, నార్లకంటి బాలయ్య, రమేష్, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- మేడ్చల్



మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1995-96 బ్యాచ్ కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థి కుర్మిల సురేష్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వారి స్నేహితుడు మల్లెల కృష్ణ యాదవ్ శుక్రవారం సురేష్ గౌడ్ కూతురి స్కూల్ ఫీజుల నిమిత్తం రూ. 21వేలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. అదే విధంగా సురేష్ గౌడ్ అంతక్రియలు, దశ దినకర్మ కార్యక్రమాలకు మరో స్నేహితుడు మిరిదొడ్డి కృష్ణ రూ.10వేలతో టెంట్ వేయించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మల్లెల కృష్ణ యాదవ్, మిరిదొడ్డి కృష్ణ, సుదర్శన్, వెంకటేష్, సక్రు నాయక్, రమేష్ గౌడ్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

బాలానగర్‌లో దశలవారిగా అభివృద్ధి పనులు



- కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులలో భాగంగా శుక్రవారం దామోదర సంజీవయ్య కాలనీలో జరుగుతున్న వీడీసీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్‌తో కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని బస్తీలు, కాలనీలలో దశలవారిగా అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసుకుంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకుండా తగిన ప్రమాణాలు పాటిస్తూ రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా పనులను పూర్తి చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని ఆయా డివిజన్లలో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, ఎరుపుల సత్యనారాయణ, అభిమన్యు ఇతరులు పాల్గొన్నారు.

హోప్ ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌ను ప్రారంభించిన కూన శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్‌లోని శివాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హోప్ ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌ను శుక్రవారం బీజేపీ నాయకుడు, కేకేఎం ట్రస్ట్ చైర్మెన్ కూన శ్రీనివాస్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రార ంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకు లకు శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డా. సతీష్ కుమార్, డా. సంగీత, నాయకులు నర్సింగ్ రావ్, నందు, నాగరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

బాలానగర్ ఫ్లైఓవర్‌కు డా. జగ్జీవన్ రామ్ పేరు

నవతెలంగాణ-బాలానగర్



కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని బాలానగర్ ఫ్లైఓవర్‌కు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ పేరుతో తెలంగాణ ప్రభుత్వం నామకరణం చేసింది. ఈ మేరకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. మాజీ ఉప ప్రధాని సహకారాన్ని గౌరవప్రదంగా గుర్తిస్తూ, ఈ నెల 6 న ఆయన వర్ధంతి సందర్భంగా బాలానగర్ ఫ్లైఓవర్‌కు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఫ్లైఓవర్ అని పేరు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ), గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కమిషనర్‌ను కోరారు.

ఓట్లు అడిగే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి లేదు

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

నవతెలంగాణ-బాలానగర్



డబుల్ బెడ్ రూం ఇండ్లను పేదలకు ఇవ్వడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదనిటీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. బాలాజీ నగర్ డివిజన్ కైతలపూర్‌లో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో సందర్శించి అక్కడి శిలాఫలకానికి పూలమాల వేసి ఆయన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని అబద్ధపు వాగ్దానాలు చేసి కేసీఆర్ అధికారంలోకి వచ్చారని, నేటికి ఎంతమంది అర్హులకు ఇండ్లు ఇచ్చారని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో పది వేలకు పై చిలుకు దరఖాస్తులు పెట్టుకున్నారని, ఎమ్మెల్యే ఐదు వేలు, మూడు వేలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని ప్రగల్భాలు పలికారన్నారు. ప్రస్తుతం 250 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టి రెండు సంవత్సరాలు అయ్యిందని, వాటిని నేటికి పేదలకి పంచలేక పోతున్నారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎమ్మెల్యే బీఆర్ఎస్ కార్యకర్తలకి కేటాయించారని ఆరోపణలు ఉన్నాయన్నారు. కాబట్టి కూకట్‌పల్లి నియోజకవర్గంలోని నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇచ్చిన మాట ప్రకారం వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, రాష్ట్ర మహిళా సెక్రటరీ జ్యోతి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, తూము వేణు, శామ్యూల్, బండారి నవీన్ గౌడ్, మొయిజ్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు క్రిష్ణా రాజ్ పుత్, కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్, నర్సింహా యాదవ్, అరవింద్ రెడ్డి, ఫణి కుమార్, ఐఎన్టీయూసీ నర్సింహా యాదవ్, నర్సింహా చారి పాల్గొన్నారు.

శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని జయరామ్ నగర్‌లో శుక్రవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు కొలను సునీల్ రెడ్డి జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాసరెడ్డి ఆయన నివాసానికి వెళ్లి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-దుండిగల్



రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మాధవ రెడ్డి అధ్వర్యంలో మాజీ డిస్ట్రిక్ట్ జడ్జి, హై కోర్టు న్యాయ వాది జి.అనీల్ కిరణ్ కుమార్ న్యాయవాదులకు సంబంధించి ట్రయల్ కోర్టు ప్రాక్టీసు మీద లెక్చర్ ఇచ్చారు. బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి సి.రాంచెందర్, స్పోర్ట్స్ సెక్రటరీ సందీప్, మహిళా ప్రతినిధి జ్యోతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, జిల్లా కోర్టు న్యాయ వాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



నవతెలంగాణ-సిటీబ్యూరో

IN THE COURT OF PRL.DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
TR.OP.No. 676 OF 2022

Between:
Smt. A.Vijayalakshmi,& another ... Petitioners
And
Sri K.NarasimhaRao & others ...Respondents

To,
R2.
Smt. Bandar VallamsettySreeRekha W/o Bandar Vallamsetty Mahesh, aged 36 yearsOcc. Household, R/o Type I, SPL, Q.No.355 CRPF (Campus), Chandrayangutta Hyderabad – 500 006
R4.
Sri P.Sathyanarayana, S/o Sri P.Ramanjaiah aged 44 years, Occ. Business R/o 7-10/3, Raghavendranagar, Nacharam Hyderabad.

Please take Notice that the Petitioner filed present transfer petition seeking to transfer suit pending against you 2 & 4 to the Hon'ble II additional district Judge from II senior civil Judge court filed by the petitioner and the said case stands posted to 20.07.2023 at 10.30 A.M. for your appearance before the Hon'ble Court. If you fail to appear before the Hon'ble Court on the said date, either by person or through Advocate, the matter will be decided exparte.

(BY ORDER OF THE HON'BLE COURT
G.SREENATH
Advocate
201, Mahavir House, 3-6-322
Basheerbagh X Road, Hyderabad
Cellno.9848035534

IN THE COURT OF THE HON'BLE J.F.C.N. – SPL. (MOBILE) P.C.R. ACT R.R. – CUM – IV A.M.M. – CUM – IV A.J.C.J. R.R. DIST. AT L.B.NAGAR.
O.S. No. 919 OF 2022

Between:
Mr. Syed Bandanavaz Hussaini Alias Syed Sajjad ...Plaintiff
AND
Syed Samsamuddin Hussaini & 5 Others ...Defendants

To:
1. Syed Samsamuddin Hussaini S/o. Late. Syed Hasham Hussaini aged 44 years, Occ: Business, R/o. H. No. 5-6-530, Nampally Hyderabad.
2. Raziya Sulthana W/o. MD Iqbal, aged 65 years, Occ: House Hold, R/O. Red Hills Hyderabad.

Please Take Notice that the above plaintiff filed the above suit for cancellation of Sale deeds against the defendants. That the above said case is posted **25-07-2023** at about **10:30 A.M.** for your appearance. If you fail to attempt before the above court on the above said date and time, The case will be in your absence as per law.

(By Order Of the court)
M/s. M.D. Mohapatra
K. Sasidhar Kumar
Advocates
R/o. 5-9-106, P.G. Road,
Nampally, Hyderabad.
Phone No. 9440836812

IN THE COURT OF THE HON'BLE XIV ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT, AT : HAYATHNAGAR
O.S.No: 499 OF 2019

BETWEEN:
Boddu Nalini .....Plaintiff
And,
D.Srinivasa Rao & Others ....Defendants

To,
Defendant No: 3] K.Manoj Reddy S/o. K.Sai Reddy, Age:54 years, Occ:Business, R/o.Plot No:160, Dwaraka Puram colony, Near High Court Colony, Vanasthalipuram, R.R.,District

The above mentioned Plaintiff has filed the present suit for Declaration of Title and Perpetual injunction against the Defendants. As per the orders passed by this Hon'ble court I am issuing this Publication in news paper to the Defendant no:3, Mr. Manoj Reddy in the above Suit. Hence You are hear by required to appear before this Hon'ble court on **12-07-2023 at 10.30A.M.** either in person or through an advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

// **By order of the Court** //
M/s. P. SRIDHAR
K.LAVANYA
Advocates
11-1343, Road No 1, Alakapuri Colony,
HYDERABAD Cell: 9848944637

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT : MALKAJGIRI
O.S.No. 262 OF 2023

Between:-
Peter ferro .....Plaintiff
And
1. Zeno Felix
2. The Mandal Revenue Officer
3. GHMC Kukatpally Zonal, Alwal circle
4. All Concerned .....Defendants

NOTICE

Please take notice that the plaintiff herein have filed the above suit to declare the plaintiff/defendant no 1 as legal heirs of late Seter selva Raj and the father of the plaintiff/defendant no 1, the above suit is posted to 21.7.2023. any person/ persons having any objection or claim in respect of declaration of the plaintiff/defendant no 1 as legal heirs of late peter selva raj may approached the hon'ble court in person or through advocate, on the said date at 10.30 am. Failing which the suit will be decided treating as no objection by any person/persons.

M.Rajasekhar Reddy
Advocate
Vaishnavi enclave, Road no 7, House no 84,Pet Basheerabad, Brundhavan colony,Kompally, Medchal, Telanagana-68.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE : RANGA REDDY DIST :: AT CHEVELLA
O.S No. 271 of 2022

Between :-
Mohd.Khaja & others .....Plaintiffs
VERSUS
Mohd.Pasha & others ..... Defendants

COURT NOTICE

To,
1. Jahangir Bee, W/o.Mohd.Abdul Khadar, R/o.H.No.1-35, Kethireddypally Village, Moinabad Mandal, R.R Dist.
2. Mohd.Jaffar S/o Late Mohd.Ghouse, R/o.H.NO.13-4-85/11, Karwan pannipura, Asifnagar, Hyderabad-500067

Please take notice that the plaintiffs herein had filed the above case against the Defendants in which you are Defendants No.3 & 4 for ad-interim injunction and finally for declaration of the sale deeds relating to the suit schedule property as illegal.
The Hon'ble Court has posted the matter on the **18th of July 2023** at **10:30 AM** for your appearance. Therefore you are here by required to be present before the Hon'ble Court as otherwise further proceedings in the matter would be carried on.

(By order of the Court)
K. ANANTH RAO
ADVOCATE
16-2-705/1/13/1, New Malakpet,
Hyderabad-500036
Ph.No.9849032959

IN THE COURT OF THE HON"BLE SENIOR CIVIL JUDGE : RANGA REDDY DISTRICT:: AT,CHEVELLA
OS.NO.132.of 2012

Between:
Smt.K.Lalitha and others ...Plaintiffs
AND
Smt.KalavathiBai and others ...Defendants

To,
1.Syed SaroshInayathullah,S/o.Syed Inayarhullah, Aged about 51 years, Occ:Business, R/o.H.No.3-6-307/A/B, Hyderguda, Hyderabad,**(Defendant-5)**
2.Samea Syed Sarosh,W/o.Syed SaroshInayarhullah,Aged about 40years,Occ:Business,R/o.H.No.3-6307/A/B, Hyderguda. Hyd.**(Defendant-6)**

Take notice that above named Plaintiffs filed the above suit againts Smt.Kalavathi Bai& others for partition and Separate Possession in respect of land admeasuring Ac.1-24,in Sy.No.386/A4,Ac.0-34Gts in Survey No.432/A3,and Ac.0-23Gts in Kanakamamidi Villege,and Grampanchayet, Moinad Mandal,Ranga Reddy district.The above suitis stand posted to **11-07-2023** for your appearance and counters of any. Therefore,you above both are directed to appear in person or through advocated on **11-07-2023** at 10:30 A.M. before this Hon'ble Court.Falling which,the matter will be heard and deiced in your absence by setting you ex-parte.

//BY ORDER OF THE HON'BLE COURT//
M.MAHESH
Advocates
Plot No.332-B,Road No,82,
Film Nagar ,Jubilee Hills,
HYDERABAD.
COUNSEL FOR THE PLAINTIFFS

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

• బస్తీ దవాఖాన డాక్టర్ నిషా



నవతెలంగాణ -సుల్తాన్‌బజార్

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హనుమాన్ టెకిడి బస్తీ దవాఖాన డాక్టర్ నిషా అన్నారు. శుక్రవారం బస్తీ దావాఖానలో ఆమె మాట్లాడారు. వర్షాలు మొదలైనందున మలేరియా, డెంగీ, టైఫాయిడ్ ప్రబలే అవకాశం ఉందన్నారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ వ్యాపించే దోమ శుభ్రమైన నీటిలో పెరుగుతుంది అన్నారు. ఈ దోమ కుట్టిన పది రోజులకు వ్యాధి లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు. దోమ కుట్టిన వారిలో తీవ్రమైన జ్వరం, తలనొప్పి వంటి లక్షణాలు ఉంటే డెంగీగా అనుమానించాలి తెలిపారు. డెంగీ బాధితులకు ప్లేట్‌లెట్స్ తగ్గి ప్రాణాపాయం పరిస్థితి ఉంటుందని పేర్కొన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు

జవహర్‌నగర్ కమ్యూనిటీహాల్ బాధ్యతలను ఎస్ఆర్టీకి అప్పగించాలి



నవతెలంగాణ-అడిక్‌మెట్

ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్ నిర్వహణ బాధ్యతలను ఎస్ఆర్‌టీ జవహర్‌నగర్ పరిరక్షణ కమిటీకి అప్పగించాలని కమిటీ సభ్యులు గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. జీహెచ్ఎంసీ ఆధీనంలో ఉన్న కమ్యూనిటీ హాల్ ప్రస్తుతం అధ్వానంగా ఉందన్నారు. కమ్యూనిటీహాల్ నిర్వహణ బాధ్యతలు ఎస్ఆర్‌టీకి అప్పగిస్తే రూపురేఖలు మారుస్తామని తెలిపారు. హాల్ ప్రాంగణంలోని డంపింగ్‌ను తొలగించి సీసీ రోడ్డు వేయాలని కోరారు. కార్పొరేటర్ పావని జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్‌తో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నగర యువ నాయకులు ఎ.వినయ్ కుమార్ , కమిటీ సభ్యులలో అధ్యక్షులు మల్లేష్, ప్రధానకార్యదర్శి నాగేశ్వరరావు,కృష్ణ,దేవయ్య, జితేందర్ నాయుడు,దినేష్ కుమార్,శ్రీకాంత్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం

• బేగంబజార్ వార్డ్ అడ్మినిస్ట్రేటీవ్ ఏ. శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రజల సమస్యలకు సత్వరమే పరిష్కారానికి కృషి చేస్తున్నామని గోషామహల్ జీహెచ్ఎంసీ సర్కిల్ -14 బేగంబజార్ వార్డు అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ ఏ. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శుక్రవారం పీల్‌ఖానలోని బేగంబజార్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నామని తెలిపారు. ప్రజలు వారి సమస్యలపై ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో, వార్డ్ ఆఫీస్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తామన్నారు. పారిశుద్ధ్యం, విద్యుత్, టౌన్ ప్లానింగ్, వాటర్‌వర్క్, ఇంజనీరింగ్, డ్రయినేజీ, టీఆర్ఎఫ్ బృందాలు, రహదారులు, స్ట్రీట్‌లైట్, ఎంటమాలజీ, యూసీడీ వంటి 11 విభాగాలకు సంబంధించిన అధికారులు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. సాయంత్రం 3 గంటల నుంచి ఐదు గంటల వరకు అధికారులు అందుబాటులో ఉంటారని చెప్పారు.

రిటైర్డ్ ప్రొఫెసర్ అన్సారీకి ఉద్యోగ విద్యార్థి సంఘాల మద్దతు



నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఆర్ట్స్ కళాశాల లింగ్విస్టిక్ విభాగం మాజీ హెడ్ రిటైర్డ్ ప్రొఫెసర్ అన్సారీ శుక్రవారం ఓయూ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఎదుట చేపట్టిన నిరసన రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రొఫెసర్ అన్సారీ మాట్లాడుతూ..ప్రొఫెసర్ పే స్కేల్ ఫిక్స్ చేయడంలో , రెగ్యులర్ పెన్షన్ స్కీమ్ ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, ఉద్దేశ్యపూర్వకంగా తన పట్ల వివక్ష చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయిన ఓయూ మూడు బోధనేతర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు అధ్యక్షుడు బియాని, జ్ఞానేశ్వర్, బిమాయ్య,శివ శంకర్ ఎస్ విజయ్ కుమార్, శంకర్ నాయక్, అక్బర్ బేగ్,రాజేశ్వర్,భిక్షపతి, రాజేష్, బహుజన విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

బీసీల డిమాండ్ల సాధనకు జులై27న ఛలో ఢిల్లీ

• బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గండిచెర్ల వెంకన్న గౌడ్

నవతెలంగాణ-ఓయూ

జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, దేశ వ్యాప్తంగా జరిగే జనగణలలో బీసీలకు కుల గణన చేపట్టాలని, బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయించాలనే డిమాండ్లతో జులై 27,28న ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాలో బీసీలు పాల్గొని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గండిచెర్ల వెంకన్న గౌడ్ కోరారు. శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఛలో ఢిల్లీకి కార్యక్రమం గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీసీలకు అన్ని రంగాలలో అన్యాయమే జరుగుతుందని వాపోయారు. బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 542 మంది పార్లమెంట్ సభ్యులు ఉంటే 270 మంది బీసీ పార్లమెంట్ సభ్యులు ఉండాల్సిన చోట కేవలం 80 మంది మాత్రమే బీసీ పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. తెలంగాణ అసెంబ్లీలో 119 మంది శాసన సభ్యులు ఉంటే 60 మంది బీసీ శాసన సభ్యులు ఉండాల్సిన చోట కేవలం 22 మంది మాత్రమే శాసన సభ్యులు ఉన్నారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 60 అసెంబ్లీ స్థానాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏ పార్టీ 60 అసెంబ్లీ స్థానాలు ఇస్తుందో ఆ పార్టీకే మద్దతు ఉంటుందన్నారు. బీసీలకు బీసీ బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చట్ట సభల్లో 50శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఎస్సీ ,ఎస్టీ ఉద్యోగులకు కల్పించి నట్టే బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాల న్నారు. మహిళ బిల్లులో బీసీ మహిళలకి సబ్-కోటా దక్కాల్సిందేనని డిమాండ్ చేశారు. అగ్ర వర్ణాలు 7 శాతం ఉంటే 10 శాతం రిజర్వేషన్లు కల్పించారని పేర్కొన్నారు. బీసీలు 50 శాతం ఉంటే కేవలం 27 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. కార్యక్రమంలో ఓయూ జేఏసీ అధ్యక్షుడు కమ్మంపాటి సత్యనారాయణ ప్రజాపతి, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌శ్రీనివాస్, విజయ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ స్కీం పునరుద్ధరించాలి

• రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య



నవతెలంగాణ-మెహిదీపట్నం

బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయబర్స్‌మెంట్ స్కీంను పునరుద్ధంచాలని రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. లేదంటే వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్‌ను బీసీలు వ్యతిరేకిస్తారని పేర్కొన్నారు. ప్రతి బీసీ విద్యార్థికి గురుకుల పాఠశాలలో సీటు ఇవ్వాలని కోరారు. రెండేండ్లుగా పెండింగ్‌లో ఉన్న రూ.5000 కోట్లు విడుదల చేయాలని, మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్, తహశీల్దార్ కార్యాలయల ముట్టడి కార్యక్రమంలో శుక్రవారం మాట్లాడారు. రాష్ట్ర బీసీ నాయకులు గజ్జ కృష్ణ, నీలా వెంకటేష్, అంజి, వేముల రామకృష్ణ నాయకత్వంలో మాసబ్ ట్యాంక్‌లోని తెలుగు సంక్షేమ భవనంను ముట్టడించారు. అనంతరం జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య మాట్లాడారు. 2008 లో బీసీ సంక్షేమ సంఘం పోరాటం ఫలితంగా పూర్తి ఫీజు పూర్తి ఫీజురియంబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం మంజూరు చేస్తూ జీవో నెంబర్ 18ని జారీ చేసిందని గుర్తు చేశారు. ఇది 2013 వరకు కొనసాగిందని తెలిపారు. 2014లో ప్రభుత్వం పూర్తి ఫీజుల స్కీంకు పరిమితులు విధిస్తూ ఇంజనీరింగ్‌కు రూ.35000 మాత్రమే మంజూరు చేస్తామని ఇతర కోర్సులకు ఫీజుల చెల్లింపునకు పరిమితిని విధించిందన్నారు. నేడు ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ కాలేజీలలో ఫీజులను పెద్ద మొత్తంలో పెంచారని పెంచిన ఫీజులు కట్టలేక బీసీ విద్యార్థులు ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, ముస్లిం విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి ఫీజులు చెల్లిస్తున్నాయని తెలిపారు. కానీ బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయడానికి ఎందుకు వెనకడుగు వేస్తున్నాయని ప్రశ్నించారు. బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేస్తే ప్రభుత్వానికి అదనంగా రూ.150 కోట్ల కంటే ఎక్కువ ఖర్చు కాదని తెలిపారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరికి బీసీలు చేసిన పాపం ఏమిటి? బీసీలలో పుట్టడమే పాపమా? బీసీలు పన్నులు కట్టడం లేదా ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రకటిస్తూ విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు భూపేష్, సాగర్, రాజ్ కుమార్, ఎర్ర సత్యం,పాల్గొన్నారు.

స్ట్రీట్ లైట్ ఫిర్యాదులను రెండు రోజుల్లో పరిష్కరించాలి

•మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్ట్రీట్ లైట్ ఫిర్యాదులను రెండు రోజుల్లోనే పరిష్కరించాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో విద్యుత్ విభాగం అధికారులు, ఈఈఎస్ఎల్ ఏజెన్సీతో పాటు కమిషనర్ రోనాల్డ్ రోస్‌తో కలిసి మేయర్ వీధి దీపాల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సంబంధిత ఏజెన్సీలపై వచ్చిన ఫిర్యాదుల ప్రకారంగా వెనువెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని కానీ ఇచ్చిన హామీ ప్రకారంగా పనితీరును మార్చుకోకపోతే ఇబ్బంది పడతారని ఏజెన్సీని హెచ్చరించారు. కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు పగలు వెలుగుతున్నాయి, రాత్రి పూట వెలగడం లేదని ఇలాంటి ఆరోపణలు నగర వ్యాప్తంగా వస్తున్నాయన్నారు. బఫర్ స్టాక్ ఉన్న ప్రకారంగా ముందుగా ఫిర్యాదుల పరిష్కారించాలన్నారు.కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న బఫర్ స్టాక్ రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. అందుకు రోజు వారీగా ఎన్ని వీధిలైట్లు అమర్చారో సాయంత్రం వరకు పూర్తి నివేదికను అందజేయాలని ఎలక్ట్రిసిటీ ఎస్ఈ శ్రీనివాస్‌ను ఆదేశించారు. అదే విధంగా జోనల్ కమిషనర్‌లు కూడా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇఎస్‌సీ జియా ఉద్దీన్, ఎస్‌సీ శ్రీనివాస్, జోనల్ కమిషనర్‌లు మమత, పంకజ, శ్రీనివాస్ రెడ్డి, రవి కిరణ్, వెంకన్న ఎలక్ట్రిసిటీ ఈఈ మమత, డిప్యూటీ ఈ ఈ, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఆహ్వాన కరపత్రాలు ఆవిష్కరణ



నవతెలంగాణ-ముషీరాబాద్

ఆషాడమాసం బోనాల పండుగ పురస్కరించుకొని ముషీరాబాద్ మహంకాళీ అమ్మవారి బోనాల ఆహ్వాన పత్రికను శుక్రవారం మహంకాళీ టెంపుల్ లో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బోనాల పండుగ నిర్వహణకు నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. దేవాలయ కమిటీ చైర్మెన్ ఎయిర్టెల్ రాజు మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన బోనాలు 17 రంగం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్తలు పూస గోరఖ్నాథ్, రామకృష్ణ యాదవ్, కమలాకర్‌రెడ్డి, రూపాదేవి, సదానంద ముదిరాజ్ ఉన్నారు.

చేనేతలను ప్రోత్సహించడం అభినందనీయం



నవతెలంగాణ-బంజారాహిల్స్

చేనేత కార్మికులను ప్రోత్సహించేందుకు ప్రదర్శనను ఏర్పాటు చేయడం అభినందనీయమని డైరెక్టర్ ఆఫ్ ప్రాస్యూషన్ లీగల్ అడ్వైజర్ జి.వైజయంతి అన్నారు. శుక్రవారం శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఆధ్వర్యంలో శారీస్ ఆఫ్ ఇండియా ఫ్యాషన్ పేరిట శ్రావణమాస వెడ్డింగ్ స్పెషల్ ఫ్యాషన్ షోను ఏర్పాటుచేశారు. ఈనెల 8 నుంచి 16వరకూ నిర్వహించబోతున్న ఎగ్జిబిషన్‌కు సంబంధించి దేశంలోని ప్రముఖ నగరాలను చెందిన చేనేతకళాకారుల చీరలను మోడల్స్ ధరించి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి వైజయంతి ముఖ్య అతిథిగా హాజరై ఇక్కడ నాణ్యమైన సిల్క్, కాటన్ చీరలు లభిస్తాయని, చేనేతకారుల ఉత్పత్తులను నేరుగా ఇక్కడ ప్రదర్శిస్తారని తెలిపారు. చేనేతకళాకారులను ప్రోత్సహిస్తున్న ఇండియన్ సిల్క్ గ్యాలరీ నిర్వాహకులు శ్రీనివాసరావు, వినయ్ కుమార్‌లని అభినందించారు. మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ఈ ప్రదర్శను ఏర్పాటుచేశామని తెలిపారు. కార్యక్రమంలో మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ ఎన్ఫోరెమెంట్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్, చేనేతకళాకారులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణంలో ప్రజలకు నష్టం జరగొద్దు : ఎమ్మెల్యే కాలేరు



నవతెలంగాణ-అంబర్‌పేట

దుర్గానగర్ బస్తీ వాసులకు నష్టం జరగకుండా ముసారాంబాగ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సూచించారు. శుక్రవారం జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల నష్టపోయే ఇండ్ల యజమానులకు నోటీసులు జారీ చేశారు. అలీ కేఫ్ చౌరస్తాలోని దుర్గా నగర్‌లో ప్రాజెక్టు అధికారులు ఈఈ గోపాల్, డీఈ రేణుక, ఏఈ ప్రశాంత్, టౌన్ ప్లానింగ్ ఏసీబీ సాయిబాబా, దుర్గానగర్ బస్తీ వాసులతో కలిసి ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. బ్రిడ్జి నిర్మాణం సందర్భంగా రోడ్డుకు రెండు వైపులా 25 ఫీట్ల స్థలం కావాల్సి వస్తుందని అధికారులు బస్తీ వాసులకు తెలిపారు. రోడ్డులో నిర్మాణంలో 40 ఇండ్లు పోతుండడంతో వాటికి సంబంధించి సమావేశంలో చర్చించారు. బస్తీ వాసులు ఇండ్లు పోకుండా బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ బస్తీ వాసులకు నష్టం జరగకుండా బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు చెప్పారు.

ఉమ్మడి పౌరస్మృతి సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఓయూ

ఉమ్మడి పౌరస్మృతి సదస్సు పోస్టర్ ఆవిష్కరణను ఓయూలో ఆర్ట్స్ కళాశాల ఎదుట శుక్రవారం ఎస్ఎఫ్ఐ విద్యార్థులు విడుదల చేశారు. ఈ సదస్సు ఈ నెల 10న న్యూ సెమినార్ హాల్ ఆర్ట్స్ కాలేజీలో ఉదయం 11 గంటలకు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవి నాయక్ మాట్లాడుతూ..సదస్సుకు ముఖ్యవక్తగా మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ పాల్గొంటారని తెలిపారు. విద్యార్థి మిత్రులు సదస్సును విజయవంతం చేయలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు కృష్ణ, పవన్, నాయకులు సంఘవి, ఐశ్వర్య కిరణ్ శ్రీనాథ్ పాల్గొన్నారు.

ఘనంగా వనమహోత్సవం వేడుకలు



నవతెలంగాణ-అంబర్‌పేట

హిమాయత్‌నగర్ ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హైస్కూల్‌లో శుక్రవారం వనమహోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సోషల్ ఫారెస్ట్రీ ట్రీ ప్రొటెక్షన్ కమిటీ ఇన్‌ఛార్జ్ చైర్మెన్ జి. రామలింగం (ఐఎఫ్ఎస్) హాజరై మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అడవులను నరికివేయడంతో భూమి మీద పచ్చదనం తగ్గుతుందన్నారు. దాని ప్రభావం వాతావరణంపై పడి అనావృష్టికి దారి తీస్తుందని పేర్కొన్నారు. వర్షలు కురవకపోవడానికి కారణం చెట్లను నరికివేయడమేనని సూచించారు. ప్రతికూల పరిస్థితులను నివారించడానికి వృక్ష సంపదను పరిరక్షించాలని తెలిపారు. పచ్చదనాన్ని కాపాడుకోవడానికి వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటడానికి కృషి చేయాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రార్థన మాణికొండ, పాఠశాల కరస్పాండెంటెంట్ కె. ప్రభాకర్, ప్రధానోపాధ్యాయురాలు రామాంజుల, ఫహిదా షామీన్, ఫాతిమా, ఖాజీమ్ తదితరులు పాల్గొన్నారు.

'మేధావులు సామాన్య ప్రజలు రాజకీయాల్లోకి రావాలి'

నవతెలంగాణ-అడిక్‌మెట్

సమాజ శ్రేయస్సు కోరే మేధావులు, సామాన్య ప్రజలు రాజకీయాల్లోకి రావాలని మేడ్చెల్ బీసీ పొలిటికల్ ఫ్రంట్ జనరల్ సెక్రటరీ, నవోదయ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ శైలేష్ సందీప్ రాజ్ కోరారు. ఈ మేరకు ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద జన చైతన్య దీక్ష చేపట్టారు.ఈ దీక్షకు



మద్దతుగా సామాజిక తెలంగాణ పొలిటికల్ జేఏసీ ఫ్రంట్ కన్వీనర్ బొంగు ప్రసాద్, సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, రాష్ట్ర కన్వీనర్ కే.వీ.గౌడ్, బీసీ పొలిటికల్ ఫ్రెండ్ కో కన్వీనర్ జలేంద్ర చారి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రస్తుత రాజకీయాలను కార్పోరేట్ వ్యవస్థ గుండాలు క్రిమినల్స్ రాజ్యమేలుతూ చలామణి అవుతున్నారు అన్నారు. సమాజంలో మంచి చెడు అవగాహన లేకుండా పోయిందని వాపోయారు. విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటన్నిటిని నివారించాలంటే చదువుకున్న యువత, సమాజ శ్రేయస్సు కోరే మేధావులు సామాన్య ప్రజలు రాజకీయాల్లోకి రావాలని కోరారు. దీక్షలో నాయకులు తామస్, అప్పన్న శ్రీనివాస్, నవీన్, దేవి శ్రీ ప్రసాద్ ,వినయ్, శంకర్ ,నారాయణ ,తదితర నాయకులు పాల్గొన్నారు

ఓయూలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-ఓయూ

ఎమ్మార్పీఎస్ 29 ఆవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరి వెంకట్ మాదిగ పిలుపుతో ఆర్ట్స్ కళాశాల వద్ద ఎంఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు ఎల్. నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్యఅతిథిలు ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరి వెంకట్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వరిగడ్డి చందు హాజరై జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దండోరా ఉద్యమం 1994 జులై 7వతేదీన ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో ప్రారంభమైందన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమిడేల్లి తిరుమలేశు, ఎంఎస్ఎఫ్ ఆల్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ జన్నరాపు జీవన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మారపు శ్రీకాంత్,హైదరాబాద్ అధ్యక్షులు కానుగంటి సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వేంపటి శ్రీకాంత్ కార్తీక్ ఉన్నారు.

జీవో నెంబర్ 46తో అందరికీ న్యాయం



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉన్న ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 46కు ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఫ్ల కార్డులు ప్రదర్శిస్తూ సేవ్ 46జీవో అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్‌లో ప్రవేశ పెట్టిన జీవో నెంబర్ 46ను రద్దు చేయాలని కొందరు తమ స్వార్థం కోసం ప్రభుత్వం మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులు ఈ జీవో ను కాపాడుకోవాలని పిలునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులు రమేష్, క్రిష్, రాజశేఖర్, రాహుల్, పృథ్వి, శివ, వంశీ, వినోద్ పాల్గొన్నారు.

రోనాల్డ్‌రాస్‌ను కలిసిన డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-ఓయూ

నూతనంగా గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ గా పదవి బాధ్యతలు తీసుకున్న రోనాల్డ్ రోస్ ని శుక్రవారం రాత్రి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, బీ ఆర్ ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి లు మర్యాద పూర్వకంగా కలిశారు.

గిరిజన యూనివర్సిటీ తక్షణమే ఏర్పాటు చేయాలి

• బీఆర్ఎస్ గిరిజన విద్యార్థి సంఘం నాయకుడు శ్రీను నాయక్



నవతెలంగాణ-అడిక్‌మెట్

కేంద్ర ప్రభుత్వం తక్షణమే గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ గిరిజన విద్యార్థి నాయకుడు శ్రీను నాయక్ డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి రాష్ట్ర పర్యటనను నిరసిస్తూ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద గిరిజన విద్యార్థుల నిరసన దీక్ష నిర్వహించారు. ఈ దీక్షలో మాట్లాడారు. విభజన చట్టం 2014లో పేర్కొన్న తెలంగాణ రాష్ట్రానికి గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు ప్రక్రియను ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం ప్రారంభించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. గిరిజన యూనివర్సిటీని ప్రారంభించాలని గతంలో పోస్ట్ కార్డు ఉద్యమం, రాజ్ భవన్ ముట్టడి వంటి నిరసన కార్యక్రమాలను చేశామని తెలిపారు. రాష్ట్రంలో ముగ్గురు బీజేపీ ఎంపీలు ఒక కేంద్రమంత్రి ఉన్నా ఏనాడు గిరిజనుల సమస్యలపై మాట్లాడలేదని వాపోయారు. 10 శాతం రిజర్వేషన్లు, గిరిజన విశ్వవిద్యాలయంపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించలేదని మండిపడ్డారు. ఈ నిరసన దీక్ష కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి నాయకుడు నవీన్ నాయక్,నాగర్ కర్నూల్ జిల్లా విద్యార్థి నాయకుడు కుర్ర వంశీ నాయక్, నిజాం కాలేజ్ బీఆర్ఎస్‌వీ అధ్యక్షులు శోభన్ బాబు నాయక్, తెలుగు యూనివర్సిటీ విద్యార్థి నాయకులు ప్రవీణ్, కిషన్ పాల్గొన్నారు.

9న బహుజనుల సమస్యలపై జాతీయ సదస్సు

• ఆలిండియా ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం

నవతెలంగాణ-బంజారాహిల్స్

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు దాటినా ఎస్సీ,ఎస్టీ బీసీలు రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని సాధించలేక పోయారని వారి హక్కుల సాధనకు జూలై9న ఖైరతాబాద్‌లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్‌లో ఎస్సీ, ఎస్టీ ఓబీసీల సమస్యలపై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆలిండియా ఎస్టీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు జి. మురళీధర్ రావు తెలిపారు.శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సెక్రెటరీ జనరల్ చంద్రశేఖంతో కలిసి బ్రౌచర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చినాటి నుంచి బహుజనులను ఓటు బ్యాంకు గానే వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా మేధావులతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను అమలు చేస్తే చాలన్నారు. రాజ్యాంగంలో పొందుపర్చిన విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందరికీ సమాన హక్కులు కల్పించాలన్నారు. ఈ సమావేశానికి ఏసీబీ జాయింట్ డైరెక్టర్ చేతన ఐపీఎస్,తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసోసియేట్ ప్రెసిడెంట్ యాదగిరి,ఎగ్జిక్యూటీవ్ ప్రెసిడెంట్ శివరాజ్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్ చెన్నా దాస్ తదితరులు పాల్గొన్నారు.



మనిషిగా పుట్టినది సమాజ హితం కోసమే

• చల్వాది నాగవెంకట కనకదుర్గా ప్రసాద్



నవతెలంగాణ-బంజారాహిల్స్

మనిషిగా పుట్టినది సమాజ హితం కోసమేనని కళామందిర్ అధినేత చల్వాది నాగవెంకట కనకదుర్గా ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన పుట్టిన రోజు వేడుకలను అమీర్‌పేట్‌లోని కేఎల్ఎం స్టోర్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో 220 మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 170 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...మనిషిగా పుట్టింది సమాజ హితం కోసమని తెలిపారు. సమాజ సేవలో మన వంతుగా సేవా చేయాలన్నారు. కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు కెహెచ్.ప్రసాద్, ఉదయ్,సురేష్,ఎ.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్యాచ్ వర్క్ పనులు త్వరగా పూర్తి చేయండి

• కార్పొరేటర్ పద్మావెంకట్ రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

బోనాల పండుగకి ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్యాచ్ వర్క్ పనులు త్వరగా పూర్తి చేయాలని బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని భరత్ నగర్, ధోబీ గల్లి, పోచమ్మ బస్తీలలో కార్పొరేటర్, వాటర్ వర్క్స్, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బోనాల పండుగను దృష్టిలో ఉంచుకొని డివిజన్ కాలనీలు, బస్తీలలో, దేవాలయ పరిసర ప్రాంతాలలో చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలని సూచించారు. వీధి దీపాలు మరమ్మతులు చేయాలని, భరత్‌నగర్, దోభీ గల్లిలలో డ్రయినేజీ లైన్లు వేసిన తర్వాత ప్యాచ్ వర్క్ పనులను పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా బీజేపీ ఇన్‌చార్జి వెంకట్ రెడ్డి , భరత్ నగర్ బస్తీ అధ్యక్షులు శ్రీహరి, బీజేపీ నాయకులు అజయ్ కుమార్, జగన్, రంగంపల్లి రాజు, శ్రీనివాస్, వెంకటేష్ ముదిరాజ్, ఎడెల్లి భాస్కర్, బాలకృష్ణ, బాలకృష్ణ గౌడ్, పృథ్విగౌడ్, స్వామి, యాదగిరి, నర్సింగ్ రావు ముదిరాజ్, మస్కు మహేష్, సాయి బాలకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

వీటిని పాటిస్తే...

మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని నియమాలు, పద్ధతులు అలవరుచుకోవాలి. మొక్కుబడిగా కాకుండా అదొక అలవాటుగా చేసుకుంటే మంచి ఆరోగ్యం సొంతమవుతుంది. ఈ అలవాట్లు చేసుకోవడం అవసరం కూడానూ.. అవేంటంటే...

- సూర్యోదయానికి ముందే నిద్ర లేచేందుకు ప్రయత్నించాలి.
- ఉదయం నిద్ర లేవగానే పరగడుపున రెండు లేదా మూడు గ్లాసుల గోరు వెచ్చటి మంచి నీటిని తాగాలి.
- ప్రతిరోజు కనీసం పదిహేను నిమిషాల పాటు వ్యాయామం చేయండి.
- వారానికి ఓ రోజు ఉపవాసం ఉండేందుకు ప్రయత్నించండి. ఉపవాసం ఉన్న రోజులో కేవలం నీటిని లేదా పండ్లను మాత్రమే తీసుకుంటే మంచిది.
- టీ, కాఫీ వంటి వాటికి దూరంగా ఉండాలి.
- తీసుకునే భోజనంలో పులుపు, మిర్చి, మసాలాలు, చక్కెర, వేపుడు పదార్థాలను సాధ్యమైనంత వరకు రాకుండా చూసుకోవాలి.
- భోజనంలో సలాడ్‌లు, రుతువులననుసరించి పండ్లు తప్పనిసరిగా తీసుకోవాలి.
- ఆహారంలో పండ్లు, కూరగాయలు, పప్పు దినుసులు వుండేలా చూసుకోవాలి.
- మొలకెత్తిన గింజలు తరచూ తీసుకునేందుకు ప్రయత్నించాలి.
- సమయానికి భోజనం చేయాలి, రాత్రి ఆలస్యంగా భోజనం చేయకూడదు.
- ఉదయం, రాత్రి పడుకునే ముందు తప్పనిసరిగా పళ్ళు తోముకోవాలి.
- రాత్రి ఎక్కువసేపు మేలుకోవడం వల్ల ఆరోగ్యం పాడవ్వడమే కాకుండా ఉదయం ఆలస్యంగా నిద్రలేచే అవకాశాలు ఎక్కువ. పైగా మరుసటిన రోజు చేయాల్సిన పనులు ఆలస్యంగానే ప్రారంభమౌతాయి. దీని వల్ల రోజు వారీ షెడ్యూల్ కూడా గందరగోళం అవుతుంది.
- మానసికంగా ఒత్తిడి పెరిగితే పలు జబ్బులకు ఆహ్వానం పలికినట్లౌతుంది. అందుకే ఒత్తిడిగా అనిపించినప్పుడు ఇష్టమైన సంగీతం లేదా పుస్తక పఠనం చేస్తే చాలా మంచిది.

ఈ అలవాట్లను క్రమం తప్పకుండా చేస్తే మంచి ఆరోగ్యం సొంతం అవుతుంది.





సరైన నిర్ణయం

అమ్మాయిలకి చిన్న వయసులోనే పెండ్లి చేయడం వల్ల ఎన్నో సమస్యలు వస్తాయి. వారి ప్రమేయం లేకుండానే జీవితంలో అన్నీ జరిగిపోతాయి. పెండ్లి, బంధాలు, కుటుంబం, బాధ్యతలు వంటి వాటిపై అవగాహన వచ్చే సరికే వయసుకు మించిన భారాన్ని మోయవల్సి వస్తుంది. అలాంటి సమస్యతోనే సుమ ఐద్వా ఐదాలత్‌కు వచ్చింది. అసలు ఆమెకు వచ్చిన సమస్యేంటో, దాన్ని ఎలా పరిష్కరించుకుందో తెలుసుకుందాం...

సుమకి 16 ఏండ్లు ఉన్నప్పుడే తల్లిదండ్రులు మేనమామతో ఆమెకు పెండ్లి చేశారు. మొదట్లో వినోద్ సుమను బాగానే చూసుకున్నాడు. తర్వాత మద్యానికి బానిసయ్యాడు. దాంతో భార్యా పిల్లలను పట్టించుకోవడం మానేశాడు. సుమకి 19 ఏండ్లు వచ్చే సరికి ఇద్దరు పిల్లలు పుట్టారు. వినోద్ ఇంట్లో ఒక్క పైసా ఇవ్వకుండా వచ్చిన జీతం మొత్తం తాగేవాడు. ఆఫీస్‌కి కూడా తాగే వెళ్ళేవాడు. పై అధికారులు రెండు, మూడు సార్లు హెచ్చరించారు. కానీ అతనిలో ఎలాంటి మార్పు రాలేదు. దాంతో ఉద్యోగం నుండి తొలగించారు. ఆర్థిక భారం ఎక్కువైంది. సుమ ఉద్యోగం చూసుకుంది.

సుమకు వచ్చిన జీతంతో ఇంట్లో సరుకులు, పిల్లల స్కూల్ ఫీజులు చూసుకునేది. వినోద్‌కు ఉన్న మద్యం అలవాటు వల్ల ఎంత ప్రయత్నించినా వేరే ఉద్యోగం దొరకలేదు. చేసేది లేక సుమనే ఫైనాన్స్‌లో అతనికి ఆటో ఇప్పించింది. అయినా లాభం లేదు. ఆటో నడిపి వచ్చిన డబ్బులతో తాగేవాడు. సుమతో, పిల్లలతో ప్రేమగా ఉండేవాడు కాదు. పైగా పిల్లల ముందే సుమతో గొడవ పడడం, కొట్టడం చేసేవాడు. దాంతో పిల్లల్లో కూడా వినోద్‌పై కోపం అసహ్యం పెరిగాయి. మెల్లిమెల్లిగా తండ్రిని దూరం పెట్టడం మొదలు పెట్టారు. సుమ కూడా భర్తను పట్టించుకోవడం మానేసింది.

ఇంట్లో బాధలను మర్చిపోవడం కోసం తనతో పాటు ఉద్యోగం చేస్తున్న వారితో స్నేహం చేయడం మొదలు పెట్టింది సుమ. ఇంట్లో గొడవలు ఎక్కువయ్యాయి. భర్తకు తోడు వాళ్ళ అత్త కూడా సుమతో గొడవ పడేది. స్కూల్ నుండి వచ్చిన తర్వాత పిల్లల్ని కూడా చూసుకునేది కాదు. ఎప్పుడు పిల్లలను తిట్టేది. 'నీ వల్ల వినోద్ ఇలా తయారయ్యాడు. నీవు ఇంట్లో నుండి వెళ్ళిపో' అనేది. దాంతో సుమకు ఇంట్లో కంటే బయట ఉంటేనే ప్రశాంతంగా అనిపించేది. ఇలాంటి సమయంలోనే ఆఫీసులో పని చేసే రవి ఆమెకు పరిచయమయ్యాడు. మొదట్లో ఫోన్‌లోనే మాట్లాడేది. నెమ్మదిగా అతని వైపు ఆకర్షితురాలయింది. అతనితో మాట్లాడటం సుమకు కొంచెం ఊరట ఇచ్చేది.


> నీవు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నావు. నీవు మా దగ్గరకు సరైన సమయంలో వచ్చావు. లేకపోతే నీ జీవితం మొత్తం నాశనం అయ్యేది. ఇంట్లో ఉండే కొన్ని పరిస్థితుల కారణంగా బయట వేరే వారికి ఆకర్షితులు కావడం సహజం. నీవు చేసిందేమీ తప్పు కాదు. ఎందుకు ఇప్పుడంతగా బాధ పడుతున్నావు. ఆ ప్రవాహంలో కొట్టుకుపోకుండా నిన్ను నువ్వు కాపాడుకున్నావు. ఇక ముందు కూడా ఇలాగే ధైర్యంగా ఉండు. నీ పిల్లలను హాస్టల్లో చేర్పించు. వినోద్ ఇప్పుడు వైద్యానికి సహకరిస్తున్నాడు. కాబట్టి త్వరలోనే అతను ఆ అలవాటు నుండి బయటకు వస్తాడు. ఇకపై జాగ్రత్తగా ఉండు

రవితో ఆమె అనుబంధం ఎంతగా పెరిగిందంటే అతనితో మాట్లాడకుండా, చూడకుండా ఉండలేకపోతుంది. అతను లేకపోతే బతకలేదేమో అన్నంతగా ఆ చనువు పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లోనే ఏం చేయాలో అర్థం కాక ఐద్వా అదాలత్‌కు దగ్గరకు సలహా కోసం వచ్చింది. సుమ చెప్పిన విషయాలన్నీ విన్న తర్వాత మేము వినోద్‌కు ఫోన్ చేసి పిలిపించాం. వినోద్ మద్యానికి ఎందుకు బానిసయ్యాడో తెలుసుకున్నాం. ఆ మత్తు నుంచి అతను బయట పడకపోతే జీవితమే నాశనం అవుతుందని హెచ్చరించాం. మద్యం అలవాటు నుండి అతను బయట పడటం కోసం కౌన్సెలింగ్ ఇప్పించాం. దాంతో పాటు వినోద్ ఆరోగ్య పరిస్థితి కూడా బాగుపడటానికి ట్రీట్‌మెంట్ ప్రారంభించమన్నాం.

ఇవన్నీ చేస్తూనే రవిని కూడా పిలిపించి మాట్లాడితే 'సుమ తన భర్తకు విడాకులు ఇచ్చి నాతో వస్తే ఆమెను, పిల్లలను నేను చూసుకుంటాను. ఆమె పరిస్థితి ఏమీ బాగోలేదు. ఇంత చిన్న వయసులో ఇన్ని కష్టాలు భరించడం అవసరమా? నేను ఆమెను మహారాణిలా చూసుకుంటాను' అన్నాడు. దానికి సుమ 'మొదటి నుంచి నాకు నా భర్తంటే చాలా ఇష్టం. కేవలం ఇంట్లో పరిస్థితుల వల్లనే నేను రవికి దగ్గరయ్యాను. నేను నా భర్తను వదిలి వెళ్ళలేను. అందుకే మీరు మంచి సలహా ఇస్తారని నా స్నేహితులు చెబితే మీ దగ్గరకు వచ్చాను' అంది.

ఈ చర్చ మొత్తం వినోద్ ముందే జరిగింది. సుమ తనను ఎంతగా ప్రేమిస్తుందో వినోద్‌ను అర్థమయింది. దాంతో అతనిలో బాధ మొదలయింది. మరో వ్యక్తి తనకు మంచి జీవితం ఇస్తానంటున్నా తనపై ఉన్న ప్రేమతో వెళ్ళనంటున్న సుమపై అతనికి గౌరవం పెరిగింది. 'ఎలాగైనా నేను ఈ మద్యం అలవాటు నుండి బయట పడతాను. నా భార్యా పిల్లల్ని ప్రేమగా చూసుకుంటాను' అన్నాడు.

రవితో 'మీకు ఇంకా పెండ్లి కాలేదు. సుమకు మీ పైన ఉన్నది ప్రేమ కాదు. కేవలం అభిమానం, ఆకర్షణ మాత్రమే. ఈ రెండింటితో జీవితం గడవదు. మీకు కూడా ఆమెపై ఉన్నది ప్రేమ కాదు జాలి మాత్రమే. అది ఎన్ని రోజులు ఉంటుందో ఆలోచించుకోండి. ఇద్దరు వ్యక్తులు జీవితాంతం కలిసి బతకాలంటే ఉండాల్సింది ప్రేమ. అది మీ మధ్య లేదు. కాబట్టి మీరు మిమ్మల్ని ప్రేమించే అమ్మాయిని చూసి పెండ్లి చేసుకుని హాయిగా ఉండండి' అని చెప్పాము.



కన్నీళ్లు పెట్టుకుంటున్న సుమతో 'నీవు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నావు. నీవు మా దగ్గరకు సరైన సమయంలో వచ్చావు. లేకపోతే నీ జీవితం మొత్తం నాశనం అయ్యేది. ఇంట్లో ఉండే కొన్ని పరిస్థితుల కారణంగా బయట వేరే వారికి ఆకర్షితులు కావడం సహజం. నీవు చేసిందేమీ తప్పు కాదు. ఎందుకు ఇప్పుడంతగా బాధపడుతున్నావు. ఆ ప్రవాహంలో కొట్టుకు పోకుండా నిన్ను నువ్వు కాపాడుకున్నావు. ఇక ముందు కూడా ఇలాగే ధైర్యంగా ఉండు. నీ పిల్లలను హాస్టల్లో చేర్పించు. వినోద్ ఇప్పుడు వైద్యానికి సహకరిస్తున్నాడు. కాబట్టి త్వరలోనే అతను ఆ అలవాటు నుండి బయటకు వస్తాడు. ఇకపై జాగ్రత్తగా ఉండు. బయట ఆకర్షణలకు లోనైతే జీవితం నాశనం అవుతుంది. ఇతరుల వైపు మనం ఆకర్షితులవుతున్నాం అనిపించగానే వారితో మాట్లాడటం తగ్గించాలి. వారి నుండి దూరంగా ఉండటం అలవాటు చేసుకోవాలి. మనం ఎందుకు ఇతరుల వైపు ఆకర్షితులవుతున్నామో తెలుసుకుని ఆ పరిస్థితిని సరిదిద్దుకోవాలి. అప్పుడే మనతో పాటుగా సమాజం కూడా బాగుంటుంది' అని చెప్పి పంపించాము.

- వై.వరలక్ష్మి, 9948794051

తేలిగ్గా జీర్ణమయ్యేలా...

మార్కెట్లో ఏది దొరికితే అది కొనుక్కుని తినడం మంచిది కాదు.. ఎప్పుడు ఏ ఆరోగ్య సమస్య చుట్టుముడుతుందో చెప్పలేం. బయట తయారు చేసే పదార్థాల్లో కొన్ని నిల్వ చేసినవై ఉంటున్నాయి. అటువంటివి పూర్తిగా జీర్ణం కాకపోవచ్చు. అప్పటికి ఆ సమస్య పెద్దదిగా కనిపించకపోయినా దాని ప్రభావం తర్వాత తెలుస్తుంది. అజీర్తి, వాంతులు వంటి సమస్యలు తలెత్తే ప్రమాదమూ లేకపోలేదు. ఇలాంటి ఫుడ్ తినడం వల్ల ఊబకాయ సమస్యలూ తలెత్తవచ్చు. అందుకే తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవటం ఉత్తమం. కొందరు కొన్ని రకాల పండ్లు, పానీయాలను వేసవికి మాత్రమే పరిమితం చేస్తుంటారు. అలా కాకుండా కాలంతో సంబంధం లేకుండా అందుబాటులో ఉండే పండ్లు, పానీయాలు తీసుకోవడం వల్ల శరీరం సమతుల్యంగా ఉంటుంది. అవేంటంటే...

- పండ్ల రసాలను ఎక్కువగా తీసుకోవాలి. సహజసిద్ధమైన పోషక విలువలు ఉండే పండ్లను తింటే శరీరాన్ని సమస్థితిలో ఉంచటమేగాక దాహార్తిని తీర్చి శరీరానికి స్వాంతననిస్తాయి.
- ఈ మధ్య పుచ్చకాయలు సీజన్‌తో సంబంధం లేకుండా అందుబాటులో ఉంటున్నాయి. రుచితో పాటు బి విటమిన్ అధికంగా ఉండే పుచ్చకాయ శరీరానికి శక్తినివ్వటమేగాక.. అందులో ఉండే పొటాషియం గుండెకు మేలు చేస్తుంది. రక్తపోటును అరికడుతుంది.
- పోషక విలువలు ఎక్కువగా ఉండే కీరదోసను కూడా ఎక్కువగా తీసుకోవాలి.
- కొబ్బరిబొండాలకు వేసవిలో ఎక్కువ ప్రాధాన్యత నిస్తారు. కానీ ఏ కాలంలోనైనా వారంలో కనీసం ఒకసారైనా తీసుకోవడం వల్ల ఇందులోని ఖనిజ లవణాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. దీంతో పాటు శరీరానికి తక్షణ శక్తి అందిస్తుంది.
- మజ్జిగ వేసవి కాలంలోనే కాదు, ఏ కాలంలోనైనా తీసుకోవచ్చు. పెరుగు స్థానంలో మజ్జిగ తీసుకుంటే శరీరానికి చాలా మంచిది.



రాహుల్‌కు ఎదురుదెబ్బ

(మొదటిపేజీ తరువాయి)

పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు తోసిపుచ్చింది. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఇప్పటికే పది కేసులను ఎదుర్కొంటున్నారని పిటిషన్‌ను తోసిపుచ్చుతూ న్యాయమూర్తి జస్టిస్ హేమంత్ ప్రచ్ఛక్ తెలిపారు. రాహుల్‌ను దోషిగా తేల్చిన దిగువ న్యాయస్థానం ఆదేశాన్ని సమర్థించారు. దోషిగా ప్రకటించటాన్ని నిలిపివేయటానికి సహేతుక కారణమేదీ లేదని గుజరాత్ హైకోర్టు వివరించింది. గుజరాత్ హైకోర్టు ఒకవేళ స్టే విధిస్తే రాహుల్ ఎంపీగా కొనసాగటానికి మార్గం సుగమం అయ్యేది.

బీజేపీ గుజరాత్ ఎమ్మెల్యే పూర్ణేశ్ మోడీ దాఖలు చేసిన పిటిషన్‌పై 2019కి సంబంధించిన కేసులో సూరత్‌లోని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు కోర్టు మార్చి 23న రాహుల్‌ను దోషిగా తేలుస్తూ రెండేండ్ల జైలు శిక్ష విధించిన విషయం విదితమే.

అహంకార మోడీ సర్కార్‌పై రాహుల్ అలుపెరగని పోరు : ప్రియాంక గాంధీ

ప్రజల ప్రయోజనాల కోసం 'అహంకార పాలన'కు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పోరాడుతున్నారని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. ఈ ప్రభుత్వం రాహుల్ లేవనెత్తుతున్న ప్రశ్నలను అణచివేయడానికి అన్ని ఉపాయాలనూ వాడుకుంటున్నదని మోడీ ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రిమినల్ పరువునష్టం కేసులో రాహుల్ దాఖలు చేసిన పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు తిరస్కరించిన అనంతరం ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు. ట్విట్టర్‌లో హిందీలో ఒక సుదీర్ఘ పోస్టును ఆమె రాసుకొచ్చారు. ఒక పద్యాన్ని ట్వీట్‌లో కోట్ చేశారు. "యుద్ధం ఇంకా అయిపోలేదు" అని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వంపై మాటల దాడి చేశారు. ద్రవ్యోల్బణం, ఉద్యోగం, రైతుల సంక్షేమం, మహిళల హక్కులు, కార్మికుల గౌరవం వంటి వాటి గురించి ప్రశ్నించకూడదని ఈ అహంకార ప్రభుత్వం అనుకుంటుందని ప్రియాంక ఆరోపించారు. సత్యం, సత్యాగ్రహం, ప్రజల శక్తి ముందు అహంకార పాలన నిలవదనీ, వాస్తవంపై అవాస్తవాల ముసుగు కొనసాగదని పేర్కొన్నారు. "నిజం గెలుస్తుంది. ప్రజా గొంతు విజయం సాధిస్తుంది" అని ఆమె వివరించారు. కాగా, గుజరాత్ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కాంగ్రెస్ తెలిపింది.

ప్రధానిపై దుర్భాషలాడటం రాజద్రోహం కాదు : కర్నాటక హైకోర్టు

(మొదటిపేజీ తరువాయి)



అవమానకరం. ప్రభుత్వ విధానంపై నిర్మాణాత్మక విమర్శలు అనుమతించదగినవే. కానీ విధానపరమైన నిర్ణయం తీసుకున్నందుకు రాజ్యాంగాది . కారులను అవమానించలేం. కొన్ని వర్గాలకు అభ్యంతరం ఉండవచ్చు' అని జస్టిస్ చందంగౌడ్ తన తీర్పులో పేర్కొన్నారు.పిల్లలు ప్రదర్శించిన నాటకం ప్రభుత్వం వివిధ చట్టాలను విమర్శించిందని.. 'అలాంటి చట్టాలను అమలు చేస్తే, ముస్లింలు దేశం విడిచి వెళ్లవలసి ఉంటుంది' అని ఆరోపించబడినప్పటికీ, పాఠశాల ఆవరణలో నాటకం ప్రదర్శించబడిందని కోర్టు పేర్కొంది. హింసను ఆశ్రయించమని లేదా ప్రజా అశాంతిని సృష్టించడానికి ప్రజలను ప్రేరేపించే మాటలు పిల్లలతో చెప్పబడలేదని న్యాయస్థానం తెలిపింది. నిందితుల్లో ఒకరు తన సోషల్ మీడియా ఖాతాలో నాటకాన్ని అప్‌లోడ్ చేయడంతో నాటకం ప్రజలకు తెలిసిందని హైకోర్టు పేర్కొంది. ప్రజలను ప్రేరేపించే ఉద్దేశంతో లేదా ప్రజా అశాంతిని సృష్టించే ఉద్దేశంతో ఈ నాటకాన్ని ప్రదర్శించారని చెప్పలేమని పేర్కొంది. ఈ విషయంలో సెక్షన్ 124-ఎ, సెక్షన్ 505 (2) కింద నేరం కోసం ఎఫ్ఐఆర్ నమోదు చేయడం అనుమతించబడదని కోర్టు పేర్కొంది.

జనవరి 21, 2020న 4, 5, 6 తరగతుల విద్యార్థులు పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), జాతీయ పౌరసత్వ రిజిస్టర్ (ఎన్నార్సీ)కి వ్యతిరేకంగా నాటకాన్ని ప్రదర్శించిన తర్వాత పాఠశాల యాజమాన్యంపై రాజద్రోహం కింద కేసు నమోదైంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఎఫ్ఐఆర్‌ను కొట్టేస్తూ తీర్పు చెప్పింది.

బ్రిజ్ భూషణ్‌కు సమన్లు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడినట్టు రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ పై నమోదైన కేసు విచారించదగినదేనని ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టు నిర్ణయించింది. ఈ కేసులో 18న మధ్యాహ్నం 2:30 గంటలకు కోర్టు ముందు విచారణకు హాజరుకావాలని ఆయనకు అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ హర్జీత్ సింగ్ జస్పాల్ సమన్లు జారీ చేశారు. ఆయనతో పాటు సహ నిందితుడు, డబ్ల్యూఎఫ్ఐ అసిస్టెంట్ సెక్రెటరీ వినోద్ తోమర్‌కు కూడా సమన్లు జారీ అయ్యాయి. నిందితులపై విచారణ జరిపేందుకు తగిన సాక్ష్యాధారాలు ఉన్నాయని తెలిపింది. ఢిల్లీ పోలీసులు ఆయనపై జూన్ 15న దాఖలు చేసిన చార్జిషీటును కోర్టు పరిగణనలోకి తీసుకుంది.

బ్రిజ్ భూషణ్‌పై ఓ మైనర్ సహా ఏడుగురు మహిళా రెజ్లర్లు ఫిర్యాదు చేశారు. అయితే ఈ ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. ఈ కేసులో దర్యాప్తు ఆలస్యమవుతుండటంతో అంతర్జాతీయ స్థాయిలో ఒత్తిడి వచ్చింది. సుప్రీం కోర్టు జోక్యంతో ఆయనపై ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ పోలీసులు రెండు ఎఫ్ఐఆర్‌లను, 10 ఫిర్యాదులను నమోదు చేశారు. మహిళా రెజ్లర్లను లైంగిక వాంఛలు తీర్చాలని ఆయన కోరినట్టు ఆరోపించారు. మహిళా రెజ్లర్ల పట్ల అనుచితంగా ప్రవర్తించినట్టు, వారి ఛాతీలను అసభ్యకరంగా ముట్టుకున్నట్టు, వారిని వెంటపడి తరిమినట్టు ఆరోపించారు. తన టీ-షర్ట్‌ను లాగి, తమ ఛాతీపై ఆయన చేయి పెట్టారని మరో రెజ్లర్ ఆరోపించారు. తమను ఆయనవైపు బలంగా లాక్కున్నారని చెప్పారు. శ్వాస తీసుకునే విధానాన్ని పరిశీలిస్తానంటూ తన ఛాతీ, పొట్ట భాగాల్లో ఆయన చేతులు వేశారని మరో రెజ్లర్ ఆరోపించారు. మరో రెజ్లర్‌ను ఆయన కౌగిలించుకుని, ముద్దులు ఇస్తానని చెప్పారన్న దానిపై ఆరోపణలు నమోదయ్యాయి. తన భుజాలను గట్టిగా నొక్కారని మరో రెజ్లర్ ఆరోపించారు.బ్రిజ్ భూషణ్ తనను గట్టిగా పట్టుకున్నారని మైనర్ రెజ్లర్ ఆరోపించారు. ఫొటోలు తీసుకోవాలనే నెపంతో ఆయన ఈ దురాగతానికి ఒడిగట్టారని చెప్పారు. ఇటువంటి పనులు చేయవద్దని తాను ఆయనకు చెప్పానని తెలిపారు. అయితే ఈ కేసును మైనర్ రెజ్లర్ ఉపసంహరించుకున్నారు. ఢిల్లీ పోలీసులు దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టుపై స్పందించాలని ఢిల్లీ కోర్టు ఈ మైనర్‌ను, ఆమె తండ్రిని ఇటీవల ఆదేశించింది.

బ్రిజ్ భూషణ్‌పై ఏప్రిల్ 21న ఫిర్యాదులను నమోదు చేశామని, ఏప్రిల్ 28న ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశామని పోలీసులు తెలిపారు. ఆరుగురు రెజ్లర్లు చేసిన ఆరోపణలతో ఓ ఎఫ్ఐఆర్‌ను, ఓ మైనర్ అథ్లెట్ తండ్రి చేసిన ఫిర్యాదుపై మరో ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశామన్నారు. ఈ ఆరోపణలు రుజువైతే ఆయనకు గరిష్ఠంగా మూడేండ్లు జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుంది.

బ్రిజ్ భూషణ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఏప్రిల్ 23 నుంచి మే 28 వరకు ఆందోళన చేపట్టారు. వీరికి రైతు, మహిళ, విద్యార్థి, యువజన సంఘాలతో సహా వివిధ రాజకీయ పార్టీలు మద్దతు పలికాయి. ఈ నేపథ్యంలో కేంద్ర క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ఆహ్వానం మేరకు రెజ్లర్లు బజరంగ్ పూనియా, సాక్షి మాలిక్ జూన్ 7న ఆయన నివాసానికి వెళ్లారు. బ్రిజ్ భూషణ్‌పై ఫిర్యాదుల గురించి చర్చించారు. దాదాపు ఆరు గంటల పాటు జరిగిన ఈ సమావేశం అనంతరం అనురాగ్ ఠాకూర్ మీడియాతో మాట్లాడుతూ జూన్ 15నాటికి బ్రిజ్ భూషణ్‌పై ఛార్జిషీటు దాఖలు చేస్తామని రెజ్లర్లకు హామీ ఇచ్చినట్టు తెలిపారు. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎన్నికలు జూన్ 30నాటికి పూర్తి చేస్తామని చెప్పినట్టు తెలిపారు. రెజ్లర్లపై నమోదైన పోలీసు కేసుల ఉపసంహరణకు అంగీకరించినట్టు తెలిపారు. జూన్ 15 వరకు నిరసనలను తాత్కాలికంగా నిలిపేసేందుకు రెజ్లర్లు అంగీకరించారు. అయితే పూనియా విలేకర్లతో మాట్లాడుతూ, జూన్ 15 నాటికి బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోకపోతే తాము నిరసనలను పునరుద్ధరిస్తామని చెప్పారు. రెజ్లర్లు జూన్ 4న రాత్రి కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. బ్రిజ్ భూషణ్‌పై సాధ్యమైనంత త్వరగా చార్జిషీటును దాఖలు చేయాలని కోరారు.

ఏడెనిమిదివేలతో బతకలేం..జీతాలు పెంచాలనటం తప్పా?

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తాము ఏడెనిమిది వేల రూపాయల వేతనంతో బతకలేమనీ, జీతాలు పెంచాలని యూనివర్సిటీ నాన్‌టీచింగ్ సిబ్బంది చేస్తున్న పోరాటం న్యాయబద్ధమైనదని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ చొరవ తీసుకుని వారి సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. వారి పోరాటానికి అండగా ఉంటాననీ, వారి సమస్యల పరిష్కారం కోసం రానున్న సమావేశాల్లో శాసనమండలిలో మాట్లాడుతానని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద తెలంగాణ యూనివర్సిటీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ. .యూనివర్సిటీల్లో పనిచేస్తున్న నాన్‌టీచింగ్ సిబ్బందికి అరకొర వేతనాలే ఇస్తున్నారనీ, అందులోనూ ఏజెన్సీలు కోతపెడుతున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వమేమో తెలంగాణలో తలసరి ఆదాయం 3.17 లక్షలు అని గొప్పలకు పోతున్నదనీ, వీరి ఏడాది ఆదాయం చూస్తే 1.50 లక్షలు కూడా దాటడం లేదని చెప్పారు. అంత తలసరి ఆదాయం ఉండాలంటే కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అయినా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కిందిస్థాయి వారి జీవితాల్లో వెలుగులు ఉంటేనే దేశం వెలిగిపోతున్నట్టు అని చెప్పారు.ఇక్కడ అరకొర జీతాలతో కుటుంబాలు గడవక కార్మికులు, ఉద్యోగులు అవస్థలు పడుతుంటే ప్రధాని మోడీ వంటఖర్చులకు కోట్ల రూపాయలు అవసరమా? అని ప్రశ్నించారు. యూనివర్సిటీ నాన్‌టీచింగ్ సిబ్బంది అంతా సీఐటీయూ ఆధ్వర్యంలో ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పోరాటాల ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు.తెలంగాణ యూనివర్సిటీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు జె. వెంకటేష్ మాట్లాడుతూ.. టైమ్ స్కేల్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, సమాన పనికి - సమాన వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ.5 లక్షలు చెల్లింపు, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పీఎఫ్, గుర్తింపు కార్డులు, మహిళా ఉద్యోగులకు ఆరు నెలలు వేతనంతో కూడిన సెలవులు, తదితర డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. లేనిపక్షంలో యూనివర్సిటీల వారీగా దీక్షలు, నిరసన కార్యక్రమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఉపాధ్యక్షులు పద్మశ్రీ మాట్లాడుతూ.. నిత్యావసరాల ధరలు భగ్గుమంటున్న తరుణంలో పదివేల రూపాయల లోపు వేతనాలతో ఎలా బతుకుతారని ప్రశ్నించారు. వర్సిటీల్లోనూ అదనపు గంటలు పనిచేయించడం దారుణమన్నారు. ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెట్టు రవి, వి. నారాయణ మాట్లాడుతూ..యూనివర్సిటీల్లో నాన్‌టీచింగ్ సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. చేసే పని ఒక్కటే అయినప్పుడు ఒక్కో వర్సిటీలో వేర్వేరుగా వేతనాలు ఇవ్వటమేంటని ప్రశ్నించారు. ఆ యూనియన్ నాయకులు చిరంజీవి, రాంచందర్, రవికుమార్, మహేందర్, ఆమీర్, ఎన్. వెంకటయ్య, గోవింద్, కొండా లక్ష్మణ్, రామారావు, రమణ, వివిధ యూనివర్సిటీల నాయకులు పాల్గొన్నారు.

ఒడిశా రైలు దుర్ఘటనలో ముగ్గురి అరెస్టు

- రైల్వే సిబ్బంది సాక్ష్యాలను నాశనం చేశారు:సీబీఐ

భువనేశ్వర్: ఒడిశా రైలు ప్రమాద కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో దర్యాప్తు చేపడుతోన్న సీబీఐ రైల్వేశాఖకు చెందిన ముగ్గురు ఉద్యోగులను అరెస్టు చేసింది. అరెస్టయిన వారిలో సెక్షన్ ఇంజినీర్ (సిగ్నల్) అరుణ్ కుమార్ మహంత, సెక్షన్ ఇంజినీర్ మొహమ్మద్ అమీర్ ఖాన్, టెక్నీషియన్ పప్పు కుమార్‌లు ఉన్నారు. సాక్ష్యాలను నాశనం చేయడం తదితర అభియోగాలను వారిపై మోపింది. ఒడిశా బాలేశ్వర్ జిల్లాలోని బాహానగా బజార్ రైల్వేస్టేషన్ వద్ద గత నెలలో మూడు రైళ్లు ఢీకొన్న ఘటన యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 293 మంది మృతి చెందగా.. 1000మందికి పైగా గాయపడ్డారు. ఈ ప్రమాదానికి రాంగ్ సిగ్నలింగే కారణమని ఇటీవల 'రైల్వే భద్రత కమిషనర్' దర్యాప్తు నివేదిక స్పష్టం చేసింది.

ఇంటర్ ఫస్టియర్‌లో 1.57 లక్షలు,

- సెకండియర్‌లో 59,624 మంది ఉత్తీర్ణత
- అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు శుక్రవారం ఆన్‌లైన్‌లో విడుదలయ్యాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ ఒక ప్రకటన విడుదల చేశారు. గతనెల 12 నుంచి 20 వరకు ఈ పరీక్షలను నిర్వహించామని తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ కేటగిరీ నుంచి 2,52,055 మంది పరీక్షలు రాయగా, 1,57,741 (63 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. ఇందులో 1,12,165 మంది ఇంప్రూవ్‌మెంట్, 45,576 ఇంప్రూవ్‌మెంట్ కాని వారున్నారని వివరిం చారు. 1,16,292 మంది అమ్మాయిలు పరీక్షలకు హాజరుకాగా, 79,801 (68.62 శాతం) ఉత్తీర్ణత పొందారని తెలిపారు. 1,35,763 మంది అబ్బా యిలు పరీక్షలు రాయగా, 77,940 (57.40 శాతం) మంది ఉత్తీర్ణులయ్యా రని పేర్కొన్నారు. అబ్బాయిల కన్నా అమ్మాయిలు 11.22 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఒకేషనల్ కేటగిరీలో 18,687 మంది పరీక్ష రాస్తే, 10,319 (55 శాతం) మంది పాసయ్యారని ఆయన తెలిపారు. వారిలో ఇంప్రూవ్‌మెంట్ వారు 1,998 మంది, ఇంప్రూవ్‌మెంట్ కానివారు 8,321 మంది ఉన్నారని వివరించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం జనరల్ కేటగిరీలో 1,29,494 మంది పరీక్షలు రాయగా, 59,624 (46 శాతం) మంది ఉత్తీర్ణత పొందారని పేర్కొన్నారు. వారిలో 51,089 మంది అమ్మాయిలు పరీక్షలు రాస్తే, 25,910 (51 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. 78,405 మంది అబ్బాయిలు పరీక్షలు రాయగా, 33,759 (43 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారని వివ రించారు. ద్వితీయ సంవత్సరంలోనూ అబ్బాయిల కన్నా అమ్మాయిలు ఎనిమిది శాతం అధికంగా ఉత్తీర్ణులయ్యారు. ఫలితాల కోసం విద్యార్థులు https://tsbie.cgg.gov.in, http://results.cgg. gov.in వెబ్‌సైట్లను సంప్రదించాలని సూచించారు. శనివారం నుంచి ఆన్‌లైన్‌లో మార్కుల మెమోలను తీసుకోవాలని కోరారు. వాటిలో ఏమైనా తప్పులుంటే పదిరోజుల్లో దరఖాస్తు చేయాలని తెలిపారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం శనివారం నుంచి ఈనెల 12వ తేదీ వరకు దరఖాస్తు చేయాలని సూచించారు.

మోడీ పర్యటన బాయ్‌కాట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రధాని మోడీ రాష్ట్ర పర్యటనను తమ పార్టీ పూర్తిగా బహిష్కరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ వెల్లడించారు. గత తొమ్మిదన్నరేండ్లలో తెలంగాణ, ఆంధ్రాకు ఆయన చేసిందేమీ లేదని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్‌లపై విరుచుకుపడ్డారు. 2014లో ప్రధాని పదవిని చేపట్టిన దగ్గర్నుంచి ఇప్పటి వరకూ మోడీ తెలంగాణకు వ్యతిరేకంగానే వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనకు మన రాష్ట్రమంటే ఇంత వ్యతిరేకత ఎందుకని ప్రశ్నించారు. గుజరాత్‌లోని దహోడ్‌లో రూ.20 వేల కోట్లతో లోకోమోటివ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయించుకున్న మోడీ... కాజీపేటలో నిర్మించాల్సిన కోచ్ ఫ్యాక్టరీకి మాత్రం మొండి చేయి చూపారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు గిరిజన యూనివర్సిటీ ఇస్తామన్న హామీ అటకెక్కిందని చెప్పారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏమైందని ప్రశ్నించారు. ఇలా రాష్ట్ర విభజన హామీలన్నింటినీ విస్మరించిన ప్రధాని... ఏ ముఖం పెట్టుకుని ఇక్కడకు వస్తున్నారంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. మరోవైపు మతం పేరుతో చిచ్చు పెట్టేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్లే మోడీని దేశ ప్రజలు నమ్మటం లేదని విమర్శించారు.

ధరణి వెబ్‌సైట్ అనేది విదేశీయుల చేతుల్లో ఉందంటూ పీసీసీ చీఫ్ రేవంత్ వ్యాఖ్యానించటాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా తప్పుబట్టారు. కాంగ్రెస్ పార్టీ కూడా విదేశీయుల చేతుల్లోనే ఉందంటూ ఎద్దేవా చేశారు. సెక్రటేరియట్ కింద వేల కోట్లు ఉన్నాయంటూ ఆయన గతంలో ఆరోపణలు చేశారనీ, అందువల్ల రేవంత్‌కు అసలు మతిస్థిమితం లేదని విమర్శించారు. దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న బీజేపీని ఆయన పల్లెత్తు మాట అనటం లేదని చెప్పారు. రేవంత్ నూటికి నూరు శాతం ఆరెస్సెస్ మనిషని విమర్శించారు. కరీంనగర్ ఎంపీ స్థానానికి 2019లో జరిగిన ఎన్నికలో కాంగ్రెస్, బీజేపీ కలిసే పని చేశాయని తెలిపారు. ఆ తర్వాత నిర్వహించిన అన్ని ఉప ఎన్నికల్లోనూ ఆ రెండు పార్టీలూ అదే రకంగా వ్యవహరించాయని విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అసలు ఎవరూ నాయకుడిగా గుర్తించటం లేదని ఎద్దేవా చేశారు. ధరణి ద్వారా ప్రజలకు ఒనగూరిన లబ్దిని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా త్వరలోనే ప్రజలకు వివరిస్తామని కేటీఆర్ ఈ సందర్భంగా చెప్పారు.



ఆసియా జట్టులో ఆకుల శ్రీజ

- పది మందితో జాతీయ జట్టు
- భారత టేబుల్ టెన్నిస్ సమాఖ్య ప్రకటన

న్యూఢిల్లీ : తెలుగు తేజం, తెలంగాణ వర్ధమాన స్టార్ ఆకుల శ్రీజ ఆసియా క్రీడల్లో పోటీపడనుంది. ఆసియా క్రీడలు, ఆసియా చాంపియన్‌షిప్స్‌లో పోటీపడే టేబుల్ టెన్నిస్ జట్టును భారత టేబుల్ టెన్నిస్ సమాఖ్య (టిటిఎఫ్ఐ) శుక్రవారం ప్రకటించింది. పది మందితో కూడిన భారత బృందానికి సీనియర్ ప్యాడ్లర్లు అచంట శరత్ కమల్, మనిక బత్రా సారథ్యం వహించనున్నారు. ఆసియా టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్స్ సెప్టెంబర్ 3-10 వరకు దక్షిణ కొరియాలో జరుగనుండగా.. ఆసియా క్రీడలు సెప్టెంబర్ 24-అక్టోబర్ 2 వరకు జరుగనున్నాయి. ఆసియా చాంపియన్‌షిప్స్‌లో వ్యక్తిగత విభాగంలో అందరూ పోటీపడవచ్చు. కానీ ఆసియా క్రీడల్లో వ్యక్తిగత విభాగంలో



ఇద్దరు మాత్రమే పోటీకి అర్హులు. వరుసగా రెండుసార్లు జాతీయ చాంపియన్‌గా నిలిచి రికార్డు నెలకొల్పిన ఆకుల శ్రీజ.. జాతీయ సమాఖ్య సెలక్షన్ కమిటీ నుంచి ప్రమోషన్ దక్కించుకుంది. మహిళల విభాగంలో మనిక బత్రాతో పాటు ఆకుల శ్రీజ ఆసియా క్రీడల్లో వ్యక్తిగత విభాగంలో పోటీపడనుంది. ఇక మెన్స్ విభాగంలో అచంట శరత్ కమల్, సతియన్‌లు బరిలో నిలువనున్నారు. డబుల్స్ విభాగంలో అచంట శరత్ కమల్, మనిక బత్రాలు సతియన్‌తో కలిసి వరుసగా మెన్స్, మిక్స్‌డ్ డబుల్స్ ఈవెంట్లలో జోడీ కట్టనున్నారు. ఇతర విభాగాల్లో ఇప్పటికే జోడీలుగా రాణిస్తుండటంతో కాంబినేషన్లను కొనసాగించేందుకు కమల్, మనికలు డబుల్స్ విభాగాల్లో ఒక్క ఈవెంట్‌కే పరిమితం అయ్యారు. మహిళల డబుల్స్‌లో ఆకుల శ్రీజ, దియ జత కట్టనుండగా.. మిక్స్‌డ్ డబుల్స్‌లో హర్మీత్ దేశాయ్‌తో కలిసి శ్రీజ బరిలోకి దిగనుంది. ఆసియా క్రీడలు, ఆసియా చాంపియన్‌షిప్స్‌కు ఇద్దరు రిజర్వ్ ఆటగాళ్లను సైతం ఎంపిక చేశారు. తెలంగాణ ఆటగాడు ఎస్ఎఫ్ఆర్ స్నేహిత్, సానిల్ శెట్టి మెన్స్ విభాగంలో.. అర్చన కామత్, రీత్ రిశ్య మహిళల విభాగంలో రిజర్వ్ ఆటగాళ్లుగా ఎంపికయ్యారు. కోచ్‌లుగా సుబజిత్ సాహా, మమత ప్రభులను ఎంపిక చేసినా.. త్వరలోనే విదేశీ కోచ్ నియామకంపై నిర్ణయం తీసుకోనున్నారు.

భారత టేబుల్ టెన్నిస్ జట్టు :

పురుషులు : అచంట శరత్ కమల్, జి. సతియన్, హర్మీత్ దేశాయ్, మానవ్ టక్కర్, మనుశ్ షా.

మహిళలు : మనిక బత్రా, ఆకుల శ్రీజ, సుతీర్థ ముఖర్జీ, అహిక ముఖర్జీ, దియ చిటాలె.

ద్వితీయ శ్రేణి జట్టుతో

- ఆసియా క్రీడలకు భారత జట్లు
- ఆమోదం తెలిపిన బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్

నవతెలంగాణ-ముంబయి



ప్రతిష్టాత్మక ఆసియా క్రీడల్లో భారత క్రికెట్ జట్లు బరిలోకి దిగుతున్నాయి. ఈ మేరకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అపెక్స్ కౌన్సిల్ శుక్రవారం నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 24-అక్టోబర్ 2 వరకు చైనాలోని హాంగ్జౌ వేదికగా ఆసియా క్రీడలు జరుగనున్నాయి. ఇదే సమయంలో అక్టోబర్ 5-నవంబర్ 19 వరకు భారత్ వేదికగా ఐసీసీ ప్రపంచ కప్ షెడ్యూల్ చేశారు. దీంతో ఆసియా క్రీడలకు భారత మెన్స్ జట్టును పంపటంపై బోర్డు వర్గాల్లో అనిశ్చితి నెలకొంది. ముంబయిలోని ప్రధాన కార్యాలయంలో శుక్రవారం సమావేశమైన బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ పలు అంశాలపై చర్చించి, నిర్ణయాలు తీసుకుంది.

బరిలో రెండు జట్లు : ఆసియా క్రీడల్లో మెన్స్ క్రికెట్ ఈవెంట్ (టీ20) సెప్టెంబర్ 28న ఆరంభం కానుండగా, మహిళల ఈవెంట్ సెప్టెంబర్ 19న షురూ కానుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత మహిళల క్రికెట్ జట్టు ఆసియా బరిలో నిలువనుండగా.. మెన్స్ విభాగంలో రోహిత్‌సేన అందుబాటులో ఉండటం లేదు. దీంతో ద్వితీయ శ్రేణి జట్టును చైనాకు పంపనున్నారు. శిఖర్ ధావన్ సారథ్యంలోని భారత జట్టు ఆసియా క్రీడల్లో పోటీపడే అవకాశం ఉంది. చివరగా 2014 ఆసియా క్రీడల్లో క్రికెట్‌ను చేర్చినా.. అప్పుడు బీసీసీఐ జట్లను పంపించలేదు. హాంగ్జౌ ఆసియా క్రీడల క్రికెట్ ఈవెంట్‌లో భారత మహిళల, పురుషుల జట్లు పసిడి ఫేవరేట్లుగా బరిలోకి దిగనున్నాయి. 'అత్యంతగా బిజీగా ఉన్న అంతర్జాతీయ షెడ్యూల్ దృష్ట్యా ఆసియా క్రీడలకు జట్లను పంపించటం సవాల్‌తో కూడుకున్నది. అయినా, జాతీయ ప్రయోజనాలు సైతం ప్రధానం. ప్రభావంతమైన ప్రణాళిక, కమ్యూనికేషన్, సమన్వయంతో బీసీసీ ఈ సవాళ్లను అధిగమిస్తుంది. భారత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మెన్స్, ఉమెన్స్ విభాగాల్లో జట్లను ఆసియా క్రీడలకు పంపుతుంది' అని బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది.

దేశవాళీలో ఇంపాక్ట్ : దేశవాళీ టీ20 టోర్నీ (సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీ)లో ఇక నుంచి ఐపీఎల్ తరహా ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌ను అమలు చేయనున్నారు. గత ఏడాది సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌ను ప్రయోగాత్మకంగా అమలు పరిచారు. టాస్‌కు ముందే ఇంపాక్ట్ ప్లేయర్‌ను ఎంచుకోవటం, 14వ ఓవర్‌కు ముందే ఇంపాక్ట్ ప్లేయర్ సేవలను వినియోగించుకోవాలనే నిబంధనలను ఈ ఏడాది నుంచి తొలగించనున్నారు.

ఐపీఎల్ 16 తరహాలోనే మ్యాచ్‌లో ఏ సమయంలోనైనా ఇంపాక్ట్ ప్లేయర్‌ను వాడుకోవటంతో పాటు టాస్ సమయంలో నలుగురు సబ్‌స్టిట్యూట్ ఆటగాళ్లలో ఒకరిని ఇంపాక్ట్ ప్లేయర్‌గా వినియోగించుకునే అవకాశం కల్పించారు. ఇదిలా ఉండగా, ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ దేశవాళీ సర్క్యూట్‌లోనూ పూర్తి స్థాయిలో అమలు పరిస్తే.. నాణ్యమైన ఆల్‌రౌండర్లు కనుమరుగయ్యే ప్రమాదం లేకపోలేదు!.

ఆఫీస్ బేరర్లే తేల్చాలి : విదేశీ టీ20 లీగ్‌ల్లో భారత రిటైర్డ్ క్రికెటర్ల ప్రాతినిథ్యంపై అపెక్స్ కౌన్సిల్ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. భారత క్రికెట్‌తో పాటు ఐపీఎల్‌కు సైతం వీడ్కోలు పలికితేనే విదేశీ లీగ్‌ల్లో ఆడేందుకు బీసీసీఐ అనుమతులు ఇస్తుంది. తెలుగు తేజం అంబటి రాయుడు ఇటీవల రిటైర్మెంట్ ప్రకటించి నేరుగా యుఎస్ఏ టీ20 లీగ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఐపీఎల్ ఫ్రాంచైజీలే ఇప్పుడు గ్లోబల్ టీ20 లీగ్‌ల్లో జట్లను కొనుగోలు చేయటంతో భారత క్రికెట్ ప్రణాళికల్లో లేని ఆటగాళ్లపై ఒత్తిడి కనిపిస్తుంది. దీంతో ఇక్కడ వీడ్కోలు పలికి గ్లోబల్ టీ20ల్లో ఆడేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీనిపై అపెక్స్ కౌన్సిల్‌లో చర్చ జరిగినా.. ఈ అంశంలో విధి విధానాల రూపకల్పన బాధ్యత బోర్డు ఆఫీస్ బేరర్లకు వదిలేసింది.

ఇంకో 194 పరుగులు!

- సౌత్ జోన్ ముంగిట కఠిన సవాల్
- నార్త్ జోన్‌తో దులీప్ ట్రోఫీ సెమీఫైనల్



బెంగళూర్ : నార్త్‌జోన్‌తో సౌత్ జోన్ దులీప్ ట్రోఫీ సెమీఫైనల్ రసవత్తర ముగింపుకు చేరుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో 3 పరుగుల ఆధిక్యం సాధించిన నార్త్ జోన్.. రెండో ఇన్నింగ్స్‌లో 211 పరుగులకు కుప్పకూలింది. సౌత్ జోన్‌కు 215 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన నార్త్ జోన్.. నేడు చివరి రోజు ఆటలో పది వికెట్లు పడగొట్టాల్సి ఉంది. ఇక సౌత్ జోన్ మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఛేదనలో 21/0తో ఆడుతోంది. ఓపెనర్లు సాయి సుదర్శన్ (5 నాటౌట్), మయాంక్ అగర్వాల్ (15 నాటౌట్) అజేయంగా ఆడుతున్నారు. కెప్టెన్ హనుమ విహారి, రికీ భుయ్ సహా తిలక్ వర్మ నేడు ఛేదనలో కఠిన సవాల్ ఎదుర్కొనున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైన హనుమ విహారి చివరి రోజు ఆటలో మెరుస్తాడేమో చూడాలి. అంతకుముందు పేసర్ విజయ్ కుమార్ వైశాక్ (5/76) ఐదు వికెట్ల ప్రదర్శనతో చెలరేగాడు. సాయి కిశోర్ (3/28), కవేరప్ప (2/47) సైతం రాణించటంతో నార్త్‌జోన్ రెండో ఇన్నింగ్స్‌లో 211 పరుగులకే కుప్పకూలింది. ప్రభసిమ్రన్ సింగ్ (63) అర్థ సెంచరీతో నార్త్ జోన్‌ను ఆదుకున్నాడు.

మరోవైపు వెస్ట్ జోన్ 384 పరుగుల భారీ ఆధిక్యంలో కొనసాగుతుంది. చతేశ్వర్ పుజారా (133) అజేయ సెంచరీ మెరుపులతో వెస్ట్ జోన్ రెండో ఇన్నింగ్స్‌లో 292/9తో నిలిచింది. ఓవర్‌నైట్ డిక్లరేషన్ ప్రకటించినా.. సెంట్రల్ జోన్ 385 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించాల్సి ఉంటుంది. వెస్ట్‌జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 220 పరుగులు చేయగా, సెంట్రల్ జోన్ 128 పరుగులకే కుప్పకూలింది.

క్వార్టర్స్‌లో సింధు, సేన్

- కెనడా ఓపెన్ బ్యాడ్మింటన్






న్యూఢిల్లీ : భారత స్టార్ షట్లర్లు పి.వి సింధు, లక్ష్యసేన్ మళ్లీ గెలుపు బాట పట్టారు!. కెనడా ఓపెన్‌లో ఇటు సింధు, అటు లక్ష్య క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించారు. మహిళల సింగిల్స్ ప్రీ క్వార్టర్స్‌లో నాల్గో సీడ్ పి.వి సింధు చెమట పట్టకుండా ముందంజ వేసింది. ప్రీ క్వార్టర్స్ ప్రత్యర్థి నట్సుకి (జపాన్) ఫిట్‌నెస్ సమస్యలతో వాకోవర్ ఇచ్చింది. దీంతో సింధు నేరుగా క్వార్టర్స్‌లో అడుగుపెట్టింది. క్వార్టర్‌ఫైనల్లో చైనా షట్లర్ ఫాంగ్ జితో సింధు తలపడనుంది. పురుషుల సింగిల్స్ ప్రీ క్వార్టర్స్‌లో లక్ష్యసేన్ 21-15, 21-11తో బ్రెజిల్ షట్లర్‌పై వరుస గేముల్లో గెలుపొందాడు. 31 నిమిషాల్లోనే లాంఛనం ముగించిన లక్ష్యసేన్ రెండో గేమ్‌లో ఏకంగా వరుసగా తొమ్మిది పాయింట్లతో చెలరేగాడు. నేడు క్వార్టర్స్‌లో బెల్జియం ఆటగాడు, క్వాలిఫయర్ జులియన్‌తో లక్ష్యసేన్ పోటీపడనున్నాడు. పురుషుల డబుల్స్‌లో విష్ణు వర్ధన్ గౌడ్, కృష్ణ ప్రసాద్ జోడీ 9-21, 11-21తో ఇండోనేషియా జోడీ చేతిలో వరుస గేముల్లో పరాజయం పాలైంది.



వీడ్కోలుపై యూ టర్న్

- ప్రధాని జోక్యంతో వెనక్కి తగ్గిన తమీమ్ ఇక్బాల్

ఢాకా : భావోద్వేగ పరిణామాల నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన బంగ్లాదేశ్ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్.. ఒక్క రోజు వ్యవధిలోనే రిటైర్మెంట్‌పై యూ టర్న్ తీసుకున్నాడు. అఫ్గనిస్థాన్‌తో తొలి వన్డేలో బంగ్లాదేశ్‌కు సారథ్యం వహించిన తమీమ్ ఇక్బాల్.. గురువారం వీడ్కోలు ప్రకటనలో కంటతడి పెట్టిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్, ఎంపీ మష్రఫె మొర్తజా ఈ విషయంలో చొరవ తీసుకున్నారు. దీంతో శుక్రవారం బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాను ఆమె అధికారిక నివాసంలో తమీమ్ ఇక్బాల్ కుటుంబంతో కలిశాడు. ఈ సందర్భంగా రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకోవాలని ప్రధాని సూచించటంతో తమీమ్.. బంగ్లాకు మళ్లీ ప్రాతినిథ్యం వహించేందుకు సముఖత వ్యక్తం చేశాడు. 'ప్రధాని ఆహ్వానం మేరకు ఇక్కడకు వచ్చాను. ప్రధానితో సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఆమె సూచన మేరకు వీడ్కోలు నిర్ణయాన్ని మార్చుకుంటున్నాను. నేను ఎవరికైనా నో చెప్పగలను, కానీ దేశంలో అత్యంత ముఖ్యమైన వ్యక్తికి నో చెప్పటం అసాధ్యం' అని తమీమ్ ఇక్బాల్ అన్నాడు. ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొంటున్న తమీమ్ ఇక్బాల్ ఓ ఆరు వారాల విరామం అనంతరం తిరిగి జాతీయ జట్టులోకి రానున్నాడు. ప్రధానితో తమీమ్ సమావేశంలో బంగ్లా క్రికెట్ బోర్డు చైర్మెన్ నజ్ముల్ హసన్, మష్రఫె మొర్తజా సైతం పాల్గొన్నారు.



'బ్రో' చిత్రంలో పవన్‌కళ్యాణ్, సాయిధరమ్ తేజ్

ప్రాజెక్ట్ కె అరుదైన ఘనత

వైజయంతీ మూవీస్ నిర్మిస్తున్న 'ప్రాజెక్ట్ కె' శాన్ డియాగో కామిక్-కాన్ (ఎస్‌డిసిసి) 2023లో లాంచ్ అవుతున్న మొట్టమొదటి భారతీయ చిత్రంగా చరిత్ర సృష్టించనుంది. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొనె, నాగ్



అశ్విన్ టీమ్‌తో ఎస్‌డిసిసి వేడుక ఈనెల 20వ తేదీన స్టార్ట్ కానుంది. ఈ సందర్భంగా చిత్ర టైటిల్, ట్రైలర్, విడుదల తేదీని లాంచ్ చేస్తారు. 'ఇది భారతీయ ప్రేక్షకులందరికీ గర్వకారణమైన క్షణం. కామిక్ కాన్ మాకు వరల్డ్ స్టేజ్' అని దర్శక, నిర్మాతలు తెలిపారు.

నవచిత్రం

ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ విభిన్నమైన, ఆసక్తికరమైన చిత్రాలను అందిస్తున్నాయి. ఈ రెండు నిర్మాణ సంస్థలు వరుస ఘన విజయాలను సాధిస్తున్నాయి. తాజాగా 'ఆదికేశవ' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో పంజా వైష్ణవ్ తేజ్, శ్రీలీల జంటగా నటిస్తున్నారు. శ్రీకాంత్ ఎన్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు.

ఆగస్ట్ 18న రిలీజ్



పంజా వైష్ణవ్ తేజ్, శ్రీలీల

ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర యాక్షన్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. శ్రీలీల పుట్టినరోజు సందర్భంగా రీసెంట్‌గా రిలీజైన కూల్ టీజర్ కూడా యువతను ఎంతగానో ఆకట్టుకుంది. దీంతో ఈ సినిమా కోసం సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ప్రేక్షకుల నిరీక్షణకు ముగింపు పలుకుతూ, ఈ సినిమాని ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 18న విడుదల చేస్తున్నట్లు చిత్ర బృందం శుక్రవారం ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు యాక్షన్ సినిమా ప్రేమికులను అలరించేలా దర్శకుడు శ్రీకాంత్ ఎన్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. శ్రీకరా స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

అప్పుడు ఈ రోజుల్లో.. ఇప్పుడు బేబీ

ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య ప్రధాన పాత్రధారులుగా నటించిన మూవీ 'బేబీ'. 'కలర్ ఫోటో'ని నిర్మాత సాయి రాజేష్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ఈనెల 14న విడుదల కాబోతోంది. ఈ మూవీ ట్రైలర్‌ను శుక్రవారం రిలీజ్ చేశారు.

ఈ నేపథ్యంలో దర్శకుడు వంశీ పైడిపల్లి మాట్లాడుతూ, "బేబీ' తరువాత సాయి రాజేష్ ఎక్కువగా సెలబ్రేట్ చేసుకుంటారు. ఈనెల14న టీం అంతా కూడా పండుగ చేసుకునేలా ఉంటుంది' అని అన్నారు. 'బన్నీ వాసు కథ విని బాగుందని అన్నారు. సినిమా చూసి చాలా బాగా తీశారన్నారు. విజయ్ బుల్గానిన్ ప్రాణం పెట్టి పాటలు ఇచ్చాడు. డీఓపీ బాల్ రెడ్డి అద్భుతమైన విజువల్స్ అందించాడు' అని నిర్మాత ఎస్.కే.ఎన్ చెప్పారు. బన్నీ వాసు మాట్లాడుతూ, 'వారం క్రితమే సినిమాను చూశాను. '7/జీ బృందావన కాలనీ' ఎలాంటి ఫీల్‌ను ఇచ్చిందో ఇప్పుడు ఈ తరానికి ఆ ఫీల్‌ను ఇస్తుంది. ఆనాడు 'ఈరోజుల్లో' కల్ట్, ఇప్పుడు 'బేబీ' కల్ట్ అవుతుంది. ఈ సినిమా ఒక కల్ట్ ట్రెండ్ అవుతుంది' అని తెలిపారు.



మారుతి, బన్నీవాసు, సాయిరాజేష్, వంశీ పైడిపల్లి, ఆనంద్, వైష్ణవి చైతన్య, ఎస్‌కెఎన్, విరాట్ అశ్విన్

దర్శకుడు మారుతి మాట్లాడుతూ, 'మూడు పాత్రలతో ఇంత మంచి సినిమాను తీయడం, మనల్ని నవ్వించడం, ఏడ్పించడం కేవలం దర్శకుడు సాయి రాజేష్ వల్లే సాధ్యం' అని అన్నారు. 'కచ్చితంగా ఓ మంచి సినిమా తీశాను. సినిమా తీయక ముందు నన్ను నమ్మింది మాత్రం నా ఫ్రెండ్ ఎస్‌కేఎన్. ఈ సినిమా నిర్మాతకు గౌరవాన్ని తీసుకొస్తుందని చెప్పగలను' అని డైరెక్టర్ సాయి రాజేష్ అన్నారు. హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ,'సినిమా చూసిన తరువాత అందరినీ ఓ వారం పాటు వెంటాడుతూ ఉంటుంది. ఇందులోని మాటలు, పాటలు మిమ్మల్ని హాంట్ చేస్తాయి' అని చెప్పారు. మరో హీరో విరాజ్ అశ్విన్ మాట్లాడుతూ, 'ట్రైలర్ అందరికీ నచ్చిందని భావిస్తున్నా. ఇందులోని ప్రతీ కారెక్టర్‌కు అందరూ కనెక్ట్ అవుతారు' అని తెలిపారు.

నాయిక వైష్ణవీ చైతన్య మాట్లాడుతూ, 'ఇన్ని ప్రేమ కథలు వచ్చాయి కదా? మేం ఈ సినిమా ఎందుకు చూడాలని అడగొచ్చు.. ఈ సినిమాలో రియాల్టీని చూపించాం. అందరి లైఫ్‌లో జరిగేది చూపించాం' అని చెప్పారు.

టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీలో 53,777 మంది ఉత్తీర్ణత

- బాలికలదే పైచేయి
- సిద్దిపేట ప్రథమం, జగిత్యాల అధమం
- ఫలితాలు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను శుక్రవారం ఆన్‌లైన్ ద్వారా విడుదలయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు ఒక ప్రకటన విడుదల చేశారు. గతనెల 14 నుంచి 22 వరకు ఈ పరీక్షలను నిర్వహించామని తెలిపారు. అదేనెల 24 నుంచి 26 వరకు మూల్యాంకనం ప్రక్రియ చేపట్టామని వివరించారు. 71,695 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకుంటే, 66,732 మంది పరీక్షలు రాశారని పేర్కొన్నారు. వారిలో 53,777 (80.59 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. 38,888 మంది బాలురు పరీక్షలు రాస్తే, 30,528 (78.50 శాతం) మంది పాసయ్యారని వివరించారు. 27,844 మంది బాలికలు పరీక్షలు రాయగా, 23,249 (83.50 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. అంటే బాలురు కన్నా బాలికలు 5 శాతం అధికంగా ఉత్తీర్ణత పొంది పైచేయి సాధించారు. రాష్ట్రంలో 99.47 శాతం ఉత్తీర్ణత సాధించి సిద్దిపేట జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. ఆ జిల్లా నుంచి 189 మంది పరీక్ష రాస్తే, 188 (99.47 శాతం) మంది ఉత్తీర్ణత పొందారని వివరించారు. 53.69 శాతం ఉత్తీర్ణతతో జగిత్యాల జిల్లా చివరిస్థానంలో ఉందని పేర్కొన్నారు. ఆ జిల్లా నుంచి 1,922 మంది పరీక్షలు రాయగా, 1,032 (53.69 శాతం) మంది పాసయ్యారని తెలిపారు. ఫలితాల కోసం www.bse.telangana.gov.in, http://results.bsetelangana.org వెబ్‌సైట్లను సంప్రదించాలని సూచించారు.

రీకౌంటింగ్ దరఖాస్తు గడువు 18

మార్కులు తిరిగి లెక్కింపు కోరుకునే విద్యార్థులు సబ్జెక్టుకు రూ.500 చొప్పున ఈనెల 18 వరకు ఎస్‌బీఐ ద్వారా హెడ్ ఆఫ్ అకౌంట్ కింద చలానా చెల్లించాలని కృష్ణారావు తెలిపారు. ఆ దరఖాస్తులను నేరుగాకానీ, పోస్టు ద్వారాకానీ ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుల కార్యాలయం, హైదరాబాద్‌కు పంపించాలని కోరారు. డిమాండ్ డ్రాఫ్టులు అంగీకరించబోమని స్పష్టం చేశారు.

అన్ని జిల్లాల్లో రీవెరిఫికేషన్ కేంద్రాలు

అన్ని సబ్జెక్టులకూ సమాధాన పత్రాల పున:పరిశీలనా విధానాన్ని అన్ని జిల్లా కేంద్రాలకూ వికేంద్రీకరించామని కృష్ణారావు తెలిపారు. దరఖాస్తు ఫారాలను సంబంధిత ప్రధానోపాధ్యాయుల ధృవీకరణ సంతకం చేయించి హాల్‌టికెట్ జిరాక్స్ ప్రతితోపాటు సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో సమర్పించాలని సూచించారు. ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుల కార్యాలయానికి పోస్టు లేదా కొరియర్ ద్వారా పంపించే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించబోమని స్పష్టం చేశారు. ఒక్కో సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున వ్యక్తిగతంగా చలానా తీయాలని కోరారు. పూర్తి చేసిన దరఖాస్తులను జిల్లా కేంద్రాల్లోని డీఈవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లలో ఈనెల 10 నుంచి 18 వరకు స్వీకరించబడతాయని తెలిపారు. సవరించిన ధ్రువపత్రాలను గ్రేడ్ మారితేనే జారీచేస్తామని వివరించారు. రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు మార్కుల లెక్కింపు (రీకౌంటింగ్) కోసం దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

ఉత్తరాఖండ్‌లో కిలో టమాటా రూ. 250



ఉత్తరాఖండ్ : టమాటా ధరలు కొండెక్కాయి. సామాన్యులు కొనలేని పరిస్థితి నెలకొంది. చికెన్ ధర కన్నా టమాటా ధర పెరిగిపోయింది. దేశంలో మిగతా రాష్ట్రాల కన్నా ఉత్తరాఖండ్‌లో టమాటా ధర విపరీతంగా పెరిగింది. ఆ రాష్ట్రంలో ప్రస్తుతం కిలో టమాటా ధర రూ. 250లు పలుకుతోంది. ఈ విషయంపై కూరగాయల విక్రయదారుడు రాకేష్ మీడియాతో మాట్లాడుతూ.. 'ఉత్తర కాశీలో టమాటా ధరల పెరుగుదలతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టమాటాను కొనడానికి కూడా ఇష్టపడడం లేదు. గంగోత్రి, యమునోత్రిలో కిలో టమాటా రూ. 200 నుంచి రూ. 250లు పలుకుతోంది' అన్నారు. కాగా, చెన్నైలో టమాటా కిలో 100 నుంచి 130 రూపాయల వరకు ధర పలుకుతోంది. అయితే తమిళనాడు ప్రభుత్వం రేషన్ షాపుల్లో టమాటా సిబ్సిడీ ధరతో కిలో రూ. 60లు చొప్పున వినియోగదారులకు అందజేస్తోంది. కర్ణాటక రాజధాని బెంగళూరులో కిలో రూ. 101-121 వరకు టమాటా ధర ఉంది. టమాటా పండించే ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడం వల్ల పంట దెబ్బతిని దిగుబడి తగ్గింది. దీంతో టమాటా ధరలు సామాన్యులు కొనుక్కోలేని ధరకు ఎగబాకింది.

వచ్చే రెండ్రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వానలు

- ఉత్తర తెలంగాణ జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే రెండు రోజుల పాటు తేలిక పాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరన కేంద్రం తెలిపింది. అయితే, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎక్కువ ప్రాంతాల్లో వర్షం పడే సూచనలున్నట్టు పేర్కొంది. ఈ మేరకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. ఆ జాబితాలో ఆదిలాబాద్, అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలున్నాయి.

పత్తికి ఎర్రతెగులు సోకి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ 40వేల పరిహారం ఇవ్వండి

- వ్యవసాయ కమిషనర్‌కు తెలంగాణ రైతు సంఘం వినతి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గద్యాల జిల్లాలోని నడిగడ్డ ప్రాంత ఎర్ర తెగులు సోకి నష్టపోయిన సీడ్ పత్తి విత్తన రైతులకు ఎకరానికి రూ.40వేల నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతుసంఘం కోరింది. పంటలకు బీమా సౌకర్యం కల్పించి ప్యాకెట్ ధర రూ. 700 ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, సహాయ కార్యదర్శి మూడ్‌శోభన్, గద్వాల జిల్లా అధ్యక్షులు జికే ఈదన్న, ఉపాధ్యక్షులు వివి నర్సింహ, రైతులు శివన్న, అంజనేయులు తదితరుల బృందం...శుక్రవారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ రఘునందన్‌రావుకు వినతిపత్రం సమర్పించారు. 'జోగులాంబ గద్వాల జిల్లాలోని నడిగడ్డ ప్రాంతంలో గత 30 ఏండ్ల నుంచి బీటీ సీడ్ పత్తి పంట 40 వేల ఎకరాలలో సాగుచేస్తున్నారు. 2015-16 సంవత్సరంలో ఎర్ర తెగులు సోకి సుమారు 57 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. 2017-18లో రైతులు పంటలు నష్టపోయారు. ఇదే అంశంపై గతంలో తెలంగాణ రైతు సంఘం పోరాటం చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కానీ సమస్య పరిష్కరం కాలేదు. ఈయేడాది కూడా ఎర్ర తెగులు వైరస్ సోకింది. ఒకొక్క రైతు ఎకరానికి రూ.40వేలు నుంచి రూ.50 వేల దాకా పెట్టుబడి పెట్టి నష్టపోయారు. దీనితోపాటు సీడ్ పంటలకు పుప్పొడి రావడంలేదు. దీనిపై సమగ్రమైన విచారణ చేసి రైతులకు న్యాయం చేయాలి' అని కోరారు.



డిమాండ్స్ :

- సీడ్ పత్తి పంటలకు బీమా సౌకర్యం కల్పించాలి
- నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50 వేలు పరిహారం చెల్లించాలి.
- సీడ్ పత్తి ప్యాకెట్ ధర రూ.700/- కు పెంచాలి.
- రైతులకు ఎకరానికి పెట్టుబడి సహాయం రూ. 2 లక్షలు వడ్డీలేని రుణం ఇవ్వాలి
- కాటన్ జిన్నింగ్ ఖర్చులు కంపెనీలే భరించాలి.
- కంపెనీలు రైతుతో నేరుగా అగ్రిమెంట్ చేసుకోవాలి,
- కంపెనీలు, రైతులు, రైతు సంఘాలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

పాలస్తీనాలో యుద్ధ నేరాలు
కప్పిపుచ్చుతున్న అమెరికా మీడియా



న్యూయార్క్ : వెస్ట్‌బ్యాంక్‌లోని జెనిన్, ఇతరచోట్ల ఇజ్రాయిల్ పాల్పడుతున్న యుద్ధ నేరాలను మానవ హక్కులకు చెందిన ఐక్యరాజ్య సమితి కమిటీ ఖండించింది. ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కమిషన్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ముగ్గురు సభ్యుల గ్రూపు ఇజ్రాయిలీ సైన్యం చేస్తున్న హత్యలను, ప్రజలను గాయపర్చటాన్ని, వారి గృహాలను, ఇతర మౌలిక వసతులను ధ్వంసం చేయటాన్ని, వేలాది ప్రజలను నిర్బంధంగా కాందిశీకులుగా మార్చటాన్ని ఎత్తిచూపింది. జెనిన్ బయట 14,000మందితో నిర్వహించబడుతున్న ఓ కాందిశీకుల తాత్కాలిక క్యాంపుపైన ఇజ్రాయిలీ సైన్యం చేసిన దాడిలో 12 మంది పాలస్తీనా ప్రజలు మరణించారు. 100మందికి పైగా గాయపడ్డారు. క్యాంపులో నివసిస్తున్నవారిలో నాలుగో వంతు మంది భయంతో పారిపోయారు. ఆ క్యాంపులోగల నీటి వసతి, కరెంటు, ఆరోగ్య సేవా కేంద్రాలను ఇజ్రాయిలీ సైన్యం ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేసింది. వెయ్యిమంది ఇజ్రాయిలీ కమాండోలు చేసిన ఈ విధ్వంసాన్ని జర్నలిస్టులతో సహా అనేకమంది ప్రత్యక్షంగా చూశారు. 2002లో వెస్ట్ బ్యాంకులోని జెనిన్ క్యాంపును నాశనం చేసిన తరువాత జరిగిన దాడులలో ఇదే అతిపెద్ద కిరాతక దాడి అని ఐక్యరాజ్య సమితి గ్రూపు పేర్కొంది. ఈ దాడిలో గత రెండు దశాబ్దాల్లో వాయుసేన పాల్గొనటం ఇదే తొలిసారి. ఆరోగ్య సంరక్షణా వ్యవస్థను నాశనం చేయటమే లక్ష్యంగా ఈ దాడి సాగింది. గాయపడిన వారిని తరలించటానికి అంబులెన్సులను కూడా అనుమతించలేదని, జెనిన్ జనరల్ ఆస్పత్రి దగ్గర ఇజ్రాయిలీ సైన్యం భాష్ప వాయువును ప్రయోగించిందని కూడా మీడియా పేర్కొంది.

యావత్ పాలస్తీనా ప్రజానీకాన్ని తన భద్రతకు ప్రమాదంగా ఇజ్రాయిల్ భావిస్తోందని ఐక్యరాజ్య సమితి గ్రూపు తెలిపింది. అంతర్జాతీయ న్యాయ సూత్రాల ప్రకారం ఆక్రమిత ప్రాంతంలో పాలస్తీనీయులకు రక్షణ ఉంటుంది. మానవ హక్కులుంటాయి. ఒక దురాక్రమణదారు తన ఆక్రమిత ప్రాంతంలోని ప్రజలను తన భద్రతకు సమిష్టి ప్రమాదంగా భావించకూడదని కూడా ఆ గ్రూపు పేర్కొంది.

అయితే అమెరికా మీడియాలో జెనిన్‌లోని వాస్తవ పరిస్థితుల గురించిగానీ, ఐక్యరాజ్య సమితి గ్రూపు గుర్తించిన వాస్తవాల ప్రస్తావనగానీ లేనేలేదు. పాలస్తీనా ప్రజల న్యాయమైన హక్కులను కాలరాస్తున్న ఇజ్రాయిలీ చర్యలను "టెర్రరిస్టు వ్యతిరేక" చర్యలుగా అమెరికా మీడియా చిత్రిస్తోంది. పాలస్తీనాలో అంతర్జాతీయ న్యాయ సూత్రాల ఉల్లంఘన జరుగుతున్నదని ఐక్యరాజ్య సమితి గ్రూపు చెప్పిన విషయం గురించి వాషింగ్టన్ పోస్ట్ ఒకే ఒక వాక్యం రాసింది. న్యూయార్క్ టైమ్స్ ఏమీ రాయలేదు. అమెరికాలోని టెలివిజన్ నెట్‌వర్క్‌లన్నీ మౌనంగా ఉన్నాయి. ఇదంతా అమెరికా ప్రభుత్వ మద్దతుతోనే జరుగుతున్నదన్నది జగద్వితం.

ఒకవైపు పాలస్తీనా ప్రజలపైన ఇజ్రాయిల్ చేస్తున్న క్రూర అణచివేతను విస్మరిస్తూ మరోవైపు ఉక్రెయిన్‌లో రష్యా సైన్యం యుద్ధ నేరాలకు పాల్పడుతున్నదని అమెరికన్ మీడియా ఒక సంవత్సరంపైగా ఊదరగొడుతున్నది. జెనిన్‌లో ఇజ్రాయిల్ చేస్తున్న దుర్మార్గాలపైన న్యూయార్క్ టైమ్స్ గానీ, వాషింగ్టన్ పోస్టు గానీ ఒక్క సంపాదకీయం కూడా రాయలేదు. జెనిన్‌లో ఇజ్రాయిల్ దాడి జరగటానికి ఒక రోజు ముందు ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధ నేరాలకు రష్యా బాధ్యతవహించాలని వాషింగ్టన్ పోస్టు పతాక శీర్షిక పెట్టింది. అదే పాలస్తీనా విషయానికి వచ్చినప్పుడు ఇజ్రాయిలీ హింసాకాండ పైన ఎన్ని సాక్ష్యాధారాలున్నప్పటికీ అమెరికా మౌనాన్నే ఆశ్రయిస్తోంది. ఇలా అమెరికన్ మీడియా పాటిస్తున్న ద్వంద ప్రమాణాలు అత్యంత జుగుప్సాకరంగా ఉన్నాయి

మణిపూర్‌పై జోక్యం చేసుకుంటాం

- అమెరికా దౌత్యవేత్త వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్

న్యూఢిల్లీ : మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండపై అమెరికా దౌత్యవేత్త చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. మణిపూర్ హింసాకాండపై భారత్‌లోని అమెరికా దౌత్యవేత్త ఎరిక్ గార్సెట్టి 'మణిపుర్‌లో ప్రస్తుతం జరుగుతోన్న ఆందోళనలు వ్యూహాత్మకమైనవని నేను అనుకోవడం లేదు. దీని వెనక మానవీయ కారణాలున్నాయని భావిస్తున్నాను. ఇలా హింసాత్మక ఘటనల్లో మహిళలు, చిన్నారులు మరణిస్తున్నప్పుడు చెందుతున్నప్పుడు.. వాటి గురించి స్పందించడానికి భారతీయుడినే కావాల్సిన అవసరం లేదు. మీరు కోరితే.. మేం అన్ని రకాలుగా సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాం' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు మనీష్ తివారీ స్పందిస్తూ 'నాలుగు దశాబ్దాల ప్రజా జీవితంలో ఒక అమెరికా రాయబారి భారత అంతర్గత వ్యవహారాల గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తానెప్పుడూ వినలేదు' అని విమర్శించారు.

తొలి బడ్జెట్ ప్రవేశపెట్టిన సిద్ధరామయ్య

కర్నాటక: సీఎం సిద్ధరామయ్య 2023-2024 ప్రభుత్వ బడ్జెట్‌ను అసెంబ్లీలో శుక్రవారం ప్రవేశపెట్టారు. ముఖ్యమంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో, మొత్తం 18 శ్లాబ్‌లపై ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్‌పై ప్రస్తుతం ఉన్న అదనపు ఎక్సైజ్ డ్యూటీని 20 శాతం పెంచుతున్నట్టు ప్రకటించారు. బీరుపై అదనపు ఎక్సైజ్ సుంకాన్ని 175 శాతం నుంచి 185 శాతానికి పెంచనున్నారు. కర్నాటక బడ్జెట్ మొత్తం రూ. 3,27,747 కోట్లుగా అంచనా వేస్తూ ప్రకటించారు. ఈ క్రమంలో ఐదు హామీల పథకాలతో అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఇచ్చిన 5 హామీలకు రూ.52 వేల కోట్లు కేటాయింపు ఉంటుందని, కోటి కంటే ఎక్కువ కుటుంబాలకు లబ్ది జరుగుతుందని, ఇది దేశంలోనే మొదటిసారిగా అమలు చేయబడుతుందని సిద్ధరామయ్య ప్రసంగించారు. శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తామని సిద్ధరామయ్య పేర్కొన్నారు. 'మా ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. మొత్తం బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.2,50,933 కోట్లు, మూలధన వ్యయం రూ. 54,374 కోట్లు, రుణాల చెల్లింపు రూ. 22,441 కోట్లు కేటాయించారు. విద్యకు రూ.37,587 కోట్లు, స్త్రీ, శిశు అభివృద్ధికి రూ. 24,166 కోట్లు. ఇది మొత్తం బడ్జెట్ కేటాయింపులో వరుసగా 11%, 7 శాతంగా ఉంది. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి రూ. 14,950 కోట్లు కేటాయించారు.

సాంకేతిక పరిజ్ఞానం నిజమైన గేమ్ ఛేంజర్

- సీఐఐ సమావేశంలో ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సాంకేతిక పరిజ్ఞానం నిజమైన గేమ్ ఛేంజర్ అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ అన్నారు. శుక్రవారం భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఓ హోటల్ జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం డిజిటలైజేషన్ అనేక రంగాల్లో విప్లవాత్మమైన మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు. కరోనా తర్వాత మరింత పెరిగిందన్నారు. ఐటీరంగంలో తెలంగాణ దూసుకుపోతున్నదనీ, ప్రతి ఏడాది పెద్ద సంఖ్యలో యువతకు ఉద్యోగాలు కల్పించడంలో ఐటీ రంగం ముందుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నదని వివరించారు. రవాణా, దేవాదాయ, వాణిజ్య పన్నుల శాఖ, టీఎస్ఐపాస్, కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) లాంటి ప్రభుత్వ శాఖలు పూర్తిగా డిజిటలైజ్ అయ్యాయని తెలిపారు. మీ సేవ ద్వారా 600 రకాలకు పైగా సేవలు ఆన్‌లైన్‌లో అందుతున్నాయని చెప్పారు. సీఐఐ తెలంగాణ శాఖ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఐటీ రంగంలో తెలంగాణ గత పది సంవత్సరాలుగా అసమాన ప్రతిభను కనపరుస్తుందని తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో విజయవంతంగా ముందుకు సాగుతుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సీఐఐ డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ కన్వీనర్ సంజీవ్ దేశ్ పాండే, కో కన్వీనర్ రామకష్ణ , బ్రాడ్‌గేజ్ ఫైనాన్షియల్ సొల్యూషన్స్ ఎండీ శీనం ఓరి తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ రక్షణకు ఏ త్యాగానికైనా సిద్ధం

- సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



విశాఖ : 'విశాఖ ఉక్కు - ప్రజలందరి హక్కు' నినాదంతో 32 మంది ప్రాణత్యాగాలతో పోరాడి సాధించుకున్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకోవడం కోసం ఏ త్యాగానికైనా సీపీఐ(ఎం) సిద్ధంగా ఉన్నదని ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. ప్రయివేటీకరణ చేస్తున్న బీజేపీని రాష్ట్ర ప్రజానీకం బంగాళాఖాతంలో కలిపేస్తారని చెప్పారు. స్టీల్‌ప్లాంట్ రక్షణకు విశాఖలోని జీవీయంసీ గాంధీ విగ్రహం వద్ద సీపీఐ(ఎం) ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల కార్యదర్శులు ఎం.జగ్గునాయుడు(విశాఖ), కె.లోకనాథం(అనకాపల్లి), పి.అప్పలనర్స(అల్లూరి), టి.సూర్యనారాయణ (విజయనగరం), డి.వెంకటరమణ(మన్యం), డి.గోవిందరావు (శ్రీకాకుళం)లు శుక్రవారం ఉదయం 10గంటల నుంచి 24 గంటల నిరహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలను శ్రీనివాసరావు ప్రారంభించారు. నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని కారుచౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతుందని విమర్శించారు. అందులో భాగంగానే విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను స్ట్రాటజిక్ సేల్ పేరుతో 100శాతం అమ్మకానికి పెట్టిందన్నారు. విశాఖ కార్మిక వర్గం, ప్రజలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు ఐక్యంగా సుమారు 900 రోజుల నుంచి ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం ఆందోళన చేస్తున్నారన్నారు. వైసీపీ, తెలుగుదేశం, జనసేన పార్టీలు ఒకపక్క తాము వ్యతిరేకమని చేపుతూనే మరో ప్రక్క బీజేపీతో అంటకాగుతూ నరేంద్రమోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్కమాట కూడా స్టీల్‌ప్లాంట్ కోసం మాట్లాడటంలేదని విమర్శించారు. ఈ అవకాశవాద రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారనీ, స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకోవలసిన బాధ్యత రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరి మీద ఉందన్నారు.

తరుణ్‌చుగ్ ఔట్.. ప్రకాశ్ జవదేకర్ ఇన్

- బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జిని మార్చిన అధిష్టానం
- సహఇన్‌చార్జిగా సునీల్ బన్సల్
- అధిష్టానం అలర్ట్ అయినా పక్కచూపుల్లోనే నేతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జిగా ఉన్న తరుణ్‌చుగ్‌ను ఆ పార్టీ అధిష్టానం బాధ్యతల నుంచి తప్పించింది. ఆయన స్థానంలో కేంద్ర మాజీ మంత్రి ప్రకాశ్ జవదేకర్‌ను నూతన ఇన్‌చార్జిగా నియమించింది. ఆయనకు సహాయ ఇన్‌చార్జిగా సునీల్ బన్సల్ వ్యవహరించనున్నట్టు పేర్కొంది. జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఈ నియామకాలు చేపట్టారని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ఒక ప్రకటన విడుదల చేశారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో తెలంగాణతో పాటు మరికొన్ని రాష్ట్రాల ఇన్‌చార్జీలనూ బీజేపీ మార్చింది. ఛత్తీస్‌గఢ్ ఎన్నికల ఇన్ చార్జిగా ఓపి మాథుర్, రాజస్థాన్ ఇన్‌చార్జిగా ప్రహ్లద్ జోషి, మధ్యప్రదేశ్ ఇన్‌చార్జిగా భూపేంద్ర యాదవ్‌ను, సహ ఇన్‌చార్జిగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను నియమించింది.

చుగ్‌ను ఎందుకు తొలగించారంటే..

బండి సంజయ్ నేతలందర్నీ కలుపుకు పోకపోయినా, ఒంటెత్తు పోకడలకు పోతున్నా తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జిగా తరుణ్‌చుగ్ సరిదిద్దకుండా వెనుకేసుకొచ్చారు. తెలంగాణలో పార్టీ అద్భుతంగా ముందుకెళ్తున్నదని జాతీయ నాయకత్వాన్ని తప్పుదోవ పట్టించారు.

ఈ నేపథ్యంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయకుండా హైదరాబాద్ కేంద్రంగా కొందరు అగ్రనాయకులు షోయింగ్ చేస్తున్నారనే విషయాన్ని పలువురు నేతలు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. పలుమార్లు సీనియర్లు భేటీ కూడా అయ్యారు. ఈ తరుణంలో తెలంగాణలో జరుగుతున్న పరిణామాలను అధ్యయనం చేసేందుకు మరో ఇన్‌చార్జిగా సునీల్‌బన్సల్‌ను రాష్ట్రానికి జాతీయ నాయకత్వం పంపింది. సంస్థాగత కమిటీల నిర్మాణంపై సమగ్రత రిపోర్టు కూడా ఇవ్వలేని పరిస్థితి గురించి జాతీయ నాయకత్వం ముందు బన్సల్ ఉంచారు. నిర్మాణపరంగా ఉన్న లోపాలను ఎత్తిచూపారు. అదే సమయంలో బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర ఖర్చుల వివరాలు, హంగామాను చూసి బన్సల్ విస్తుపోయారు. ఇదే అంశాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు.

అభద్రతలో సగం మంది కార్మికులు

- ప్రపంచ సగటుతో పోల్చితే భారత్‌లో అధికం
- ఆధునిక సాంకేతికతపై ఆందోళనలు

న్యూఢిల్లీ : భారత్‌లో ఉద్యోగ అభద్రత వేదిస్తోంది. కృత్రిమ మేధా, ఆటోమేషన్ టెక్నాలజీలు ఈ ఆందోళనను మరింత పెంచుతున్నాయని ఓ రిపోర్ట్‌లో వెల్లడయ్యింది. భారత్‌లో దాదాపు 47శాతం మంది కార్మికులు తమ స్థానాల్లో సురక్షితంగా లేమనే భావనలో ఉన్నారు. ప్రపంచ సగటు 38శాతంతో పోల్చితే ఇక్కడ అభద్రత భావం ఎక్కువగా ఉండటం ఆర్థిక వ్యవస్థలోని బలహీనతలను స్పష్టం చేస్తోంది. భారత యువతలో ఉద్యోగ అభద్రత భావాలు ఎక్కువగా ఉన్నాయని 'ఏడీపీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ పీపుల్ ఎట్ వర్క్ 2023 : గ్లోబల్ వర్క్‌ఫోర్స్ అభిప్రాయ రిపోర్ట్'లో వెల్లడయ్యింది. 32,000 మంది కార్మికులపై ఎడిపి రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సర్వే చేసింది. 'ఈ అస్థిర, అనిశ్చిత ఆర్థిక సమయాల్లో కార్మికులు తమ ఉద్యోగాల గురించి ఆందోళన చెందుతున్నారు. ఇటీవల బడా సంస్థల్లో ఉద్యోగుల తొలగింపులు, ఉపాధికి ముప్పు నివేదికలతో మరింత భయపడుతున్నారు. ముఖ్యంగా యువతలో ఉద్యోగ అభద్రత భావాలు ఎక్కువగా ఉన్నాయి' అని ఏడీపీ మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ గోయల్ అన్నారు. ఏడీపీ సర్వే ప్రకారం 18-24 ఏళ్ల వారు సగం మంది తమ ఉద్యోగాల్లో తమకు భద్రత లేదని చెప్పారు. ఇది 55 ఏండ్లు పైబడిన వారి నిష్పత్తికి రెట్టింపు. రియల్ ఎస్టేట్ రంగంలో అత్యధికంగా 56 శాతం మంది ఉద్యోగ అభద్రతలో ఉన్నారు. మీడియా, ఇన్ఫర్మేషన్ 54 శాతం, ఆతిథ్య రంగంలో 51 శాతం మంది ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశంలో రియల్ ఎస్టేట్ రంగంలోని ఉద్యోగులు, నిర్మాణ పరిశ్రమ, సంబంధిత ఉపాధి వర్గాలు అత్యధిక స్థాయిలో ఉద్యోగ అభద్రతను కలిగి ఉన్నాయని ఈ నివేదిక వెల్లడించింది. అంతర్జాతీయ స్థాయిలో మీడియా, సమాచార పరిశ్రమలోని కార్మికులు ఉద్యోగ భద్రత భయాలను వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఐదుగురు యువ కార్మికుల్లో ఒకరు (20%) గత 12 నెలల్లో పరిశ్రమలను మార్చాలని, పావువంతు (25%) మంది తమ సొంత వ్యాపారాన్ని ప్రారంభించాలని భావిస్తున్నారు. 55 ఏళ్లు పైబడిన ఆరుగురిలో ఒకరు (17%) ముందస్తు పదవీ విరమణ గురించి ఆలోచిస్తున్నారు. 'యజమానులు తమ కార్మికులకు భరోసా ఇవ్వకపోతే, వారు క్లిష్టమైన నైపుణ్యాలు, అనుభవం, ఉత్సాహాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. దీంతో వారు వినియోగదారులు, క్లయింట్లకు ఆశించిన స్థాయిలో సేవలు అందించడం కష్టతరం

రాజకీయాల్లో భాష జాగ్రత్తగా వాడాలి

- గుజరాత్ హైకోర్టు తీర్పు రాహుల్‌గాంధీకి చెంపపెట్టు : ఎంపీ డాక్టర్.లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాజకీయాల్లో నేతలు భాషను జాగ్రత్తగా వాడాలనీ, గుజరాత్ హైకోర్టు తీర్పు రాహుల్‌గాంధీకి చెంపపెట్టులాంటిదని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా హైదరాబాద్ నుంచి వరంగల్‌కు తలపెట్టిన బైకు ర్యాలీని శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తొలిసారి ఓ బీసీ ప్రధాని అయితే రాహుల్‌గాంధీ జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. గాంధీ కుటుంబం వారి బానిసలు మాత్రమే ప్రధానులు కావాలని అనుకుంటున్నదని ఆరోపించారు. మౌలిక వసతుల కల్పన కోసం రాజకీయాలకు అతీతంగా ప్రధాని మోడీ నిధులను ఇస్తున్నారని తెలిపారు. రూ. 6100 కోట్ల పనుల ప్రారంభం కోసం మోడీ వరంగల్‌కు వస్తున్నారని చెప్పారు. మంచిర్యాల-వరంగల్ హైవే పూర్తయితే ఆ రెండు జిల్లాల మధ్య 34 కిలోమీటర్ల దూరం, ఎన్‌హెచ్ 44, 45ల మీద భారం తగ్గుతాయన్నారు. జగిత్యాల-కరీంనగర్ వరంగల్ రోడ్ అప్‌గ్రేడ్ అవ్వనుందని తెలిపారు. మెగా టెక్స్‌టైల్స్ దేశ వ్యాప్తంగా ఏడు ఇస్తే ఒకటి తెలంగాణకు ఇచ్చారనీ, వరంగల్‌లో వ్యాగన్ తయారీ ఫ్యాక్టరీ భూమిపూజ చేస్తారని చెప్పారు. రోబోటిక్ పెయింటింగ్‌తో వ్యాగన్‌ల తయారీ అనేది తెలంగాణకు మోడీ ఇచ్చిన కానుక అన్నారు. తెలంగాణ తమ వంతు వాటా ఇచ్చినా, ఇవ్వకున్నా, నిధులివ్వడం లేదని బురద జల్లుతున్నా మోడీ సర్కారు మాత్రం వివక్ష చూపడం లేదన్నారు. మోడీ అభివృద్ధికి పెద్ద పీట వేస్తుంటే పేరు ఎక్కడ కేంద్రానికి పోతుందో అన్న భయంతో సీఎం కేసీఆర్ ఉన్నారని విమర్శించారు.

భూగోళాన్ని నరకంవైపు లాగుతున్న జెలెన్ స్కీ

అమెరికాలో రష్యా రాయబారి ఆరోపణ



న్యూయార్క్ : యుద్ధరంగంలో విఫలమైన ఉక్రెయిన్ అధ్యక్షుడు, జెలెన్ స్కీ ఐరోపాలో అత్యంత పెద్దదైన జపోరోజ్యే అణువిద్యుత్ ప్లాంటుపైన దొంగదాడిచేసి, ఆ దాడిని రష్యాపైన నెట్టి నాటోను ప్రత్యక్షంగా యుద్ధంలోకి లాగాలని ప్రయత్నిస్తున్నాడని అమెరికాలో రష్యా రాయబారి అనటోలి అంటనోవ్ ఆరోపించారు. కండ్లకు కనిపిస్తున్న విషయాన్ని ఏమీ కనపడనట్టు మీడియా నటిస్తోంది. యుద్ధం మొదలయి నప్పటి నుంచీ రష్యా చేసినట్టు చెప్పబడుతున్న విద్రోహ చర్యలన్నీ ఉక్రెయిన్ చేసినవేనని అంటనోవ్ న్యూస్ వీక్‌కు ఇచ్చిన ఈమెయిల్ ఇంటర్వ్యూలో చెప్పారు. అయితే ఇప్పుడు వచ్చిన తేడా ఏమంటే ఐరోపా అణు భద్రత ప్రమాదంలో పడటంవల్ల అది మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసే అవకాశం ఉండటం. జపోరోజ్యే అణువిద్యుత్ ప్లాంటులో రష్యా పేలుడు పదార్థాలు పెడుతోందని జెలెన్ స్కీ ఆరోపించాడు. 2022మార్చి నెల నుంచి తమ స్వాధీనంలోవున్న అణువిద్యుత్ కేంద్రాన్ని రష్యా నాశనం చేయబోతోందని చెప్పటం మూర్ఖత్వం అవుతుందని అంటనోవ్ అన్నారు. ఉక్రెయిన్ ప్రతిదాడి ఘోరంగా విఫలం కావటంతో అమెరికా నాయకత్వంలోని నాటో సైన్యాన్ని ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొనేలా చేయటమే లక్ష్యంగా ఉక్రెయిన్ రష్యాపైన ఇటువంటి ఆరోపణలు చేస్తోంది. దీనితో ఒక ప్రాంతీయ సంఘర్షణ మూడవ ప్రపంచ యుద్ధంగా పరిణమించటమే అవుతుందన్న స్పృహ పశ్చిమ దేశాల పాలక వర్గాలకు ఉండాలని ఆయన న్యూస్ వీక్‌కు చెప్పారు. ఒకవైపు ఉక్రెయిన్ రష్యాపైన ఇలా ఆరోపిస్తుం డగా మరోవైపు జపోరోజ్యే అణువిద్యుత్ ప్లాంటును పర్యవేక్షిస్తున్న అంతర్జాతీయ అటమిక్ ఎనర్జీ ఏజెన్సీ సదరు విద్యుత్ ప్లాంటులో ఎటువంటి పేలుడు పదార్థాలు గానీ, మందు పాతరలుగానీ లేవని ప్రకటించింది. 2022 సెప్టెంబర్ నుంచి అంతర్జాతీయ ఆటమిక్ ఎనర్జీ ఏజెన్సీ జపోరోజ్యే అణువిద్యుత్ ప్లాంటును పర్యవేక్షిస్తోంది.

నిషేధిత ఆయుధాలను ఉక్రెయిన్‌కు అందిస్తోన్న అమెరికా

రష్యా - ఉక్రెయిన్‌ల మధ్య జరుగుతున్న యుద్ధ నేపథ్యంలో అమెరికా ఉక్రెయిన్‌కి అన్ని విధాలా సహకారమందిస్తోంది. గతేడాది ఫిబ్రవరిలో ప్రారంభమైన ఈ యుద్ధం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. అమెరికా ఈ ఏడాది కాలంలో ఉక్రెయిన్‌కి మూడుసార్లు ప్యాకేజీ అందజేసింది. తాజాగా నాలుగో ప్యాకేజీని కూడా అందించనుంది. ఉక్రెయిన్‌కి అందించే ఆయుధాలలో ఒకేసారి వందల సంఖ్యలో బాంబులు, కస్టర్ బాంబులను అందించనున్నట్టు మీడియా వర్గాలు పేర్కొన్నాయి.

ఈ క్లస్టర్ బాంబు ఆయు ధాలను వందకు పైగా దేశాలు నిషేధించాయి. ఇలాంటి నిషేధిత అణ్వాయుధాలను ఉక్రెయిన్‌కి అందజేయను న్నట్టు ముగ్గురు అమెరికా అధికారులు శుక్రవారం మీడి యాకు వెల్లడించారు. 155 మిల్లీమీటర్ల హోవిట్జర్ ఫిరం గి నుంచి క్లస్టర్ ఆయుధాలతో సహా ఉక్రెయిన్‌కు తాజా ప్యాకేజీని ప్రకటించాలని భావిస్తున్నట్టు ఆ అధికారు లు తెలిపారు. కాగా, క్లస్టర్ బాంబులు విస్తారమైన ప్రాంతంలో ఎక్కువ సంఖ్యలో చిన్న బాంబులను విడుదల చేస్తాయి. ఇవి యుద్ధ సమయంలోనే కాక.. యుద్ధానంతరం కూడా పౌరులకు పెద్ద ముప్పును కలిగిస్తాయి. ఎందుకంటే కస్టర్ విడుదల చేసిన బాంబుల్లో కొన్ని ఆ సమయంలో పేలవు. ఆ తర్వాత పేలి పౌరులకు ముప్పు కలిగించే ప్రమాదం వుంది. అందుకే ఈ ఆయుధాలను నిషేధిస్తూ.. 2008లో 120 దేశాలు సంతకం చేశాయి. అయితే ఈ దేశాల జాబితాలో అమెరికా చేరకపోవడం గమనార్హం.

థ్రెడ్స్‌పై కేసు వేస్తాం : ట్విట్టర్

వాషింగ్టన్ : మెటా ఆవిష్కరించిన థ్రెడ్స్ తమను కాపీ చేసిందని ట్విట్టర్ ఆరోపించింది. చట్టవిరుద్ధంగా తమ సమాచారాన్ని వినియోగించుకుని నకలు యాప్‌ను తయారు చేసిందని పేర్కొంది. దీనిపై తాము కేసు వేయనున్నామని ట్విట్టర్ హెచ్చరించింది. ఈ మేరకు ట్విటర్ అధినేత ఎలాన్ మస్క్ న్యాయవాది అలెక్స్ స్పిరో మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్‌కు లేఖ రాశారు. "మేధోపరమైన అంశాల్లో ట్విటర్ నిబంధనలు చాలా కఠినంగా ఉంటాయి. ట్విటర్ వాణిజ్య రహస్యాలను, ఇతర రహస్య సమాచారాన్ని ఉపయోగించకుండా మెటా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. లేదంటే దీనిపై న్యాయపరంగా ముందుకెళ్లాల్సి ఉంటుంది. ట్విట్టర్ మాజీ ఉద్యోగులను మెటా నియమించుకుంది. ఆ ఉద్యోగులంతా ట్విట్టర్‌కు సంబంధించిన వాణిజ్య రహస్యాలు, ఇతర అత్యంత గోప్యమైన సమాచరన్ని కలిగి ఉన్నారు" అని స్పిరో పేర్కొన్నారు. ఆరోపించారు. ఈ పరిణామాలపై ట్విట్టర్ బాస్ ఎలన్ మస్క్ స్పందిస్తూ.. 'పోటీ మంచిదే.. మోసం కాదు' అని అన్నారు. థ్రెడ్స్ వచ్చిన 24 గంటల్లోనే దాదాపు 5 కోట్లకు పైగా డౌన్‌లోడులు నమోదయ్యాయి.

మెక్‌డొనాల్డ్స్‌కు టమాటా సెగ



న్యూఢిల్లీ : దేశంలో భగ్గుమంటున్న టమాటా ధరలతో కార్పొరేట్ ఫుడ్ చెయిన్ సంస్థలు బెంబేలెత్తుతున్నాయి. ఈ సెగ మెక్‌డొనాల్డ్స్‌కు తాకింది. మెను నుంచి టమాటాలు తొలగించింది. హెచ్చు ధరలను తాలలేక, గిట్టుబాటు కాకపోవడంతో బర్గర్లు, పిజ్జాల్లో టమాటా వాడకాన్ని నిలిపివేయాలని మెక్‌డొనాల్డ్స్ నిర్ణయించింది. తమ నాణ్యతా ప్రమాణాలకు తగిన సరఫరా లేకపోవడంతో టమాటాలను ఉపయోగించడం లేదని ఆ సంస్థ నోటీసు బోర్డులో పెట్టడం విశేషం. అందుకే కొంతకాలం టమాటా లేని ఆహార ఉత్పత్తులను అందించాల్సి వస్తోందని పేర్కొంది. వాస్తవానికి అధిక ధరల వల్ల బర్గర్లు, పిజ్జాల్లో టమాటాలు వాడటం లేదని స్పష్టమవుతోంది.

సామ్‌సంగ్ నుంచి గెలాక్సీ ఎం34 5జీ



గుర్‌గావ్ : ప్రముఖ మొబైల్ తయారీదారు సామ్‌సంగ్ భారత మార్కెట్లోకి కొత్త గెలాక్సీ ఎం34 5జీని విడుదల చేసింది. 6.6 అంగులాల సూపర్ అల్మోడ్ డిస్‌ప్లే, ఒఐఎస్‌తో 50 ఎంపీ ట్రిపుల్ రేర్ కెమెరా, 6000 ఎంఎహెచ్ బ్యాటరీ, 25వాట్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో దీన్ని ఆవిష్కరించింది. 6జిబి ర్యామ్. 128 జీబీ స్టోరేజీ ధరను రూ.16,999గా, 8జీబీ, 128 జీబీ ధరను రూ.18,999గా నిర్ణయించింది. జులై 15 నుంచి ఇది ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో లభ్యమవుతుందని తెలిపింది.


గాంధీభవన్ ముందు స్రవంతి నిరసన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మునుగోడు స్థానిక నేత చలిమేల కృష్ణారెడ్డి తమకు తెలియకుండానే స్థానిక కమిటీలను నియమిస్తున్నారంటూ స్థానిక నాయకులు పాల్వాయి స్రవంతి, కైలాస్ నేత గాంధీభవన్ ముందు ధర్నాకు దిగారు. తమతో ప్రమేయం లేకుండానే కమిటీలు వేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ మెట్ల మీదు కూర్చొని నిరసన తెలిపారు. మునుగోడు ఇంచార్జిలాగా చలిమేల వ్యవహరిస్తున్నారని స్రవంతి ఆరోపించారు. దీనిపై టీపీసీసీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డైరెక్టర్ శంకర్‌కు భూమి కేటాయింపు సబబే

- తెలంగాణ హైకోర్టు



నవతెలంగాణ-హైదరాబాద్

ప్రముఖ సినిమా డైరెక్టర్ ఎన్.శంకర్‌కు రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలం మోకిల్లాలో 5 ఎకరాల భూమిని స్టూడియో నిర్మాణం కోసం ఇవ్వడాన్ని హైకోర్టు సమర్థించింది. భూమిని కేటాయిస్తూ జీవో నెం.75ను జారీ చేయడాన్ని ఆమోదించింది. ప్రభుత్వం ఊరికే ఏమీ భూమి ఇవ్వలేదని, ఎకరానికి రూ.5 లక్షలు చొప్పున రూ.25 లక్షలు చెల్లించారని చెప్పింది. 2019లో జీవో నెంబర్ 75 జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ కరీంనగర్‌కు చెందిన జె.శంకర్ 2020లో దాఖలు చేసిన పిల్‌ను కొట్టేస్తూ తీర్పు చెప్పింది. ఆ విషయంలో జోక్యం చేసుకునే అవకాశం లేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీ ధర్మాసనం శుక్రవారం తీర్పులో పేర్కొంది. సినీ రంగానికి, క్రీడారంగానికి చెందిన ప్రముఖులకు భూములు కేటాయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని చెప్పింది. సుప్రీంకోర్టు కూడా అదే తరహా ఉత్తర్వులు ఇటీవల జారీ చేసింది. ఈక్రమంలో రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలం మోకిల్లా గ్రామం సర్వే నెంబర్ 8లో ఎకరం రూ.5 లక్షలు చొప్పున 5 ఎకరాలను శంకర్‌కు కేటాయింపు సమర్థనీయమని చెప్పింది. శంకర్ 40 ఏండ్లుగా సినీ పరిశ్రమలో ఉన్నారని, స్టుడియో నిర్మాణంతో పలువురు కళాకారులకు ఉపయుక్తంగా ఉంటుందని చెప్పింది. భూమి కేటాయింపును సమర్థిస్తూ ప్రభుత్వం చేసిన వాదనను ఆమోదించింది.

క్రీడల కోటాలో పారా స్పోర్ట్స్‌ను చేర్చండి

స్పోర్ట్స్ రిజర్వేషన్ల కోటాలో పారా స్పోర్ట్ క్రీడాకారులను చేర్చాలని, ఆ కోటా కింద ఇచ్చే 2 శాతం రిజర్వేషన్లను వాళ్లకూ అమలు చేయాలని హైకోర్టు తీర్పు చెప్పింది. స్పోర్ట్స్ కోటాపై ప్రభుత్వ జీవో నెం.74లో పారా స్పోర్ట్స్ కోటా లేదని, పారా స్పోర్ట్స్ కోటాను కూడా అందులో చేర్చాలంటూ దాఖలైన పిటిషన్లపై తీర్పు చెప్పింది.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామకాల్లో ఈ రిజర్వేషన్ వర్తింపజేసేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ సూర్యాపేట జిల్లా మేళ్లచెరువుకు చెందిన ఆర్.నరేష్‌యాదవ్ ఇతరులు దాఖలు చేసిన పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీ బెంచ్ తీర్పు చెప్పింది. జూనియర్ పంచాయతీ సెక్రటరీ పోస్టుల భర్తీలో కూడా పారా స్పోర్ట్స్ కోటా కింద రిజర్వేషన్లు ఇవ్వాని సూచించింది. ఉద్యోగ, ఉపాధి, విద్యా రంగాల్లో స్పోర్ట్స్ కోటాలో పారా స్పోర్ట్స్ కోటా అమలు చేయాలని ఆదేశించింది.

వాళ్లను డ్రైవర్ పోస్టులకు అనుమతించండి

చట్టప్రకారం లైసెన్స్ ఉన్న వాళ్లను అగ్నిమాపక శాఖలో డ్రైవర్ పోస్టుల భర్తీకి అనుమతించాలని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డును హైకోర్టు ఆదేశించింది. రెండేండ్ల హెవీ మోటార్ వెయికిల్ లైసెన్స్ ఉంటే డ్రైవర్ పోస్టులకు అర్హులని బోర్డు జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొంది. చట్ట ప్రకారం లైసెన్స్ గడువు ముగిసిన ఏడాదిలోగా రెన్యువల్ చేసుకునే అవకాశం ఉందని, అయితే బోర్డు నోటిఫికేషన్‌లో ఆ విధమైన అవకాశం కల్పించలేదంటూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ పి.మాధవీదేవి తీర్పు చెప్పారు. మోటార్ వెయికిల్ చట్టానికి 2019లో చేసిన సవరణలకు అనుగుణంగా గడువు ముగిసిన ఏడాదిలోగా రెన్యువల్ చేసుకున్న వారిని కూడా పరిగణనలోకి తీసుకుని అభ్యర్థుల పరీక్షల ఫలితాల వెల్లడించాలని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఆదేశించారు.

కోర్టుధిక్కరణ కేసులో నోటీసులు

మార్గదర్శి చిట్‌ఫండ్ ఆస్తులను ఏపీ సీఐడీ జప్తు చేయడం, ఆ సంస్థ ఎండీ శైలజకు లుక్‌అవుట్ నోటీసు ఇవ్వడాన్ని తప్పుపడుతూ మార్గదర్శి, శైలజ వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు శుక్రవారం విచారించింది. తమపై కఠిన చర్యలు తీసుకోరాదన్న ఉత్తర్వులకు వ్యతిరేకంగా జప్తు, లుక్‌అవుట్ నోటీసు వంటి చర్యలకు ఉపక్రమించడం కోర్టు ధిక్కరణగా పరిగణించాలని కోరారు. దీనిని విచారించిన హైకోర్టు వ్యక్తిగత హెూదాలో ఏపీకి చెందిన అధికారులకు నోటీసులు ఇచ్చింది. విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది.

నవతెలంగాణ

రాహుల్‌గాంధీ పట్ల బీజేపీ చర్యలు కక్షపూరితం

- ఆయన విజ్ఞప్తికి గుజరాత్ కోర్టు తిరస్కరణ
- గాంధీభవన్ వద్ద కాంగ్రెస్ నిరసన



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ పట్ల కేంద్ర బీజేపీ సర్కారు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని టీపీసీసీ విమర్శించింది. పరువు నష్టం దావా కేసులో రెండేండ్ల జైలు శిక్షపై స్టే విధించాలన్న రాహుల్ విజ్ఞప్తిని గుజరాత్ హైకోర్టు తిరస్కరించడాన్ని కాంగ్రెస్ తప్పుపట్టింది. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ, మోడీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు అనిల్‌కుమార్ యాదవ్, రోహిన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు మెట్టుసాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గాంధీభవన్‌లో టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు జి నిరంజన్ మాట్లాడుతూ గుజరాత్ హైకోర్టు సూరత్ సెషన్ కోర్టు విధించిన జడ్జిమెంట్ ఇచ్చిందన్నారు. దానిపై రాహుల్ గుజరాత్ హై కోర్టులో వేసిన పిటిషన్‌ను తిరస్కరించడం దురదృష్టకరమని తెలిపారు. న్యాయం కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించాలని కోరారు. గతంలో మోడీ సైతం నెహ్రూ, రాజీవ్ గాంధీపై కూడా ఎన్నో వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. మాజీ ఎంపీ వి హనుమంతరావు మాట్లాడుతూ బీజేపీ కుట్ర పూరిత వైఖరికి ఇది నిదర్శనంగా నిలుస్తోందన్నారు. రాహుల్ చేపట్టిన భారత జోడో యాత్రకు వచ్చిన అదరణను జీర్ణించుకోలేక పలు ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. న్యాయ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పొయ్యేలా వ్యవహరిస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో దేశంలో నరేంద్ర మోడీ, అమిత్‌షాకు ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

రాహుల్ వ్యాఖ్యల్లో విద్వేషమేముంది?

- టీపీసీసీ అధికార ప్రతినిధి కృష్ణతేజ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'దొంగలందరికీ మోడీ అనే ఇంటి పేరే ఎందుకు ఉంటుందో' అంటూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యల్లో విద్వేషమేముందో బీజేపీ నేతలు చెప్పాలంటూ టీపీసీసీ అధికార ప్రతినిధి కృష్ణతేజ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. అది దేశ ద్రోహం ఎలా అవుతుందని నిలదీశారు. కర్నాటక ఎన్నికల ప్రచారంలో రాహుల్ వ్యాఖ్యలు చేస్తే, బీజేపీ కార్యకర్తల ద్వారా కేసు వేయించిందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా అదానిపై వస్తున్న విమర్శల దృష్టి మళ్లించేందుకే రాహుల్‌పై కేసు నమోదు చేశారని విమర్శించారు. బీజేపీ ఎన్ని గంతులేసినా న్యాయపరంగా ఆ కేసు నిలబడబోదని ధీమా వ్యక్తం చేశారు. మోడీ పేరుతో దేశంలో పది లక్షలు మంది ఉన్నట్టు చెబుతున్నారనీ, అందులో ఎవరికైనా ఈ నష్టం జరిగిందా? లేక పిటిషన్‌కు నష్టం జరిగిందా? అందులోవిద్వేషం ఏముంది? బీజేపీ నేతలు చెప్పాలని కోరారు. ఇటువంటి కేసులతో వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తున్నదని బీజేపీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 కల్పించిన పౌరస్వేచ్ఛకు భంగం కలిగిస్తున్న మోడీ ఏ మొహం పెట్టుకుని తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నారని ప్రశ్నించారు.

చేపల ఆహార ప్యాకింగ్‌లో కొత్త పద్ధతులు

- తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మెన్ పిట్టల రవీందర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

చేపల ఆహారం ప్యాకింగ్ అనుసరించాల్సిన కొత్త పద్ధతులపై అధ్యయనం చేయనున్నట్టు తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మెన్ పిట్టల రవీందర్ చెప్పారు. శుక్రవారం సనత్‌నగర్‌లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ కేంద్ర కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ముఖ్యమైన నగరాల్లో ప్రారంభించనున్న ఫిష్ ఫుడ్ సెంటర్లలో చేపల ఆహార ఉత్పత్తులను శాస్త్రీయంగా, ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ ప్యాకేజింగ్ నిర్వహించేందుకు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ డిప్యూటీ డైరెక్టర్, బ్రాంచి ప్రధానాధికారి డాక్టర్ ఎన్. నటరాజ్‌తో చర్చించినట్టు తెలిపారు. ఫెడరేషన్ నిర్వహిస్తున్న ఫిష్ క్యాంటీన్లలో తయారు చేస్తున్న ఫిష్ బిర్యానీ, ప్రాన్స్ బిర్యానీ, చేపల పులుసు, చేపల ఫ్రై, రొయ్యల పులుసు, ఫిష్ కర్రీ తదితర ఆహార పదార్థాలను సరైన పద్ధతిలో, శాస్త్రీయ విధానంలో ప్యాకేజింగ్ నిర్వహించి వినియోగదారులకు అందించేందుకు కృషి చేస్తామన్నారు.

మత్స్యకారులకు 'హెల్ప్‌లైన్' : పిట్టల రవీందర్

జూలై 10న మత్స్యకారులకు హెల్ప్‌లైన్ ప్రారంభించనున్నట్టు ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మెన్ పిట్టల రవీందర్ వెల్లడించారు. రాష్ట్రంలోని మత్స్య సహకార సంఘాలు, సభ్యులు, సహకార సంఘాలు, మార్కెటింగ్ సొసైటీలు, రిజర్వాయర్లలో లైసెన్సులు కలిగిన ఉన్న మత్స్యకారులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

చదివింది 9వ తరగతి..

- నకిలీ ఎన్‌ఓసీలతో కార్ల విక్రయం
- పోలీసులకు చిక్కిన ముఠా సభ్యులు



నవతెలంగాణ-హయత్‌నగర్

అతను చదివింది కేవలం 9వ తరగతి వరకే.. కానీ సులభంగా డబ్బులు సంపాదించేందుకు నకిలీ పత్రాలు సృష్టించి కార్లను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. చివరికి పోలీసులకు చిక్కాడు. ఫేక్ ఎన్‌ఓసీ తయారు చేసి కార్లను విక్రయిస్తున్న ఐదుగురు సభ్యులు గల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఎల్బీనగర్ జోన్ డీసీపీ సాయిశ్రీ వివరాలు వెల్లడించారు.

కరుమురి వీర వెంకట సత్య గుప్తా నాగరాజ్ అలియాస్ కేవీవీఎస్‌జీ నాగరాజ్ అలియాస్ రాజా స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం. 2015లో నగరానికి వచ్చిన అతను సప్లయింగ్ ఆఫ్ ఫాస్ట్ కన్జుమర్ గూడ్స్ వ్యాపారం పెట్టాడు. 2018లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ద్వారా లోన్ తీసుకుని కారును కొనుగోలు చేశాడు. అయితే, దానికి లోన్ చెల్లించకుండా ఖైరతాబాద్ ఆర్టీఓ కార్యాలయం పేరుతో ఫేక్ ఎన్‌ఓసీ తయారు చేసి ఎలాంటి లోన్ లేకుండా బహిరంగ మార్కెట్‌లో అమ్మాడు. ఈ మేరకు వచ్చిన డబ్బుతో మరో కారు కొనుగోలు చేసి నకిలీ బ్యాంక్ స్టాంప్‌లు తయారు చేస్తున్నాడు. ఈ క్రమంలో విశాఖపట్నానికి చెందిన శ్రావణి, నాగభూషణం, సంతోష్ కుమార్, లక్ష్మీకాంత్ సహకారంతో మొత్తం 9 వాహనాలను అమ్మకానికి పెట్టాడు. అయితే, హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భువనగిరి ఎస్‌ఓటీ, హయత్‌నగర్, వనస్థలిపురం పోలీసులు చేసిన జాయింట్ ఆపరేషన్ ద్వారా మొత్తం ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. 6 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.1.26 కోట్లు ఉంటుంది. నాగరాజ్‌కు గతంలో ఆంధ్రప్రదేశ్‌లో మీడియాలో పనిచేసిన అనుభవం ఉంది. ఇతనిపై వనస్థలిపురంలో గతంలో ఓ కేసు నమోదైంది. ఈ సమావేశంలో హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ జలెందర్ రెడ్డి, భువనగిరి ఎస్‌ఓటీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, ఎస్ఐలు నర్సింహ, శోభన్ బాబు ఉన్నారు.

సింగరేణి లాభాలు రూ.2,222 కోట్లు

- గతేడాదికంటే 81 శాతం వృద్ధి
- సీఎమ్‌డీ ఎన్ శ్రీధర్ వెల్లడి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సింగరేణి సంస్థ రికార్డు స్థాయిలో లాభాల్ని నమోదు చేసిందని ఆ సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీధర్ తెలిపారు. గత ఏడాదితో పోల్చిచూస్తే 81 శాతం వృద్ధితో రూ.2,222 కోట్ల నికర లాభాలు సాధించామన్నారు. కోల్ ఇండియాతో సహా మహారత్న కంపెనీలన్నింటికన్నా లాభాల్లో గణనీయమైన వృద్ధి లభించిందన్నారు. ఆదాయంలో సింగరేణి తొలి స్థానంలో ఉంటే, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ రెండోస్థానం, కోల్ ఇండియా నాల్గవ స్థానంలో ఉన్నాయని తెలిపారు. సింగరేణి సంస్థ 2022-23 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.33,065 కోట్ల టర్నోవర్‌తో రూ.2,222 కోట్ల నికర లాభాలను ఆర్జించిందన్నారు. శుక్రవారంనాడాయన ఈ వివరాలు ప్రకటించారు. ఈ సందర్భంగా సంస్థ అధికోత్పత్తి, టర్నోవర్, లాభాలు సాధించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులు, యూనియన్ నాయకులకు అభినందనలు తెలిపారు. విభాగాల వారీగా ఎంతెంత లాభాలు ఆర్జించాయో ఆయన గణాంకాలతో సహా వివరించారు. "2022 -23 లో బొగ్గు, విద్యుత్ అమ్మకాల ద్వారా మొత్తం రూ.3,074 కోట్ల స్థూల లాభాలను ఆర్జించింది. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు మరియు ఇతర ట్యాక్స్‌ల చెల్లింపుల అనంతరం రూ.2,222 కోట్ల నికర లాభాలను ఆర్జించింది. సింగరేణి చరిత్రలోనే ఇది ఒక ఆల్ టైం రికార్డ్. అంతకుముందు ఆర్థిక సంవత్సరం 2021 -22 లో సింగరేణి సాధించిన నికర లాభాలు రూ.1,227 తో పోలిస్తే లాభాలు 81 శాతం అధికం. టర్నోవర్ కూడా 2021- 22లో సాధించిన రూ.26,585 కోట్లపై గత ఆర్థిక సంవత్సరం(2022-23)లో సాధించిన రూ.33,065 టర్నోవర్ 24 శాతం అధికం" అని వివరించారు. బొగ్గు అమ్మకం ద్వారా రూ.28,650 కోట్లు, విద్యుత్ అమ్మకం ద్వారా రూ. 4,415 కోట్ల ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు.

యూనిఫాం సివిల్ కోడ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

- ఆ తర్వాతే తెలంగాణ గడ్డపై ప్రధాని అడుగు పెట్టాలి : మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న యూనిఫాం సివిల్ కోడ్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ డిమాండ్ చేశారు. మైనార్టీలకు క్షమాపణలు చెప్పిన తర్వాతనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ గడ్డ మీద అడుగు పెట్టాలని పేర్కొన్నారు. భిన్న సంస్కృతులతో విరాజిల్లుతున్న దేశంలో మతచిచ్చు పెట్టి మైనార్టీలను అణగతొక్కే ప్రయత్నాన్ని మానుకోవాలని హితవు పలికారు. దళితులు ఏ మతంలో ఉన్నా వివక్షకు గురవుతూనే ఉన్నారనీ, వారికి రిజర్వేషన్ ఇస్తే తప్పేంటని ప్రశ్నించారు.

ట్రాక్ పునరుద్ధరించాం : ద.మ.రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హౌరా-సికింద్రాబాద్ (ట్రైన్ నెంబర్ 12703) ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో గుంటూరు డివిజన్‌లోని బొమ్మాయిపల్లి-పగిడిపల్లి సెక్షన్ మధ్య బీబీనగర్ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. ఎస్-2 నుంచి ఎస్-6 వరకు ఐదు బోగీలు ఈ అగ్ని ప్రమాదంలో దగ్ధం అయ్యాయని పేర్కొన్నారు. పొగలు రావడంతో రైల్లోని సిబ్బంది అలారం చైన్ లాగి రైలును నిలుపుదల చేసి, ప్రయాణీకుల్ని అప్రమత్తంచేసి, దించేశారని వివరించారు. తాను కూడా వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి దగ్గర ఉండి సహాయక చర్యలు పర్యవేక్షించినట్టు తెలిపారు. యాక్సిడెంట్, మెడికల్ రిలీఫ్ వ్యాన్లు తక్షణం ఘటనా స్థలానికి చేరుకున్నాయనీ, దీనివల్ల పలురైళ్లను దారిమళ్లించాల్సి వచ్చిందన్నారు. సాయంత్రం 6 గంటలకల్లా రైల్వే ట్రాక్‌ను పునరుద్ధరించి, రాకపోకలు మొదలయ్యాయని తెలిపారు. ఫలక్‌నుమా ప్రయాణీకులతో పాటు ఆలస్యమైన ఇతర రైళ్లలోని ప్రయాణీకులకు కూడా స్నాక్స్, వాటర్‌బాటిళ్లు అందించామని, ప్రత్యేక బస్సులు, రైళ్లలో వారిని సికింద్రాబాద్, గుంటూరుకు తరలించామన్నారు. అగ్ని ప్రమాదానికి గురైన కోచ్‌లను తొలగించి, మిగిలిన బోగీలతో ఫలక్‌నుమా రైలును సికింద్రాబాద్‌కు తెచ్చామని వివరించారు. ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రత్యేక విచారణ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

అమెజాన్‌లో ఎంఎస్ఎంఇకు సులభ రిజిస్ట్రేషన్

న్యూఢిల్లీ : ఎంఎస్ఎంఇ దినోత్సవం సందర్భంగా ఆ రంగ సంస్థలకు సరళీకృత రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిచయం చేసినట్లు అమెజాన్ ఇండియా తెలిపింది. ఈ కార్యక్రమంలో 2025 నాటికి కోటి విక్రేతలను డిజిటలైజ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. కేవలం స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగించి తమ విక్రయాల ప్రయాణాన్ని ప్రారంభించేందుకు వీలు కల్పిస్తోన్నట్లు తెలిపింది. ప్రస్తుతం తమ వేదికపై 12 లక్షల పైగా విక్రేతలు ఉన్నారని వెల్లడించింది.

2027లో హైదరాబాద్‌లో ఐసీసీఏ గ్లోబల్ సమ్మిట్

రూ.50వేల కోట్లకు అట్టపెట్టల మార్కెట్



హైదరాబాద్ : వచ్చే 2027 జనవరిలో ఇంటర్నేషనల్ కారుగేటెడ్ కేస్ అసోసియేషన్ (ఐసీసీఏ) గ్లోబల్ సమ్మిట్‌కు హైదరాబాద్ వేదిక కానుంది. తొలి సారి భారత్‌లో ఈ కాన్ఫరెన్స్ జరగనుందని ఆ పరిశ్రమ కురవృద్ధుడు, ఐసిసిఎ వైస్ చైర్మన్ ఎంఎల్ అగర్వాల్ తెలిపారు. దీనికి 500 మంది అంతర్జాతీయ, 2,000 మంది దేశీయ ప్రతినిధులు హాజరు కానున్నారని వెల్లడించారు.

శుక్రవారం హైదరాబాద్‌లో ది అసోసియేషన్ ఆఫ్ కారుగేటెడ్ కేస్ ఆఫ్ తెలంగాణ (ఏసీసీటీ) రెండు రోజుల కారుపాక్ సమ్మిట్-2023 ప్రారంభమైంది. అట్టల తయారీ పరిశ్రమకు చెందిన పలువురు నిపుణులు, ఎగ్జిబిటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఎల్ అగర్వాల్ మాట్లాడుతూ.. దేశంలో అన్ని రకాల ప్యాకేజింగ్‌లకు ఉపయోగించే అట్ట పెట్టలు, సంబంధిత ఉత్పత్తులు ఏడాదికి కోటి, 1.10 లక్షల టన్నుల సామర్థ్యం కలిగి ఉందన్నారు. ఏడాదికి రూ.50,000 కోట్ల వ్యాపారం జరుగుతుందన్నారు. ఇందులో తెలంగాణ వాటా రూ.2500 కోట్లుగా ఉంటుందని అంచనా వేశారు. తెలంగాణ పరిశ్రమ 15 శాతం వృద్ధిని నమోదు చేస్తుందని.. ఇది దేశీయ సగటు కంటే ఎక్కువని తెలిపారు.

కాగా ఈ పరిశ్రమ కాగితపు నాణ్యత సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. ఫైబర్ లభ్యత పెరగాల్సిన అవసరం ఉందన్నారు.

కడియం దేవాదుల సృష్టికర్త కాదు.. ఎన్‌కౌంటర్ల సృష్టికర్త

- పార్టీ వ్యతిరేకులు, అసమ్మతివాదులకు ఆయన లీడర్
- సోషల్ మీడియా గ్లోబెల్స్ ప్రచారం నమ్మొద్దు : స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డా. రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

"ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడా లేని ఎన్‌కౌంటర్లు కడియం శ్రీహరి హయాంలో నియోజకవర్గంలో జరిగాయి.. ఇక్కడ దళిత బిడ్డలు ఎక్కువగా ఉన్నారు.. ఊర్లకి వస్తే వారి ఆత్మలు ఘోషిస్తున్నాయి.. ఆయన దేవాదుల సృష్టికర్త కాదు ఎన్‌కౌంటర్ల సృష్టికర్త.. పార్టీ వ్యతిరేకులు, అసమ్మతివాదులకు లీడర్.." అని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. 2014 నుంచి నేటికీ బీఆర్ఎస్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కడియం శ్రీహరిని పార్టీ నుంచి ఏకగ్రీవంగా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని తాటికొండ గ్రామంలో ఆదిజాంబవంతుని విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ, దళితుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

నాడు రాజయ్య రాజీనామా చేస్తే తాను పోటీ చేయనన్న కడియం మాట తప్పి.. వెంటనే టీడీపీ నుంచి మొట్టమొదటి పోటీగా వచ్చిన స్వార్థ రాజకీయపరుడని విమర్శించారు. అయినా, ఓడిన తర్వాత టీఆర్ఎస్‌లో చేరి కేసీఆర్ వల్ల ఎంపీ, ఉపముఖ్యమంత్రి పదవి పొంది ఒక్కరోజైనా నియోజకవర్గంలో అడుగు పెట్టలేదని ఆరోపించారు. తాను 30యేండ్ల రాజకీయ ప్రస్థానంలో ప్రజా జీవితంలోనే గడుపుతున్నానని చెప్పారు. ఆనాడు టీడీపీ నుంచి పోటీ చేయాలని దగ్గుబాటి వెంకటేశ్వర్లు చెప్పినా, కుటుంబ బాధ్యత వల్ల రాలేనని తిరస్కరించడం వల్లే స్థానికేతరుడైన కడియం నియోజకవర్గంలో అడ్డావేశారని అన్నారు. తన వెంట ఉన్న వారిపై కడియం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఇప్పటి నుంచే తన కుమార్తెకే టికెట్ అంటూ గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీగా ప్రభుత్వపరంగా సిడిఎఫ్ నిధులు వస్తే స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా చాటుమాటు మీటింగులు పెడుతున్నారన్నారు. మాటిమాటికి నీతిమంతుడనని చెప్పున్న కడియం శ్రీహరి ఎమ్మెల్యే కాకముందు ఆయన ఆస్తులెన్నో.. తన ఆస్తులెన్నో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. పల్లె నిద్ర పేరిట తాను రైతు వేదికల్లో నిద్ర చేసినా.. నీ చరిత్రలో నియోజకవర్గంలో ఎక్కడన్నా ఒక్క పూట పడుకున్నావా అని ప్రశ్నించారు.

వచ్చే ఎన్నికల్లో మీకు ఇక్కడ స్థానం లేదన్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుకు తానేంటో తెలుసునని, తన అస్తిత్వం ఏంటో తెలుసునని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మెన్ మారపాక రవి, ఎంపిపి కందుల రేఖ, సర్పంచ్, వైస్ ఎంపీపీ దంపతులు చల్లా ఉమా సుధీర్ రెడ్డి, ఆకుల కుమార్, ఏఎంసీ చైర్మెన్ గుజ్జరి రాజు, మండల అధ్యక్షుడు గణేష్, సురేష్ కుమార్ పాల్గొన్నారు.



యాదాద్రిలో నిరంతర భజనలు ప్రారంభించాలి

నవతెలంగాణ-హైదరాబాద్ బ్యూరో

యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి సన్నిధానంలో నిరంతర భజనలను ప్రారంభించాలని జానపద వృత్తికళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ప్రపంచ జానపద ఉత్సవాల సందర్భంగా ఆగస్టు 22 నుంచి 31 వరకూ జరిగే కార్యక్రమాల్లో జానపద వృత్తికళాకారులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జానపద భజన వృత్తికళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరి భాస్కర్ మాట్లాడుతూ.. యాదాద్రిలో నిరంతర భజనల ప్రారంభానికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వ సలహాదారు రమణాచారికి వినతిపత్రం సమర్పించామని, గుట్ట ఈఓ గీతకు విజ్ఞప్తి చేశామని తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినోద్‌కుమార్ మాట్లాడుతూ బోనాల పండగ సందర్భంగా జానపద వృత్తికళాకారుల సంఘం సభ్యత్వాలు చేర్పించాలని, ఆ పండుగ సందర్భంగా నిర్వహించే వివిధ సాంస్కృతిక అంశాల్లో కళాకారులకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్‌కే రాష్ట్ర నాయకులు భూపతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలపై నమ్మకమెంత...?

విస్తరిస్తున్న షేడ్‌నెట్ మొక్కల పెంపకం

- కొన్ని నర్సరీల్లో నిబంధనల ఉల్లంఘన
- మొక్కలను తారుమారు చేస్తున్నట్టు ఆరోపణలు
- రాష్ట్రంలో 600కు పైగా మొక్కల పెంపకం కేంద్రాలు
- ఈ ఏడాది 4 లక్షల ఎకరాల వరకూ మిరప సాగు..!
- పత్తి నాటే సీజన్ ముగుస్తుండటంతో మిర్చిపై ఆసక్తి



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

రాష్ట్రవ్యాప్తంగా ఉద్యానపంటల సాగులో చాలా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. దానిలో భాగంగా నర్సరీల ఆవశ్యకత పెరుగుతోంది. ముఖ్యంగా మిర్చి సాగు విషయంలో షేడ్‌నెట్ నర్సరీల్లో మొక్కలు పెంచుతున్నారు. వీటి ద్వారా పలువురు ఉపాధి పొందుతున్నారు. నర్సరీల్లో మొక్కల పోషణపై దృష్టి ఎక్కువగా ఉండటంతో చీడపీడల వ్యాప్తి కొంతమేర తక్కువ ఉండటంతో పాటు మొక్కలు ఏపుగా వస్తాయనే నమ్మకం రైతుల్లో పెరిగింది. దశాబ్దకాలంగా ఏటా పదుల సంఖ్యలో నర్సరీలు పుట్టుకొస్తున్నాయి. రాష్ట్రంలోనే అధిక విస్తీర్ణంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మిర్చి సాగు గణనీయంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 600కు పైగా నర్సరీలు ఉంటే.. ఉమ్మడి జిల్లాలోనే సగానికి పైగా ఉండటం గమనార్హం.

మిర్చి సాగున్నచోటే నర్సరీలు..

తెలంగాణ వ్యాప్తంగా నాలుగు లక్షల ఎకరాల వరకూ మిర్చి సాగైతే ఖమ్మం జిల్లాలోనే లక్ష ఎకరాలకు పైగా సాగవుతుందని ఉద్యానశాఖ అంచనా. ఖమ్మం తర్వాత జోగులాంబ గద్వాలలో 35వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 30వేలు, వరంగల్ రూరల్‌లో 27వేలు, భద్రాద్రి కొత్తగూడెంలో 26వేలు, సూర్యాపేటలో 21వేలు మిగిలిన జిల్లాల్లో పదివేల లోపు ఎకరాల్లో మిరప సాగు చేస్తారు. ఎక్కడైతే మిర్చి సాగు ఉంటుందో ఆ జిల్లాల్లోనే నర్సరీల ఏర్పాటు ఊపందుకుంటోంది.

కొన్ని నర్సరీల్లో నాణ్యతపై సందేహాలు..

గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతులు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల్లో ఉన్న నర్సరీలపై ఆధారపడేవారు. దీన్ని ఆసరా చేసుకున్న అక్కడి నర్సరీల నిర్వాహకులు మోసాలకు తెగించారు. డిమాండ్ ఉన్న మిర్చి విత్తనాలను అధిక ధరకైనా కొని అక్కడి నర్సరీల్లో మొక్కల పెంపకం కోసం రైతులు ఇచ్చేవారు. ఒకప్పుడు రెడ్‌హార్ట్, ఇప్పుడు సెమినిస్ ఎస్‌వీహెచ్‌ఏ 2222 తేజా రకం మిర్చి విత్తనాలను ఎక్కువగా ఇస్తున్నారు. నర్సరీల్లో మొక్కల పెంపకం కోసం రైతు విత్తనాలు ఇస్తే 60 పైసల చొప్పున, నర్సరీల నిర్వాహకులే మొక్కలు పెంచి ఇస్తే ఒక్కోదానికి రూ.1.25 నుంచి సీజన్‌ను బట్టి రూ.8కి పైగా ధరకు విక్రయిస్తుంటారు.

నర్సరీని నమ్మలేక సొంతంగా నారు పోశా...



గతేడాది రెడ్‌హార్ట్ విత్తనాలు పది గ్రాముల ప్యాకెట్ రూ.750 చొప్పున కొనుగోలు చేసి కృష్ణాజిల్లా మక్కపేట నర్సరీలో ఇచ్చా. నా ముందే ట్రేలో ఆ విత్తనాలు వేశారు. దానికి సంబంధించిన స్లిప్ కూడా ఇచ్చారు. తీరా నేను మొక్కలు తెచ్చే సమయానికి వెళ్తే మొక్కల్లో నాణ్యతపై అనుమానం కలిగింది. పంట దిగుబడి కూడా తగ్గింది. నేనిచ్చిన విత్తన రకాలనే నర్సరీల నిర్వాహకులు కేజీల చొప్పున సగం ధరకే కొనుగోలు చేశారు. ఆ విత్తనాల మొక్కలనే నాకు ఇచ్చినట్టు అర్థమైంది. చేసేది లేక ఈ ఏడాది సొంతంగా నేనే నారు పోసుకున్నా.

\- తూము సత్యనారాయణ, రైతు, చిమ్మపూడి, ఖమ్మం

ఈ నేపథ్యంలో రైతు ఇచ్చిన విత్తన రకం మొక్కలు కాకుండా ఇతర రకాలను అంటగట్టి నర్సరీల నిర్వాహకులు బురిడీ కొట్టిస్తున్నట్టు రైతులు పసిగట్టారు. ఇలా ఖమ్మం జిల్లాలో 200కు పైగా, భద్రాద్రిలో 100కు పైన, వరంగల్, సూర్యాపేట, వరంగల్ రూరల్, ములుగు జిల్లాల్లో 10 నుంచి 20కి పైగా నర్సరీలు ఏర్పాటయ్యాయి. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 600కు పైగా నర్సరీల్లో మొక్కలు పెంచుతున్నారు. అయితే ఏ మోసాలతో రైతులు ఇబ్బంది పడి స్థానిక నర్సరీలను నమ్ముకున్నారో అదే వ్యవహారం ఇక్కడా కొన్ని నర్సరీల్లో మొదలైనట్టు రైతులు ఆరోపిస్తున్నారు. విత్తనాలు, మొక్కలు, ట్రేలు మారుస్తుండటంతో కొన్ని నర్సరీలపై సందేహాలు వస్తున్నాయి.

కల్తీ చేస్తే నర్సరీ చట్టం 2017 ప్రకారం పీడీ యాక్టు..

నర్సరీ చట్టం 2017 ప్రకారం కల్తీనారు విక్రయాలపై చర్యలు తీసుకోవచ్చు. నిబంధనలు పాటించని నర్సరీ నిర్వాహకులకు రూ.50వేల జరిమానా లేదా ఏడాది జైలు శిక్ష లేదా రెండూ విధించవచ్చు. రైతు రిజిస్టర్ నర్సరీ నుంచే నారు తీసుకోవాలి.

బిల్లు జాగ్రత్త పరుచుకోవాలి. నర్సరీదారులు విత్తనం ఎక్కడి నుంచి సేకరించారు, బిల్లు వివరాలు, లాట్ నంబర్, విత్తనం తయారు చేసిన తేదీ, నారు మొక్కలు అమ్మిన తేదీ, నర్సరీ ప్రధాన ద్వారం వద్ద బోర్డుపై అక్కడ లభించే నారు మొక్కల సంఖ్య, ధరల పట్టిక, నారు పెంపకానికి సరైన భూమి ఎంచుకోవడం, పిల్ల, తల్లి మొక్కల బ్లాక్‌లను వేరుగా ఉంచడం, మొలకలు, నర్సరీ బెడ్ల తయారీ, షేడ్ నెట్ హౌస్, నెట్ హౌస్, పాలీ టన్నెల్, మిస్టు చాంబర్ తదితర మౌలిక వసతులు నర్సరీల్లో కచ్చితంగా ఉండాలి. మొక్కల ఉత్పత్తికి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. ఏడాదికోసారి ఉద్యాన అధికారులు నర్సరీలను ఆకస్మిక తనిఖీ చేయాలి. ఎలాంటి లోపాలున్నా సంబంధిత నర్సరీలపై చర్యలు తీసుకునే అధికారం అధికారులకు ఉంటుంది.

నాసిరకం మొక్కలిస్తే చర్యలు తప్పవు..
జీనుగు మరియన్న, ఉద్యానశాఖ అధికారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

రైతులు ఇచ్చిన విత్తన రకాలు కాకుండా మార్చి ఇస్తే చర్యలు తప్పవు. గతేడాది పత్తి ధర ఆశాజనకంగా లేదు. ఈ ఏడాది ఇప్పటికే సమయం మించిపోతున్న దృష్ట్యా మిర్చి ధర బాగుండటంతో రైతులు ఆసక్తి చూపుతున్నారు. దీన్ని ఆసరా చేసుకుని నర్సరీ నిర్వాహకులు అధిక ధరలకు మొక్కలు అమ్మినా.. నాసిరకం ఇచ్చినా చర్యలు తప్పవు.